CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత

స్తోత్రకదంబము



శ్రీ శారదా పీఠము, శృంగేరి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

శ్రీ గురుభ్యోనమః

స్తోత్రకదంబము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
సంపాదకుడు

SRI VIDYA BHARATHI
BOOK CENTRE
Bharathi Street
SRINGERI-577 139.

శ్రీ శృంగేరీ జగద్గురు శంకరాచార్య శారదాపీఠము
వారిచే ప్రకటితము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వస్వామ్య సంకలితము

ప్రథమ ముద్రణము: 1977 (1000 ప్రతులు)
ద్వితీయ ముద్రణము: 1981 (2000 ప్రతులు)
తృతీయ ముద్రణము: 1985 (3000 ప్రతులు)

మూల్యము: రు. **16**/-

ప్రాప్తి స్థానము:
శ్రీ శృంగేరి జగద్గురు సంస్థాన పుస్తక విక్రయశాల
శృంగేరి (కర్ణాటక)
(పిన్) 577 139.

ముద్రణ:
క్రాంతి ప్రెస్,
2, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్, మద్రాసు-600 001.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సమర్పణ

మోక్షసాధన సామగ్రియందు భక్తి గరీయసి యని నిర్వ చించిన శ్రీ శంకరభగవత్పూజ్యపాదులవారు భారతదేశమును భారత భారతీ వాఙ్మయమును సర్వాస్తిక భక్తజన హృదయములను అపారభక్తి కవితా తరంగ ప్లావితము చేసిరి. శ్రీ భగవత్పాదుల భక్తి కవితను మించిన భక్తి కవిత్వము ప్రపంచమునం దెచ్చట గాని ప్రభవించలేదు. శాంతరస సిద్ధియందు కూడ శ్రీభగవత్పా దుల రచనలు వాల్మీకి వ్యాసుల రచనల ప్రక్క నుండతగినవిగా నున్నవి.

మిక్కిలి ప్రాచుర్యము నందున్న శ్రీ భగవత్పాదుల భక్తి రచనలు కొన్ని ఉపదేశ రచనలు కొన్ని ఆంధ్రలోకమునకు తాత్ప ర్యముతో సహా అందుబాటులోనికి తీసుకొనిరావలసి యున్నదన్న శ్రీ శృంగేరీ జగద్గురు మహాస్వామి చరణుల ఆనతి మేరకు ఈ సంపు టము సంకలింపబడినది. దక్షిణామూర్తి స్తోత్రము కేవల సిద్ధాంత మయము కావున వ్యాఖ్యానము లేకుండ సామాన్యులకు అవగాహన కాదు. అందుచేత దానికి వ్యాఖ్యానము కూడ చేర్చితిమి.

శ్రీ శంకరభగవత్పూజ్యపాదులవారినుండి అవిచ్ఛిన్న పరం పరా ప్రాప్త బ్రహ్మవిద్యా వ్యాఖ్యాన సింహాసనమలంకరించి ఆ సేతుశీతనగమధ్యస్థ సర్వాస్తిక జనములను కటాక్ష వాత్సల్య ములతో అనుగ్రహించుచున్న శ్రీ శృంగేరీ జగద్గురు మహాస్వామి చరణులు శ్రీ మదభినవ విద్యాతీర్థ మహాసన్నిధానము వారి చరణ కమలములకు ప్రణామించి దీనిని ఆస్తిక జన కరకమలములందుంచు చున్నాము.

మదరాసు-33
పింగళ సం॥ర ఆధికాషాఢ
బ. ఏకాదశి సోమవారము
11-7-77

తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
(సంపాదకుడు)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్వితీయ ముద్రణమునకు పురోణి

శ్రీ శంకర భగవత్పాదులు పండితులకు, పామరులకు ఉపకారము చేయుటకై అనేక స్తోత్రములను—నిఖిల దేవతాకృపా లాభములు—అనల్పకవితామృత ప్రవాహములు—శ్రేయో నిధానములు—రచించి మనకిచ్చిరి. వాటిలో కొన్నిటిని—శ్రీ శృంగేరీ జగద్గురువుల ఆనతి మేరకు — ఆంధ్ర తాత్పర్య సహితముగా ప్రకటించితిమి.

మంత్రమయవాణియైన శ్రీ శంకర భగవత్పాదుల కవితా వాణిని యథాతథముగా అనువదించుట తేలిక పని కాదు. 'నీటి కొలది తామర' యన్నట్లు—ఆ రచనలు—ఎవరికి తగినట్లు వారికి అవగాహన యగుచుండును. అతి సామాన్యులకు కూడ అవగాహన అయినట్లే తోచినప్పటికి—పండితప్రకాండులు సైతము పూర్తిగా అవగాహన చేసికొంటిమని చెప్పుటకు వీలుకాని ప్రగాఢత్వము కలిగినవా రచనలు.

శ్రీ భగవత్పాదులవారియందు భక్తిని పూని, శ్రీ శృంగేరి జగద్గురువుల ఆనతిని శిరసావహించి విబుధజనులవలన విన్నంత కన్నంతగా ఆంధ్ర తాత్పర్యమును సమకూర్చి ప్రకటించిన దీని ప్రథమ ముద్రణమును ఆంధ్రలోకము ఆదరించినది.

శ్రీ జగద్గురువుల ఆనతిని శిరసాధరించి మరల నిప్పుడీ ద్వితీయ ముద్రణమును వెలువరించుచు శ్రీ జగద్గురువులకు ప్రణామించి దీనిని ఆస్తిక మహాజనుల కరకమలము లందుంచుచున్నాము.

మదరాసు-17 దుర్మతి ఆషాఢ శు. పౌర్ణమి శుక్రవారము 17-7-81	తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కృతజ్ఞతలు

ఈ సంకలనమును ప్రకటించుటకు హేతువైన శ్రీ శృంగేరీ జగద్గురు శంకరాచార్య శ్రీమదభినవ విద్యాతీర్థమహాస్వామి చరణుల చరణకమలముల అవ్యాజకృపావాత్సల్యములకు సాష్టాంగ ప్రణామకృతజ్ఞతలు.

శ్రీ శృంగేరీ శారదాపీఠ వ్యాఖ్యాన సింహాసనమునకు ఉత్తరాధికారులై, గురుశుశ్రూషాపరములై, విద్యామూర్తులైన, శ్రీజగద్గురు భారతీతీర్థ సన్నిధానమువారి ప్రోత్సాహము, ఆదరము—యీ సంకలన కార్యభార నిర్వహణమును నిర్విఘ్నముగా పరిసమాప్తి కావించుటకు దోహదములైనవి. శ్రీవారి చరణ కమలములకు కృతజ్ఞతా ప్రణామములు.

భారతీతీర్థనామ్నా యో భాభిస్సందీపయన్ జగత్
అజ్ఞానధ్వాంత సంచ్ఛేత్తా జయత్యను జగద్గురుః।

ఈ సంకలనము ప్రథమ ముద్రణమును సమాదరించి—ద్వితీయ ముద్రణమునకు త్రోవ కల్పించిన ఆంధ్ర ఆస్తిక లోకమునకు కృతజ్ఞతలు.

ఈ గ్రంథ ముద్రణమును సుందరముగా సంతరించిన క్రాంతి ప్రెస్సు యజమానులకు ధన్యవాదములు.

మద్రాసు
30-8-81

తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
సంపాదకుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తృతీయ ముద్రణమునకు పురోవాక్

ఆంధ్ర ఆస్తికలోకము పరమాదరమున దీని పూర్వ ముద్రణ ద్వయమును స్వీకరించి తృతీయ ముద్రణావశ్యకతను కల్పించినందుకు ధన్యవాదములు. ఈ సంకలమునకున్న ఆస్తిక జనాదరణను మన్నించి తృతీయ ముద్రణకు అనతి దయచేసిన శ్రీమహాసన్నిధానము వారికి, మిక్కిలి ప్రోత్సాహము ననుగ్రహించిన శ్రీసన్నిధానము వారికి కృతజ్ఞతా ప్రణామములు.

ఈ సంకలనమునకు తృతీయ ముద్రణమునకు కూడ నేనే బాధ్యత వహింపవలసిన అపూర్వ ప్రమోదసన్నివేశ అనుభవమును నాకు అనుగ్రహించిన శ్రీ శృంగేరి జగద్గురు మహాసన్నిధానము శ్రీ సన్నిధానమువారల వాత్సల్యాతిశయరూప శ్రీ శంకర భగవత్పాదకృపకు కృతస్తుతివాదుడనై నతి చేయుచున్నాను.

ఈ తృతీయ ముద్రణమును కూడ సుందరముగా ముద్రించి సిద్ధపరచిన క్రాంతి ప్రెస్సు యజమానులకు ధన్యవాదములు.

మదరాసు-17
క్రోధన చైత్ర శుక్ల పాడ్యమి
22-3-85
(శా. శ. ౧౯౦౭)

తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
సంపాదకుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విషయసూచిక

		పుట
1. గణేశ పంచరత్నమ్	...	1
2. ప్రాతఃస్మరణమ్	...	3
3. శారదా భుజంగ ప్రయాతాష్టకమ్	...	4
4. కనకధారాస్తోత్రమ్	...	6
5. భ్రమరాంబాష్టకమ్	...	11
6. ద్వాదశ లింగస్తోత్రమ్	...	14
7. శివ పంచాక్షరస్తోత్రమ్	...	18
8. ఉమామహేశ్వర స్తోత్రమ్	...	19
9. దక్షిణామూర్తి స్తవరాజమ్ (స్తోత్రమ్)	...	23
10. దక్షిణామూర్తి స్తోత్రమ్ (అష్టకమ్)	...	27
11. శివాపరాధ క్షమాపణ స్తోత్రమ్	...	65
12. లక్ష్మీనృసింహ పంచరత్నమ్	...	70
13. లక్ష్మీనృసింహ కరావలంబ స్తోత్రమ్	...	72
14. శ్రీరామ భుజంగప్రయాత స్తోత్రమ్	...	77
15. శ్రీకృష్ణాష్టకమ్	...	85
16. హనుమత్పంచరత్నమ్	...	88
17. గుర్వష్టకమ్	...	89
18. మోహముద్గరః	...	92
19. షట్పదీ స్తోత్రమ్	...	99
20. ఉపదేశ పంచకమ్	...	101
21. శివానందలహరీ	...	104
22. సౌందర్యలహరీ	...	142
23. శివభుజంగ ప్రయాత స్తోత్రమ్	...	180
24. శ్రీ జగద్గురు పరంపరా స్తోత్రమ్	...	190

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ గురుభ్యోనమః

శ్రీగణేశపంచరత్నస్తోత్రమ్

ముదాకరాత్తమోదకం సదా విముక్తి సాధకమ్
కలాధరావతంసకం విలాసి లోకరంజకమ్ (రక్షకమ్)।
అనాయకైక నాయకం వినాశితేభ దైత్యకం
నతా శుభాశు నాయకం నమామితం వినాయకమ్॥ 1

తా. సంతోషముతో కరములతో మోదకములను గ్రహించినవాడును, ఎల్లప్పుడును ముక్తికి సాధకుడగువాడును, చంద్రుడు శిరోభూషణముగా కలవాడును, విలాసియైన లోకమును రజింపజేసినవాడును. నాయకుడు లేని నాయకుడైనవాడును, గజాసురుని నశింపజేసినవాడును, వినతులగు భక్తుల యశుభములను నశింపజేయువాడును అగు గణేశ్వరుని నమస్కరింతును.

నతేతరాతి భీకరం నవోదితార్క భాస్వరం
నమత్సురారి నిర్జరం నతాధికాపదుద్ధరమ్।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం
మహేశ్వరం సమాశ్రయే పరాత్పరం నిరంతరమ్॥ 2

తా. నతులు కానివారికి మిగుల భయంకరుడును. ఉదయభానునివలె ప్రకాశించువాడును, దేవదానవులచే నమస్కరింపబడువాడును, నతులను గొప్ప ఆపదల నుండి ఉద్ధరించువాడును, దేవతలకు, నిధులకు, గణములకు ప్రభువును, మహేశ్వరుడును, పరాత్పరుడును అగు గణేశ్వరుని ఎల్లప్పుడును ఆశ్రయించెదను.

సమస్త లోక శంకరం నిరస్త దైత్యకుంజరం
దరేతరోదరం వరం వరేభవక్త్ర మక్షరమ్।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్॥ 3

తా. లోకములన్నిటికిని శుభము కలిగించువాడును, గజాసురుని నశింపజేసినవాడును, పెద్ద బొజ్జకలవాడును, ఉత్తముడును, గజముఖుడును నాశనములేని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వాడును, కృప, క్షమ, సంతోషము, కీర్తి కూర్చువాడును, నమస్కరించువారికి మన స్కరుడును, ప్రకాశయుక్తుడు నగు గజాననునికి నమస్కరించెదను.

అంకిచనార్తిమార్జనం చిరంతనోక్తి భాజనం
పురారి పూర్వనందనం సురారి గర్వచర్వణమ్।
ప్రపంచనాశ భీషణం ధనంజయాది భూషణం
కపోల దానవారణం భజే పురాణ వారణమ్॥ 4

తా. దరిద్రుల కష్టములను తొలగించువాడును, తొలి చదువులకు నిలయమైన వాడును. మహేశ్వరుని జ్యేష్ఠపుత్రుడును, రాక్షసుల గర్వము నణచినవాడును ప్రపంచ నాశమున భీషణుడును, ధనంజయుడు మున్నగు వారికి భూషణుడును, గండస్థలమున స్రవించు మదజలము కలవాడును అగు పురాణ గజాననుని సేవింతురు.

నితాంత కాంత దంత కాంతి మంత కాంత కాత్మజ
మచిన్త్య రూప మన్తహీన మన్తరాయ కృన్తనమ్।
హృదంతరే నిరంతరం వసంతమేవ యోగినాం
తమేక దంతమేవ తం విచింతయామి సంతతమ్॥ 5

తా. మిక్కిలి ప్రకాశించు దంతము కలవాడును, యమునికి యముడగు శివుని పుత్రుడును, అచింత్య స్వరూపుడును. అంతము లేనివాడును. విఘ్నములను నశింప జేయువాడును, నిరంతరము యోగిజన హృదయమున వసించువాడును, అగు ఏక దంతుని సదా ధ్యానింతును.

మహాగణేశ పంచరత్న మాదరేణ యోఽన్వహం
ప్రజల్పతి ప్రభాతకే హృది స్మరన్ గణేశ్వరమ్।
అరోగతా మదోషతాం సుసాహితీం సుపుత్రతాం
సమాహితాయు రష్టభూతి రభ్యుపైతి సోఽచిరాత్॥ 6

తా. ప్రతిదినము ప్రాతఃకాలమున ఈ మహాగణేశ పంచరత్న స్తోత్రము నెవ్వడు, గణేశ్వరుని స్మరించుచు పఠింతునో, అతనికి రోగములు. దోషములు నుండవు. సాహితీ సంపద కలుగును. పుత్రులు కలుగుదురు ఆయువు వృద్ధి పొందును. శీఘ్రకాలముననే అష్టైశ్వర్యములు కలుగును.

ఇతి శ్రీ పరమహంస పరివ్రాజకాచార్యవర్యస్య శ్రీ గోవిందభగవత్పూజ్య పాద శిష్యస్య శ్రీ శంకర భగవతః కృతౌ గణేశపంచరత్నం సమాప్తమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

ప్రాతః స్మరణ స్తోత్రమ్

ప్రాతః స్మరామి హృది సంస్ఫుర దాత్మతత్త్వం
సచ్చిత్సుఖం పరమహంసగతిం తురీయమ్।
యః స్వప్నజాగర సుషుప్తమవైతి నిత్యం
తద్బ్రహ్మ నిష్కలమహం న చ భూతసఙ్ఘః॥ 1

తా. పరిస్ఫురించు ఆత్మతత్త్వమును, సచ్చిత్సుఖ స్వరూపమును, పరమహంసగతియు. తురీయమును. నిత్యమును జాగ్రత్ సుషుప్తిస్వప్నావస్థల నెరుగునదియు, భూతసంఘము కానిదియు, నిష్కళమునగు బ్రహ్మమును నా హృదయమున ప్రాతఃకాలమున స్మరింతును.

ప్రాతర్భజామి మనసాం వచసామగమ్యం
వాచో విభాన్తి నిఖిలా యదనుగ్రహేణ।
యం నేతి నేతి వచనైర్నిగమా అవోచం-
స్తం దేవదేవ మజమచ్యుతమాహు రగ్ర్యమ్॥ 2

తా. ఎవడు మనస్సులకును, మాటలకును అందని వాడో, ఎవని యనుగ్రహమున నిఖిలవాక్కులు ప్రకాశించుచున్నవో, వేదవాక్కు లెవ్వనిని "నేతి, నేతి" అను మాటలతో వివరించుచున్నవో, అజుడును, అచ్యుతుడును, ఉత్తమోత్తముడునగు నా దేవదేవుని ప్రాతఃకాలమున సేవింతును.

ప్రాతర్నమామి తమసః పరమర్క వర్ణం
పూర్ణం సనాతనపదం పురుషోత్తమాఖ్యమ్।
యస్మిన్నిదం జగదశేషమశేష మూర్తౌ
రజ్జ్వాం భుజఙ్గమ ఇవ ప్రతి భాసితమ్ వై॥ 3

శ్లోకత్రయ మిదం పుణ్యం లోకత్రయ విభూషణమ్।
ప్రాతఃకాలే పఠేద్యస్తు స గచ్ఛేత్పరమం పదమ్॥

తా. తమస్సున కతీతుడును, సూర్యవర్ణుడును, సనాతనుడును, పురుషోత్తముడును, రజ్జువునందు సర్పమువలె నీ సమస్తజగత్తునందును భ్రాంతిని కల్గించువాడును అగు దేవదేవుని ప్రాతఃకాలమున నమస్కరింతును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పుణ్యమును, లోకత్రయ విభూషణమును అగు నీ మూడు శ్లోకములను ప్రాతః కాలమున పఠించువాడు పరమపదమును పొందగలడు.

ప్రాతఃస్మరణస్తోత్రం సంపూర్ణా

శ్రీః

శ్రీ శారదా భుజంగ ప్రయాతాష్టక స్తోత్రమ్

సువక్షోజ కుంభాం సుధాపూర్ణ కుంభాం
ప్రసాదా వలంబాం ప్రపుణ్యా వలంబామ్।
సదాస్యేందు బింబాం సదానోష్ఠ బింబాం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 1

తా. కుంభములవంటి వక్షోజములు కలదియు, అమృతభాండము ధరించినదియు, ప్రసాదము పుణ్యము అవలంబనముగా గలదియు, ముఖముపై బాలేందు రేఖ కలదియు. బింబము (దొండపండు) వంటి పెదవి కలదియు, మా తల్లియునగు శారదాంబను సదా సేవింతును.

కటాక్షే దయార్ద్రాం కరేజ్ఞాన ముద్రాం
కలాభిర్వి నిద్రాం కలా పైసు భద్రామ్।
పురస్త్రీం వినిద్రాం పుర స్తుంగ భద్రాం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 2

తా. దయార్ద్రమగు కటాక్షము కలదియు, కరమున ధ్యానముద్రను ధరించినదియు, గొప్ప కళలు కలదియు, చక్కని కలాపములతో భద్రమైనదియు, వినిద్రురాలగు పురస్త్రీయును, ఎదుట తుంగభద్ర కలదియు, మా తల్లియునగు శారదాంబను సేవింతును.

లలామాంక ఫాలాం లసద్గాన లోలాం
స్వభక్తైక పాలాం యశః శ్రీకపోలామ్।
కరేత్వాక్షమాలాం కనత్ప్రత్నలోలాం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 3

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. అందమైన నొసటిబొట్టు కలదియు, గానమునందాసక్తి కలదియు, తన భక్తులను పాలించునదియు, యశఃశ్రీప్రకాశమానయు, జపమాలను ధరించునదియు, ప్రత్నలోలయు మా తల్లియునగు శారదాంబను సదా సేవింతును.

సుసీమంత వేణీం దృశానిర్జితైణీం
రమత్కీరవాణీం నమద్వజ్ర పాణిమ్।
సుధా మంథరాస్యాం ముదా చింత్య వేణీం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 4

తా. చక్కని సీమంతవేణి కలదియు, ఆడుజింక చూపులను జయించిన చూపులు కలదియు, కీరవాణియు, ఇంద్రునిచే నమస్కరింపబడునదియు, చంద్రముఖియు, అచింత్యవేణియు మా తల్లియునగు శారదాంబను సేవింతును.

సుశాంతాం సుదేహాం దృగంతేకచాంతాం
లసత్సల్లతాంగీ మనంతామ చింత్యామ్।
స్మృతాంతాపసైః సర్గపూర్వస్థితాం తాం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 5

తా. శాంతస్వరూపయు, చక్కని దేహము కలదియు, కనుగొలుకులపై వ్రేలాడు ముంగురులు కలదియు, లతాంగియు, అనంతయు, అచింత్యయు, తాపసులచే స్మరింపబడునదియు. సృష్టికి ముందే ఉన్నదియు, మా తల్లియునగు శారదాంబను సదా సేవింతును.

కురంగే తురంగే మృగేంద్రే ఖగేంద్రే
మరాలే మదేభేమహోక్షేఽధి రూఢామ్।
మహత్యాం నవమ్యాం సదాసామ రూపాం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 6

తా. మహర్నవమియందు కురంగముపైని, గుర్రముపైని, సింహముపైని, హంసపైని, మదగజముపైని వృషభముపైని అధిరోహించునదియు, ఎల్లపుడును సామరూపము గలదియు, మా తల్లియునగు శారదాంబను సేవింతును.

జ్వలత్కాంతి వహ్నిం జగన్మోహనాంగీం
భవ న్మానసాంభోజ సుభ్రాంత భృంగీమ్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నిజస్తోత్ర సంగీత నృత్య ప్రభాంగీం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 7

తా. జ్వలించు నగ్నివలె ప్రకాశించునదియు, జగత్తును మోహింపజేయు శరీరము కలదియు, తన్ను సేవించువారి మానసాంభోజమున భ్రమించునాడు తుమ్మెద యైనదియు, తన స్తోత్రగానమున నృత్యముచేయుచు ప్రకాశించు శరీరము కలదియు, మా తల్లియనగు శారదాంబను నిత్యము సేవింతును.

భవాంభో జనేత్రాజ సంపూజ్యమానాం
లసన్మందహాస ప్రభావక్త్ర చిహ్నామ్।
చలచ్చం చలా చారు తాటంక కర్ణాం
భజే శారదాంబా మజస్రం మదంబామ్॥ 8

తా. బ్రహ్మ విష్ణు మహేశ్వరులచే పూజింపబడుచున్నదియు, ప్రకాశించు చిరునవ్వుతో కూడిన ముఖము కలదియు, మెరపువలెనే చలించు చక్కని చెవి కమ్మలు కలదియు. మాకు తల్లియునగు శారదాంబను నిత్యము సేవింతును.

శ్రీ శారదాభుజంగ ప్రయాతాష్టక స్తోత్రం సంపూర్ణమ్

శ్రీః

కనకధారా స్తోత్రమ్

అంగం హరేః పులక భూషణ మాశ్రయంతీ
భృంగాంగ నేవ ముకుళా భరణం తమాలమ్।
అంగీకృతాఖిల విభూతి రపాంగ లీలా
మాంగల్యదాఽస్తు మమ మంగళ దేవతాయాః॥ 1

తా. ఆడుతుమ్మెద తమాలముకుళమున కాభరణమైన రీతిని పులకాంకురముల తోడి శ్రీహరి శరీరమున నాశ్రయించుచు, అంగీకృతాఖిల విభూతియై, వెలయు మంగళ దేవతాపాంగ వీక్షణము నాకు మాంగళ్యము నొసగును గాక!

ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః
ప్రేమత్రపా ప్రణిహితాని గతాగతాని।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మాలా దృశోర్మధు కరీవ మహోత్పలే యా
సా మే శ్రియం దిశతు సాగర సంభవాయాః॥ 2

తా. మగ్గమై ప్రేమతోను సిగ్గుతోను శ్రీహరి ముఖముపై గతాగతములను నెరపుచు, నల్లకలువపయి నుండు ఆడుతుమ్మెదలవలె ప్రకాశించు లక్ష్మీదేవి దృఙ్మాలిక నాకు సంపద నిచ్చుగాక।

విశ్వా మరేంద్ర పద విభ్రమ దాన దక్ష
మానంద హేతు రధికం మురవిద్విషోఽపి।
ఈ షన్నిషీదతు మయి క్షణ మీక్షణార్థ
మిందీవరోదర సహోదర మిందిరాయాః॥ 3

తా. సమస్తామరేంద్ర పదములకు విభవము కలిగించు దానమునందు సమర్థమైనదియు, మురవైరియగు విష్ణువునకు మిక్కిలి ఆనందహేతువును, నల్లకలువలను పోలునదియునగు లక్ష్మీదేవి కటాక్షము కొంచెము నాపై నిలిచియుండును గాక!

ఆమీలి తాక్షమధి గమ్య ముదా ముకుంద
మానంద కంద మనిమేష మనంగ తంత్రమ్।
ఆకేకర స్థిత కనీనిక పక్ష్మ నేత్రం
భూత్యై భవేన్మమ భుజంగ శయాంగనా యాః॥ 4

తా. సంతోషముతో మురారిని చేరి ఆమీలితాక్షమును, ఆనందకందమును, అనంగతంత్రమును, క్రీగంటి చూపుతో కూడినదియునగు లక్ష్మీదేవి కటాక్షము నాకు సంపదనొసగును గాక!

బాహ్వాంతరే మధుజితః శ్రిత కౌస్తుభేయా
హారావళీవ హరి నీలమయీ విభాతి।
కామప్రదా భగవతోఽపి కటాక్షమాలా
కల్యాణ మావహతు మే కమలా లయాయాః॥ 5

తా. కమలాలయయగు లక్ష్మీదేవి కటాక్షమాలిక భగవంతుడగు శ్రీహరికిని కామప్రదయై అతని బాహుమధ్యమందలి కౌస్తుభమున ఇంద్రనీలమణిమయ మగు హారావళి వలె ప్రకాశించుచున్నది. అట్టి కటాక్షమాల నాకు శుభమును కలిగించుగాక!

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కాలాంబుదాళిలలితోరసి కైటభారే-
ర్ధారాధరే స్ఫురతి యాతటిదంగనేవ।
మాతుః సమస్తజగతాం మహనీయమూర్తి-
ర్భద్రాణి మే దిశతు భార్గవనందనాయాః॥ 6

తా. కారుమబ్బుపై తోచు మెరపు తీగవలె నీలమేఘశ్యాముడగు విష్ణువు ఱొమ్ముపై ఏదేవి ప్రకాశించుచుండునో, ముల్లోకములకును తల్లియు, భార్గవనందనయు నగు ఆ లక్ష్మీదేవి నాకు శుభము నిచ్చుగాక।

ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావా
న్మాంగల్యభాజి మధుమాథిని మన్మథేన।
మయ్యాపతేత్తదిహ మంథర మీక్షణార్థ
మందాలసం చ మకరాలయకన్యకాయాః॥ 7

తా. ఏక్రీగంటి ప్రభావమున మన్మథుడు మాంగళ్యమూర్తియగు మధుసూదనుని యందు ముఖ్యస్థానము నాక్రమించెనో అట్టి క్షీరాబ్ధికన్యయగు లక్ష్మీదేవి కటాక్షము నందలి ¦యర్ధభాగము—మందము నలసమునైనది నాపయినిపడుగాక!

దద్యాద్దయానుపవనో ద్రవిణాంబుధారా
మస్మిన్ నకించన విహంగశిశౌ విషణ్ణే।
దుష్కర్మ ఘర్మమపనీయ చిరాయ దూరం
నారాయణప్రణయినీ నయనాంబువాహః॥ 8

తా. శ్రీమన్నారాయణుని దేవియగు లక్ష్మీదేవి నయనమేఘము దయావాయు ప్రేరితమై, దుష్కర్మఘర్మమును దూరముగా తొలగించి, విషణ్ణమైయున్న యీ దరిద్ర; విహంగపు శిశువుపయి ధనవర్షధారను కురియును గాక!

ఇష్టా విశిష్టమతయోఽపి యయా దయార్ద్ర
దృష్ట్యా త్రివిష్టపపదం సులభం లభంతే।
దృష్టిః ప్రహృష్ట కమలోదరదీప్తి రిష్టాం
పుష్టిం కృషీష్ట మమ పుష్కర విష్టరాయాః॥ 9

Sri Vidyabharathi Book Centre, Sringeri

తా. పద్మాలయయగు లక్ష్మీదేవి దయార్ద్రదృష్టివలననే విశిష్టమతులగు ఇష్టులు

CC-O. In Public Domain. Digitized by eGangotri

సులభముగా స్వర్గపదవిని పొందుచున్నారు. వికసితకమలోదరదీప్తిగల ఆ దృష్టి నా కిష్టమైన వృష్టి ననుగ్రహించును గాక।

గీర్దేవతేతి గరుడధ్వజ సుందరీతి
శాకంభరీతి శశిశేఖర వల్లభేతి।
సృష్టిస్థితి ప్రళయ కేళిషు సంస్థితాయై
తస్యై నమస్త్రిభువనైక గురో స్తరుణ్యై॥ 10

తా. వాగ్దేవతయనియు, గరుడధ్వజసుందరియనియు, శాకంభరియనియు, శశిశేఖరవల్లభయనియు పేరు పొందినదియు, సృష్టిస్థితిలయముల నొనరించునదియు, త్రిభువనైక గురువగు విష్ణుదేవుని తరుణియునగు లక్ష్మీదేవికి నమస్కారము.

శ్రుత్యై నమోస్తు శుభకర్మ ఫలప్రసూత్యై
రత్యై నమోస్తు రమణీయ గుణార్ణవాయై।
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై॥ 11

తా. శ్రుతిరూపము, శుభకర్మముల ఫలముల నొసగునదియు, రతియు, రమణీయ గుణార్ణవయు, శక్తియు, శతపత్రనివాసినియు, పుష్టియు, పురుషోత్తమ వల్లభయునగు లక్ష్మీదేవికి నమస్కారము.

నమోస్తు నాళీక నిభాననాయై
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై।
నమోస్తు సోమామృత సోదరాయై
నమోస్తు నారాయణ వల్లభాయై॥ 12

తా. పద్మమును పోలిన ముఖము కలదియు, క్షీరసముద్రమున జన్మించినదియు, చంద్రునికి అమృతమునకును సోదరియైనదియు, నారాయణుని వల్లభయునగు లక్ష్మీదేవికి నమస్కారము.

సంపత్కరాణి సకలేంద్రియ నందనాని
సామ్రాజ్య దాన విభవాని సరోరుహాక్షి।
త్వద్వందనాని దురితాహరణోద్యతాని
మామేవ మాత రనిశం కలయంతు మాన్యే॥ 13

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. పద్మములబోలు కన్నులు కల యో లక్ష్మీదేవీ! నిన్ను గూర్చి చేసిన నమస్కృతులు సంపదను కల్గించునవి. సకలేంద్రియములకును సంతోషమును కలిగించునవి. సామ్రాజ్యమునిచ్చు విభవము కలవి. పాపములను నశింపచేయునవి. మాన్యురాలవగు తల్లీ! అవి యెల్లపుడును నన్ననుగ్రహించును గాక!

యత్కటాక్ష సముపాసనావిధిః
సేవకస్య సకలార్థ సంపదః।
సంతనోతి వచ నాంగమానసై
స్త్వాం మురారి హృదయేశ్వరీం భజే॥ 14

తా. ఏ దేవియొక్క కటాక్షసముపాసనమున సేవకులకు సకలార్థ సంపదలు లభించునో, మురారి హృదయేశ్వరియగు నా లక్ష్మీదేవిని, నిన్ను మనోవాక్కాయములచే—త్రికరణశుద్ధిగా సేవింతును.

సరసిజ నిలయే సరోజహస్తే
ధవళతమాంశుక గంధమాల్య శోభే।
భగవతి హరివల్లభే మనోజ్ఞే
త్రిభువన భూతి కరి ప్రసీద మహ్యామ్॥ 15

తా. ఓ పద్మనిలయా! పద్మము హస్తమున కలదానా! తెల్లని వస్త్రము, గంధమాల్యములు ధరించినదానా! భగవతీ! విష్ణుప్రియా! మనోజ్ఞరాలా! ముల్లోకములకును సంపదల నొసగు తల్లీ! నాయెడల అనుగ్రహము చూపుము.

దిగ్ఘస్తిభిః కనక కుంభముఖావ సృష్ట
స్వర్వాహినీ విమల చారు జల ప్లుతాంగీమ్।
మాతర్నమామి జగతాంజననీ మశేష
లోకాధి నాథ గృహిణీ మమృతాబ్ధి పుత్రీమ్॥ 16

తా. దిగ్గజములు కనకకుంభములతో తెచ్చిన గంగాజలముతో అభిషేకించబడిన శరీరము కలదియు, లోకములకన్నిటికిని జననియు, అశేషలోకములకును ప్రభువగు విష్ణుదేవుని గృహిణియునగు క్షీరాబ్ధి కన్యకకు నమస్కారము.

కమలే కమలాక్ష వల్లభే త్వం
కరుణాపూరతరంగితైరపాంగైః।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అపలోకయ మామకించనానాం
ప్రథమం పాత్ర మకృత్రిమం దయాయాః॥ 17

తా. శ్రీహరివల్లభురాలవైన ఓ లక్ష్మీదేవీ! దరిద్రులలో ప్రథముడను, నీ దయకు తగిన పాత్రమును అగు నన్ను కరుణాపూర తరంగితములగు నపాంగ వీక్షణములతో చూడుము.

స్తువంతియే స్తుతిభిర మూభిరన్వహం
త్రయీమయీం త్రిభువన మాతరం రమామ్।
గుణాధికా గురుతరభాగ్య భాజినో
భవంతి తే భువి బుధ భావితాశయాః॥ 18

తా. ఎవ్వరు ప్రతిదినము - ముల్లోకములకును తల్లియు, త్రయీమయియునగు లక్ష్మీదేవి నీ స్తోత్రములచే స్తుతింతురో, వారు విద్వాంసులచే భావితాశయులై, గుణాధికులై, అధిక భాగ్యశాలురగుచున్నారు.

కనకధారాస్తోత్రం సంపూర్ణమ్

శ్రీః

భ్రమరామ్బాష్టకమ్

చాంచల్యారుణలోచనాంచితకృపాం చన్ద్రార్థ చూడామణిం
చారుస్మేరముఖాం చరాచర జగత్సంరక్షణీం తత్పదామ్।
చఞ్చచ్చమ్పక నాసికాగ్ర విలసన్ముక్తామణీరంజితాం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 1

తా. చంచలములై అరుణములై యున్న నేత్రములకు అలంకారముగా కృపా దృష్టులను కలిగినట్టిదియు, చంద్రరేఖను చూడామణిగా కలిగినట్టిదియు. మనోజ్ఞమైన మందహాస సుందరమైన ముఖము కలిగినట్టిదియు, చరాచర జగత్తునకు సంరక్షకురాలును, పరబ్రహ్మమును, చంపకము వంటి నాసికాగ్రమున ప్రకాశించుచున్న ముక్తామణి చేత రంజితమైనట్టిదియు, శ్రీశైలస్థల నివాసియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కస్తూరీ తిలకాంచితేన్దు విలసత్ప్రోద్భాసిఫాలస్థలీం
కర్పూరద్రవమిశ్ర చూర్ణఖదిరామోదోల్లసద్వీటికామ్।
లోలాపాఙ్గతరఙ్గితై రధికృపా సారైర్నతానన్దినీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 2

తా. చంద్రమండలమువలె ప్రకాశించుచున్న ఫాలస్థలమునందు అలంకారముగా కస్తూరీ తిలకమును కలిగినట్టిదియు, కర్పూరద్రవ మిశ్రచూర్ణముతో సువాసనా భరితమైన తాంబూలము కలదియు, తనకు నమస్కరించుచున్న భక్తజనులను అపాంగవీక్షణములచే దయపాలించుచు ఆనందింపచేయునదియు, శ్రీశైలస్థల వాసినియు భగవతియు నగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

రాజన్మత్తమరాళ మన్దగమనాం రాజీవ పత్రేక్షణాం
రాజీవప్రభవాది దేవమకుటై రాజత్పదామ్భోరుహామ్।
రాజీవాయత పత్రమణ్డితకుచాం రాజాధిరాజేశ్వరీం
శ్రీశైలస్థవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 3

తా. మత్తరాజహంసవలె మంద గమనము కలిగినదియు, తామర రేకులవంటి నేత్రములు కలదియు, బ్రహ్మాది దేవతల కిరీటప్రభలచేత వెలుగుచున్న పాదపద్మములు కలనియు, అందమైన అలంకారములను కుచమండలములందు కలదియు, రాజాధి రాజేశ్వరియు, శ్రీశైలస్థల వాసినియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

షట్తారాంగణదీపికాం శివసతీం షడ్వైరి వర్గాపహాం
షట్చక్రాన్తరసంస్థితాం వరసుధాం షడ్యోగినీ వేష్టితామ్।
షట్చక్రాంచితపాదుకాంచితపదాం షడ్భావగాం షోడశీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 4

తా. ఆరు ప్రణవములను ప్రాసాదమునందు దీపములవలె నిలుపుకొన్నట్టిదియు శివసతియు, అరిషడ్వర్గమును నశింపజేయునదియు, షట్చక్రములందు వసించునట్టిదియు, అమృతమూర్తియు, ఆరుమంది యోగినీ దేవతలచేత పరివేష్టింపబడినదియు, షట్చక్రములచేత అలంకరింపబడిన పాదుకలను కలిగినదియు, షడ్భావరూపిణియు, శ్రీషోడశీ మహావిద్యామూర్తియు, శ్రీశైలస్థల నివాసినియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీనాథాదృతపాలితత్రిభువనాం శ్రీచక్రసంచారిణీం
గానాసక్తమనోజయౌవన లసద్గన్ధర్వకన్యాదృతామ్।
దీనానామతివేల భాగ్యజననీం దివ్యామ్బరాలంకృతాం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 5

తా. త్రిభువనములను పరిపాలించుచున్న శ్రీనాథాదులచే కొలువబడుచున్నదియు. శ్రీచక్రమునందు సంచరించునదియు, గానాసక్తలై మనోజయౌవనలైన గంధర్వ కన్యలచేత సేవింపబడుచున్నదియు దీనులకు అవేలమైన భాగ్యములనిచ్చు తల్లియు, దివ్యాంబరములచేత నలంకరింపఁబడినదియు, శ్రీశైలస్థల నివాసినియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

లావణ్యాధికభూషితాంగలతికాం లాక్షాలసద్రాగిణీం
సేవాయాత సమస్త దేవవనితాసీమన్త భూషాన్వితామ్।
భావోల్లాస వశీకృత ప్రియతమాం భణ్డాసురచ్ఛేదినీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 6

తా. అధికలావణ్యపూర్ణములైన భూషణములచేత శోభిల్లుచున్న అంగముకలిగినదియు. లాక్షారసముచేత రంజిల్లుచున్నదియు. తన్ను సేవించుటకు వచ్చిన సమస్త దేవతావనితలయొక్క శిరోభూషణముల ప్రకాశముచేత కూడినదియు. ఉల్లాసభావయుక్తుడైన ప్రియుని వశీకృతుని చేసికొన్నదియు. భండాసురుని సంహరించినదియు. శ్రీశైలస్థల నివాసినియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

ధన్యాం సోమవిభావనీయచరితాం ధారాధరశ్యామలాం
మున్యారాధన మోదినీం సుమనసాం ముక్తి ప్రదానవ్రతామ్
కన్యాపూజన సుప్రసన్న హృదయాం కాంచీ లసన్మధ్యమాం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 7

తా. ధన్యమూర్తియు. చంద్రకాంతి తుల్యమైన కీర్తి చరిత్ర కలిగినదియు, మేఘశ్యామలయు, మునులచేత ఆరాధింపబడుటవలన సంతోషించునదియు, సుమనస్వినియు, ముక్తిని ప్రదానముచేయు వ్రతము కలదియు, కన్యలను పూజించుటవలన సుప్రసన్నత్వము పొందు హృదయము కలదియు, మేఖలాలంకృత మధ్యమయు, శ్రీశైలస్థల నివాసినియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్పూరాగరు కుంకుమాఙ్కిత కుచాం కర్పూరవర్ణస్థితాం
కృష్టోత్కృష్ట సుకృష్ట కర్మదహనాం కామేశ్వరీం కామినీమ్।
కామాక్షీం కరుణారసార్ద్ర హృదయాం కల్పాన్తరస్థాయినీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 8

తా. కర్పూరము అగరు కుంకుమము మొదలగు ద్రవ్యములచేత అలంకరింపబడిన కుచమండలము కలదియు, కర్పూరవర్ణస్థితయు, మిక్కిలి కఠినమైన కర్మఫలములను దహించునదియు, కామేశ్వరియు, కామినియు, కామాక్షియు, కరుణారసార్ద్ర హృదయయు, కల్పాంతరస్థాయినియు, శ్రీశైలస్థల నివాసినియు భగవతియు, శ్రీమాతయు నగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

గాయత్రీం గరుడధ్వజాం గగనగాం గాన్ధర్వగాన ప్రియాం
గమ్భీరాం గజగామినీం గిరిసుతాం గన్ధాక్షతాలంకృతామ్।
గఙ్గా గౌతమ గర్గసంనుతపదాంగాం గౌతమీం గోమతీం
శ్రీశైలస్థలవాసినీం భగవతీం శ్రీమాతరం భావయే॥ 9

తా. గాయత్రి స్వరూపిణియు, లక్ష్మీదేవియు, ఆకాశయానము చేయునట్టిదియు, గాంధర్వగానమునందు ప్రీతికలదియు, గంభీరయు, గజగామినియు, గిరిసుతయు, గంధాక్షలచేత అలంకరించుకున్నదియు, గంగా గౌతమ గర్గులచేత నుతింపబడిన పాదములు కలదియు గోగౌతమీ రూపిణియు గోమతీరూపిణియు శ్రీశైలస్థల నివాసినియు భగవతియు శ్రీమాతయునగు భ్రమరాంబాదేవిని భజించుచున్నాను.

భ్రమరాంబాష్టకం సంపూర్ణమ్.

శ్రీః

ద్వాదశలింగ స్తోత్రమ్

సౌరాష్ట్రదేశే వసుధావకాశే
జ్యోతిర్మయం చన్ద్రకలావతంసమ్।
భక్తిప్రదానాయ కృతావతారం
తం సోమనాథం శరణం ప్రపద్యే॥ 1

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. భూమండలమున సౌరాష్ట్రదేశమున ఆకాలమున నుద్భవించిన జ్యోతిర్మయుడును, చంద్రకళ శిరోభూషణముగా కలవాడును, భక్తుల ననుగ్రహింప నవతరించినవాడును అగు సోమేశ్వరుని శరణుపొందెదను

శ్రీశైలశృంగే వివిధ ప్రసఙ్గే
శేషాద్రి శృఙ్గేఽపి సదా వసన్తమ్।
తమర్జునం మల్లికపూర్వమేనం
నమామి సంసార సముద్రసేతుమ్॥ 2

తా. వివిధ ప్రసంగములుగల శ్రీశైలశిఖరమున శేషాద్రిశిఖరమున సదా నివశించువాడును, సంసారసముద్రమును దాటుటకు సేతువైనవాడును అగు శ్రీశైల మల్లికార్జునునకు నమస్కారము

అవన్తికాయాం విహితావతారం
ముక్తిప్రదానాయ చ సజ్జనానామ్।
అకాలమృత్యోః పరిరక్షణార్థం
వన్దే మహాకాలమహం సురేశమ్॥ 3

తా. సజ్జనులకు ముక్తినొసగుటకై అవంతి (ఉజ్జయిని)యం దవతరించినవాడును, పరేశుడునగు మహాకాళేశ్వరునకు అకాలమృత్యువును పరిహరింపగోరి నమస్కరింతును.

కావేరికా నర్మదయోః పవిత్రే
సమాగమే సజ్జనతారణాయ।
సదైవ మాన్ధాతృపురే వసన్త-
మోంకారమీశం శివమేకమీడే॥ 4

తా. పవిత్రమగు కావేరీ నర్మదానదుల సంగమస్థలమున మాంధాతృపురమున సజ్జనులను తరింపజేయుట కవతరించిన ఓంకారేశ్వరుని స్తుతింతును.

పూర్వోత్తరే పారలికాభిధానే
సదాశివం తం గిరిజాసమేతమ్।
సురాసురారాధిత పాదపద్మం
శ్రీవైద్యనాథం సతతం స్మరామి॥ 5

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. పూర్వోత్తర దిగ్భాగమున (ఈశాన్య) పారలిక నగరమున (పరలి) పార్వతీదేవితో నుండి, సురాసురులచే ఆరాధింపబడు పాదపద్మములు కలిగి, సదా శివస్వరూపమున నున్న వైద్యనాథుని ఎల్లపుడును స్మరింతును.

ఆమర్దసంజ్ఞే నగరే చ రమ్యే
విభూషితాంగం వివిధైశ్చ భోగైః।
సద్భుక్తి ముక్తి ప్రదమీశ మేకం
శ్రీ నాగనాథం శరణం ప్రపద్యే॥ 6

తా రమ్యమగు ఆమర్దనగరమున అవతరించి పాము పడగలన్న భూషణములచే నలంకృతుడై సేవించువారికి భుక్తిముక్తుల నొసగు శ్రీనాగనాథుని శరణు వేడెదను.

సానన్ద మానన్దవనే వసన్త-
మానన్ద కన్దం హతపాప బృన్దమ్।
వారాణసీ నాథమనాథ నాథం
శ్రీ విశ్వనాథం శరణం ప్రపద్యే॥ 7

తా: ఆనందముతో ఆనందవనమున (కాశీ) నివసించువాడును, ఆనంద కంద రూపుడును, పాపములను నశింపజేయువాడును, పార్వతీ సమేతుడును, వారాణసీ నివాసియునగు అనాథనాథుడు శ్రీ విశ్వనాథుని శరణు వేడెదను.

యో డాకినీ శాకిని కాసమాజే
నిషేవ్యమాణః పిశితాశనైశ్చ।
సదైవ భీమాది పదప్రసిద్ధం
తం శంకరం భక్తహితం నమామి॥ 8

తా. డాకినీ శాకినీ యోగినీ సమాజమున నుండి రాక్షసులచే సేవింపపడువాడును, భక్తులకు హితుడును అగు భీమేశ్వరునికి సదా నమస్కరింతును.

శ్రీ తామ్రపర్ణీ జలరాశి యోగే
నిబధ్య సేతుం నిశి బిల్వపత్రైః।
శ్రీరామ చన్ద్రేణ సమర్చితం తం
రామేశ్వరాఖ్యం సతతం నమామి॥ 9

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తామ్రపర్ణీనది సాగరమున సంగమించుచోట, శ్రీరాముడు సేతువును నిర్మించి, రాత్రి బిల్వదళములచే పూజించిన రామేశ్వరున కెల్లవేళల నమస్కరింతును.

సింహాద్రి పార్శ్వేఽపి తటే రమన్తం
గోదావరీ తీర పవిత్ర దేశే।
యద్దర్శనాత్పాతక జాతనాశః
ప్రజాయతే త్ర్యమ్బకమీశ మీడే॥ 10

తా. గోదావరీ పవిత్ర తీర ప్రదేశమున సింహాద్రి పార్శ్వమున నివసించుచున్నవాడును, తన్ను దర్శించువారి పాతకములను నశింపజేయువాడును అగు త్ర్యంబకేశ్వరుని స్తుతించును.

హిమాద్రి పార్శ్వేఽపి తటే రమన్తం
సంపూజ్యమానం సతతం మునీన్ద్రైః।
సురాసురైర్యక్షమహోరగాద్యైః
కేదారసంజ్ఞం శివమీశమీడే॥ 11

తా. హిమవత్పర్వత సానుప్రదేశమున నివసించువాడును, మునీంద్రులచేతను, సురాసుర, యక్ష, నాగుల చేతను పూజింపబడుచున్నవాడును అగు కేదారేశ్వరుని కొనియాడుదును

ఏలా పురీరమ్య శివాలయేఽస్మి-
న్సముల్లసన్తం త్రిజగద్వరేణ్యమ్।
వన్దే మహోదార తరస్వభావం
సదాశివం తం ధిషణేశ్వరాఖ్యమ్॥ 12

తా ఏలాపురమందలి శివాలయమున ఉల్లసించుచు, ముల్లోకములందును వరేణ్యుడై, ఉదారస్వభావము కలిగి ధిషణేశ్వర నామమున ఉన్న సదాశివుని నమస్కరింతును.

ఏతాని లిఙ్గాని సదైవ మర్త్యాః
ప్రాతః పఠన్తోఽమలమానసాశ్చ।
తే పుత్త్రపౌత్త్రైశ్చ ధనైరుదారైః
సత్కీర్త్తి భాజః సుఖినో భవన్తి॥ 13

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. మానవులు నిర్మలచిత్తముతో ఈ (ద్వాదశ) లింగముల స్తోత్రములను సదా ప్రాతఃకాలమున పఠించిన యెడల, ధనధాన్యములు కలిగి, కీర్తిని పొంది పుత్రపౌత్రులతో సుఖములననుభవింతురు.

ద్వాదశలింగ స్తోత్రం సంపూర్ణమ్

శ్రీః

శివపంచాక్షర స్తోత్రమ్

నాగేంద్రహారాయ త్రి(వి)లోచనాయ
భస్మాంగ రాగాయ మహేశ్వరాయ।
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై నకారాయ నమశ్శివాయ॥ 1

తా. నాగేంద్రహారములు కలవాడు, త్రిలోచనుడు, భస్మాంగరాగుడు, మహేశ్వరుడు, నిత్యుడు, శుద్ధుడు, దిగంబరుడు: అట్టి నకారస్వరూపుడగు శివునకు నమస్కారము.

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ,
మందారముఖ్య బహుపుష్ప సుపూజితాయ
తస్మై మకారమహితాయ నమశ్శివాయ. 2

తా. మందాకినీ పవిత్ర జలములతో సమకూర్పబడిన చందనమలది కొన్నవాడు, నందీశ్వరాది ప్రథమగణనాథుడైన మహేశ్వరుడు, మందారముఖ్యమైన బహుపుష్పములచేత పూజింపబడిన వాడు; అటువంటి మకారస్వరూపుడగు శివునకు నమస్కారము.

శివాయ గౌరీ వదనారవింద సూర్యాయ దక్షాధ్వర నాశనాయ।
శ్రీ నీలకంఠాయ వృషధ్వజాయ తస్మై శికారాయ నమశ్శివాయ. 3

తా. పరమశివుడు, గౌరీదేవి ముఖమను పద్మమునకు సూర్యునివంటివాడు, దక్షుని యజ్ఞమును నశింపచేసినవాడు, నీలకంఠుడు, వృషకేతనుడు; అటువంటి శికారస్వరూపుడగు శివునకు నమస్కారము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వసిష్ఠకుంభోద్భవ గౌతమాది(ర్య) మునీంద్ర దేవార్చిత శేఖరాయ।
చంద్రార్క వైశ్వానరలోచనాయ తస్మై వకారాయ నమశ్శివాయ. 4

తా. వశిష్ఠ అగస్త్య గౌతమాది మునిశ్రేష్ఠులచేతను దేవతల చేతను అర్చింపబడిన శిరస్సుగలవాడు, చంద్రసూర్యాగ్నులు లోచనములుగా కలవాడు, అటువంటి వకార స్వరూపుడగు శివునకు నమస్కారము.

యక్ష స్వరూపాయ జటాధరాయ పినాక హస్తాయ సనాతనాయ।
దివ్యాయ దేవాయ దిగంబరాయ తస్మై యకారాయ నమశ్శివాయ. 5

తా. యక్షస్వరూపుడు, జటాధరుడు, పినాకపాణి, సనాతనుడు, సుదివ్యదైవతమూర్తి దిగంబరుడగు శివునకు నమస్కారము.

పంచాక్షర మిదం పుణ్యం యః పఠేచ్ఛివసన్నిధౌ।
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే. 6

తా. పుణ్యప్రదమైన యీ పంచాక్షరస్తోత్రమును శివసన్నిధి యందెవ్వడు పఠించునో వానికి శివలోకము లభించును, శివునికి మోదము కలుగును.

శివపంచాక్షర స్తోత్రం సంపూర్ణమ్

శ్రీః

ఉమామహేశ్వర స్తోత్రమ్

నమశ్శివాభ్యాం నవయౌవనాభ్యాం పరస్పరాశ్లిష్టవపుర్ధరాభ్యాం।
నగేంద్రకన్యా వృషకేతనాభ్యాం నమో నమశ్శంకర
పార్వతీభ్యాం॥ ౧

తా. శివులకు (శివా, శివ) నమస్కారము. (నిత్య) నవయౌవనులును పరస్పరము ఆలింగనము చేసికొన్న శరీరములను ధరించినవారును, హిమగిరి కన్యా వృషభకేతనులగు పార్వతీ శంకరులకు మరల మరల నమస్కారములు.

నమశ్శివాభ్యాం సరసోత్సవాభ్యాం నమస్కృతాభీష్ట వరప్రదాభ్యాం।
నారాయణే నార్చిత పాదుకాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యాం॥ ౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శివులకు (శివా, శివ) నమస్కారము. సరసోత్సవులును, నమస్కరించిన వారి అభీష్టమును వరముగా ప్రదానము చేయువారును, నారాయణునిచేత అర్చింపబడిన పాదుకలు కలవారును అగు పార్వతీ శంకరులకు మరల మరల నమస్కారములు.

నమశ్శివాభ్యాం వృషవాహనాభ్యాం విరించి విష్ణ్వింద్ర సుపూజి
తాభ్యాం।
విభూతిపాటీర విలేపనాభ్యాం నమోనమ శ్శంకర పార్వతీభ్యాం॥ 3

తా. శివులకు నమస్కారము. వృషభము వాహనముగా కలవారును, బ్రహ్మ విష్ణు మహేంద్రులచేత చక్కగా పూజింపబడినవారును, శరీరమునందు పాటీర (చందనము) విభూతులను అలదుకొన్నవారును అగు పార్వతీ శంకరులకు మరల మరల నమస్కారములు.

నమశ్శివాభ్యాం జగదీశ్వరాభ్యాం జగత్పతిభ్యాం జయవిగ్రహాభ్యాం।
జంభారి ముఖ్యైరభి వందితాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యాం॥ ౪

తా. శివులకు నమస్కారము. జగదీశ్వరులును జగత్పితురులును మంగళ స్వరూపులును ఇంద్రాదిముఖ్యులచేత అభివందితులును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారములు.

నమశ్శివాభ్యాం పరమౌషధాభ్యాం పంచాక్షరీ పంజర రంజి
తాభ్యామ్
ప్రపంచ సృష్టి స్థితి సంహృతాభ్యాం నమోనమశ్శంకర
పార్వతీభ్యాం॥ ౫

తా. శివులకు నమస్కారము, (సంసారబాధితులకు) పరమౌషధమైనవారును పంచాక్షరీ మంత్రపంజరమునకు శోభను చేకూర్చువారును, ప్రపంచ సృష్టిస్థితిలయములకు కారకులును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారములు.

నమశ్శివాభ్యా మతి సుందరాభ్యా మత్యంత మాసక్త హృదం
బుజాభ్యామ్,
అశేష లోకైక హితంకరాభ్యాం నమోనమశ్శంకర
పార్వతీభ్యామ్॥ ౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శివులకు నమస్కారము. అతి సుందరులును, అత్యంతమును ఆసక్తమైన హృదంబుజములు కలవారును, లోకమునకు అశేషమైన హితమును చేయువారును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారము.

నమశ్శివాభ్యాం కలినాశనాభ్యాం కంకాళ కల్యాణ వపుర్ధరాభ్యామ్।
కైలాస శైలస్థిత దేవతాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యామ్॥ ౭

తా. శివులకు నమస్కారము. కలిదోషనివారకులును, కల్యాణప్రదము కంకాళ భూషణము (షట్టెల పేరులను) అగు శరీరములను ధరించినవారును కైలాసగిరి యందున్న దేవతామూర్తులును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారము.

నమశ్శివాభ్యా మశుభాపహాభ్యా మశేష లోకైక విశేషితాభ్యామ్।
అకుంఠితాభ్యాం స్మృతి సంభృతాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యామ్॥ ౮

తా. శివులకు నమస్కారము. అశుభమును పరిహరించువారును, అశేష లోకములకు ఏకైకమైన విశేషాలంకారమువంటి వారును, అకుంఠితులును, స్మృతి సంభృతులును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారము.

నమశ్శివాభ్యాం రథవాహనాభ్యాం రవీందు వైశ్వానర
లోచనాభ్యామ్।
రాకాశశాంకాభ ముఖాంబుజాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యామ్॥ ౯

తా. శివులకు నమస్కారము, రథవాహనులును, సూర్యచంద్రాగ్నులను నేత్రములుగా కలవారును, పూర్ణచంద్రునివంటి ముఖపద్మములు కలవారును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారములు.

నమశ్శివాభ్యాం జటిలం ధరాభ్యాం జరామృతిభ్యాం చ వివర్జి
తాభ్యామ్।
జనార్దనాబ్జోద్భవ పూజితాభ్యామ్ నమోనమ శ్శంకర
పార్వతీభ్యామ్॥ ౧౦

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శివులకు నమస్కారము. జడలు ధరించినవారును, జరామృత్యువులను జయించినవారును, జనార్దన అబ్జభవులచేత పూజింపబడినవారును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారము.

నమశ్శివాభ్యాం విషమేక్షణాభ్యాం బిల్వాచ్ఛదా మల్లికదామ
భృద్భ్యామ్।
శోభావతీ శాంతవతీశ్వరాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యామ్॥ ౧౧

తా. శివులకు నమస్కారము. విషమేక్షణులును, మల్లికా బిల్వదామములను ధరించినవారును, శోభావతీ శాంతవతీశ్వరులును అగు పార్వతీశంకరులకు మరలమరల నమస్కారము.

నమశ్శివాభ్యాం పశుపాలకాభ్యాం జగత్త్రయీ రక్షణబద్ధ
హృద్భ్యామ్।
సమస్తదేవాసుర పూజితాభ్యాం నమోనమ శ్శంకర
పార్వతీభ్యామ్॥ ౧౨

తా. శివులకు నమస్కారము. పశుపాలకులును జగత్త్రయమును రక్షించుట యందు బద్ధమైన హృదయములు కలవారును, సమస్త దేవదానవులచేత పూజింపబడిన వారును అగు పార్వతీశంకరులకు మరల మరల నమస్కారములు.

స్తోత్రం త్రిసంధ్యం శివపార్వతీభ్యాం భక్త్యాపఠేద్ ద్వాదశకంనరోయః
ససర్వ సౌభాగ్య ఫలాని భుక్తే శతాయురంతే శివలోకమేతి॥ ౧౩

తా. శివపార్వతులను గురించిన యీ పన్నెండు శ్లోకముల స్తోత్రమును ఎవ్వడు భక్తితో త్రిసంధ్యలయందును పఠించునో వాడు సర్వసౌభాగ్య ఫలములను శతాయుస్సును అనుభవించి అంత్యమున శివలోకమును చేరును.

ఉమామహేశ్వర స్తోత్రమ్ సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

దక్షిణామూర్తి (స్తోత్రమ్) స్తవరాజమ్

ఉపాసకానాం యదు పాసనీయ ముపాత్తవాసం వటశాఖిమూలే।
తద్ధామ దాక్షిణ్య జుషాస్వమూర్త్యా జాగర్తు చిత్తే మమ
బోధరూపమ్॥ ౧

తా. ఉపాసకుల కుపాసనీయుడును, వటవృక్షమూలమున నివసించువాడును, దాక్షిణ్యరూపమగు తేజోమూర్తియు నగు దక్షిణామూర్తి బోధరూపుడై నా హృదయమున మెలగును గాక।

అద్రాక్షమక్షీణ దయానిధాన మాచార్యమాద్యం వటమూలభాగే।
మౌనేన మందస్మిత భూషితేన మహర్షిలోకస్య తమోనుదంతమ్॥ ౨

తా. అధికమైన కరుణకు నిధానమును, వటమూలమున నుండు ఆచార్యోత్తముడును, మందస్మితముతోడి మౌనముతో మహర్షుల తమోగుణమును నశింపజేయువాడునగు దక్షిణామూర్తిని కనుగొంటిని.

విద్రావితాశేషతమోగుణేన ముద్రావిశేషేణ ముహుర్మునీనాం।
నిరస్యమాయాం దయయా విధత్తే దేవో మహాంతస్తత్త్వమసీతి
బోధమ్॥ 3

తా. తమోగుణమును సర్వమును తరిమివేయు ముద్రావిశేషముచే మాటిమాటికిని మాయను నశింపజేసి, దయతో, మునులకు "తత్త్వమసి" అని బోధించుచుండు ఉత్తముడగు దేవుడు నన్ననుగ్రహించునుగాక!

అపారకారుణ్య సుధాతరంగైరపాంగపాతైరవలోకయంతమ్।
కఠోర సంసార నిదాఘతప్తాన్మునీనహం నౌమి గురుం
గురూణామ్. ౪

తా. అంతములేని కారుణ్యామృతమును ప్రసరింపజేయు దృష్టులతో - క్రూరమగు సంసారమను వేసవిచే తపించిన మునులను చూచుచున్నట్టి - గురువులకు గురువైనట్టి దక్షిణామూర్తిని నమస్కరింతును.

మమాద్య దేవో వటమూలవాసీ కృపావిశేషాత్కృత సన్నిధానః।
ఓంకార రూపాముపదిశ్య విద్యామావిద్యకధ్వాంతమపాకరోతు॥ ౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. వటమూల వాసియగు దేవుడిపుడు తన కృపావిశేషమువలన సన్నిధానమును పొంది, ఓంకార రూపమగు విద్యనుపదేశించి అవిద్యాంధకారమును నశింపచేయునుగాక।

కలాభిరిందోరివ కల్పితాంగ ముక్తాకలాపైరివ బద్ధమూర్తిమ్।
అలోకయే దేశిక మప్రమేయ మనాద్య విద్యా తిమిరప్రభాతమ్॥ ౬

తా. చంద్రుని కళలవలెనున్న ముక్తాకలాపములచే బద్ధమైనట్లు ఉన్న శరీరము కలవాడును, అనాద్యవిద్యా తిమిరమునకు ప్రభాతమైనవాడును, అప్రమేయుడు నగు దేశికుని దర్శింతును.

స్వదక్ష జానుస్థిత వామపాదం పాదోదరాలంకృత యోగపట్టమ్।
అపస్మృతే రాహితపాదమంగే ప్రణౌమి దేవం ప్రణిధానవంతమ్॥ ౭

తా. తన కుడి మోకాలు క్రింద ఎడమ పాదమునుంచి, ఆ కాలి మధ్యమున యోగపట్టమును బంధించి, అంగమున ఆహితపాదుడై, ప్రణిధానమునకు మూలమైన దక్షిణామూర్తి దేవునికి నమస్కారము.

తత్త్వార్థ మంతేవ సతామృషీణాం యువాఽపియః సన్నుపదేష్టుమీష్టే।
ప్రణౌమితం ప్రాక్తన పుణ్యజాలై రాచార్య మాశ్చర్య గుణాధివాసమ్॥ ౮

తా. తాను యువకుడేయైనను శిష్యులగు మహామునులకు తత్త్వార్థము నుపదేశించిన దక్షిణామూర్తి ఆశ్చర్యమునకు నిధానము, నా పూర్వపుణ్యమువల్ల నా కాచార్యుడగు అతనికి నమస్కరింతును.

ఏకేన ముద్రాంపరశుంకరేణ చాన్యేన మృగం దధానః।
స్వజానువిన్యస్త కరః పురస్తాదాచార్య చూడామణి రావిరస్తు॥ ౯

తా. ఒక చేతితో ముద్రను పరశువును, వేరొక చేతితో మృగమును ధరించి స్వ జానువిన్యస్తకరుడైయుండు ఆచార్యచూడామణి నా యెదుట ప్రత్యక్షమగునుగాక।

ఆలేపవంతం మదనాంగ భూత్యా శార్దూల కృత్త్యాపరిధానవంతం।
ఆలోక యే కంచన దేశికేంద్ర మజ్ఞాన వారాకర బాడబాగ్నిమ్॥

తా. మన్మథుని భస్మమును పూసికొని, పులితోలు ధరించి, అజ్ఞాన సముద్రమునకు బడబాగ్నియైన ఒకానొక గురుదేవుని (దక్షిణామూర్తి) చూచుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చారుస్మితం సోమకలావతంసం వీణాధరం వ్యక్తజటా కలాపమ్।
ఉపాసతే కేచన యోగిన స్త్వాముపాత్తనాదానుభవ ప్రమోదమ్. ౧౧

తా. ఎర్రని పెదవియందు చక్కని చిరునవ్వులో, జటాకలాపముతో ప్రకాశించుచు, వీణను ధరించి నాదానుభవమున ప్రమోదమును పొందుచునున్న నిన్ను కొందరు యోగులు మాత్రమే ఉపాసింపగలరు.

ఉపాసతేయం మునయః శుకాద్యా నిరాశిషో నిర్మమతాధివాసాః।
తం దక్షిణామూర్తి తనుం మహేశ ముపాస్మహే మోహమహార్తి
శాంత్యై॥ ౧౨

తా. నిరాశులును, నిర్మములును అగు శుకాదిమహాములు లెవ్వని నుపాసించుచుందురో, దక్షిణామూర్తి రూపమును ధరించిన ఆ మహేశ్వరుని మా మోహార్తి శాంతిపొందుటకయి ఉపాసింతుము.

కాంత్యానిందిత కుంద కందళవపుర్న్యగ్రోధమూలేవస
న్కారుణ్యామృతవారిభి ర్మునిజనం సంభావయన్వీక్షితైః।
మోహధ్వాంత విభేదనం విరచియన్బోధేనతత్తాదృశా
దేవ స్తత్త్వ మసీతి బోధయతు మాం ముద్రావతా పాణినా॥ ౧౩

తా. మల్లెపూచాయ కలిగి, వటమూలమున నివసించుచు, కారుణ్యామృతధారలను వర్షించు చూపులతో మునిజనులను సంభావించుచు, సాటిలేని బోధనలవలన మోహాంధకారమును నశింపజేయుచునుండు దేవుడు చిన్ముద్రగల పాణితో నాకు 'తత్త్వమసి' అని బోధించునుగాక.

అగౌరగాత్రై రలలాటనేత్రైర శాంతవేషై రభుజంగభూషైః।
అబోధముద్రై రనపాస్తనిద్రై రపూర్ణ కామైరమరైరలం నః॥ ౧౪

తా. గౌరవర్ణ శరీరము లేనివారును, లలాట నేత్రము లేనివారును, శాంత వేషులు కానివారును, భుజంగభూషణులు కానివారును, బోధముద్ర లేనివారును, నిద్ర (అవిద్య) నశింపనివారును, పూర్ణకాములు కానివారు నగు దేవతలవలని ఏమి ప్రయోజనము?

దైవతాని కతిసంతి చావనౌనైవ తాని మనసోమతానిమే।
దీక్షితం జడధియా మనుగ్రహే దక్షిణాభి ముఖమేవ దైవతమ్॥ ౧౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఎందరో దేవతలున్నారు. కాని వారెవ్వరును నా మనస్సునకు నచ్చలేదు. జడమతుల ననుగ్రహించుటకు దీక్షవహించిన దక్షిణామూర్తి దేవునే నేను ఆశ్రయింతును.

ముదితాయ ముగ్ధశశినావతంసినే భసితావలేప రమణీయమూర్తయే।
జగదింద్రజాల రచనాపటీయసే మహసే నమోఽస్తువట
మూలవాసినే ౧౬

తా. ముగ్ధశశాంకుని తలపై ధరించి ముదితుడగువాడును, శరీరమున భస్మము పూసికొన్నవాడును, జగదింద్రజాలమున సమర్థుడును, వటమూలమున వసించువాడును, తేజోమూర్తియు నగు దక్షిణామూర్తికి నమస్కారము.

వ్యాలంబినీభిః పరితోజటాభిః కళావిశేషేణ కళాధరేణ।
పశ్యల్లలాటేన ముఖేందునా చ ప్రకాశసే చేతసి నిర్మలానామ్॥ ౧౭

తా. ఓ దేవా! నీవు ప్రలంబమానములగు జడలతోను, కళావిశేషముతోడి చంద్రునితోను, మూడవకన్నుగల లలాట ముఖచంద్రునితోను నిర్మలుల మనస్సులందు ప్రకాశింతువు.

ఉపాసకనాం త్వముమాసహాయః పూర్ణేందుభావం ప్రకటీకరోషి।
యదద్య తే దర్శన మాత్రతో మే ద్రవత్యహో మానసచంద్రకాంతః॥

తా. దేవా! ఉపాసకులకు ఉమాసహాయుడవగు నీవు పూర్ణచంద్ర భావమును వెల్లడించుచున్నావు. నీ దర్శన మాత్రముననే నా మానసమనెడి చంద్రకాంతము ద్రవించుచున్నది.

యస్తే ప్రసన్నామను సందధానో మూర్తింముదాముగ్ధశశాంశమౌలేః।
ఐశ్వర్య మాయు ర్లభతేచ విద్యా
మంతే చ వేదాంత మహారహస్యమ్॥ ౧౯

తా. ముగ్ధచంద్రకళ మౌళిపైగల నీ ప్రసన్నస్వరూపము నెవ్వడానందముతో అనుసంధానము చేయునో, వాడైశ్వర్యమును, ఆయుర్విద్యలను పొందును. అంతమునందు వేదాంత మహారహస్యమును గ్రహించును.

దక్షిణామూర్తి (స్తోత్రమ్) నవరాజమ్ సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్ (అష్టకమ్)

(వ్యాఖ్యానము : శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు)

అవతారిక :

శ్రీ శంకర భగవత్పాదులవారు ఉపనిషత్సారముగ శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమును రచించిరి. ఈ స్తోత్రము అద్వైత సిద్ధాంతమునకు పీఠికా రూపముగా నున్నది. సిద్ధాంత కల్పభూజము మాత్రమేగాక, శాంతరస సిద్ధి గల మహాకావ్యమై కేవలం కవితా పాటవము నందు శ్రీ శంకర భగవత్పాదులకు వాల్మీకి వ్యాసులతో తుల్యమైన స్థానమును కల్పించినది.

ఈ స్తోత్రమునకు శ్రీ సురేశ్వరాచార్యులవారు మానసోల్లాసమను వార్తికమును రచించిరి. ఈ వార్తిక శ్లోకములకు రామతీర్థులను పరివ్రాజకులు టీకాతాత్పర్య వ్యాఖ్యానములను రచించిరి. స్వయం ప్రకాశయతీంద్రులను వారు తత్త్వసుధయను మరియొక వ్యాఖ్యానమును రచించిరి.

ఈ స్తోత్రమునకు స్తుతిరూపము దక్షిణామూర్తి యగుటచేత దీనికి దక్షిణామూర్తి స్తోత్రమను పేరు వచ్చినది.

దక్షిణామూర్తి యనగా దాక్షిణ్య వృత్తి కలవాడు. అనగా జీవకారుణ్యమూర్తి యని భావము. అజ్ఞానులైన జీవులను సముద్ధరించుటకై కారుణ్యము.

దక్షిణాముఖుడైన శివుడు దక్షిణామూర్తి. దేవతా దక్షిణాஉஉస్యో. (యాజుషీయ దక్షిణామూర్త్యుపనిషత్). (శేముషీ దక్షిణా ప్రోక్తా సా యస్యాభీక్షణే ముఖం, దక్షిణాభిముఖః ప్రోక్త శ్శివోஉసౌ బ్రహ్మవాదిభిః). మహాన్యాసమున దక్షిణాంగ ముఖుడైన రుద్రుని ధ్యానమిట్లున్నది.

కాలాభ్రభ్రమరాంజనద్యుతినిభవ్యావర్త పింగేక్షణం
కర్ణోద్భాసిత భోగి భూషణమణి ప్రోద్భిన్న దంష్ట్రాంకురం।
సర్పప్రోతకపాల శుక్తిశకలవ్యాకీర్ణమాశేఖరం
వందే దక్షిణమీశ్వరస్య కుటిల భ్రూ భంగ రౌద్రమ్ముఖం॥ మరియు "ఓం వామదేవాయనమః.... మనోన్మనాయనమః" అను వైదిక మంత్రము శివుని దక్షిణ ముఖమునకు చెందినదే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దక్షిణాయేతి శ్రీవిష్ణు సహస్రనామ భాష్యే దక్షతె వర్ధత ఇతి దక్షిణః॥ ప్రవృద్ధశ్శక్తశ్శీఘ్ర కారీచ। త్రయం చైవ పరస్మిన్నియతిమతి దక్షిణః। అథవాదక్షతె గచ్ఛతి హీనస్తీతివాదక్షిణః। దక్షగతి హింసనయో రితి ధాతుపాఠాత్. అథవా—దక్షిణ దిగభిముఖః ఉదఙ్ముఖస్థితసనకాదీనాంవాత్సల్యేనోపదేష్టృత్వాత్॥ మృత్యుంజయత్వేన స్వాతంత్ర్యాద్వా, తథోపవిష్టః। అథవా—అవైషమ్యవృత్యా సర్వత్రతుల్యః అవైషమ్య వృత్తిః తత్తత్ప్రాణి కర్మానుసారిఫలదాతృత్వరూపా। కర్మచసుకృత దుష్కృతాత్మకం అనుసరణంచ క్వచిత్థ్రిత కల్పవృక్ష ఫలగ్రహణార్థం వృక్షసమీపగమనే క్షణాది వ్యాపార విశేషవత్ భగవతః పరిచర్యారూప వ్యాపారవిశేషః। తుల్యోనేకత్ర దక్షిణ ఇత్యాలంకారికాః। అథవా సర్వాపేక్షయా మహాన్। "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతితస్మై। తగ్ హదేవమాత్మబుద్ధి ప్రకాశం। ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే" ఇతిశ్రుతిః। దక్షిణె సరళోదార ఇతికోశశ్చ। అథవా సృష్టి స్థిత్యంత విరచన నిపుణః।

దక్షిణామూర్తిః—దక్షిణా — దక్షిణదిగభిముఖా మూర్తి ర్విగ్రహోయస్య। మూర్తి కాఠిన్యదేహయోః స్వయంప్రకాశయతి విరచిత తత్త్వసుధాయాంతు। దక్షిణః సృష్టిస్థిత్యంత విరచన నిపుణః। సచాసౌపరమార్థతోఽమూర్తిశ్చ అకారవిశేషరహితః। "అస్థూల మనణ్వేత్యేతిశ్రుతేః" మూర్తిః ఘనరూపం ధారణాసమర్థం చరాచర లక్షణం।

"తాభ్యోభితప్తాభ్యోమూర్తి రజాయత ఇతిశ్రుతేః" అథవా, దేహసంస్థాన లక్షణామూర్ఛితాంగామూర్తిః। మూర్ఛతి వా మూర్తిః॥

"ఏకోనిత్యశ్శివోవ్యాపీ దక్షిణామూర్తి రూపధృత్। స ఏవసర్వజగతాం కర్తా హర్తాచపాలకః"॥ "పురాకైలాస శిఖరే విశ్వరూపోవిరాట్ఛివః। దక్షిణామూర్తి రూపంతుకృత్వావటతలేస్థితః। ఋషీశ్వరాణాం దేవానాం జ్ఞానార్థం పరమేశ్వరి। దక్షిణా మూర్తి రూపోహి సర్వదేవ స్వరూపధృత్॥ అవతేర్ణోమహేశాని సచ్చిదానంద విగ్రహః॥

దక్షిణామూర్తిని మేధాదక్షిణామూర్తియని, లక్ష్మీదక్షిణామూర్తియని, సాంబ దక్షిణామూర్తియని, వీరదక్షిణామూర్తియని, అపస్మార నివర్తక దక్షిణామూర్తి యని మంత్రశాస్త్రమున (దక్షిణామ్నాయమున) భిన్న భిన్న మంత్రమూర్తులుగా చూచు చున్నారు.

మరియు మాలామంత్ర మూర్తియనెడు పేరునను దక్షిణామూర్తి మాలా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మంత్రములు కన్పించుచున్నవి. (శుద్ధ దక్షిణామూర్తి, మేధాదక్షిణామూర్తి, విద్యా దక్షిణామూర్తి, లక్ష్మీదక్షిణామూర్తి, వాగేశ్వరాభిధాన శ్రీ దక్షిణామూర్తి, వటమూల నివాసాభిధాన శ్రీ దక్షిణామూర్తి, సాంబదక్షిణామూర్తి, శ్రీహంస దక్షిణామూర్తి, లకుట దక్షిణామూర్తి, చిదంబర దక్షిణామూర్తి, వీర దక్షిణామూర్తి, వీరభద్ర దక్షిణామూర్తి, కీర్తి దక్షిణామూర్తి, బ్రహ్మ దక్షిణామూర్తి, శక్తి దక్షిణామూర్తి, సిద్ధ దక్షిణామూర్తి మాలామంత్రములు). ఇవి ప్రసిద్ధములు.

శ్రీ శంకరభగవత్పాదాచార్యులవారు శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమును మాత్రమే గాక, శ్రీ దక్షిణామూర్తి నవమణిమాలా స్తోత్రము, శ్రీ దక్షిణామూర్తి స్తవరాజంకూడ రచించిరి.

మార్కండేయ మహర్షిని శౌనకాది మహర్షులు ఆయన చిరంజీవిత్వమునకు అనంతమునకు కారణమేమిటని ప్రశ్నింపగా ఆయన దక్షిణామూర్తి ఉపాసనమని చెప్పెను. వారి ప్రార్థనలను మన్నించి ఆయన వారికి శ్రీ దక్షిణామూర్తి ఉపాసనా రహస్యములను వివరించెను.

24, 9, 18, 12 అక్షరములు గల పెక్కు దక్షిణామూర్తి మంత్రములను వివరించెను.

దక్షిణామూర్తి మహామంత్రముల ధ్యాన శ్లోకములు ప్రసిద్ధములుగా ప్రచార మందున్నవి.

స్ఫటిక రజతవర్ణం మౌక్తికీమక్షమాలా। మమృత కలశవిద్యాంజ్ఞానముద్రాంక రాగ్రే దధతమురగకక్షం చంద్రచూడం త్రినేత్రం॥ విధృత వివిధభూషం దక్షిణామూర్తి మీడే॥ శుద్ధస్ఫటిక సంకాశం జటామండల సంయుతం। అక్షమాలాం త్రిశూలంచ దధతం జ్ఞానముద్రికాం। అభయం దధతం హ స్తైర్బిభ్రాణం పుస్తకం శివం। విద్యాం హస్తేన బిభ్రాణం సుధాకలశముత్తరం॥ ముక్తాహార సమోపేతం చంద్రశీర్షం మహేశ్వరం। నమామి దక్షిణామూర్తిం భక్తానాం చింతితప్రదం॥

. శ్రీ దక్షిణామూర్తి ఉపనిషత్తు యజుర్వేదోపనిషత్తు.

ప్రసిద్ధముగా శ్రీ దక్షిణామూర్తి అష్టకమను శ్లోకములు జనశ్రుతిలో నున్నవి. ఈశ్వరో గురురాత్మేతి మూర్తి భేదావిభాగినే। వ్యోమవద్వ్యాప్త దేహాయ దక్షిణామూర్తయే నమః। ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే। నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయేనమః॥

శ్రీ కైలాస నివాసాయ బాలశీతాంశు మౌళయే। మునిభిస్సేవ్యమానాయ దక్షిణామూర్తయేనమః

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వజ్ఞాయ త్రినేత్రాయ శంకరాయ కపర్దినే। గంగాధరాయ శర్వాయ దక్షిణామూర్తయేనమః ౪

ప్రవిలంబితరుక్మాభ జటామండల ధారిణే। ముక్తాయజ్ఞోపవీతాయ దక్షిణామూర్తయేనమః ౫

విన్యస్తసవ్యగుల్ఫాయ దక్షిణోరుప్రదేశకే। నాసాగ్రన్యస్తనేత్రాయ దక్షిణామూర్తయేనమః ౬

స్నిగ్ధకల్మాష కర్షాయ కారుణ్యామృతసింధవే। స్మృతిమాత్రాఘనాశాయ దక్షిణామూర్తయేనమః ౭

కలశంచాక్షమాలాంచ జ్ఞానముద్రాంచ పుస్తకం। కరైశ్చతుర్భిర్దధతే దక్షిణామూర్తయేనమః. ౮

గురవే సర్వలోకానాం భిషజేభవరోగిణాం। నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయేనమః ౯

చిద్ఘనాయమహేశాయ వటమూలనివాసినే। సచ్చిదానందరూపాయ దక్షిణామూర్తయేనమః ౧౦

ఇదం పఠతి యస్స్తోత్రం భక్తి యుక్తః ప్రసన్నధీః। దేవస్యదక్షిణామూర్తేః ప్రసాదం సోధిగచ్ఛతి. (ఇతి దక్షిణామూర్త్యష్టకం)

సచ్చిదానందరూప సదాశివో దక్షిణామూర్తి స్వరూప దివ్యమంగళ విగ్రహాకారేణ అవతారేతి స్పష్టం.

శ్రీ శంకరులు రచించిన దక్షిణామూర్తి స్తోత్రము మాలా మంత్రతుల్యమై ఉపనిషద్రహస్యకలితమై, ఉత్తమ సాహిత్యమై, అద్వైత ధార్మిక సిద్ధాంత స్వరూపమై యొప్పారుచున్నది.

మంగళాచరణ శ్లోకము :

మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్త్వం యువానం
వర్షిష్ఠాం తేవసదృష్టి గణై రావృతం బ్రహ్మనిష్ఠైః
ఆచార్యేంద్ర కరకలిత చిన్ముద్ర మానందమూర్తిం
స్వాత్మారామం ముదిత వదనం దక్షిణామూర్తిమీడే॥

తాత్పర్యము:—"తాను యువకుడై యుండి తన్ను పరివేష్టించి యున్నటువంటి వృద్ధులు. బ్రహ్మనిష్ఠులు నగు శిష్యభూత ఋషిగణమునకు మౌనముతోనే పరబ్రహ్మ తత్త్వమును ప్రకటించుచున్న (ఉపదేశించుచున్న) వాడును, కుడిచేతి తర్జని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంగుష్ఠములను కలుపుటచేత ఏర్పడిన చిన్ముద్రను ధరించినవాడును, ఆనందమూర్తియైనవాడును. స్వాత్మారాముడును, ప్రసన్నవికసితమైన ముఖమువాడును, ఆచార్య పురుషులందు మిక్కిలి శ్రేష్ఠుడును అగు శ్రీ దక్షిణామూర్తిని స్తుతించుచున్నాను." అని తాత్పర్యము.

విశేషములు :

స్వాత్మారాము డనగా తన స్వరూపమునందే క్రీడించుచున్నవాడని యర్థము. శ్రీ దక్షిణామూర్తి యువకుడు. అనగా షోడశాబ్దములవాడు. షోడశ కళాపరిపూర్ణుడన్న మాట. మౌనవ్యాఖ్యానమున పదనాదపూర్వవైఖరీ వాగ్రూపమున బ్రహ్మనిష్ఠులగు మౌనులకు పరతత్త్వమును ప్రకటించి మూలాజ్ఞానము పోగొట్టి జీవకారుణ్యమును నిరూపించెను. ఋషు లిదివరకే బ్రహ్మనిష్ఠులు అనగా బ్రహ్మవృత్తిజ్ఞానులు. కావున వారికి మౌనవ్యాఖ్యానముచేతనే బ్రహ్మస్వరూపజ్ఞాన బోధను కలిగించెను.

పరతత్త్వము జాతిలేనిది, పేరులేనిది, క్రియలేనిది. అందుచేత జాతివాచక శబ్దములు, నామవాచక శబ్దములు, గుణవాచక శబ్దములు, క్రియావాచక శబ్దములు పరతత్త్వమును గురించి చెప్పుటకు ఉపయోగపడలేదు. శబ్దరాశియందు ఈ నాలుగు విధములైన శబ్దములకన్న బోధకు ఉపయోగించు శబ్దములు వేరు లేవు.

పరతత్త్వము రూపము లేనిదగుటవలన ప్రత్యక్షముగా చూపుటకు వీలులేని దయ్యెను. లింగాతీత మగుటచేత అనుమానాది ప్రమాణములచే గ్రహించుటకు కూడ వీలులేనిది

అందుచేత అవాఙ్మానస గోచరమగు పరతత్త్వమును మౌనముతోనే ప్రబోధ చేసి జ్ఞానముద్రను ధరించి చూపిరి. ఆ మౌనవ్యాఖ్యానముచేతనే పరివేష్టించియున్న మునిగణము గురువుల సంకల్పముచేత పరతత్త్వమును తెలిసికొనిరి. వారి సంశయములు పోయినవి.

జ్ఞానముద్ర జీవబ్రహ్మలకు ఏకత్వమును నిరూపించునది.

ఈ ధ్యానశ్లోకమునకు సమీపముగా సంప్రదాయమున మరియొక శ్లోకము ప్రచారమునందున్నది.

శ్లో॥ చిత్రం వట తరోర్మూలే వృద్ధాశ్శిష్యా గురుర్యువా
గురోస్తు మౌనం వ్యాఖ్యానం శిష్యాస్తు ఛిన్నసంశయాః॥

(ఒక మఱ్ఱిచెట్టు క్రింద వృద్ధులైన శిష్యులచే పరివేష్టింపబడి యువకుడైన గురువు కూర్చుండెను. ఆ గురువు మౌనవ్యాఖ్యానము చేయుచుండెను. శిష్యులకు పరబ్రహ్మ తత్త్వము తెలిసి సంశయములు నశించెను. ఇది చిత్రముగా నున్నది.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చిన్ముద్ర యనగా జ్ఞానముద్ర, దానిని గురించిన శ్లోకములు :

శ్లో॥ అంగుష్ఠ తర్జనీయోగ ముద్రావ్యాజేన దేహినాం
శ్రుత్యర్థం బ్రహ్మజీవైక్యం దర్శయన్నోఽవతాచ్ఛివః
అంగుష్ఠ తత్పదం ప్రోక్తం తర్జనీత్వం పదేసితం
తయోరైక్యతయో స్సంధిశ్చిన్ముద్రా సా ప్రకీర్తితాః॥

అంగుష్ఠ (బొటనవ్రేలు) తర్జనీ (చూపుడువ్రేలు) కలిపి చూపుట చిన్ముద్ర, జ్ఞానముద్ర, దీనివలన జీవబ్రహ్మైక్యమును బోధించినట్లు, 'శ్రుత్యర్థం బ్రహ్మజీవైక్యం దర్శయన్' అని చెప్పుటవలన సమస్త శ్రుతులయొక్క తాత్పర్యమున్నూ జీవబ్రహ్మైక్యమని విస్పష్టము. "నోఽవతాచ్ఛివః" అనుటవలన శ్రీ దక్షిణామూర్తి శివావతారమని స్పష్టము.

చిన్ముద్ర జీవబ్రహ్మైక్య బోధకమయి తత్త్వమసి మహావాక్యార్థమును తెల్పుచున్నది. అంగుష్ఠము 'తత్' అను పదచిహ్నము. తర్జని 'త్వం' పద చిహ్నము. రెండును కలపి సంయోగమగుటలో 'అసి' యున్నది. ఇది చిన్ముద్ర.

ప్రత్యేకము:— ఈ దక్షిణామూర్తి స్తోత్రమును ప్రస్థానత్రయ భాష్య పఠన పాఠనములకు ముందుగా చెప్పుట ఆచారము, అప్పుడు ఈ స్తోత్రముతో గురువందనము చేయుట సంప్రదాయము.

గురువులను దక్షిణామూర్తి స్వరూపముగా భక్తితో భావింపవలయుననియు, అట్టి భక్తి శ్రద్ధలు కలవారికి సంశయములు ఛిన్నము కాగలవనియు తెలియునది.

పరతత్త్వమైన పరబ్రహ్మమే దక్షిణామూర్తియని శ్రీ శంకరులు వేదాంత డిండిమమను ప్రకరణ గ్రంథమునందిట్లు మంగళాచరణ శ్లోకమున చెప్పిరి.

"వేదాంత డిండిమా స్తత్త్వ
మేకముద్ఘోష యంతియత్
ఆస్తాం పురస్తాత్తత్తేజో
దక్షిణామూర్తి సంజ్ఞితమ్."

(వేదాంతము లను డిండిమములు ఏది యొకటే తత్త్వమని యుద్ఘోషించుచున్నవో - దక్షిణామూర్తి యను తేజస్సు ముందు నిలుచుగాక)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రథమ శ్లోకము:

అవతారిక:

శ్రీ శంకర భగవత్పాదాచార్యులవారు ఉపనిషణ్మత సిద్ధాంతసారముగ లోకాను గ్రహదృష్టితో శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమును ప్రకరణ గ్రంథముగ రచింపదలచి ఉపనిషణ్మతమునందు ప్రధానమైన జీవబ్రహ్మైక్య సిద్ధాంత విషయమును మోక్ష ప్రయోజనమును, తెలుపుచు ప్రతిపాద్య ప్రతిపాదక భావసంబంధములను, అధికారి యోగ్యతా విషయమును తెలుపుచు యీ ప్రథమ శ్లోకమును రచించిరి.

ఆత్మస్వరూపము పరబ్రహ్మముతో అభిన్నమని చెప్పదలచిరి. కావున పర బ్రహ్మతత్త్వమువలెనే ఆత్మస్వరూపము కూడ అనిర్వచనీయమే. దానిని గురించి చెప్పుట ఎట్లు? ఏది ఆత్మకాదో (అనాత్మ) దానిని నిరూపించి చెప్పి ఇది అనాత్మ— ఆత్మకాదు—అని తెలిపి—పరిశేషన్యాయముచేత ఆత్మస్వరూపమును గ్రహింపవలెనని సూచన చేయుట ఆచార్యులవారి పద్ధతి. ప్రసిద్ధమైన దానిని చెప్పుటవలన అప్రసిద్ధ మైనది వివరింపబడును కదా! కాబట్టి అందరకు ప్రత్యక్షముగా దృశ్యమై జ్ఞానమునకు అవరోధముగా నున్న ప్రపంచమును గూర్చి చెప్పి అది వాస్తవము కాదని దానినుండి ఆత్మబోధ చేయబడుచు ప్రథమ శ్లోకము రచింపబడినది.

శ్లో॥ విశ్వం దర్పణ దృశ్యమాన నగరీతుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథానిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మానమేవాద్వయం
తస్మై శ్రీ గురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥

తాత్పర్యము:

ఆకాశాది పంచభూతాత్మకమును, స్థావరజంగమాత్మకమును అగు ప్రపంచము (పట్టణము-నగరము) ప్రతిబింబితమై అద్దమునందున్నయట్లు ఆత్మయందే యుండును. కాని కామక్రోధ లోభ మోహ మదమాత్సర్యాది గుణ దూషితులకు ఆత్మజ్ఞానము లేమిచే ఆత్మయం దజ్ఞానమే తోచుట యగును. ఈ యజ్ఞానము మాయా వరణ శక్తియే నిద్రపోవునప్పుడు సంస్కారాది సహవాసముచేత మనస్సు కల్పించిన స్వప్న ప్రపంచమంతయు తనకన్న వేరుగా లేనిదై నప్పటికి అజ్ఞానము కారణముగా తనకన్న వెలుపల వేఱుగా దోచువిధముగానే యీ జాగ్రదవస్థలో కన్పించు ప్రపంచ మంతయు కల్పితమే. తనకన్న వేఱుగా కన్పించుట అజ్ఞానము చేతనే. ఇది మాయ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యొక్క విక్షేపశక్తివలన నిట్లు తోచుచున్నది. నిద్రనుండి మేలుకొనునప్పుడు స్వప్న ప్రపంచమంతయు తొలగిపోయి తాను మాత్రమే వుండినట్లు, స్వప్న ప్రపంచము తనలో కల్పితమైనదని తెలిసినట్లు గురూపదేశముచేత జ్ఞానోత్పత్తి కలిగినప్పుడు ప్రపంచమంతయు తనయందే యున్నదని, తనకన్న వేఱుకాదని, తానొకడు మాత్రమే యుంటినని తన కన్న వేఱొకటి లేదని పరమార్థము బోధ యగును.

ఈ విధమైన పరతత్త్వజ్ఞానము భక్తులకు లభించునట్లు జ్ఞానోత్పత్తిహేతువుగా గురుమూర్తి యగు శ్రీ దక్షిణామూర్తికి నా నమస్కారము.

విశేషములు: శ్రీ గురుమూర్తి:

1. (శ్రీ-శ్రీపతిః-గుర్వీమూర్తిః యస్యసః) సచ్చిదానందస్వరూపుడైన పరబ్రహ్మమని భావము.

శ్రీ దక్షిణామూర్తి:

2. శ్రీ యనగా అనాదియైన అచింత్యమైన మాయాశక్తి. అట్టి మాయాశక్తి వలన సృష్టిస్థిత్యంతములందు నిపుణుడు. దక్షిణామూర్తి అనునప్పుడు అకార ప్రశ్లేష చేత అమూర్తియని అర్థము తోచును. అనగా రూపము లేనివాడని, నిర్వికారుడని భావము.

3. అద్వైత సిద్ధాంతమున జీవబ్రహ్మైక్య విషయము చాల ముఖ్యమైనది. బ్రహ్మజ్ఞానవేత్త బ్రహ్మయగును. ఆత్మ, బ్రహ్మ శబ్దములు ఏకార్థబోధకములు. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అని 'అహంబ్రహ్మాస్మి' యని శ్రుతులు చెప్పుచున్నవి. అధిష్ఠానమైన పరతత్త్వముకంటె వేరేమియు లేదు. ఈ భావమంతయు యీ శ్లోకము నందు మూడవపాదమైన "యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయేస్వాత్మానమేవాద్వయం" అనుటలో చెప్పబడినది.

4. జ్ఞానములేని అజ్ఞానదశయందు, ఆత్మను అజ్ఞానమావరించి యుండుటవలన. ఆత్మయే ప్రాణికోటివలె, ఈశ్వరునివలె, ప్రపంచమువలె వేఱు వేఱుగా భావించు చున్నదని, ఆత్మజ్ఞానము కలిగినంతటనే ఆత్మను ఆవరించియున్న అజ్ఞానము పోవుట మాత్రమేగాక దానివలన ఏర్పడినట్టి ప్రాణికోటిత్వ, ఈశ్వరత్వ, విశ్వత్వభ్రమకూడ సంపూర్తిగా నశింపగలదని; ఆనందరూపమైన ఆత్మయొక్కటే యుండునని—అది మోక్షస్థితియని యీ శ్లోకము విశదము చేయుచున్నది.

5. 'విశ్వం దర్పణదృశ్యమాననగరీతుల్యం నిజాంతర్గతం' అని ప్రపంచము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అద్దంలో కన్పించే ప్రపంచమువంటిదని భ్రమకు దృష్టాంతముగా చెప్పిరి. అద్దమందు కలుగు బింబజ్ఞానము భ్రమయని శ్రీభగవత్పాదుల వారి అభిప్రాయము.

6. జగత్తునకు మిథ్యాత్వము నిశ్చితమని పతంజలి మహర్షి కృత పరమార్థ సారమునందిట్లు చెప్పబడినది.

'సత్యమివ జగదసత్యం' మూలప్రకృతే రిదంకృతం యేన।
తంప్రణిపత్యోపేంద్రం వక్ష్యే పరమార్థసారమిదమ్॥

ఈ శ్లోకమున కృతమ్ అనగా దర్శితమ్ అని (వైయాకరణులు) వైద్యనాథుడు వివరించెను. లేనిచో ఆత్మకు వికారిత్వము ప్రసక్తమగును. 'సత్యమివ' ఇవ అనుటచే జగత్తునకు ఆరోపవిషయత్వము స్పష్టపరుపబడుచున్నది. ఏది ఆరోపితమో అది అనృతము. కనుక జగత్తునకు మిథ్యాత్వము నిశ్చితమగుచున్నది. వ్యవహారకాలమున ప్రతీయమానమగుట-పరమార్థ కాలమున ప్రతీయమానము కాకపోవుట.

7. విశ్వందర్పణ దృశ్యమాననగరీతుల్యం నిజాంతర్గతం' అనుటలో అద్దమునకు పరబ్రహ్మమునకు సాదృశ్యము సూచింపబడినది. శుద్ధస్వచ్ఛ, అసంగ, నిత్య వ్యాపియైన పరబ్రహ్మమునకు ప్రపంచమునకు సాదృశ్యము లేదు. అద్దమునందు ప్రతిబింబించిన వస్తువులను చెప్పి బింబ ప్రతిబింబములను 'పంచదశి' కూడ చెప్పినది.

"నిశ్ఛిద్ర దర్పణేభాతి వస్తుగర్భం బృహజ్జగత్,
సచ్చిత్సుఖే తథానానా జగద్గర్భమిదం వియత్.

(పంచదశి. 14-39)

(రంధ్రములేని అద్దమునందు అనేక వస్తువులతోనున్న జగము ప్రతిబింబించినట్లు సచ్చిదానందమయుడైన పరమాత్మయందు విశ్వము తోచుచున్నది)

8. యోగ వాసిష్ఠమున నిర్వాణ ప్రకరణమునం దీ శ్లోకభావములు చెప్పబడినవి.

"ద్యౌఃక్ష్మావాయురథాకాశఃపర్వతా సరితోదిశః।
సన్తి తస్యాం శిలాసాచసుషిరా సమనాగపి.
అప్యత్యంత ఘనాంగాయా స్సునీరంధ్రా కృతేరపి,
విద్వాంతేఽతర్జ గద్బృందం వ్యోమ్నీవ వితతోఽనిలః"

జగత్తు తనయందే లీనమయి యుండగా వెలుపల వేరుగానున్న దానివలె కన్పడుటకు స్వప్న ప్రపంచ విషయమే కారణము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

స్వప్నసమయమున స్వప్నమును అనుభవించువానికి, స్వప్న ప్రపంచము తన యందే లీనమై యున్నప్పటికిని, తనకంటె వేరుగా - భిన్నముగా నున్నట్లు భావించు చున్నాడు. ఇదే ప్రకారముగా - ఆత్మ చైతన్యమూర్తి జాగత్ప్రపంచమంతయు తన యందే ఆరోపింపబడి యుండినప్పటికిన్నీ, దేహాదితాదాత్మ్యవశమువలన - జాగ్రత్ప్ర పంచమును తనకంటె వేరుగా వెలుపలనున్న దానివలె భావించుచున్నాడు.

ఈ భ్రమ ఆత్మజ్ఞానము లభించినపుడు నశించును. అధిష్ఠాన యాథార్థ్యజ్ఞాన పర్యంతము యీ భ్రమ ఉండును.

9. పరబ్రహ్మ పదార్థమునందే విశ్వమంతయు అధ్యస్తమై యున్నదని చెప్పుటకు శ్రుతి ప్రమాణములు, స్మృతి ప్రమాణములు, ఐతిహాసిక ప్రమాణములు విశేషముగా నున్నవి.

"మయ్యేవ సకలం జాతం మయిసర్వం ప్రతిష్ఠితమ్
మయి సర్వంలయం యాతి తద్బ్రహ్మాద్వయ మస్మ్యహమ్"

కైవల్యోపనిషత్తు.

"యథాస్వప్న ప్రపంచోఽయం మయిమాయా విజృంభితః

(పురాణోక్తము)

10. మాండూక్య ఉపనిషత్తుందున్న 'అజాతవాద' మంతయు అధ్యస్త జగద్విషయమును తెలుసుకొనుటకు తోడ్పడుచున్నది.

ఇట్లు ఈ శ్లోకముందు అద్వైత సిద్ధాంతమును, ఉపనిషన్మత సారమును శ్రీ భగవత్పాదులు రమణీయముగా సూచించిరి. కావ్యశిల్పమును పరిశీలించినచో— ఆలంకారికముగ ఈ శ్లోకము శాంతరస సిద్ధి కలిగిన మహాకావ్యము. దీనివలన శ్రీ భగవత్పాదులకు సాహిత్య లోకమున వ్యాసవాల్మీకులతో తుల్యమైన స్థానము లభించినది.

ద్వితీయ శ్లోకము:

అవతారిక:

శ్రీ భగవత్పాదులు ప్రథమ శ్లోకమున 'నిజాంతర్గతం' అను పదప్రయోగము వలన ప్రపంచము పరబ్రహ్మమందే యున్నదని తెలిపిరి. ఈ భావమును శంకించు ప్రతికక్షు లుండవచ్చును. పరబ్రహ్మమే జగత్కారణమగునేని కారణమైనదాని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యందు కార్యమైన జగత్తు ఉండవచ్చును. నిర్వికార, నిర్గుణ నిరంజనమైన పర బ్రహ్మము జగత్కారణమెట్లు కాగలదు? అను శంకచేయువారుండవచ్చును.

కార్యము కారణము తెలుపు వాదములు ఆరంభవాదమని, పరిణామవాదమని మొదలైనవి కలవు. తర్కమున ఆరంభవాదము, సాంఖ్యామలందు పరిణామవాదము.

ఆరంభవాదమనగా కొన్ని కారణములు సమిష్టిగా ఆ కారణములకంటె వేరుగా నొక కార్యమును ప్రభవింపజేయుట. మట్టిని తీసికొని నీటిని చక్రమును ఉపయోగించి కుమ్మరివాడు కుండను చేయుట దీని కుదాహరణము. ఇందు నీరు, చక్రము, కుమ్మరి, మట్టి అన్నియు కారణములే. కుండ కార్యము. ఈ కారణములలో మట్టి ఉపాదాన కారణము. దానియందు కార్యమున్నది. ఈ ఆరంభవాదమున కార్యకారణములు వేరు వేరుగా నుండును. ఆరంభవాదమున ఆరంభకమైన కారణమెట్లుంటునో ఆరబ్ధమైన కార్యముకూడ నట్లే యుండవలెను. ఉదాహరణమునకు నూలుచే నేయబడిన వస్త్రము నూలుపోగులమయముగా నున్నది కదా. నూలుపోగుల రూపమెట్టిదో వస్త్రముయొక్క రూపముకూడ నట్లే యున్నది కదా. పరబ్రహ్మ (ఆత్మ అను ఆరంభకము నుండి ప్రపంచము ఆరబ్ధమగునేని ప్రపంచముకూడ పరబ్రహ్మ ఆత్మ) వలె సత్తు చిత్తు ఆనంద రూపముగా నుండవలెను. అనుభవమునందిట్లు లేదు కదా? కాబట్టి ఏకమై చిత్స్వరూపమైన పరబ్రహ్మ (ఆత్మ) ప్రపంచకమునకు ఆరంభకమైన కారణము కాజాలదని ఆరంభవాదుల ఆక్షేపణ.

పరిణామవాదుల ఆక్షేపణ మరియొకటి కలదు. పరబ్రహ్మ (ఆత్మ) వికారము లేని నిర్వికారము. అనగా మార్పును పొందనిది. నిరవయవి. అనగా అవయవమును లేనిది. సముద్రజలము అవయవములుండి తరంగములవలె, ఫేనమువలె, బుడగలవలె, తుంపురులవలె పరిణమించుచున్నది. ఈ తరంగాది వికారములన్నియు పరిణామమునకు కారణమైన-ఉపాదాన కారణమైన-సముద్రజలమును ఆశ్రయించియున్నవి.

ఉపాదానకారణమనగా ఒక కార్యమునకు కారణమైయుండగా దానియందే కార్యము పుట్టి, స్థితిని పొంది, మరల దానియందే లయించునది. సముద్రజలమున తరంగాది వికారములు పుట్టి, స్థితిని పొంది దానియందే లయించుచున్నవి. కావున సముద్రోదకము తరంగాదులకు ఉపాదాన కారణమగుచున్నది. ఇట్లే మట్టి కుండలు మొదలగువానికి ఉపాదాన కారణమగుచున్నది. బంగారము బంగారు నగలకు, ఆభర ణములకు ఉపాదాన కారణమగుచున్నది. ఇట్లే వెండి వెండివస్తువులకు, రాగి రాగి వస్తువులకు ఉపాదాన కారణమగుచున్నవి. అనగా ప్రకృతి ద్రవ్యములందు ఆ ద్రవ్య ములయొక్క వికారములగు కార్యములు పుట్టి—పెరిగి—పెరిగి లయించుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కావున పరబ్రహ్మము ప్రపంచమునకు పరిణామకారణమని చెప్పినచో పొసగదు. ఒక ప్రకృతి ద్రవ్యము కారణమై కార్యముగా పరిణమించినప్పుడు సజాతీయముగా నుండును కదా! బంగారు బంగారు భూషణమువలెనే పరిణమించును. నిరవయవి, నిర్వికారమైన పరబ్రహ్మ (ఆత్మ) యందు పరిణామవికారమెట్లు కలుగును? నామరూప క్రియారహితమై. సత్తు చిత్తు ఆనందరూపమైన పరబ్రహ్మ (ఆత్మ) ప్రపంచముగా పరిణమించినచో ప్రపంచము సజాతీయముగా నుండవలెను. అనగా ప్రపంచముకూడ సచ్చిదానందమై నామరూప క్రియారహితముగా నుండవలెను, అనుభవము నందట్లు లేదు ప్రపంచము నామరూప క్రియాసహితముగా నున్నది. అందుచేత చేతనమైన పరబ్రహ్మ (ఆత్మ) అచేతనమగు ప్రపంచమునకు కారణమని చెప్పుటకు పరిణామ వాదము అంగీకరించదు.

ఇంద్రియాతీతమైన విషయములందు వేదవచనమే ప్రమాణము. అన్ని సందర్భములందు ఊహ నిజమగుటకు వీలులేదు. వేదశాస్త్రాదులు ఈశ్వరవిభూతి. ఈశ్వర విభూతియైన వేదవేదాంతములు యథార్థమును బోధించును. అనేక ఉపనిషత్తులందు సచ్చిదానంద, నిర్వికార, నిరవయవ, నిరంజనమైన పరబ్రహ్మ (ఆత్మ) నుండియే ఆకాశాది భూతముల సృష్టి జరిగినట్లు చెప్పబడినది. ఇది పరమప్రమాణము. కావున అరంభవాద ప్రకారము కాకపోయినను, పరిణామవాద ప్రకారము కాకపోయినను, వివర్తవాదానుసారముగ, ఉపనిషత్తులు చెప్పినట్లు పరబ్రహ్మ (ఆత్మ) ప్రపంచమునకు కారణమగుచున్నది. ఈ సిద్ధాంతభావముతో శ్రీ శంకర భగవత్పాదులీ రెండవ శ్లోకమును రచించిరి.

శ్లో॥ బీజస్యాంతరివాంకురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పం పున
ర్మాయాకల్పిత దేశకాలకలనా వైచిత్ర్య చిత్రీకృతమ్।
మాయావీవ విజృంభయ త్యపి మహాయోగీవ యస్స్వేచ్ఛయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥ (2)

తా: ఒక వృక్షము పత్రపుష్పఫల శాఖలుగా విస్తరించుటకు ముందు భేదములు లేక దాని బీజమునందు. బీజముకంటె అభిన్నముగా, బీజాకారముగానే యుండును. ఇది అనుభవములోని విషయము. దీనిని బీజాంకుర న్యాయమందురు. మఱ్ఱిగింజనుండి మఱ్ఱివృక్షమే ప్రభవించుచున్నది. చింతచెట్టు కాదు. ఇట్లే బీజాంకుర న్యాయమున ప్రపంచము ఉత్పన్నమగుటకు పూర్వము నామరూపాది భేదరహితమై, నిర్వికల్పము గానే యుండి పరబ్రహ్మ (ఆత్మ) యందు అభిన్నముగా పరబ్రహ్మ (ఆత) రూపముగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నుండెను. అనగా పరబ్రహ్మ (ఆత్మ) జగత్కారణమగు పరబ్రహ్మ (ఆత్మ) యందు జగత్తు వుండినది.

బీజమునందు ఇమిడియున్న మహావృక్షము దేశకాలాదులవలన పత్రపుష్పఫల శాఖాదిభేదములతో బయల్వెడలి విజృంభించునట్లు మాయచే కల్పింపబడిన దేశకాల దుల సంబంధముచేత నామరూపాది భేదములతో భ్రమరూపముగా, వివర్తరూప ముగా ప్రపంచము విస్తరించినది. ఆరోప ప్రపంచము సృష్టికి పూర్వము అధిష్ఠాన మైన పరబ్రహ్మ రూపముగనే యుండినది. ఆ వివర్తరూపమునకు హేతువైన మాయయు కల్పితమే. ఇంద్రజాలికుడు తన విద్యాసహాయమున వస్తువుల యథార్థ రూపమును మఱుగుపరచి తన ఇష్టము వచ్చినట్లు వేఱువేఱు రూపములుగా తోచునట్లు చేయును. సృష్టిచేయు శక్తిగల విశ్వామిత్రాది మహాయోగులు కూడ విస్లే తొలుత సంకల్ప రూపముగా నున్నదానిని తమ యోగశక్తివలన నామరూపయుక్తమైన వస్తువుగా నిర్మించుచున్నారు. అదేవిధముగా, పారమార్థికముగా లేకుండినట్టియు, వ్యావహారికముగా నామరూపాది వివిధ భేదములతో కూడియున్నట్టియు ప్రపంచమును ఎవడు విజృంభింపచేయుచున్నాడో, భక్తులకు జ్ఞానోపదేశ అనుగ్రహము చేయుటకై శ్రీ గురుమూర్తిగా నవతరించినట్టి ఆ శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము।

విశేషములు:

1. 'బీజస్యాంతరివాంకురో'—బీజమునందు అంకురమువలె—అనుట పల్లవ ములు, పత్రములు, పుష్పములు, పిందెలు, కాయలు, పండ్లు, శాఖలు మొదలగు భిన్న భిన్న భాగములుగల వృక్షమని చెప్పుటకు ఉపలక్షణము.

2. ప్రపంచము సృష్టింపబడుటకు పూర్వము పరబ్రహ్మ (ఆత్మ) యొక్కటే కలదని శ్రుతి ప్రమాణములు పెక్కు కలవు.

'ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' ఐతరేయ (౧-౧-౧)

'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' (ఛాందోగ్య ౬-౨)

3. కుమ్మరివానికి కుండలు చేయుటకు మట్టి, నీరు, చక్రము మొదలగు సాధనములు అవశ్యకములు. కాని భగవంతునికి జగన్నిర్మాణ విషయమున సాధనాంత రము లావశ్యకము కావు. సాధనాపేక్ష లేక కేవలము స్వేచ్ఛచేతనే భగవంతుడు జగన్నిర్మాణము చేసినాడు. ఇంద్రజాలికు డిట్లే చేయుచుండెను కదా. మాయ యొకటి భగవంతునికి ద్వితీయముగ నున్నదని భావింపరాదు. మాయాకల్పితము—మాయయు కల్పితమే. ఇందులకు శ్రుతుల ప్రమాణవచనములున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

'ఇంద్రోమాయాభిః పురురూప ఈయతే' (బృహదారణ్యక (౪-౫-౧౯)

'తదాత్మానగ్ స్వయమకురుత' (తైత్తిరీయ ౨-౭)

4. శ్రీ శంకర భగవత్పాదులవారు మాయావాదమును చెప్పుటకే "మాయాకల్పిత దేశకాలకలనా వైచిత్ర్య చిత్రీకృతమ్" అనియు, "మాయావీవ విజృంభయత్యపి మహాయోగీవయ స్వేచ్ఛయా" అనియు పదప్రయోగము చేసిరి.

శ్రీ విద్యారణ్య కృత పంచదశియందు కూడ చిత్రదీప ప్రకరణమునందిట్లే మాయావాదము చెప్పబడినది.

శ్లో॥ ఏతస్మాత్కిమివేంద్రజాలమపరం యద్గర్భవాసస్థితం
రేతశ్చేతతి హస్తమస్తక పదప్రోద్భూత నానాంకురం
పర్యాయేణ శిశుత్వ యౌవనజరావేషైర నేకైర్వృతం
పశ్యత్యత్తి శృణోతి జిఘ్రతి తథా గచ్ఛత్యథాఽఽగచ్ఛతి॥

శ్లో॥ దేహావద్వట ధానాదౌసువిచార్య వికల్ప్యతాం
క్వధానా కుత్రవా వృక్షః తస్మాన్మాయేతి నిశ్చిను॥

పురుషునియొక్క రేతస్సు నారీగర్భప్రవేశము చేసినప్పుడు శుక్లశోణితముల సమ్మేళనమగుచున్నది. దానికి ఏ విధమైన శరీరాకారములును లేవు. క్రమముగా కర్మేంద్రియ జ్ఞానేంద్రియములతో నున్న శరీర మేర్పడి నవమాసముల తరువాత మాతృగర్భము నుండి జన్మించి, బాల్యకౌమార, యౌవన, వార్ధక్యాది అవస్థలతో మార్పులను చెంది, చూచుట, వినుట, ఆస్వాదించుట, ఆఘ్రాణించుట, పలుకుట, నడుచుట మొదలగు బహుజ్ఞాన క్రియాత్మక చేష్టలను చేయుచున్నది. అచేతనములైన శరీరములు చేతనములవలె సకల వ్యాపారములు చేయుచున్నవి. ఇదియంతయు మాయామయమే. పరబ్రహ్మ (ఆత్మ) త్రిగుణాత్మకమైన మాయచేతనే, తన రూపమునే ప్రపంచమున భిన్నభిన్న రూపములుగా భాసింపజేసెను. అదియే సృష్టి!

తృతీయ శ్లోకము:

అపతారిక:

ఒక చెట్టు మొలుచుటకు విత్తనము కారణము. కాని విత్తనము నశించిన పిమ్మటనే అంకురము పుటుచున్నది. కుండలు మొదలగు వస్తువులుకూడ మట్టి ఉండ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రూపము నశించిన తర్వాతనే రూపు కట్టుచున్నవి. ప్రళయావసానమున శూన్యస్థితి నుండియే ప్రపంచము ప్రభవించుచున్నది. అసత్తు నుండియే సత్తు ప్రాదుర్భావము. అభావమునుండియే ప్రపంచము పుట్టుట. సద్రూప బ్రహ్మమునుండి ప్రభవించుట నిర్యుక్తికమని, వేద మీ భావమునే చెప్పుచున్నదని, ఇది అసద్వాదమని "అసద్వా ఇదమగ్ర ఆసీత్" అని శ్రుతి.) ఆ శంక రావచ్చునని యీ క్రింది శ్లోకము శ్రీ భగవత్పాదులు రచించిరి.

యస్యైవ స్ఫురణం సదాత్మక మసత్కల్పార్థగం భాసతే
సాక్షా త్తత్త్వమసీతి వేదవచనా యో బోధయత్యాశ్రితాన్,
యత్సాక్షాత్కరణాద్భవేన్న పునరావృత్తి ర్భవాంభో నిధౌ
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే.

తా: ఆకాశాది పంచభూతాత్మకమైన దెల్ల వ్యవహారమున సత్యముగా కన్పించుచున్నదే గాని పారమార్థికముగా నది సత్యము కాదు. ఉండునది కాదు. ఉండుట సత్యమైనచో సుషుప్తియందుకూడ నుండవలెను కదా! ఈ సకలమును జడము, అద్దమున తోచు ప్రతిబింబము నిజమైన బింబమునకు ప్రతిరూపమే యగును. ఈ జడములందు కన్పించుచున్న సత్తి, ప్రకాశము అధిష్ఠానముగా నున్న ఏ పరమేశ్వరుని సద్రూపమైన చైతన్యమో, ఏ పరమాత్మ తానే సకలమునకు అధిష్ఠాన మగుటవలన సర్వము నెఱిగినవాడై తన భక్తులకు 'తత్త్వమసి' మొదలగు మహావాక్యములచేత అపరోక్షముగా తానే యని తెలిపినవాడు జనన మరణ రూప సంసార యాత్రనుండి విముక్తి పొందునో, అట్టి జ్ఞానోపదేశార్థముగా శ్రీ గురుమూర్తియై అవతరించిన శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము.

విశేషములు:

1. జగత్తునకు స్వతఃస్థితి లేదు. సద్రూపమై, ప్రకాశరూపమై యున్న ఆత్మయే కల్పితమగు జగత్తువలె కన్పించును. దీనికి ప్రమాణములు శ్రుతులందు పెక్కులున్నవి.

శ్రు॥ నేహనానాస్తి కించన, (బృహదారణ్యక 6-4-19)

2. నిత్యము సత్యముకాని జగత్తునందు సత్యత్వమున్నదను భావము, ఆత్మకానట్టి దేహమునందు ఆత్మభావము—యిది అవిద్య. సంసారము. దీని నివృత్తి జ్ఞానమువలన కలుగును. జ్ఞానము గురూపదేశమువలన లభించును. గురూపదేశము 'తత్త్వమసి' మొదలగు మహావాక్యములు. గురూపదేశము భక్తితో గురువును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సేవించిన వారికే ఇవ్వవలెను. భక్తి లేనివారికి వచ్చి అడుగని వారికి ఉపదేశ మీయ రాదు.

3. చతుర్మహా వాక్యములలో సామవేద మహావాక్యము తత్త్వమసి. (తత్ త్వం అసి) "ఏది జగత్కారణమై సచ్చిదానంద రూపమైన పరబ్రహ్మము కలదో-ఆ అద్వితీయ పరబ్రహ్మమే నీవు అయితివి" అని యీ మహావాక్య తాత్పర్యము.

4. "యస్యైవ స్ఫురణం సదాత్మకమ సత్కల్పార్థ గంభాసతే" అనుటవలన శూన్యవాదము నిర్యుక్తికమనియు, భ్రమతుల్యమగు సర్వజగత్తునందు ఉపాదానమగు, అధిష్ఠానమగు పరబ్రహ్మ స్వరూపము అనుగతమై గోచరించుచున్నదనియు. అందుచేత శూన్యము జగత్కారణము కాదనియు వెల్లడింపబడుచున్నది

5. జీవబ్రహ్మైక్యమును శంకింప తగదు. జీవుడు అంతఃకరణావచ్ఛిన్న చైతన్యము. అనగా అంతఃకరణముతో నున్న చైతన్యము, ఈశ్వరుడు మాయా వచ్ఛిన్న చైతన్యము. మాయతో కూడుకొన్న చైతన్యము, జీవుడు స్వల్పమైన జ్ఞానము కలవాడు. ఈశ్వరుడు. సర్వజ్ఞుడు. సృష్టి స్థితి లయకారకుడు. వీరికి అభిన్నత్వ మెట్లు? భేదము తోచుచున్నది కదా!

భేదము రెండు రకములు. నైసర్గిక భేదము (పిల్లి, కుక్క—వీటికిగల తేడా వంటిది) ఔపాధిక భేదము (ఉపాధినిబట్టి భేదము. ఘటమునందలి ఆకాశము—పటాకాశములకు వలె) జీవేశ్వరుల భేదము ఔపాధికభేదమే గాని నైసర్గికభేదము కాదు. మరియు యీ ఔపాధికభేదముకూడ సత్యముకాదు. జీవేశ్వరుల ఉపాధులుకూడ సత్యములు కావు. అవి ఆరోపితములు మాత్రమే. అనగా భ్రమ జనితములు. భ్రమకు కారణము మూలాజ్ఞానము. అది నశించినప్పుడు జీవుడు సచ్చిదానంద స్వరూపుడే.

స్వప్నమునం దున్నంతవరకు స్వప్నమున వస్తువులన్నియు సత్యములని భాసించును. అది యొక భ్రమ. స్వప్నము భంగమై మెలకువ వచ్చిన తర్వాత స్వప్నములోని వస్తువులు సత్యమను భ్రమవుండదు. అట్లే గురూపదిష్ట జ్ఞానమువలన మేల్కొనినవానికి సంసార సంబంధమైన భ్రమవుండదు.

నాలుగవ శ్లోకము:

అవతారిక:

అద్వైత సిద్ధాంతమున ఆత్మయందు మాత్రమే జ్ఞానప్రకాశములు చెప్పబడినవి. చక్షురాదికములైన జ్ఞానేంద్రియములందు జ్ఞానస్ఫురణ కన్పించుచున్నది. విశ్వమునందు సూర్యచంద్రాదులందును ప్రకాశము కనబడుచున్నది. ఆత్మయందు మాత్రమే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞానప్రకాశములున్నవని చెప్పుట యెట్లు? ఆత్మవలె చక్షురాదికము కూడ జ్ఞానప్రకాశ సమన్వితమే కాకూడదా? అను ప్రశ్నలు వచ్చుచున్నవి.

చక్షురాదింద్రియములందు జ్ఞానమున్నదనుట తప్పు. చక్షురాది జ్ఞానేంద్రియముల గ్రహణశక్తి బాహ్యమైన సూర్యాదుల సహకార మున్నప్పుడుగాని విద్యమాన మగుట లేదు. మనస్సు అన్యథా వర్తించుచున్నప్పుడు జ్ఞానేంద్రియములు శక్తిహీనమై యుండుట అనుభవములోని విషయము. అందుచేత చక్షురాది జ్ఞానేంద్రియములకే స్వయముగా జ్ఞానమున్నదని చెప్పుట చెల్లదు.

అంతఃకరణమునందు ప్రతిబింబమై యుండిన ఆత్మయొక్క స్వరూపమగు జ్ఞానము జ్ఞానేంద్రియములైన చక్షురాదులద్వారా వెలికి కన్పించుచున్నది. మరియొకటి కానేకాదు. అందుచేతనే సుషుప్తి సమయమున అంతఃకరణ ధర్మమెల్ల ఇంద్రియము లకు అందుబాటులో లేనప్పుడును, అంతఃకరణ చతుష్టయమునం దొకటైన మనస్సు విషయాంతరమున గాఢముగా ప్రవర్తించుచున్నప్పుడును, చక్షురాది జ్ఞానేంద్రియము లందు గ్రహణశక్తి లేకుండుట గమనింపబడుచున్నది.

మనకు సూర్యచంద్రాదుల కాంతి అంధకార నివర్తకము. గుడ్లగూబలకుకాదు. గుడ్లగూబలు మొదలగునవి విషయగత ప్రకాశముచేతనే విషయములను గ్రహించు చున్నవి. దీపాదులు స్వప్రకాశమువలని చక్షురాదింద్రియములచే గ్రహింపబడినట్లు జగత్తునందు సకలము (ఘటాదులు) స్వస్వగ్రాహకములైన ప్రకాశవంతములనుట సరియైనది. కాని వాటికా ప్రకాశము సహజమా? ఎల్లప్పుడునున్నదో? అంతఃకరణ జ్ఞానము జ్ఞానేంద్రియములద్వారా స్పృశించినప్పుడే వానియందది కన్పించుచున్నది. ఇతర సమయములందు లేదు. ఆత్మ అంతఃకరణమునందు ప్రతిబింబించుట చేతనే అంతఃకరణమునందు జ్ఞానప్రకాశములు. పరిశీలనము చేయగా—జ్ఞానమును ప్రకాశ మును ఏక పదార్థ వాచకములే.

నిద్రపోవునప్పుడు అంతఃకరణము ఆవరింపబడియుండును. అప్పుడు దాని యందు ఆత్మ ప్రతిబింబించి యుండదు. ఆ సమయమున అంతఃకరణ ధర్మములైన సంకల్పము మొదలగునవి యుండవు. అందుచేత అంతఃకరణ ధర్మములన్నియు ప్రతిబింబించిన ఆత్మయొక్క ధర్మములనియే గ్రహింపవలెను. దేహాధిష్ఠానమైన ఆత్మ యొక్క ప్రకాశము చేతనే జగత్తు ప్రకాశించుచున్నదనుట సిద్ధమైన వచనము.

శ్రుతి ప్రమాణముగా "యస్యభాసా సర్వమిదం విభాతి" (ఏ ఆత్మయొక్క ప్రకాశమువలన యీ జగత్తు సర్వము ప్రకాశించుచున్నదో) అని విన్పించుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంతఃకరణమున ఆత్మ ప్రతిబింబితుడై యుండగా ఘటాది వస్తువుల సందర్భముగా బింబచైతన్యము నందావస్తు విషయము అధ్యస్తమగుచున్నది. అంతఃకరణము చక్షురాది ఇంద్రియాదుల ద్వారమున ఘటాది వస్తువులనుపొంది వాటియందు అధిష్ఠానమైన బింబచైతన్యమునకు ఉపాధి యగుచున్నది. అంతఃకరణమున సాక్షి చైతన్యము ప్రతిబింబితమై యున్నది కాబట్టి సాక్షి చైతన్యముతోపాటు విషయాధిష్ఠాన చైతన్యమునకు కూడ అంతఃకరణమే ఉపాధియగుచున్నది. అందుచేత ఈ రెండు చైతన్యములును కలియును. ఆ సమయమున సాక్షి చైతన్యమువలన తదజ్ఞానవివృత్తియగును. ఘటాది వస్తు విషయము భాసించును.

ఈ విశదీకరణమును చేయుటకే నాలుగవ శ్లోకము రచింపబడినది.

నానాచ్ఛిద్రఘటోదర స్థితమహాదీప ప్రభాభాస్వరం
జ్ఞానంయస్యతు చక్షురాదికరణ ద్వారా బహిస్స్పందతే
జానామీతి తమేవ భాన్తమను భాత్యేతత్సమస్తం జగత్
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥4

తా. చిన్న చిన్న రంధ్రములు కలిగిన కుండ (బోర్లించిన అల్లిక బుట్ట అనుకొనవచ్చును) యందుంచబడిన పెద్ద దీపముయొక్క కాంతి కుండయంతయు వ్యాపించి చిల్లుల (రంధ్రముల) ద్వారా వెలుపలకు కూడా ప్రసరించునట్లే-నేత్రములు, చెవులు, ముక్కు మొదలగు పెక్కు ఇంద్రియములు గలిగిన యీ దేహమునందున్న ఏ చైతన్యస్వరూపుడైన ఆత్మయొక్క చైతన్య స్వరూపశక్తి దీప్తి దేహమునంతటను నిండి-ఆయా ఇంద్రియముల ద్వారా వెలుపలకు వ్యాపించుచున్నదో, 'తెలియుచున్నాను' అను జ్ఞానముచే ప్రకాశించుచున్న ఏ ఆత్మయొక్క ప్రకాశమువలన నానా విధవస్తు సహితమైన యీ ప్రపంచము ఇంద్రియ సంప్రయోగమునందు ఇంద్రియానుగతమైన అంతఃకరణమునందు తత్ప్రతిబింబ విషయముగా ప్రకాశించుచున్నదో—అట్టి జ్ఞానము నుపదేశించుటకు గాను గురుమూర్తియై అవతరించిన దక్షిణామూర్తికి నా నమస్కారమగునుగాక.

విశేషములు :

లోకమున సూర్యచంద్రులు చీకటిని పోగొట్టి వెలుతురునిచ్చు ప్రకాశరూపులుగా నున్నారని సామాన్య ప్రతీతి కలదు. నిజముగా తదాకార వృత్తియందు ప్రతిబింబించిన ఆత్మచైతన్య దీప్తిచేతనే వారు ప్రకాశించుచున్నట్లు తోచుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వారిచేత ఆత్మ ప్రకాశింప చేయబడుటలేదు. "జానామీతి తమేవ భాంతమను భాత్యే తత్సమస్తం జగత్" అనినప్పుడు శ్రీ భగవత్పాదుల భావమిది.

ఐదవ శ్లోకము:

అవతారిక:

ఇంద్రియ గోచరమగు ప్రపంచమంతయు అసత్యమని (మిథ్యయని) ఇంద్రియములైన నేత్రాదులు, ఇంద్రియములకు రాజైన మనస్సు-అంతఃకరణ చతుష్టయము (బుద్ధి-ఇత్యాదులు) ప్రాణము మొదలగునవి ఆత్మకాదని చెప్పుచున్నాము. సమస్త ప్రపంచమునకు ఆత్మయే కారణమని చెప్పుచున్నాము. ఆత్మ సచ్చిదానందమని చెప్పుచున్నాము. కాని చార్వాకులు శరీరమే ఆత్మయని చెప్పుచున్నారు. చార్వాకులకు ప్రత్యక్షానుభవమే ప్రమాణము. వారికి అర్థకామములే పురుషార్థములు. పరలోకము గాని దైవముగాని వీరికి లేవు. చార్వాకులు దేహాత్మవాదులైనట్లే, ఇంద్రియాత్మవాదులు, ప్రాణాత్మవాదులు మేధస్సు ఆత్మయను వారునున్నారు. క్షణికమగు విజ్ఞానమే ఆత్మయని బౌద్ధమత శాఖీయులు (యోగాచార్య శాఖ) కలరు.

ఈ పై చెప్పిన వాదములన్నియు తప్పు. ఇవి శాస్త్ర ప్రమాణమునకు విరుద్ధములు. ఇట్టి విరుద్ధ మతములను ఆశ్రయించినచో మోక్షమార్గము దూరమైపోవును. ఈ ఆత్మ తత్త్వము గురూపదేశాదుల వలన గ్రహింపవలెను. అట్టి అవకాశము అధికారము లేనివారలు భగవంతుని ఉపాసింపవలెను. అట్టి ఉపాసన లేనియెడల దేహ, ఇంద్రియ, ప్రాణాదులందు ఆత్మభ్రాంతి పోదు.

"ఈశ్వరానుగ్రహాదేవ పుంసామద్వైత వాసనా।
పాపోపహతబుద్ధీనాం తద్వార్తాఽపినరోచతే"

అని పెద్దలు చెప్పుచున్నారు. దీని ప్రభావమేమనగా యీ జన్మయందు గాని బహు పూర్వ జన్మలందు గాని భక్తితో త్రికరణశుద్ధితో ఈశ్వరోపాసనను, శాస్త్ర విహిత కర్మాచరణమును చేసిన వారికే ఈశ్వరానుగ్రహము లభించును. ఈశ్వరానుగ్రహము వలననే అద్వైత భావనయందు స్థిరత్వము లభించును. పాపముచే అపహతమైన బుద్ధిగలవారికి దానియొక్క వార్తయైనను రుచింపదు.

ఈ పై వివరణము లన్నియు తెలుపుట కీ శ్లోకమును రచియించుచున్నారు.

దేహం ప్రాణమపీంద్రియాణ్యపి చలాం బుద్ధించ శూన్యం విదుః
స్త్రీ బాలాంధ జడోపమాస్త్వహ మితిభ్రాంతాభృశం వాదినః।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మాయాశక్తి విలాస కల్పిత మహావ్యామోహ సంహారిణే
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ 5

తా. అహం శబ్దవాచ్యుడైన ఆత్మ (పరమాత్మ)ను కొందరు శరీరమనియు, కొందరు ప్రాణమనియు, కొందరు క్షణిక విజ్ఞానమనియు, కొందరు శూన్యము (వస్తువే కాదు) అనియు, కొందరు మనస్సనియు, మరియు కొందరది అజ్ఞానోపాధి గల చైతన్యమనియు అనేకులు అనేక విధములుగా తలచుచున్నారు. అట్టివారందరు స్త్రీల వలెను, బాలురవలెను జాత్యంధులవలెను, జడులవలెను ఏమియు తెలియనివారు. భ్రాంతి మత్తులు. వారు మాయా విలాసములకు లోనై భ్రమనుపొంది ఆత్మ తత్త్వ స్వరూపమును నెరుగలేనివారై అజ్ఞానాంధకారమున బడిపోయినారు. ఈశ్వరానుగ్రహ మున్న గాని మాయ తొలగి భ్రమనశింపదు. తన్ను ఆశ్రయించిన భక్తులయందు అనుగ్రహముతో మాయావరణము తొలగించి దాని మూలమున నిలిచియున్న భ్రమను పోగొట్టి జ్ఞానోపదేశార్థమయి శ్రీ గురుమూర్తిగా అవతరించినట్టి దక్షిణామూర్తికి నా నమస్కారము.

విశేషములు :

(1) స్త్రీ బాలాంధ జడోపమా:— స్త్రీలతో, శిశువులతో గ్రుడ్డివారితో, మూఢులతో పోల్పదగినవారు. స్త్రీలు లోక సామాన్యముగా గృహకృత్యముల యందు లగ్న బుద్ధులయి గృహపాలనాదికార్యము లందును, సంతానవతులయి శిశుపోషణాది కృత్యములందును స్వభావ నియతలై వర్తించుటవలన మిక్కిలి విద్యాపరిశీలనచేసి గురుశుశ్రూషాదులను శ్రవణ మనన నిదిధ్యాసలను చేయుటకు అవకాశము లేనివారు. అందుచేత జ్ఞానోపయోగ విషయములందు స్త్రీలకు మనఃప్రవృత్తి లేకుండుట సామాన్య మయి దానియందు వారు నిష్ణాతులనుట జరుగదు. కాబట్టి వారిని తెలియని వారికి పోల్చుట జరిగినది. అదే విధములుగా క్లిష్టమయిన విద్యా సముపార్జనాదులందు సామర్థ్యము లేనివారైన బాలురను జాత్యంధులను, జడులను, తెలియని వారిగా చెప్పుట జరిగినది.

(2) దేహాత్మవాదులు చార్వాకులు. ప్రాణమే ఆత్మయనువారు బౌద్ధమత మందొక శాఖవారు. ఇంద్రియములే ఆత్మయను వారొకరు, క్షణిక విజ్ఞానము ఆత్మ యనువారును, శూన్యమే ఆత్మయనువారును బౌద్ధమతమున విభిన్న శాఖీయులు

'శూన్యంచ'—అనుటలో 'చ' కారముచే మనస్సు ఆత్మయను కొనువారిని, అజ్ఞానోపాధి గల చైతన్యము ఆత్మయని కొనువారిని సూచించుట జరిగినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(3) ఈ పై మతస్థులందరు నాస్తికులు. కావున వారికి ఈశ్వరానుగ్రహము లభింపలేదు. అందుచేత వారికి యథార్థ జ్ఞానము కలుగలేదు.

(4) ఈశ్వరానుగ్రహము వలన జ్ఞానము కలుగుననుటకు నొక శ్లోకము ప్రమాణముగా నున్నది.

యేషాం సఏవ భగవాన్దయయేదనన్త
స్సర్వాత్మనాశ్రిత పదోయది నిర్వ్యళీకమ్
తేదుస్తరా మతితరంతిచ దేవమాయాం
నైషాం మమాహ మితిధీశ్శ్వ సృగాలభక్ష్యే॥

శ్రీమద్భాగవత (27.42)

(శ్రీ భగవంతునికి ఎవనియందు అనుగ్రహము కలుగునో, అట్టివారు (తరించుటకు అతిదుర్లభమైన) భగవన్మాయను దాటుదురు. కుక్కలు నక్కలు భక్షించునట్టి అసహ్యమైన దేహమునందు నేను నాది అను భావము అట్టివారలకు కలుగనే కలుగదు.)

ఆరవ శ్లోకము:

అవతారిక :

ఇంతకుముందు శ్లోకమున దేహాత్మవాదము, శూన్యవాదము మొదలగు వాదముల వలన పరమార్థము లభింపదని అట్టివాదులు స్త్రీబాల అంధజడ సమానులని చెప్పబడినది. ఆ వాదములలో శూన్యవాదమును నిశితముగా పరిశీలించి నిరాకరింపవలెనను అభిప్రాయముతో యీ శ్లోకమును శ్రీ భగవత్పాదులు రచించిరి. శూన్యవాద స్వభావమేమి? అదియెట్లు యుక్తియుక్తము కాదు? అను విషయము ఏ విధముగా నున్నవి.

స్వప్నమునందు బాహ్యప్రపంచముతో సంబంధములేదు. అయినప్పటికి, అనేక పదార్థములు, చిత్రవిచిత్రములైన విషయములు కన్పించుట అనుభవమే. అవి అధిష్ఠానము లేక గోచరింపవుగదా! అనగా ఆ వస్తు విషయాదులకు ఆత్మ అధిష్ఠానము. ఆత్మయందు కల్పితమై కన్పించుచున్నవి. ఇదేవిధముగా జాగ్రదవస్థయందు కూడ పరమాత్మయందు సకల ప్రపంచమును కల్పితమైయున్నది. ఆత్మయే జాగ్రత్స్వప్నములందా దృశ్యములను చూచుచున్నది. ఇది అద్వైత సిద్ధాంతము.

"జాగ్రత్స్వప్నములందు చూడబడుచున్న వస్తుచయము, చూచుచున్న ఆత్మ ఉండినవని చెప్పుకున్నను సుషుప్తియందు, అనగా గాఢ నిద్రాస్థితియందు ఏమియు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కన్పించుట లేదుకదా! ఏ అనుభవమును లేదుకదా. వేరుగా ఆత్మకూడ తోచుటలేదు. అందుచేత శూన్యమేగాని మరియొకటిలేదు. కాబట్టి శూన్యమే ఆత్మ" అని శూన్యాత్మ వాదులు శంకచేయుచున్నారు. ఇందుకు సమాధానముగా అద్వైతసిద్ధాంతులు చెప్పున దేమనగా "సుషుప్తియందేమియు లేదని ఎట్లు తెలిసినది? అనుభవము చేతనే కదా! అనగా ఏమియు లేదని నీవనుకొనుచున్న సుషుప్తియందుకూడ అనుభవమున్నదన్న మాట. అనుభవమున్నదనగా అనుభవించు వాడున్నాడని అర్థము. అనుభవించువాడు - అనుభవిత-ఉండగా శూన్యాత్మవాదము నిలువదు."

ఇట్లు ఖండింపబడగా మరల శూన్యాత్మవాది "సుషుప్తియందు గల అనుభవ మునుబట్టికాదు, జాగరికతము కాగా తాత్కాలికమైన అనుభవాపేషచేత సుషుప్తి నిశ్చయింపబడుచున్నది. ఉదాహరణకు మానవుడొక డెల్లప్పుడును నీడయందే వసించు వాడు నీడయందున్న సుఖానుభవ మెరుగక, ఒకసారి ఎండలోనికి పోగా దానియొక్క వేడిమి అనుభవముకాగా-అప్పుడు నీడయొక్క సుఖవిశేషమెట్టిదో అనుభవమునకు తెచ్చుకొనును. ఆ సమయమునందు నీడయొక్క అనుభవములేదు. అదేవిధముగా జాగరితుడైనప్పుడు సుషుప్తియొక్క అనుభవములేదు. కాని తాత్కాలికమైన అనుభవ మును బట్టి అంతకు ముందుకాల అనుభవమును స్వానుభవ తారతమ్యముగా నేమియు లేనిదని గ్రహించుచున్నాడు" అని వాదించును.

శూన్యాత్మవాది చెప్పినదానికి సమాధానముగా అద్వైతసిద్ధాంతము "తార తమ్య మున్నది సుషుప్తికిని జాగరికతమునకు అగుచున్నదా? లేక జాగరికమునందు మాత్రమే అగునా? సుషుప్తి అవస్థయందు సాక్షిలేనిచో రెండు అవస్థల తారతమ్యము సంభ వింపదు; లేక రెండు జాగరితమునందే అగునన్నచో ఏకవస్తువునందు తర, తమ, భేదజ్ఞానముండదు కాబట్టి నిదియు వీలుకాదు. సుషుప్తియందు అనుభవము లేనిచో దానిని మరియొక దానితో పోల్చి తరతమ భేదములను చెప్పుటకే వీలు లేదు. ఎండ నీడల ఉదాహరణమందు ఎండ, నీడ, రెండును కలవు. అక్కడ తరతమ భేద మున్నది. నీడననుభవించి మరల ఎండ ననుభవించినవాడే రెండింటికిని తారతమ్య మును తెలియుచున్నాడు. ఎండ లేక నీడయొక్క విశేషస్థితి తెలియలేదు. ఎండవలన కలిగిన అనుభవమును బట్టి విశేషస్ఫూర్తి కలిగినది. జాగ్రదవస్థలో సుషుప్తి అనుభవ జ్ఞానము లభింపదు. సుషుప్తి అవస్థయందు అనుభవిత లేకపోయినచో తాత్కాలిక సంబంధమైన సర్వాభావములేదు కాబట్టి అనుభవిత ఉండి తీరవలెను. సుషుప్తియందు అనుభవిత లేకపోయినచో జాగ్రదవస్థయందు మాత్రమున్నాడనుటకు అవకాశము లేదు." అని నిరాకరించుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

మరల శూన్యాత్మవాది "నిద్రలో ఏమియు తెలియలేదను అనుభవము నిద్ర లేచినప్పుడు కలుగుచున్నది కదా?" అని ప్రశ్నింపగా అద్వైతము సమాధానము నిట్లు చెప్పుచున్నది. "నిద్రాస్థితిలోని అనుభవము జాగ్రదవస్థలో లభింపదు. అందుచేత నది అనుభవమే కాదు. 'తెలియలేదు' అను భూతకాలక్రియచే చెప్పుటను బట్టి భూతకాలికమైన అనుభవమే అగుచున్నది. ఇది నిజముగా సుషుప్తి అవస్థా అనుభూతి యొక్క స్మృతియే. చక్కగా నిద్రపోయి లేచి "హాయిగా నిద్రపోతినని, ఏమియు తెలియలేదని" అనుభవపూర్వమే. "ఇంతకు ముందు చక్కగా నిద్రపోయితిని. ఇప్పుడే నిద్రనుంచి లేచితిని." అని చెప్పుటవలన నిద్రనుండి లేచిన ఆత్మ నిద్రపోయినప్పుడు కూడ నుండెనన్నమాట వ్యక్తము. కావున సుషుప్తి అవస్థలో కూడ అనుభవిత కలదనుట నిర్వివాదాంశము. మూడు అవస్థలందును అనుభవిత ఉండుటచేతనే ఒక అవస్థ యొక్క అనుభవమును మరియొక అవస్థయందు స్మృతికి తెచ్చుకొన గలుగుచున్నాడు. నిద్రాస్థితియందు అంతఃకరణాదులు ఆవరకములై ఉపరతములైనవి. ఆనంద స్వరూపమైన ఆత్మమాత్రము సుఖస్వరూపమున స్ఫురణకు వచ్చుచున్నది." ఈ సమాధానమువలన సత్పదార్థమైన ఆత్మ—సకలావస్థలయందు సిద్ధించుచున్నది. మరియు శూన్యాత్మవాదము శాస్త్ర వ్యతిరేకము.

ఈ భావములన్నియు నీ శ్లోకమున తెలుపుచున్నారు.

రాహుగ్రస్త దివాకరేందు సదృశో మాయా సమాచ్ఛాదనాత్
సన్మాత్రః కరణోప సంహరణతో యోఽభూత్సుషుప్తః పుమాన్
ప్రాగస్వాప్సమితి ప్రబోధసమయే. యః ప్రత్యభిజ్ఞాయతే
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

తా. విశేషమైన జ్ఞానమునకు సాధనములైన కనులు, చెవులు మొదలగు జ్ఞానేంద్రియములు తమతమ వ్యాపారములను వదలి ఉపసంహృతములైనప్పుడు సుషుప్తి అవస్థయందు ఆత్మ కేవలము మాయావృతుడై సత్తామాత్రముచేత స్ఫురించుచు రాహువు చేత గ్రస్తులైన సూర్యుడును చంద్రుడును వలె మనకు తెలియబడును. (అనగా గ్రహణమునకు ముందును, తరువాతను ఉండుటవలన గ్రహణకాలమందు కన్పించక పోయినను ఉండినట్లే సిద్ధము). సుషుప్తి అనుభవించినవాడు మేల్కొని "ఇంతకు ముందు నిద్రను అనుభవించి ఇప్పుడు మేల్కొంటిని". అను ప్రత్యభిజ్ఞాన మతనికి కలుగుటవలన అతడు సుషుప్తియందు కూడ ఉన్నాడనియే స్పష్టము. అట్టి పరమాత్మ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భక్తులకు జ్ఞానోపదేశార్థము శ్రీ గురుమూర్తిగా అవతరించిన శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము.

విశేషములు:

ప్రత్యభిజ్ఞానమనగా—

భాతస్యైకస్య చిత్పూర్వం భాసమానస్య సాంప్రతమ్।
సోఽయ మిత్యను సంధానం ప్రత్యభిజ్ఞాన ముచ్యతే॥
(సురేశ్వర వార్తికం 7-3)

(పూర్వము ప్రకాశించి ఇప్పుడు వర్తమానమున ప్రకాశించుచున్న వస్తువుల యొక్క సమానధర్మము మొదలగు గుణములచేత పూర్వోత్తర దేశ కాలములను పరిత్యజించి అదియే ఇదియని తెలిసికొనుట ప్రత్యభిజ్ఞానము.)

ఏడవ శ్లోకము:

అవతారిక:

పై శ్లోకమునందు శూన్యాత్మవాదము నిరాకరింపబడినది. మరికొన్ని దేహాత్మాది అవైదికమైన వాదములను నిరాకరింపవలసి యున్నది.

దేహమే ఆత్మయని చెప్పువారు చైతన్యము దేహధర్మమని వాదించుచున్నారు. చైతన్యము దేహమునందు మాత్రమే కన్పడుచున్నది కావున, మరియొకచోట కన్పడదు కాబట్టి దానిని దేహధర్మమని చెప్పుచు, దేహముయొక్క ధర్మములన్నిటి యందు నేను చేయుచున్నాను, తినుచున్నాను, (నిద్రించుచున్నాను, భయపడుచున్నాను) మొదలుగా వ్యవహారము కలదు కాబట్టి, దేహమే ఆత్మయని స్పష్టమగుచున్నదని దేహాత్మవాదుల వాదించుచున్నారు. ఈ వాదమును ఖండించుచు అద్వైతులేమి సిద్ధాంతీకరించుచున్నారనగా "మరణానంతరము శవమని చెప్పబడు దేహమునందు చైతన్యము కన్పడుట లేదుకదా? కాబట్టి చైతన్యమును దేహధర్మము కాదని చెప్పుట యుక్తమే కదా? వ్యవహారమునందు 'నా దేహము' అని కూడ కలదు కాబట్టి, దేహమునకును 'నేను' అను పదార్థమునకును భేదమున్నదని స్పష్టమగుచున్నది కదా! దేహము బాల్య కౌమర యౌవన వృద్ధాప్యములందు భిన్నముగా తోచుచున్నది. ఈ దశలందు భేదము స్పష్టము. కాని ఈ దశలందు కూడ 'నేను' అను పదార్థము మాత్రము భేదము లేకుండ ఎల్లప్పుడు నేకవిధముగా, మార్పులు లేక నుండుచున్నది. 'నేను బాల్యముననున్నాను, నేను వృద్ధుడనైతిని' అని వ్యవహారమున ప్రసిద్ధము. కావున దేహము ఆత్మకాదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేహముకంటె ఆత్మ భిన్నముగా నున్నది', ఇట్లు దేహాత్మవాదము ఖండింపబడు చున్నది.

దేహాత్మవాదులు చేయుచున్న మరియొక వాద మేమనగా భూ జల అగ్ని వాయువులను నాలుగు భూతములనే వా రంగీకరించి, ఈ నాలుగు భూతముల సంయోగమువలన చైతన్యము కలుగుచున్నదనుచున్నారు. ఉదాహరణముగా వారు పోకచెక్క, తమలపాకు, సున్నము కలిసినప్పుడు వాటి మూటియందు లేని రక్తవర్ణము ఉత్పన్నమగుట చూపి అట్లే నాలుగు భూతముల సంయోగమువలన ఆ నాలుగు భూతములందును లేని చైతన్యము సంభూత మగుచున్నదని వాదించుచున్నారు. ఈ వాదమును అద్వైతులు ఖండించుచు చెప్పునదేమనగా "దేహము భూత చతుష్టయముచేత నేర్పడినది. ఇది తెలియబడు వస్తువైనది. దేనిచేత తెలియబడుచున్నది? ఇతర పదార్థముచేత. నేత్రము నేత్రమును చూడలేదు. నిప్పు నిప్పును దహింపలేదు కదా? అట్లే దేహము దేహమును తెలియలేదు. తెలిసికొనునది ఆత్మ. ఆత్మ దేహముకన్న భిన్నము. అది దేహము కాదు.

దేహము ఆత్మ కానట్లే ప్రాణము కూడా ఆత్మకాదు. 'నా ప్రాణము' అనుట, 'నేను ఊపిరి పట్టుచున్నాను' అనుట వ్యవహారము. కావున ప్రాణముకన్న ప్రాణమును కలిగినవాడు, ఊపిరి పట్టువాడు భిన్నముగా నుండునట్లు స్పష్టపడుచున్నది. ఇదే విధముగ ఇంద్రియము లెవ్వియు ఆత్మకాదు. చెవులు లేనివాడు, కనులు లేనివాడు, ఇతరింద్రియములు లేనవాడు "నేను" అని వ్యవహరించుచున్నారు కదా! కావున ఇంద్రియము లాత్మకావు. మరియు గాఢనిద్రయందు ఇంద్రియముల వ్యవహారము లేదు. అప్పుడుకూడ ఆత్మస్ఫూర్తి కలదు. కావున ఇంద్రియముల కతీతముగ ఆత్మ కలదు.

అట్లే క్షణిక విజ్ఞానముకూడ ఆత్మకాదు. క్షణిక విజ్ఞానము మరుక్షణమునందుండదు. కొంతసేపు తర్వాత ఉండని క్షణిక విజ్ఞానము సర్వావస్థలయందు సర్వదశల యందు నుండుట చెల్లదు. సర్వావస్థలయందు సర్వదశలయందు. 'నేను' అను వ్యవహరింపబడు పదార్థము క్షణిక విజ్ఞానము కాజాలదు.

ఈ దేహ, ఇంద్రియ, ప్రాణ, అహంకార చతుష్టయాదు లన్నియు 'నావి' అని వ్యవహారమున ఆత్మ సంబంధిగా, ఆత్మముకంటె భిన్నములుగా తెలియుచున్నవి. ఆత్మకర్తయై 'నేను' అని తెలియుచున్నది. ఈ ఆత్మజ్ఞానము ఈశ్వరానుగ్రహము వలన, సద్గురూపదేశమువలన లభించునని భగవద్గీతయందు శ్రీకృష్ణపరమాత్మ వివరించెను: "తద్విద్ధి ప్రణిపాతేన.... తత్త్వదర్శినః, "తేషాం....జ్ఞానదీపేనభాస్వతా."

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ విషయములన్నియు నీ శ్లోకమున గుంఫింపబడినవి.

బాలాదిష్వపి జాగ్రదాదిషు తథా సర్వా స్వవస్థా స్వపి
వ్యావృత్తా స్వనువ ర్తమాన మహామిత్యం తస్ఫురంతం సదా
స్వాత్మానం ప్రకటీకరోతి భజతాం యోభద్రయాముద్రయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

తా. మానవ దేహమునకు బాల్య, కౌమార, యౌవన, వార్ధక్యములను నాలుగవస్థలు కలవు. ఈ నాలుగవస్థలును ఒకదానికంటె యొకటి భిన్నమైనవి. దేహము యీ నాలుగవస్థలందును భిన్నభిన్నముగా నున్నది. దేహము మారుచున్నను మార్పు లేకుండనున్నది 'నేను' అని చెప్పుకొనుచున్న ఆత్మ. ఈ విభిన్న అవస్థలందు కర్తగా ఆ భిన్న అవస్థలయందు అనుభవితగా, ఏకవిధముగా నున్నది ఆత్మ.

మరియు జాగ్రదవస్థ, స్వప్నావస్థ, సుషుప్తి అవస్థభిన్నములుగా నున్నవి. ఈ అవస్థలందు అనుభవింపబడు వస్తుచయము భిన్నము. అనుభవితయైన ఆత్మమాత్ర మొక్కటే. పుష్పమాలయందు దారమువలె భిన్నభిన్న అవస్థలందు ఏకరసముగా నున్నది ఆత్మ. దేహేంద్రియాదులను 'నావి' యని చెప్పబడుచున్న ఆత్మ సంబంధులు. సర్వావస్థలం దుండునవి కావు. ఆత్మ దేహేంద్రియాదులకు భిన్నమై, భిన్న భిన్న అవస్థాదులందు అనుస్యూతముగా నుండునది.

అంతఃకరణశుద్ధి కలవారై, ఈశ్వరారాధనతో పవిత్రులై ఆత్మజ్ఞానేచ్ఛతో పరమభక్తులైనవారికి జ్ఞానముద్రా సుందరమైన తన దివ్యరూప సందర్శనముచే ఆత్మ జ్ఞానమును కలిగించుచు జ్ఞానోపదేశార్థమయి శ్రీగురుమూర్తిగా అవతరించినట్టి శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము.

విశేషములు:

బాల్యాది అవస్థలందు దేహము మారుచున్నదని, ఆత్మ మారుటలేదని నృసింహోత్తర తాపినీ ఉపనిషత్తునందు ద్వితీయ ఖండమున చెప్పబడినది.

"తంవా ఏతమాత్మానం జాగ్రత్య స్వప్న
సుషుప్తం స్వప్నేఽజాగ్రత మసుషుప్తం సుషుప్తేఽ
జాగ్రత మస్వప్న మసుషుప్త మవ్యభిచారం
నిత్యానందైకరసం హ్యేవ చక్షుషోద్రష్టా శ్రోత స్య

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్రష్టా వాచోద్రష్టా బుద్ధేర్ద్రిష్టా ప్రాణస్య
ద్రష్టా తమసోద్రష్టా సర్వస్యద్రష్టా'' ఇతి

(2) వేదాంత రహస్యములు తీవ్రేచ్ఛ కలిగి జిజ్ఞాసులయి గురువును సమీపించి అర్థించిన భక్తులకే ఉపదేశింపవలెను. ఇతరులకు తెలుపకూడదని శ్రీ భగవత్పాదుల వారి అభిప్రాయము.

ఎనిమిదవ శ్లోకము:

అవతారిక :

ఆత్మవస్తు వొక్కటియే కలదని అదియే (పరమాత్మ) గాని మరే యితర వస్తువును లేదని, తక్కిన ప్రపంచమంతయు భ్రమకల్పితమని మిథ్యయని, దేహము మొదలగునవి ఆత్మసంబంధములే కాని ఆత్మకావనియు సిద్ధాంతీకరింపబడుచుండగా దీనిని ఆక్షేపించువారు "ఆత్మకంటె వేరు పదార్థము లేనపుడు సంసారదుఃఖమేమిటి? దానిని అనుభవించువాడెవడు? బంధమే లేదుకదా? బంధనివృత్తికొఱకు జ్ఞానోపదేశమేమిటి? చేయువారెవరు? అంతయు పరమాత్మయైనచో బంధమెవ్వనికి? మోక్షమెవ్వనికి—బంధమోక్షములకు కారణప్రసక్తులు లేవు; శాస్త్రములు లేవు. గురువు లేడు" అని వాదించుచున్నారు.

ఆ వాదమును ఖండించుచు, "మాయయనగా లేనిది. అనాదియైనది. ఇట్టిదని చెప్పవలను కానిది. మాయ యొక్క సామర్థ్యమువలన లేనిది కల్పింపబడును. దానితో ఆత్మకు సంబంధము కల్పింపబడును. ఈ సంబంధములు, మహా చిత్రవిచిత్రమైన ప్రపంచము, దాని వ్యవహారము, మాయావశమున ఆత్మ సాక్షాత్కారమువరకు నుండును. మాయ ఆత్మయందే అధ్యస్తమయినది. ఆత్మ సాక్షాత్కారము కాగా— అనగా అజ్ఞానము పోవునంత జీవత్వాభిమానము నశించునంత - అజ్ఞానము నశించి పోయి మాయా కల్పిత వ్యవహారమంతయు పోవును." అను తత్త్వస్వరూపమును శ్లోకముగా చెప్పుచున్నారు.

విశ్వం పశ్యతి కార్య కారణతయా స్వస్వామి సంబంధతః
శిష్యా చార్యతయా తథైవపితృ పుత్త్రాద్యాత్మనా భేదతః
స్వప్నే జాగ్రతి వా యఏష పురుషో మాయా పరిభ్రామితః
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. సర్వప్రాణులకు ప్రత్యక్షముగా కనబడుచున్న జీవుడు సత్యముగా బ్రహ్మ స్వరూపుడే. కాని మలినసత్త్వ ప్రధానమగు అవిద్యచేత ఆవరింపబడి స్వప్న జాగ్ర దవస్థలందు కొన్ని కార్యములని, కొన్ని కారణములని, కొందరు సేవకులని, కొందరు శిష్యులని, కొందరు యజమానులని మరికొందరు ఉపదేష్టలని—యిట్లే నానావిధ భేదము లుండినట్లు భావించుచున్నాడు. పరమార్థమున నివియన్నియు అసత్యములు. ఆ జీవుడు పరమాత్మయే. ఆ పరమాత్మ స్వరూపుడై తన్నాశ్రయించిన వారికి జ్ఞానోప దేశముకొరకు గురుమూర్తిగా నవతరించిన శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము.

విశేషము:

(1) మాయ అనగా లేనిది యని యర్థము. లేనట్టిదానిని కల్పించుట, దానితో వ్యవహారము కల్పించుటయు మాయయొక్క కార్యము.

(2) శ్రీ భగవత్పాదులవారు అద్వైత సిద్ధాంతమునకు ముఖ్యాంగమైన మాయావాదమును—ఈ స్తోత్రమునందు పెక్కుపర్యాయములు స్పృశించిరి. మాయా వాదమనగా అంతయు మాయా కల్పితమనుట. ఇది వివర్తవాదమునకు గొప్ప సహాయకారి.

'విశ్వం దర్పణ దృశ్యమాన నగరీతుల్యం' అను శ్లోకమునందు, 'బీజస్యాంత రివాంకురో' అను శ్లోకమునందు, 'దేహం ప్రాణం మపీంద్రియాణ్యపి' అను శ్లోకము నందు మాయావిషయ ప్రసక్తి వచ్చినది. కొంతవరకు మాయకు, అవిద్యకు భేదము లేనట్లు సూచన కలదు.

(మాయను గురించిన వివరణము ఈ వ్యాఖ్యానమునకు చివర వ్రాయబడినది.)

'విశ్వంపశ్యతి కార్యకారణతయా' అను శ్లోకము మరియొక రీతిగా వ్యాఖ్యా నింప తగియున్నది.

ఆత్మయొక్కటే పారమార్థిక సత్యమనియు, జగత్తు పారమార్థికముగా మిథ్య యనియు, అజ్ఞానము నశించి జ్ఞానముదయించువరకే మిథ్యాభేదముండి తరువాత లయించునని, జ్ఞానము సద్గురువుల అనుగ్రహముచే లభించునని అద్వైత సిద్ధాంతము చెప్పుచుండగా దానిని యితరులు "జ్ఞానము పొందిన జ్ఞానికి భేదబుద్ధి లేక, భేదబుద్ధి పూర్వకమైన తాత్త్విక ఉపదేశ మెట్లుండును? భేదబుద్ధి లేని గురువు జ్ఞాని, భేదబుద్ధి లేనివారికి శిష్యుదేమిటి? గురువేమిటి? తత్త్వోపదేశ మేమిటి? భేదబుద్ధి వున్నప్పుడే గురుశిష్యభావము. ఉపదేశము. లేనిచో ఉపదేశ మసంభవము. జ్ఞాని కాకున్న ఉప దేశము చేయుశక్తియే లేదు. కావున మీ సిద్ధాంతము ప్రకారము ఎవ్వరికి తత్త్వ స్వరూపము తెలియుటకే వీలులేదు" అని ఆక్షేపించుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ ఆక్షేపణకు సమాధానముగా అద్వైతులు "మాయకు ఆవరణ విక్షేపణ శక్తులను రెండు శక్తులున్నవి. (తొలి శ్లోక వ్యాఖ్యానము) ఆవరణ శక్తి జీవులకు ఆత్మ జ్ఞానము లేకుండ చేయును. విక్షేప శక్తి భేద ప్రపంచ బుద్ధి కలిగించును. జ్ఞానము లభించినప్పుడు ఆవరణశక్తి నశించి ఆత్మజ్ఞానము ప్రకాశించును. అప్పుడు సచ్చిదానంద రూపమయిన ఆత్మయొక్క అనుభవమగును. ఆత్మజ్ఞానముచేత కర్మ యందు సంచితమైన కర్మ నశించుటయు ఆగామి కర్మ సంభవింపకపోవుటయు జరుగును. ప్రారబ్ధకర్మ అట్లే నిలిచియుండి భోగముచేతనే వ్యయము చేయవలసి యుండును. ప్రారబ్ధకర్మ భోక్తమై నశించువరకు విక్షేపశక్తి యుండును. అనగా జ్ఞానికి ప్రారబ్ధమున్నంతవరకు భేదబుద్ధి ఉన్నట్లే" అని చెప్పుచున్నారు.

"భేదబుద్ధి కలదేని జ్ఞానులకు అజ్ఞానులకు భేద మేమిటి?" అని మరల ప్రతిపక్షులు ప్రశ్నింపగా అద్వైతులు "అజ్ఞాని విషయమున భేదబుద్ధి మాయకు లోబడుట చేత, జ్ఞాని మాయను అతిక్రమించినవాడై భేదబుద్ధి కలిగియుండును. అజ్ఞాని భేదమును విశ్వసించుచుండగా జ్ఞాని భేదమును గమనించుచున్నాడు. అజ్ఞానికి తెలియదు. జ్ఞానికి తెలియును. భేదము సత్యమని అజ్ఞాని అభిప్రాయము. అసత్యమని జ్ఞాని యెరుగును. భేద బుద్ధివలన అజ్ఞాని భయ శోక మోహాది దుఃఖముల పాలగును. ఇవి జ్ఞానిని స్పృశింపవు. ఇట్టిది జ్ఞానికి అజ్ఞానికి నున్న భేదము" అని సమాధానమును చెప్పుచున్నారు.

అప్పుడు ప్రతిపక్షులు "అజ్ఞానియు, జ్ఞానియు భేదబుద్ధి గలవారై యుండగా అజ్ఞానిని భయశోకమోహాదులను పొందుచుండగా జ్ఞాని పొందకపోవుట విరుద్ధము, అసంబద్ధము" అని ఆక్షేపణ చేయగా అద్వైతులు "దీనియందు విరుద్ధము కాని, అసంబద్ధము కాని లేనేలేవు. భేదము సత్యమను భ్రాంతి కారణముగా భయ శోక మోహాదులు కలుగుచున్నవి. భేదము సత్యము కాదని తెలిసినవానికి భయశోక మోహాదులు కలుగవు. త్రాడును చూచి సర్పమనుకొన్న భ్రాంతిగలవానికి సర్పమును చూచిన భయము. అది త్రాడే యనుకొన్నవానికి భయమే లేదు. అట్లే ప్రహ్లాద నాటకమున నృసింహ వేషమును జూచి భయము పడినవారుందురు. అది కేవలము నటన, వేషము వేసినవాడు మన మెరిగినవాడే యని తెలిసినవారికి భయము కలుగదు. భేదమును చూచుచున్నప్పటికి దానియందు సత్యభ్రాంతి లేని జ్ఞానికి భయశోకమోహాది కార్యములు లేవు. ప్రారబ్ధము నశింపనంతకాలము (ఒక జన్మయో, రెండు మూడు జన్మలో) జ్ఞాని నిర్లేపుడై లీలగా విక్షేపము ననువర్తించి యుండును. శిష్యోపదేశము కూడ చేయును" అని సమాధానము చెప్పుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ పై భావమంతయు "విశ్వం పశ్యతి కార్యకారణతయా" అను శ్లోకమున గుంపింపబడినది.

తా. మాయకు లోబడినవారగు అజ్ఞానులు భేదబుద్ధిని కలిగి భయశోకమోహాదులను పొందుదురు. జ్ఞాని మాయకు వశుడు కాడు. జ్ఞానమువలన మాయయొక్క ఆవరణశక్తి జ్ఞాని విషయమున నశించును. స్వప్నమునందనుభవము స్వప్నమేయని తెలిసినప్పుడు దానివలన భయాదులు కలుగనట్లు జ్ఞానికి జాగ్రదవస్థలో కూడ విషయములు అసత్యమైనవని తెలియుటవలన భయశోకమోహాదులు కలుగవు. ప్రపంచమును నానాభేదరూపకముగా చూచుచున్నను, బ్రహ్మాకారముగ ననుభవించును. ప్రారబ్ధము వ్యయమగు నంతవరకు భయశోకాదులు లేని భేదాత్మక ప్రపంచ విక్షేపము తోచును. తరువాత బ్రహ్మైక్యమే. అంతవరకు నిర్లిప్తుడు సకల వ్యవహారమును శిష్యోపదేశాదులు వ్యవహరించుచుండును. అట్టి జ్ఞాని రూపము ధరించిన గురుమూర్తి యగు దక్షిణామూర్తికి నమస్కారము.

తొమ్మిదవ శ్లోకము:

అవతారిక:

అజ్ఞానమువలననే సకల దుఃఖములు, సంసార తాపత్రయాదులు సంభవించుచున్నవనియు, జ్ఞానలాభమువలన అజ్ఞానము నశించుననియు, జ్ఞానము లభింపగా సకల దుఃఖసంసారతాపత్రయాది సకలానర్థములు క్షయించుననియు ఆత్మజ్ఞానసాధనమైన (బ్రహ్మ) విచారమునకు అధికారయోగ్యత లేనివారు మందాధికారులు క్రమముక్తి దాయకమైన సగుణోపాసన చేయవలయుననియు సిద్ధాంతీకరింపబడుచుండగా యీ అద్వైత సిద్ధాంతమును శంకించువారు "బ్రహ్మ విచారమునకు అధికారులని, అనధికారులని (మందాధికారులు) తారతమ్య భేదముండుట పక్షపాతమగుచున్నది. సంసారసర్పదష్టులైనవారందరికీ సర్పవిషనివారక యౌషధమునే యీయవలెనుగాని కొంతమందికే జ్ఞానేచ్ఛ కలుగునని మరికొందరకది కలుగదనుటయు అసంభావితము. అందరును కోరునది సర్వోత్తమమైనది. కావున ఏది యుత్తమమో తెలియనివారికి కూడ ఉత్తమమైనది తెలుపుటయే న్యాయము" అని ఆక్షేపించుచున్నారు.

దానికి సమాధానముగా అద్వైత సిద్ధాంతము చెప్పునదేమనగా: కావలయునని తీవ్రేచ్ఛగల జిజ్ఞాసువుకే ఉపదేశముచేయుట యుక్తము. దేనిని కోరుచున్నాడో దానిని చెప్పవలెను. లేదా వాని ప్రతినిబట్టి చెప్పవచ్చును. ప్రతియనగా సంస్కారాది యోగ్యత. అక్కరలేనిది, వానికి మించినది ఉపదేశించినచో ఉపయోగపడకుండుట

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మాత్రమేగాక, ప్రమాదముకూడ జరుగవచ్చును. ఒక బిచ్చగాడు వచ్చి ఆ పూటకు భోజనము పెట్టింపుడని కోరగా—'ఒక పూటకు భోజనము మాత్రమేల? నీవీ రాజ్యమునే పాలింపవచ్చును. ప్రస్తుతమున్న రాజుని యుద్ధమున ఓడింపుము' అని చెప్ప వచ్చునా? రాజపదవి ఉత్తమోత్తమము కదా! వాడా ఉపదేశమును విని రాజుతో యుద్ధమునకు దిగినచో ప్రాణములే పోగొట్టుకొనును.

నిత్యమును లోకమునందు మనము చూచుచున్నదేమనగా ప్రతివాడును విషయ సుఖములను కోరుచున్నాడని. లోకము అనాదియైన అవిద్యచే ఆవరింపబడి విషయ వాసనాసంభరితమై యున్నది. విషయవాసన సృష్టియంత ప్రాతది. రూఢమై పోయి నది, దానిని కోరవలదని సాధారణునికి చెప్పినచో వానికది వెగటుగా తోచును. ఆ విషయవాసనలను పోగొట్టుట కొక మార్గమున్నది. దుర్వాసనలను క్షయింపచేయుటకు సద్వాసనాపాటవము పెంచుకొనవలెను. సద్వాసనాపాటవ మనగా దేవతా ఉపాసనా, ధ్యాన, సంకీర్తనాదులు. అందువలన తత్తద్దేవతా విషయమైన అనురాగము— సద్వాసన—వృద్ధిపొంది—దుర్వాసనయగు విషయ వాసన నశించును. ఇట్లు విషయ వాసనాక్షయమై ఇష్టదేవతానురాగము, ఇష్టదేవతాభక్తి అభివృద్ధి పొందగా మానవునికి విషయములు అనిత్యములని, వర్జనీయములని ఉపదేశించుట సముచితము. తరువాత నిష్కామకర్మ, ఉపాసన. అనుసరణీయములగు నతనికి. ఆ ఉపదేశమును పాటించి నందువలన వానికి చిత్తశుద్ధి యేర్పడి, వైరాగ్యము బలమై ఆత్మజ్ఞానలాభముపై కోరిక గలుగును. ఆత్మజ్ఞానేచ్ఛ సామాన్యమైనది కాదు. అతి దుర్లభమైనది. ప్రాసంగి కముగా మాటలలో జ్ఞానము కావలెనని చెప్పుట నిజము కాదు. త్రికరణశుద్ధిగానున్న జ్ఞానేచ్ఛ తీవ్రమైనది, అప్పుడు ఆత్మవిచారము జరుగును. కావున జ్ఞానలాభమునకు ముందుగా ఉపాసన మావశ్యకము. ఈశ్వరవిభూతులు అనంతములై యుండగా మానవునికి ఆత్మజ్ఞానప్రదాయకములైనది అష్టమూర్తి. దాని ఉపాసన సర్వశ్రేష్ఠము" అని అద్వైతుల సమాధానము.

మందాధికారులకు క్రమసాధనము. అది ఉపాసనా రూపమైనది. అష్టమూర్త్యుపాసనము గొప్పది. సాధన చతుష్టయము కలిగిన ఉత్తమాధికారులకు వేదాంత విచారము. శ్రవణ మనన నిదిధ్యాసారూపమైన జీవబ్రహ్మైక్య విషయికము.

ఈ యంతయు యీ క్రింది శ్లోకమున చెప్పుచున్నారు.

భూరంభాం స్యనలోఽనిలోంబర మహర్నాథో హిమాంశుః పుమాన్
ఇత్యాభాతి చరాచరాత్మక మిదం యస్యైవ మూర్త్యష్టకమ్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాన్యత్కించన విద్యతే విమృశతాం యస్మాత్పరస్మాద్విభో
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

తా: భూ, జల, అగ్ని, వాయు, ఆకాశ, సూర్య, చంద్ర, జీవు లనెడు అష్ట మూర్తులచే కన్పించుచున్న చరాచరాత్మకమగు దృశ్యమానమైన యీ ప్రపంచ రూపమున నున్న యే అష్టమూర్తిని. ఎవనిని ఉపాసకు లుపాసించుచున్నారో, విమర్శించి విచారణ చేయువారలు ఏ యాత్మను తెలిసికొని, దానికన్న నితర మేమియు లేదని, కన్పించుచున్న విశ్వమంతయు మిథ్య యని తెలిసికొందురో, అట్టివారికి జ్ఞానోపదేశార్థమై శ్రీ గురుమూర్తిగా నవతరించిన శ్రీదక్షిణామూర్తికి నా నమస్కారము.

విశేషములు :

శివమహిమ్న స్తుతియందు దీ భావము చెప్పబడినది,

"త్వమర్క స్త్వం సోమ స్త్వమపి పవన స్త్వం హుతవహ
స్త్వమాప స్త్వం వ్యోమ త్వమ నిరపిచాత్మా త్వమితి చ
పరిచ్ఛిన్నా మేవం త్వయి పరిణతాం బిభ్రతిగిరం
న విద్మ స్తత్తత్త్వం వయమిహతు య త్త్వం న భవసి॥

(27వ శ్లోకము)

తైత్తిరీ యోపనిషత్తునందు ఈ శ్లోకమునకు మూలభూతమైన ప్రమాణములు కలవు.

"విశ్వం భూతం భువనం చిత్రం జాతం జాయమానం చ యత్।
సర్వో హ్యేష రుద్ర స్తస్మై రుద్రాయ నమో అస్తు॥" (4-24)

"యస్మాత్పరం నా పరమస్తి కంచిద్యస్మాన్నాణీయో
నజ్యాయోఽస్తికశ్చిత్ వృక్ష ఇవ స్తబ్ధో దివితిష్ఠ త్యేక స్తే
వేదం పూర్ణం పురుషేణ సర్వమ్" (4-12)

ఉత్తమాధికారులు బ్రహ్మజ్ఞానమును పొంది జీవన్ముక్తులై యుందురు. అనగా ఇక్కడనే బ్రహ్మము తానగుట యను ముక్తిని పొందగలరు. అందులకు ప్రమాణము కఠోపనిషత్తు వచనము. "అత్ర బ్రహ్మ సమశ్నుతే" (ఇచ్చటనే బ్రహ్మమును పొందగలరు.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పదవ శ్లోకము:

అవతారిక:

ఈ దక్షిణామూర్తిస్తోత్రము పఠించుటకు, అర్థమును తెలిసికొనుటకు ప్రయత్నము చేయువారికి కలుగునట్టి ఫలమును చెప్పుచు, యీ స్తోత్రరూపమైన ప్రకరణమును సమాప్తి చేయుట కీ ఉపసంహార శ్లోకమును రచించిరి.

సర్వాత్మ త్వమిదంస్ఫుటీకృత మిదం యస్మాద ముష్మిం స్తవే
తేనాస్య శ్రవణా త్తదర్థ మననాద్ధ్యానాచ్చ సంకీర్తనా
త్సర్వాత్మత్వ మహావిభూతి సహితం స్యాదీశ్వరత్వం స్వత
స్సిద్ధ్యే త్తత్పునరష్టధా పరిణతం చైశ్వర్య మవ్యాహతమ్॥

తా: ఈ దక్షిణామూర్తి స్తోత్రమున ప్రపంచము సర్వమును ఆత్మయే యని స్పష్టముగా నిశదీకరింపబడినది: కాబట్టి దీనిని వినుటవలన, వినిన యర్థమును చక్కగా విచారించుటవలనను, అట్లు శ్రవణ మననములచే సిద్ధించిన "నేను ఆత్మ స్వరూపుడను. నేనే పరమేశ్వరుడను" అను భావమును ఏకాగ్రతతో ధ్యానించుట వలనను, కీర్తనము చేయుటవలనను, సర్వాత్మభావము అను మహైశ్వర్యముగల ఈశ్వరత్వమును పొందగలుగును. మరల మాయాపరిమాణములైన అణిమాది అష్టయిశ్వర్యములును అవియే వచ్చి వానిని చేరును.

ఈ శ్లోకమున విశేషములు:

(1) శ్రవణము: ఆత్మజ్ఞానియైన గురువును చేరి జిజ్ఞాసతో శ్రద్ధాభక్తులతో గురుబోధ వినుట.

(2) మననము: గురుబోధలోని విషయమును తగిన ఉపపత్తులలో విచారించి విమర్శించుకొనుట.

(3) ధ్యానము: శ్రవణ మననములచేత స్థిరీకరించుకొనిన భావమును (నేనే ఆత్మస్వరూపుడను, పరమాత్మను) తలచుచుండుట.

(4) సంకీర్తనము: పై విషయమును నిరంతరము చెప్పుకొనుట.

ఒక సందేహము:

ఈశ్వరత్వమును పొందినవానికి మరల అణిమాది అష్ట ఐశ్వర్యములు లభించుటేమిటి? అని సందేహము రావచ్చును. అణిమాది సిద్ధులు ఈశ్వరునికి సహజములే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అదియుగాక దీనికి శ్రుతిప్రమాణమున్నది. "స ఏకదాభవతి త్రిధాభవతి స యది పితృ లోక కామోభవతి సంకల్పా దేవాస్య పితరస్సం తిష్ఠంతి" అని కలదు.

(దీనితో శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము ముగిసినది.)

అనుబంధము 1:

మాయ యనగా నేమి?

'మాయ'ను గురించి తెలిసినగాని అద్వైత సిద్ధాంతము అవగాహన కాదు. అద్వైత సిద్ధాంతమున కిది ముఖ్యమైనది. శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమున శ్రీ భగవత్పాదులవారు దాదాపు అన్ని శ్లోకములందు 'మాయా' పదము నుపయోగించిరి.

విశ్వందర్పణ దృశ్యమాన నగరీతుల్యం' అను శ్లోకమునందు 'పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథానిద్రయా' అనిరి. అంతయు మాయయొక్క విజృంభణమని, నిద్రావిజృంభితమగు స్వప్నమును దృష్టాంతముగ చూపిరి. మెలకువ వచ్చినప్పుడు స్వప్నభ్రమ నివర్తించునని చెప్పిరి. మాయావాదమువలన జగన్మిథ్యాత్వమును సాధించి యీ ప్రతిపాదనమువలన అద్వైత సిద్ధాంతమును ధ్రువపరచిరి.

'బీజస్యాంతరివాం కురో' అను శ్లోకమున ప్రపంచమంతయు మాయచేతనే కల్పింపబడినదని, ఈశ్వరుడు మాయావి యని ఐంద్రజాలికుని దృష్టాంతమును చూపిరి. ఈశ్వరుని సృష్టికర్తృత్వము కేవలము మాయామయమని చెప్పిరి. దీని యందు జగన్మిథ్యాత్వమును ప్రతిపాదించి తద్వారా అద్వైతమును స్థిరపరచిరి.

'దేహంప్రాణ మపేంద్రియాణ్యపి' అను శ్లోకమున జగత్తు అంతయు మహావ్యామోహ మనిరి. ఈ మహావ్యామోహమెల్ల మాయాశక్తివిలాస కల్పితమనిరి దీనిని సంహరించువాడు పరమాత్మయే నట. ఇట్లు మాయావాద, జగన్మిథ్యాత్వ వాదములతో అద్వైత పర్యవసానమును చూపిరి.

'రాహుగ్రస్త దివాకరేందు సదృశో' అను శ్లోకమందు సచ్చిదానందమూర్తియైన పరమాత్మ మాయచేత ఆచ్ఛాదన చేయబడినట్లు చెప్పిరి ఉదాహరణముగా గ్రహణకాలమందు సూర్యచంద్రులను చెప్పిరి. దీనియందు కొంత వివరణ మావశ్యకమగుచున్నది. పరమాత్మ అజ్ఞానముచేత ఆవరింపబడినట్లు సిద్ధాంతముగా చెప్పబడుట వలన, ఇచ్చట మాయచేత ఆవరింపబడినట్లు చెప్పబడినది కావున, మాయకు, అవిద్యకు స్వల్పమైన భేదమున్నప్పటికీ, సమానార్థములుగా భావింపవచ్చునని తాత్పర్యము. శ్రీభగవత్పాదుల అభిప్రాయ మిదియేనని తోచుచున్నది. ఈ భావమునే "మాయామయ మిద మఖిలం హిత్వా బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా" అని శ్రీ భగవత్పాదులవారే చెప్పిరి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

'విశ్వం పశ్యతి కార్యాకారణతయా' అనుశ్లోకమున 'స్వప్నే జాగ్రతివా య ఏషపురుషో మాయా పరిభ్రామితః' అనిరి. (స్వప్నజాగ్రదవస్థలందు మాయచేత పరిభ్రమింప జేయబడినవాడై పురుషుడు మాయాకల్పితమైన జగత్తునే చూచుచున్నాడు).

ఇట్లు శ్రీ భగవత్పాదులవారు మాయావాదమును శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమునందు బహుధా ప్రతిపాదించిరి. ఉపనిషత్తులకువలె శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమునకు కూడ మాయను అతిక్రమించి పరమాత్మయొక్క స్వస్వరూప సంధానము చేసికొనుటయే ప్రయోజనము.

మాయా వివరణము

'మాయా' బ్రహ్మముయొక్క శక్తి. అది బ్రహ్మకు భిన్నమైన తత్వము కానే కాదు. భిన్నమైనచో బ్రహ్మైకత్వ భావమునకు భంగము వాటిల్లును. మరియు చిత్తు, జడములయొక్క తాదాత్మ్యముకూడ కుదురకుండ పోవును కాబట్టి మాయా బ్రహ్మము లను అభిన్నములు కావవికూడ చెప్పవలసి వచ్చుచున్నది. అనిర్వచనీయమైన మాయకు వైచిత్రి పరిధానము. దాని స్వభావమును దుర్ జ్ఞేయము.

మాయకు ఆవరణ, విక్షేపములని రెండు శక్తులు. ఆత్మకు ఆవరణ కలిగించునది ఆవరణశక్తి. రెండవది జగత్తును విక్షేపించి, ఆత్మస్వరూపమును, మరగుపరచి, గుణాతీతమైన ఆత్మలేదని అజ్ఞానులు భావించునట్లు చేయును. సత్యముపైన అసత్యమును ఆరోపించి అనాత్మ ఆత్మగా నగపడునట్లు చేయును, జ్ఞానకర్మేంద్రియ అంతఃకరణ శరీరములు, బాహ్యార్థములు-వీటి అన్నిటి లక్షణములు సాక్షియైన ఆత్మపై ఆరోపించుటవలన భేదభావములు—నేను, నాది అను భావములు కలుగుచున్నవి.

లోకసామాన్యముగానున్న కారణతాభావము, బ్రహ్మమునుండి జగదుత్పత్తిని వివరించి చెప్పుటకు సమర్థముకాదు. అనగా నశ్వరము, పరిణామాత్మకమగు ప్రపంచమునకు నిత్యమైన బ్రహ్మమునకు గల సంబంధమును గురించి, నిత్యమైన ఒకటి అనేకముగా నెట్లయినదనగా బ్రహ్మ వివర్తముగా భాసించుటవలన. బ్రహ్మ లోకమునకు ఉపాదానకారణము కాదు. నిమిత్తకారణము కాదు. కారణము కార్యముగా పరిణమించుటకు మార్పునకు లోనగును. బ్రహ్మ అపరిణామి.

పాలనుండి పెరుగు వచ్చునట్లు ద్రవ్యపరిణామరీతిగా కాకుండ త్రాడును చీకటిలో చూచి పాముగా భ్రమించు వివర్తరీతిగా బ్రహ్మము దృశ్యమాన ప్రపంచముగా నున్నది. రజ్జు సర్పభ్రాంతిలో చీకటిలో కన్పించునది పామే. అట్లే జగత్తు కన్పించుచున్నది. నిజముగా నున్నది రజ్జువే. అట్లే నిజముగా నున్నది బ్రహ్మమే. అది ఎట్టి మార్పును పొందలేదు. వెలుగు సాయమున రజ్జువును రజ్జువుగా నెరిగినట్లే జ్ఞానము వలన మాయాకల్పితమైన జగత్తు అదృశ్యమై బ్రహ్మమే తెలియుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మాయాపంచకము :

మాయాస్వరూపమును వివరించు శ్లోకము లైదు మాయాపంచకమను పేరుతో విద్వల్లోకమున ప్రసిద్ధముగా నున్నవి. ఆ శ్లోకములను ఉదాహరించుచున్నాము.

ఇవి శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచితములే.

నిరుపమనిత్య నిరంశ కేప్యఖండే మయిచితి సర్వవికల్పనాదిశూన్యే।
ఘటయతి జగదీశ జీవభేదం త్వ ఘటితఘటనాపటీయసీ మాయా (1)

శ్రుతిశతనిగమాంత శోధ కానప్యహ ధనాదినిదర్శనేన సద్యః।
కలుషయతి చతుష్పదాద్యభిన్నానఘటితఘటనాపటీయసీమాయా(2)

సుఖచిదఖండ బోధమద్వితీయం వియదనలాది వినిర్మితే నియోజ్య।
భ్రమయతిభవసాగరేనితాంతంత్వఘటితఘటనాపటీయసీమాయా॥(3)

అపగతగుణవర్ణ జాతిభేదే సుఖచితి విప్రవిడాద్యహం కృతిం చ।
స్ఫుటయతిసుతదార గేహమోహంత్వఘటితఘటనాపటీయసీమాయా

విధిహరిహర భేదమప్యఖండే బతవిరచయ్య బుధానపి ప్రకామమ్।
భ్రమయతి దురహం కృతి ప్రమత్తాన ఘటితఘటనాపటీయపీమాయా॥

పరమాత్మ అఖండమైనది. అనగా దేశపరిచ్ఛేద (అల్పత్వ) కాలపరిచ్ఛేద (కాలమునకు లోబడుట) ములు లేనిది. సజాతీయ విజాతీయ స్వగతభేదరహితమైనది. అట్టి పరమాత్మయందు ఏ కల్పనలుగాని లేవు. కాని దానియందు జీవుడని, ఈశ్వరుడని, ప్రపంచమని, అనేకవిధములైన దృశ్యములను లేనివి ఉన్నట్లుగా (అఘటితఘటనాపటీయసి) చూపించు సామర్థ్యము కలది మాయ. లేనివానిని ఉన్నట్లుగా చూపుచు— అనగా లేని ప్రపంచమును ఉన్నట్లుగా చూపుచు - ఉన్న పరమాత్మను లేనట్లుగా చూపుచున్నది మాయ.

వేదములను ఉపనిషదాది బహుశాస్త్రములను చదివి కొంతవరకు ఆత్మానాత్మ పరిశీలన చేసినవారుకూడ ప్రతిదినము సంసారయాత్ర సాగించుటకు ధనము కావలెనన్న కోరికతో దైన్యము పొందినవారై అనేక వృత్తులను చేపట్టి పశువులతో సమానులగునట్లు చేయుచున్నది మాయ. పశువులవలె ఆ యా శాస్త్ర విద్వాంసులు కూడ ఇష్టప్రాప్తియందు సంతోషమును, అనిష్ట ప్రాప్తియందు దుఃఖమును పొందుచు పశువులవలెనే ఉన్నారు. ఇదియంతయు మాయయొక్క అఘటిత ఘటనా సామర్థ్యమే

అఖండ, ఆనంద, చిద్రూపమై అద్వితీయమైన ఆత్మను. (ఆకాశాదిభూత పంచకాత్మకమైన ప్రపంచమున) శరీరము కలవానినిగా చేయుచు. ఆత్మయొక్క నిజరూపము (ఉన్నరూపము) తెలియకుండునట్లును, లేని రూపము నొకటి కల్పించి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అదియే సత్యమైనట్లు భ్రమింపచేయుచు సంసారసాగరమున త్రిప్పుచున్నది మాయ. ఇది దాని అఘటితఘటనా సామర్థ్యమువలననే.

భర్తృత్వ, కర్తృత్వ భోక్తృత్వాది ధర్మములు, పుణ్యపాపాదికర్మలు, గుణ దోషములు, జాతివికారములులేని ఆనందరూపమైన ఆత్మకు బ్రాహ్మణాది జాతిభేద మును, ధనవంతుడను, పండితుడను, గుణవంతుడను, అహంకారమును, భార్యా పుత్రి గృహములందు మోహమును కలుగజేసి జీవుని పరపించునది మాయ. ఇది దానియొక్క అఘటిత ఘటనా సామర్థ్యమువలననే.

పరమాత్మ అఖండమైనది. భేదము లేనిది. అట్టి పరమాత్మయందు బ్రహ్మవిష్ణు మహేశ్వరులని, దేవతలని భేదమును కల్పించి, ఆయా మూర్తుల ఉపాసకులుగా పండితులుకూడ దురహంకారపూరితులై లోకమున భ్రమించునట్లు చేయుచున్నది మాయ. ఈ ముగ్గురు మూర్తులందేగాక సర్వదేవతలందు విశ్వమంతయు వ్యాప్తమై, సచ్చిదానందరూపమై, సర్వాతీతమైయున్న పరమాత్మను పండితులుకూడ తెలిసికొన లేక సంసారమున పరిభ్రమించుట మాయయొక్క అఘటితఘటనా సామర్థ్యమువలననే.

ఇట్టి మాయను అతిక్రమించుటకు సాధనమును ఉపనిషత్తులు తెలిపినవి. ఉపనిషత్తుల సారమే శ్రీ భగవత్పాదులు శ్రీ దక్షిణామూర్తి స్తోత్రరూపమున చెప్పిరి.

అనుబంధము (2) సర్వాత్మ వాదము

శ్రీ భగవత్పాదులవారు దక్షిణామూర్తి స్తోత్రమును ముగింపుచేయుచు ఫల శ్రుతి రూపముగా చెప్పిన "సర్వాత్మ త్వమితి స్ఫుటీకృతమిదం" అను శ్లోకమునందు రెండు పర్యాయములు సర్వాత్మత్వమని శబ్దప్రయోగము చేసిరి.

సర్వాత్మత్వ మనగా నేమి?

బ్రహ్మజ్ఞానికి ముక్తస్థితిలో సర్వాత్మభావము కలుగును. జీవన్ముక్తునకు ప్రపంచమంతయు ఆత్మగానే యుండును. బ్రహ్మజ్ఞాని - బ్రహ్మవేత్త - యొక్క స్థితి వర్ణనాతీతమైనది. సకలము ఆత్మగా కలిగియుండుట-అది అనుభవములో నుండుట మిక్కిలి ఆశ్చర్యకరము కదా! అట్టి స్థితి పరమాశ్చర్యకరముగా నున్నదని బ్రహ్మ జ్ఞానియైన అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మను ప్రశ్నించెను.

సర్వాత్మత్వమును విశదీకరించుచు శ్రీ శంకర భగవత్పాదులవారే కొన్ని శ్లోకములు చెప్పిరి. ఆ శ్లోకములు స్వాత్మప్రకాశిక యందున్నది.

చిదేవ దేహాస్తు చిదేవ లోకాః చిదేవ భూతాని చిదింద్రియాణి
కర్తా చిదంతః కరణం చిదేవ; చిదేవ సత్యం పరమార్థ రూపం॥

దేహము, లోకములన్నియు, భూతములన్నియు, ఇంద్రియములు చైతన్యమే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జీవుడు (కర్త) చైతన్యమూర్తియే. అంతఃకరణము చైతన్యమే నాశనములేని సత్యము. అదియే పరమార్థ స్వరూపము.

శ్రీ శంకర భగవత్పాదులు స్వాత్మప్రకాశిక యందు పరమార్థ స్వరూపమును తెలుపుచు మరియొక శ్లోకమును చెప్పిరి.

నహి ప్రపంచో న భూత జాతం న చేంద్రియం ప్రాణగణో న దేహః।
న బుద్ధి చిత్తం న మనో న కర్తా బ్రహ్మైవ సత్యం పరమార్థరూపం॥

(అధిష్ఠానమైన బ్రహ్మ-ఆత్మయొక్క తత్త్వము తెలిసికొనుటకు గాను చేయు విచారణ యందు ఆరోపణమును నిషేధించుచు సాగవలెను.)

ప్రపంచమంతయు ఆత్మకంటె భిన్నముగా వేరుగాలేదు, భూతజాతము ఆత్మకంటె వేరుగా ఉనికి కలిగియుండలేదు. ఇంద్రియములుగాని, ప్రాణములుగాని దేహముగాని ఆత్మకంటె వేరుగా ఉనికి కలిగియుండలేదు, అంతఃకరణము వృత్తి భేదము పొంది మనస్సు బుద్ధి అహంకారము చిత్తము అని నాల్గు విభేదములుగా నున్నది. ఈ నాలుగును ఆత్మకంటె వేరుగా ఉనికి కలిగియుండలేదు. జీవుడు తన్ను కర్తగా వ్యవహరించుకొనుచున్నాడు. అట్టి కర్తగాని, భోక్తగాని ఆత్మకంటె భిన్నముగా ఉనికి కలిగియుండలేదు. సకలమ్మును బ్రహ్మయే. అదియే నిత్యమైనది. సత్యమైనది. అదియే పరమార్థమైనది.

చిదమృత సుఖరాశౌ చిత్తఫేనం విలీనం క్షయ మధిగత రూపో
వృత్తి చంచత్తరంగః।
స్తిమిత సుఖసముద్రో నిర్విచేష్టస్స పూర్ణ కథమిహ మమదుఃఖం
సర్వదైకోఽహమస్మి॥

సర్వాత్మత్వ మనుభవములో నున్న బ్రహ్మవేత్త స్థితియేమి?

"చిదానంద అమృతసుఖరాశియగు నాయందు జ్ఞానప్రభావముచేత చిత్తము (మనస్సు) అను నురుగు విలీనమైనది. అంతఃకరణముయొక్క వృత్తులు తరంగములవలె నుండెడివి-జ్ఞానమహిముచేత క్షయమైపోయినవి. తరంగ ఫేనాది వికారములులేని నిశ్చల-స్తిమిత-చేష్టారహితమైన పరిపూర్ణసముద్రమువలె-అనగా ఆవరణ రహితమై విక్షేపరహితమై - పరిపూర్ణముగా సచ్చిదానందరూపుడనైతిని. అట్టి నాయందు దుఃఖమే కలుగుటకు అవకాశము లేదు"

జీవన్ముక్తస్థితిలో దేహమును వదలి వేరొక లోకమునకు వెళ్ళుట కేమున్నది? అన్ని లోకములు, లోకేశ్వరులు తనయందే లయించుచున్నారు. అది సర్వాత్మత్వమే యగును.

శ్రీః (సమాప్తము)

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్ (అష్టకం) సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

శివాపరాధ క్షమాపణ స్తోత్రమ్

అదౌ కర్మప్రసంగాత్ కలయతి కలుషం మాతృకుక్షౌస్థితం మాం
విణ్మూత్రా మేధ్యమధ్యే క్వథయతి నితరాం జాఠరో జాతవేదాః,
యద్యద్వైతత్ర దుఃఖం వ్యథయతి నితరాం శక్యతే కేన వక్తుం
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 1

తా. తొలుత కర్మవశమున తల్లి గర్భమున నున్నప్పుడే నన్ను పాపము లంటుకొన్నవి. పిదప విణ్మూత్రామేధ్యముల నడుమ జఠరాగ్నినందలి అగ్ని నన్ను తపింపజేసెను. ఆయా సమయములలో ఎట్టి దుఃఖము ఎంతగా బాధించెనో చెప్పుటకు సాధ్యముకాదు. నిన్ను స్మరింపలేనైతిని. శ్రీ మహాదేవా। శంభూ। శివ శివా। నా యీ అపరాధమును క్షమింపుము.

బాల్యే దుఃఖాతి రేకాన్మలలులితవపుః స్తన్యపానే పిపాసు
ర్నో శక్తశ్చేంద్రియేభ్యో భవమల జనితా జంతవోమాంతు దంతి,
నానా రోగాతి దుఃఖాద్రుదిత పరవశ శ్శంకరం నస్మరామి
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 2

తా. బాల్యమున దుఃఖాతిరేకమున శరీరమున మలము పూసికొంటిని. దప్పివలన స్తన్య పానమున లగ్నమయితిని. ఇంద్రియశక్తి లేకుండెను. సంసార మలమున కలిగిన జీవములు నన్ను పీడించుచుండినవి. నానా విధ రోగములవలన దుఃఖించుచు పరవశుడనై నిన్ను స్మరింప లేనైతిని. శ్రీమహాదేవా! శంభూ। శివ శివా। నా యపరాధమును క్షమింపుము.

ప్రౌఢోఽహం యౌవనస్థో విషయ విషధరైః పంచభి ర్మర్మ సంధౌ
దష్టో నష్టో వివేక స్సుత ధన యువతి స్వాద సౌఖ్యే నిషణ్ణః,
శైవే చింతావిహీనం మమ హృదయమహో మాన గర్వాధిరూఢం
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశ్శివ శివభోః శ్రీమహాదేవ శంభో. 3

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ప్రౌఢుడనై యౌవనమున నుండిన నేను, విషయములనెడి అయిదు సర్పములచేతను మర్మ సంధులయందు కరువబడితిని నా వివేకము నశించినది. సుతులు, ధనములు, యువతులు మున్నగు సంసార సుఖము లనుభవించుట కూర్చుంటిని. నా హృదయమున శివుని గూర్చిన చింతయే లేకపోయినది. అవధిలేని మాన గర్వములు కలిగినవి. శ్రీ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

వార్ధక్యే చేంద్రియాణాం వికలగతి మతశ్చాధి దైవాదితాపైః
ప్రాప్తై ర్రోగైర్వియోగై ర్వ్యసన కృశతనుః జ్ఞప్తి హీనం చ దీనమ్,
మిథ్యా మోహాభిలాషై ర్భ్రమతి మమ మనోధూర్జటే ర్ధ్యానశూన్యం
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 4

తా. వార్ధక్యమున ఇంద్రియములు సడలును. బుద్ధి వికలమగును. మనోవ్యధల వల్లను. దైవికముగను తాపము కలుగును. పాపములు రోగములు, వియోగములు, వ్యసనాదులవల్ల శరీరము కృశించును. జ్ఞప్తియుండదు. దీనత్వ మేర్పడును. మిథ్యా మోహాభిలాషలవలన మతి భ్రమ కలుగును. శివుని ధ్యానము మనస్సున కెక్కదు. ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

స్నాత్వా ప్రత్యూష కాలే స్నపన విధివిధౌ నాహృతం గాంగతోయం
పూజార్థం వా కదాచి ద్బహు తర గహనేఽఖండ బిల్వీదలం వా,
నానీతా పద్మమాలా సరసి వికసితా గంధపుష్పై స్త్వదర్థం
క్షంతవ్యో మేఽపరాధ శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 5

తా. ప్రాతఃకాలమున స్నానముచేసి నీ యభిషేకమునకు గంగా జలములను తీసికొని రాలేదు. పూజ కొరకు కెక్కువగా బిల్వ దళములు తీసికొని రాలేదు. సరస్సులో వికసించిన పద్మముల మాలను, గంధపుష్పములను తీసికొని రాలేదు. ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

దుగ్ధైర్మధ్వాజ్యయుక్తై ర్దధి గుడ సహితైః స్నాపితం నైవ లింగం
నోలిప్తం చందనాద్యైః కనక విరచితైః పూజితం న ప్రసూనైః,
ధూపైః కర్పూర దీపై ర్వివిధ రసయుతైర్నైవ భక్ష్యోపహారైః
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 6

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. దధి-మధు-ఘృత-గుడ-క్షీరములనెడి పంచామృతములతో లింగమున కభిషేకము చేయలేదు. చందనము పూయలేదు బంగారు పుష్పములతో పూజించలేదు. ధూపము, కర్పూరదీపమును సమర్పింపలేదు. వివిధ భక్ష్యముల నైవేద్యము పెట్టలేదు. ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

నో శక్యం స్మార్తకర్మ ప్రతిపద గహనే ప్రత్యవాయా కులాఢ్యే
శ్రౌతే వార్తా కథం మే ద్విజకుల విహితే బ్రహ్మ మార్గానుసారే,
తత్త్వేఽజ్ఞాతేఽవిచారే శ్రవణ మనన యోః కిం నిదిధ్యాసి తవ్యం
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 7

తా. ప్రతి పదమునందును గహనమై, ఎక్కువ అంతరాయములు గల స్మార్త కర్మలయందు శక్తిలేదు. బ్రహ్మమార్గాను సారియై ద్విజకుల విహితమైన శ్రౌతము సంగతి చెప్పనేల? తత్త్వము నెరిగిన పిదప శ్రవణమననములవలన నిరంతర ధ్యానము చేయదగిన వాడెవ్వడు? ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

ధ్యాత్వా చిత్తే శివాఖ్యాం ప్రచుర తరధనం నైవదత్తం ద్విజేభ్యో
హవ్యం తే లక్ష సంఖ్యైః హుతవహ వదనే నార్పితం బీజ మంత్రైః,
నో దత్తం గాంగతీరే వ్రత జపనియమై రుద్రజాప్యం న జప్తం
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 8

తా. మనస్సులో శివుని నామమును స్మరించుచు ద్విజుల కధికముగా ధనము నీయలేదు. నిన్నుద్దేశించి, బీజ మంత్రములతో లక్షహోమము చేయలేదు. గంగా తీరమున వ్రత జపనియమములొనర్చి దానము చేయలేదు. రుద్ర జపము చేయలేదు. ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

నగ్నో నిస్సంగ శుద్ధ స్త్రిగుణవిరహితో ధ్వస్త మోహాంధకారో
నాసాగ్రే న్యస్త దృష్టి ర్విదిత భవగుణో నైవ దృష్టః కదాచిత్,
ఉన్మత్తావస్థయా త్వాం విదితగతి మతి శ్శంకరం న స్మరామి
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 9

తా. దేవా! నీవు నగ్నుడవు. నిస్సంగ శుద్ధివి, గుణత్రయ రహితుడవు. మోహాంధకారము లేనివాడవు. నాసాగ్రమునందుంచిన దృష్టి కలవాడవు ఒకప్పుడును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నీకు భవగుణములపై దృష్టి వ్యాపించదు. నేను ఉన్మత్తావస్థయందుండి, మతిలేనివాడనై, శంకరుడవగు నిన్ను స్మరింపనైతిని. ఓ మహాదేవా! శంభూ! శివ శివా, నా యపరాధమును క్షమింపుము.

స్వాత్వా స్థానే సరోజే ప్రణవమయ మరుత్కుంభితే సూక్ష్మమార్గే
శాంతే దాంతే ప్రలీనే ప్రకటిత విభవే దివ్యరూపే శివాఖ్యే,
లింగాగ్రే బ్రహ్మవాక్యే సకలతను గతం శంకరం న స్మరామి
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో. 10

తా. హృదయ సరోజస్థానమున నిలిచి. ప్రణవ మయమగు ప్రాణాయామమున సూక్ష్మమార్గమున వాయువును స్తంభింపజేసి శాంతము, దాంతము, నగు శివాఖ్యమగు ప్రకటిత దివ్యరూపమున, సకలమునందును వ్యాప్తమగు తనువుగల లింగాగ్రమున బ్రహ్మ వాక్యమునను శంకరుని స్మరింపకుంటిని. ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

హృద్యం వేదాంత వేద్యం హృదయ సరసిజే దీప్తముద్యత్ప్రకాశం
సత్యం శాంతస్వరూపం సకల మునిమనః పద్మషండైక వేద్యమ్।
జాగ్రత్స్వప్నే సుషుప్తౌ త్రిగుణవిరహితం శంకరం న స్మరామి
క్షంతవ్యో మేఽపరాధ శ్శివశివ శివభోః శ్రీమహాదేవ శంభో॥ 11

తా. హృద్యుడును, వేదాంత వేద్యుడును, హృదయ పద్మమున ప్రకాశించు దీప్తమైన వాడును, సత్య శాంత స్వరూపుడును, సకల మునిజన హృదయ పద్మములకే వేద్యమైనవాడును, జాగ్రత్ స్వప్న సుషుప్తులకు, త్రిగుణములకు అతీతుడును అగు శంకరుని స్మరింపనైతిని. ఓ మహాదేవా! శంభూ! శివ శివా! నా యపరాధమును క్షమింపుము.

చంద్రోద్భాసిత శేఖరే స్మరహరే గంగాధరే శంకరే
సర్పైర్భూషిత కంఠకర్ణవివరే నేత్రోత్థ వైశ్వానరే।
దంతిత్వక్కృత సుందరాంబరధరే త్రైలోక్యసారే హరే
మోక్షార్థం కురు చిత్తవృత్తి మమలా మన్యైస్తు కిం కర్మభిః॥ 12

తా. చంద్ర శేఖరుడును, గంగాధరుడును, శుభం కరుడును, కంఠమున, కర్ణములందు సర్పములను ధరించినవాడును, అగ్ని నేత్రముగా కలవాడును, సుందరమగు గజచర్మము వస్త్రముగా కలవాడును, త్రైలోక్య సారభూతుడున్ను అగు హరుని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యందే మోక్షము కొరకు మనస్సును నిలుపుము. మంత్రముల వల్లగాని, కర్మముల వల్లగాని ప్రయోజనము లేదు.

కిం యానేన ధనేన వాజికరిభిః ప్రాప్తేన రాజ్యేన కిం
కిం వా పుత్రకళత్ర మిత్ర పశుభి ర్దేహేన గేహేన కిమ్।
జ్ఞాత్వై తత్క్షణ భంగురం సపది రే త్యాజ్యం మనో దూరతః
స్వాత్మార్థం గురు వాక్యతో భజమన శ్రీ పార్వతీవల్లభమ్॥ 13

తా. ఓ మనస్సా! పరిభ్రమణమువలనగాని ధనములవలనగాని, గజాశ్వముల వల్లగాని రాజ్యము వలనగాని, పుత్ర మిత్ర కళత్రముల వల్లగాని, పశు సంపదవలన గాని, గృహమువల్లగాని, దేహమువల్లగాని, ఖ్యాతివల్లగాని ప్రయోజనము లేదు. ఇవి క్షణభంగురములు. నీవు మన్మథునకు లొంగక గురువాక్యము ననుసరించి పార్వతీ వల్లభునే సేవింపుము.

పౌరోహిత్యం రజని చరితం గ్రామణిత్వం నియోగో
మాఠాపత్యం హ్యనృత వచనం సాక్షివాదః పరాన్నమ్।
బ్రహ్మద్వేషః ఖలజన రతిః ప్రాణినాం నిర్దయత్వం
మా భూదేవం మమ పశుపతే జన్మ జన్మాంత రేషు॥ 14

తా. ఓ దేవా! పౌరోహిత్యము, చౌర్యము, గ్రామాధికారము, నియోగము, మూగి సంతానము, అసత్యము, సాక్షిత్వము, పరాన్నము, బ్రహ్మద్వేషము, ఖలుల తోడి మైత్రి, జీవహింసయం దాసక్తి, నాకు జన్మ జన్మాంతరములందును కలుగ కుండును గాక!

ఆయుర్నశ్యతి పశ్యతాం ప్రతిదినం యాతి క్షయం యౌవనం
ప్రత్యాయాంతి గతాః పునర్న దివసాః కాలో జగద్భక్షకః।
లక్ష్మీస్తోయ తరంగ భంగ చపలా విద్యుచ్చలం జీవితం
తస్మాన్మాం శరణాగతం కరుణయా త్వం రక్ష రక్షాధునా॥ 15

తా చూచుచుండగనే ఆయువు నిత్యము క్షీణించుచున్నది. యౌవనము దిన దినమునను క్షీణించుచున్నది. పోయిన దినములు తిరిగిరావు. కాలము లోకమునే మ్రింగివేయును. నీటి తరంగమువలె సంపద మిక్కిలి చంచలమైనది. జీవితము మెరపువలె క్షణికమైనది. కావున, శరణు వేడిన నన్ను దేవా! కరుణతో చూచి కాపాడుము.

శివాపరాధ క్షమాపణ స్తోత్రమ్ సమాప్తమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

లక్ష్మీనృసింహ పఞ్చరత్నమ్

త్వత్ప్రభుజీవ ప్రియమిచ్ఛసి చే న్నరహరి పూజాం కురు సతతం
ప్రతిబిమ్బాలంకృతి ధృతి కుశలో బిమ్బాలంకృతి మా తను తే।
చేతో భృఙ్గ భ్రమసి వృథా భవమరు భూమౌ విరసాయాం
భజ భజ లక్ష్మీనరసింహానఘ పద సరసిజ మకరన్దమ్ః 1

తా. ఓ మనస్సా! నీకు ప్రభువైన జీవుని మేలుకోరినదానివై యెల్లప్పుడు భగవంతుడైన నరహరి పూజచేయుము. ప్రతిబింబమైన జీవుడు బాగుపడఁ లేనంటే బింబమగు భగవంతుని ముఖ్యముగా పూజించి సేవింపుము.

ఓ చేతోభృంగమా! శ్రద్ధ్లేక, భ్రమతో సంసారమను మెట్టభూములందు వృథాగా సంచరింపకుము. లక్ష్మీ నృసింహ స్వామివారి పాదములను పద్మములందు నిండియున్న మకరందమును (తప్పక) సేవింపుము.

శుక్తౌ రజత ప్రతిభా జాతా కటకాద్యర్థ సమర్థా చే-
ద్దుఃఖమయీ తే సంవృతి రేషా నిర్వృతిదానే నిపుణా స్యాత్।
చేతో భృఙ్గ భ్రమసి వృథా భవమరు భూమౌ విరసాయాం
భజ భజ లక్ష్మీనరసింహానఘ పద సరసిజ మకరన్దమ్॥ 2

తా. ఓ మనస్సా! ముత్యపు చిప్పయందు భ్రమచేత వెండిగా కన్పించినది కడియములు మొదలగు ఆభరణములను చేసికొనుట కెట్లుపయోగింపదో అట్లే సంసారము దుఃఖమయమైనది—మోక్షము నిచ్చుటకు సాధనము కాజాలదు. కాబట్టి ఓ చేతోభృంగిమా నీవు వృథాగా సంసారమరుభూములంధు సంచరింపక లక్ష్మీ నరసింహ స్వామివారి పాదపద్మములందు నిండియున్న మకరందమును సేవింపుము.

ఆకృతి సామ్యాచ్ఛాల్మలి కుసుమే స్థల నలినత్వ భ్రమ మకరోః
గన్ధరసా విహ కిము విద్యేతే విఫలం భ్రామ్యసి భృశవిరసేఽస్మిన్।
చేతో భృఙ్గ భ్రమసి వృథా భవమరు భూమౌ విరసాయాం
Sri Vidyabharathi Book Centre, Sringeri
భజ భజ లక్ష్మీనరసింహానఘ పద సరసిజ మకరన్దమ్॥ 3

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓ మనస్సా! ఆకార సామ్యమును బట్టి బూరుగ పుష్పమును చూచి మెట్ట తామర పూవను భ్రమపడినావు. గంధము రసములేని ఆ బూరుగ పుష్పమును (అనగా సారహీనమైన సంసారమును) వదులుము. కనుక ఓ చేతో భృంగమా! నీవు వృథాగా సంసార మరుభూములందు సంచరింపక లక్ష్మీ నరసింహస్వామి వారి పాద పద్మము లందు నిండియున్న మకరందమును సేవింపుము.

స్రక్చన్దన వనితాదీ న్విషయా న్సుఖదాన్మత్వా తత్ర విహరసే
గన్ధఫలీ సదృశానను తేఽమీ భోగాన న్తర దుఃఖ కృతః స్యుః।
చేతో భృఙ్గ భ్రమసి వృథా భవమరు భూమౌ విరసాయాం
భజ భజ లక్ష్మీనరసింహానఘ పద సరసిజ మకరన్దమ్॥ 4

తా. ఓ మనస్సా! పూలదండలు, చందనము, స్త్రీలు మొదలగు భోగవిషయములవలననే సుఖము కలుగునని పెద్ద భ్రాంతితో నీవు వాటిని అనుభవించుచున్నావు. భావించుచున్నావు. కాని ఇవి సంపెంగ పువ్వుతో సమానమైనవి. సంపెంగ పువ్వు సుగంధమునకు మోసపోయి దానిపైన తుమ్మెద వ్రాలితే దానికి మరణము తప్పదు. అట్లే నీ కీ భోగ విషయములును దుఃఖకారకములే. కాబట్టి ఓ చేతోభృంగమా! నీవు వృథాగా సంసారమను మరు భూమి లందు సంచరింపక లక్ష్మీనరసింహ స్వామివారి పాద పద్మములందు నిండియున్న మకరందమును సేవింపుము.

తవ హితమేకం వచనం వక్ష్యే శృణు సుఖకామో యది సతతం
స్వప్నే దృష్టం సకలం హి మృషా జాగ్రతి చ స్మర తద్వదితి।
చేతో భృఙ్గ భ్రమసి వృథా భవమరు భూమౌ విరసాయాం
భజ భజ లక్ష్మీనరసింహానఘ పద సరసిజ మకరన్దమ్॥ 5

తా. ఓ మనస్సా! బాగా సుఖపడవలెనంటే నీకు హితవచన మొక్కటి చెప్పెదను వినుము: స్వప్నమునందు కనుపించు దృశ్యములు అనుభవములు అన్నియు అసత్యమైనట్లే జాగ్రదవస్థయందు కనుపించు ప్రపంచమంతయు కూడ మిథ్యయేనని స్మరింపుము. కాబట్టి ఓ చేతోభృంగమా! నీవు వృథాగా సంసార మరుభూములందు సంచరింపక లక్ష్మీనరసింహ స్వామివారి పాద పద్మములందు నిండియున్న మకరంద మును సేవింపుము.

లక్ష్మీనరసింహ పంచరత్న స్తోత్రం సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

లక్ష్మీనృసింహ కరావలంబస్తోత్రమ్

శ్రీమత్పయోనిధి నికేతన చక్రపాణే
భోగీన్ద్ర భోగమణి రాజిత పుణ్యమూర్తే।
యోగీశ శాశ్వత శరణ్య భవాబ్ధిపోత
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 1

తా. క్షీరార్ణవము నివాసముగా కలవాడా! చక్రపాణీ! నాగేంద్రుని ఫణామణులచే ప్రకాశించు పుణ్యమూర్తీ. యోగీశ్వరా! శాశ్వతుడా! శరణ్యా! సంసార సముద్రమును దాటించుటకు నావయైనవాడా! లక్ష్మీనృసింహా! నాకు చేయూత నిమ్ము.

బ్రహ్మేన్ద్ర రుద్రమరుదర్క కిరీట కోటి-
సంఘట్టితాంఘ్రి కమలామల కాన్తి కాన్త।
లక్ష్మీ లసత్కుచ సరోరుహ రాజహంస
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 2

తా. బ్రహ్మ, ఇంద్రుడు, రుద్రుడు, వాయువు, సూర్యుడు మున్నగుదేవతల కిరీట కోటీరములచే సంఘట్టితములగు పాద కమలములచే ప్రకాశించువాడవును, లక్ష్మీదేవి కుచములను సరోరుహములకు రాజహంసయైన వాడవును అగు లక్ష్మీ నృసింహా! నాకు చేయూతనిమ్ము.

సంసార దావదహనాకుల భీకరోరు-
జ్వాలావలీ భిరతి దగ్ధ తనూరుహస్య।
త్వత్పాద పద్మ సరసీం శరణాగతస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 3

తా. సంసారమనెడి దావాగ్నియొక్క భయంకరములగు జ్వాలలచే మిక్కిలి దహింపబడిన తనూరుహములు కలిగి తపించినట్టియు, నీ పాద పద్మములనెడి సరస్సును శరణుచొచ్చినట్టియు నాకు ఓ లక్ష్మీనృసింహా! చేయూతనిమ్ము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సంసార జాల పతి తస్య జగన్నివాస
సర్వేన్ద్రియార్థ బడిశాగ్ర ఝషోపమస్య।
ప్రోత్కమ్పిత ప్రచురతాలుకమస్తకస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్। 4

తా. ఓ జగన్నివాసా! లక్ష్మీనృసింహ! సంసారమనెడి వలలో పడినట్టియు, ఇంద్రియార్థము లనెడి గాలము చివర చిక్కుకొన్న చేపతో సమానమైనట్టియు, మిక్కిలి వణకుచున్న దవడలు, తలయు కలట్టియు నాకు చేయూత నొసగుము.

సంసార కూప మతిఘోర మగాధ మూలం
సంప్రాప్య దుఃఖ శతసర్ప సమాకులస్య।
దీనస్య దేవ కృపయా పద మాగతస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 5

తా. సంసారమనెడి కూపము మిక్కిలి ఘోరమైనది. అగాధమైనది. వందల కొలదిగానున్న దుఃఖము లనెడి సర్పములతో నిండియున్నది. ఆ కూపములో పడిన దీనుడను నేను. దేవా! నీ పాదముల నాశ్రయించినట్టి నన్ను దయతో చూచి చేయూత నిమ్ము

సంసార భీకర కరీన్ద్ర కరాభి ఘాత-
నిష్పీడ్య మాన వపుషః సకలార్తి నాశ।
ప్రాణ ప్రయాణ భవ భీతి సమాకులస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 6

తా. సమస్త బాధలను నశింపజేయు దేవా! లక్ష్మీనృసింహా! సంసార మను భయంకరమగు గజేంద్రము యొక్క కరాభిఘాతమున నిష్పీడ్యమానమైనది యీ నా శరీరము! ప్రాణములుపోవు నను భీతితో మిక్కిలి కలతపడియున్న నాకు చేయూత నిమ్ము.

సంసార సర్ప విషదిగ్ధ మహోగ్ర తీవ్ర-
దంష్ట్రాగ్ర కోటి పరిదష్ట వినష్ట మూర్తేః।
నాగారి వాహన సుధాబ్ధి నివాస శౌరే
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 7

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. సుధాసముద్రము నివాసముగాగల దేవా! గరుడవాహనా! లక్ష్మీనృసింహా! సంసార మనునది క్రూర సర్పము. దాని కోరలు మిక్కిలి ఉగ్రమును, తీవ్రమువగు విషము కలవి. వాని కాటుచే వినష్టశరీరినగు నాకు చేయూత నొసగి రక్షింపుము.

సంసార వృక్ష మఘ బీజ మనన్త కర్మ-
శాఖాయుతం కరణపత్ర మనఙ్గ పుష్పమ్।
ఆరుహ్య దుఃఖ ఫలినం పతతో దయాలో
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 8

తా. లక్ష్మీనృసింహా! సంసార వృక్షమునకు పాపమే బీజము. అంతములేని కర్మలే శాఖలు. కరణములే పత్రములు. మన్మథుడే పుష్పము. దుఃఖమే ఫలము. అట్టి వృక్షమునెక్కి పడిపోవుచున్న నాకు - ఓ దయాళూ! చేయూతనిమ్ము.

సంసార సాగర విశాల కరాలకాల-
నక్రగ్రహ గ్రసిత నిగ్రహ విగ్రహస్య॥
వ్యగ్రస్య రాగ నిచయోర్మి నిపీడితస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 9

తా. ఓ లక్ష్మీనృసింహస్వామీ! నేను సంసార సాగరమున పడి, భయంకరము లగు కాల నక్రములచే మ్రింగబడి మిక్కిలి వ్యగ్రుడనై యున్నాను. రాగము లనెడి యూర్ములు మిగుల పీడించుచున్నవి. నాకు నీ కరము నవలంబముగా నిచ్చి కాపాడుము.

సంసార సాగర నిమజ్జన ముహ్యమానం
దీనం విలోకయ విభో కరుణానిధే మామ్।
ప్రహ్లాద ఖేద పరిహార కృతావతార
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 10

తా. ప్రహ్లాదుని ఖేదమును పోగొట్టుటకై అవతరించిన లక్ష్మీనృసింహా! కరుణానిధివైన ప్రభూ! సంసార సముద్రమున పడి, మునిగిబోవుచు ఉక్కిరి బిక్కిరి యగుచున్న నన్ను దయతో చూచి, చేయూత నొసగి రక్షింపుము.

సంసార ఘోరగహనే చరతో మురారే
మారోగ్ర భీకర మృగ ప్రచురార్దితస్య।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆర్తస్య మత్సర నిదాఘ సు దుఃఖ తస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 11

తా. ఓ మురారీ! లక్ష్మీనృసింహా! నేను సంసార మనెడి ఘోరారణ్యములో సంచరించుచు, మారు డను క్రూరమృగములచే మిక్కిలి పీడింపబడుచున్నాను. ఆర్తుడను. మత్సరమను నిదాఘముచే పరితపించుచున్నాను. ఇట్టి నాకు కరావలంబన మిచ్చి కాపాడుము.

బద్ధ్వాగళే యమభటా బహు తర్జయన్తః
కర్షన్తి యత్ర భవపాశ శతైర్యుతం మామ్।
ఏకాకినం పరవశం చకితం దయాలో
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 12

తా. దేవా! లక్ష్మీనృసింహా! సంసార మనెడి వందల కొలది పాశములను నా మెడకు బంధించి యమభటులు లాగుచున్నారు. నేను నిస్సహాయుడను. పరవశుడను. చకితుడను. దయాళువగు ప్రభూ! చేయూత నిచ్చి నన్ను రక్షింపుము.

లక్ష్మీపతే కమలనాభ సురేశ విష్ణో
యజ్ఞేశ యజ్ఞ మధుసూదన విశ్వరూప।
బ్రహ్మణ్య కేశవ జనార్దన వాసుదేవ
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 13

తా. ఓ లక్ష్మీపతీ! కమలనాభా! సురేశ్వరా! విష్ణూ! యజ్ఞేశ! యజ్ఞరూపా! మధుసూదనా! విశ్వరూపా! బ్రహ్మణ్యా! కేశవా! జనార్దనా! వాసుదేవా! లక్ష్మీనృసింహా! నాకు చేయూత నిమ్ము.

ఏకేన చక్రమపరేణ కరేణ శంఖ-
మన్యేన సిన్ధు తనయా మవలమ్బ్య తిష్ఠన్
వామేతరేణ వరదా భయపద్మ చిహ్నం
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 14

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఒక చేతితో చక్రమును, వేరొకచేతితో శంఖమును, మరియొక చేతితో లక్ష్మీదేవిని పట్టుకొని, వరదాభయ పద్మచిహ్నితమగు దక్షిణహస్తము కల లక్ష్మీనృసింహా! నాకు చేయూత నిమ్ము.

అన్ధస్య మే హృత వివేక మహా ధనస్య
చోరైర్మహా బలిభి రిన్ద్రియ నామధేయైః।
మోహాన్ధకార కుహరే వినిపాతి తస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 15

తా. నేను అంధుడను. మిక్కిలి బలముగల యింద్రియము లనెడి చోరులు నా వివేకధనమునంతను దోచుకొని, నన్ను మోహాంధకార గుహయందు పడవేసినారు. ఓ లక్ష్మీనృసింహా! దిక్కులేని నాకు చేయూత నొసగి కాపాడుము.

ప్రహ్లాద నారద పరాశర పుణ్డరీక-
వ్యాసాది భాగవత పుంగవ హృన్నివాస।
భక్తానురక్త పరిపాలన పారిజాత
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలమ్బమ్॥ 16

తా. ప్రహ్లాద - నారద - పరాశర - పుండరీక - వ్యాసాదులగు పరమ భాగవతుల మనస్సులందు నివసించు స్వామీ! భక్తులయెడ అనురక్తుడవై వారిని పాలించుటలో కల్పవృక్షమైనవాడా! లక్ష్మీనృసింహా! నాకు చేయూత నొసగుము.

లక్ష్మీనృసింహ చరణాబ్జ మధువ్రతేన
స్తోత్రం కృతం శుభకరం భువి శంకరేణ।
యే తత్పఠన్తి మనుజా హరి భక్తియుక్తా-
స్తేయాన్తి తత్పద సరోజ మఖణ్డరూపమ్॥ 17

తా. లక్ష్మీనృసింహుని పాదాబ్జములందు మధువ్రతమైన శంకరులు - లోకమునకు శుభకరమగు నీ స్తోత్రమును రచించిరి. మానవులు భక్తియుక్తులై దీనిని పఠించిన యెడల అఖండ రూపమగు ఆ దేవుని పాద సరోజమును పొందగలరు.

శ్రీ లక్ష్మీనృసింహకరావలంబ స్తోత్రం సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

—o—

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ

శ్రీరామ భుజంగ ప్రయాతస్తోత్రమ్

విశుద్ధం పరం సచ్చిదానన్ద రూపం
గుణాధార మాధార హీనం వరేణ్యామ్।
మహాన్తం విభాన్తం గుహాన్తం గుణాన్తం
సుఖాన్తం స్వయంధామ రామం ప్రపద్యే॥ 1

తా. విశుద్ధుడు, పరుడు, సచ్చిదానంద రూపుడు, గుణాధారుడు. ఆధార రహితుడు, వరేణ్యుడు, గొప్పవాడు, ప్రకాశ్యుడు, గుహాంతుడు, గుణాంతుడు, సుఖాంతుడు, స్వయం తేజోనిధియగు శ్రీరాముని సేవింతును.

శివం నిత్యమేకం విభుం తారకాఖ్యం
సుఖాకార మాకార శూన్యం సుమాన్యమ్।
మహేశం కలేశం సురేశం పరేశం
నరేశం నిరీశం మహీశం ప్రపద్యే॥ 2

తా. శివుడు, నిత్యుడు, ఈశుడు, విభుడు, తారకనాముడు, సుఖాకారుడు, ఆకార రహితుడు, మాన్యుడు, మహేశుడు, కళేశుడు, సురేశుడు, పరేశుడు, నరేశ్వరుడు, నిరీశ్వరుడు మహీశ్వరుడు మహేశ్వరుడు నగు రామునే సేవింతును.

యదావర్ణ యత్కర్ణ మూలేఽన్తకాలే
శివో రామ రామేతి రామేతి కాశ్యామ్।
తదేకం పరం తారక బ్రహ్మరూపం
భజేఽహం భజేఽహం భజేఽహం భజేఽహం॥ 3

తా. కాశీ క్షేత్రమున ప్రాణావసాన సమయమున జనుల చెవులలో 'రామ, రామ, రామ' అని మహేశ్వరు డుపదేశించు నదియే ఉత్తమమగు తారకబ్రహ్మ మంత్రము. ఆ రామునే నేను ముమ్మాటికిని సేవింతును.

మహారత్నపీఠే శుభే కల్పమూలే
సుఖాసీన మాదిత్యకోటి ప్రకాశమ్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సదా జానకీ లక్ష్మణోపేత మేకం
సదా రామచన్ద్రం భజేఽహం భజేఽహమ్॥ 4

తా. కల్ప వృక్షమూలమున రత్న సింహాసనముపై సుఖముగా కూర్చున్న వాడును, కోటి సూర్యుల కాంతి కలవాడును, ఎల్లప్పుడును సీతా లక్ష్మణులతో కూడి యున్నవాడును అగు శ్రీరామచంద్రుని సదా సేవింతును.

క్వణద్రత్న మంజీర పాదారవిన్దం
లసన్మేఖలా చారు పీతామ్బరాఢ్యమ్।
మహారత్నహారోల్లస త్కౌస్తుభాంగం
నదచ్చఞ్చరీ మఞ్జరీలోల మాలమ్॥ 5

తా. ధ్వనించు రత్న మంజీరములతోడి పాద పద్మములు కలవాడును, మెరయుచున్న మేఖలతోడి పీతాంబరము కలవాడును, విలువైన రత్నహారములు, కౌస్తుభ మాణిక్యము ధరించినవాడును, ధ్వనించు తుమ్మెదలుగల పూలమాలలు కలవాడు నగు శ్రీరాముని సేవింతును.

లసచ్చన్ద్రికాస్మేర శోణా ధరాభం
సముద్య త్పతంగేన్దు కోటి ప్రకాశమ్॥
నమద్బ్రహ్మ రుద్రాది కోటీర రత్న-
స్ఫురత్కాన్తి నీరాజ నారాధి తాంఘ్రిమ్॥ 6

తా. వెన్నెలవంటి తెల్లని చిరునవ్వుతోడి యెర్రని యధరము కలవాడును, కోటి సూర్య చంద్రుల ప్రకాశము కలవాడును, నమస్కరించు బ్రహ్మ రుద్రాదుల కిరీట రత్నకాంతులచే నీరాజన మీయబడు పాదములు కలవాడు నగు శ్రీరాముని సేవింతును.

పురః ప్రాంజలీ నాంజనేయాది భక్తా-
న్స్వచి న్ముద్రయా భద్రయా బోధయ న్తమ్।
భజేఽహం భజేఽహం సదా రామచన్ద్రం
త్వదన్యం న మన్యే న మన్యే న మన్యే॥ 7

తా. హనుమంతుడు మున్నగు భక్తులు చేతులు జోడించుకొని యెదుట నిలు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వగా, వారికి శుభమగు చిన్ముద్రతో బోధన చేయుచున్న శ్రీరాముని సేవింతును ఓ రామా! నీకంటె వేరగు దేవతను ముమ్మాటికి తలపనే తలపను.

యదా మత్సమీపం కృతాన్తః సమేత్య
ప్రచణ్డప్రకోపైర్భటైర్భీషయేన్మామ్।
తదావిష్కరోషి త్వదీయం స్వరూపం
సదాపత్ప్రణాశం సకోదణ్డబాణమ్॥ 8

తా. శ్రీరామచంద్రా! యముడు నన్ను సమీపించి, ప్రచండకోపముగల తన భటులచే బెదిరించునపుడు నీవు కోదండబాణపాణివై నీ స్వరూపమును చూపుచు ప్రత్యక్షమై నా యాపదను నశింపజేయుము.

నిజే మానసే మన్దిరే సన్నిధేహి
ప్రసీద ప్రసీద ప్రభో రామచన్ద్ర।
ససౌమిత్రిణా కైకయీనన్దనేన
స్వశక్త్యానుభక్త్యా చ సంసేవ్యమాన॥ 9

తా. ఓ ప్రభూ! రామచంద్రా! స్వశక్తి భక్తులతోడి భరత లక్ష్మణులతో సేవింపబడుచు నీవు నా మనో మందిరమున సన్నిధానము పొంది నన్ననుగ్రహింపుము.

స్వభక్తాగ్రగణ్యైః కపీశైర్మహీశై-
రనీకైరనేకైశ్చ రామ ప్రసీద।
నమస్తే నమోఽస్త్వీశ రామ ప్రసీద
ప్రశాధి ప్రశాధి ప్రకాశం ప్రభో మామ్॥ 10

తా. ఓ రామా! నీ భక్తాగ్రగణ్యులగు కపీశ్వరులతోను, మహేశులతోను, అనేకములగు సేనలతోను నన్ననుగ్రహింపుము. ఓ రామచంద్ర ప్రభూ! నన్ననుగ్రహించి శాసింపుము.

త్వమేవాసి దైవం పరం మే యదేకం
సుచైతన్యమేతత్త్వదన్యం న మన్యే।
యతోఽభూదమేయం వియద్వాయుతేజో-
జలోర్వ్యాది కార్యం చరం చాచరం చ॥ 11

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. పంచభూతములు. చరాచరప్రపంచము ఎవ్వనివలన నుద్భవిల్లినవో, ఏకమును, అమేయమును అగు ఆ దైవము నీవే; సచ్చైతన్యమవు నీవే; నీకంటె అన్యమును నేనెరుగను.

నమః సచ్చిదానన్ద రూపాయ తస్మై
నమో దేవదేవాయ రామాయ తుభ్యమ్।
నమో జానకీ జీవితేశాయ తుభ్యం
నమః పుణ్డరీకాయతాక్షాయ తుభ్యమ్॥ 12

ఓ రామా! సచ్చిదానంద రూపుడవును, దేవదేవుడవును, జానకీ జీవితేశుడవును, పుండరీకములవలె విశాలములగు నేత్రములు కలవాడవును అగు నీకు పెక్కు నమస్కారములు.

నమో భక్తియుక్తాను రక్తాయ తుభ్యం
నమః పుణ్యాం పుంజైక లభ్యాయ తుభ్యమ్।
నమో వేదవేద్యాయ చాద్యాయ పుంసే
నమః సున్దరా యేన్దిరా వల్లభాయ॥ 13

తా. భక్తియుక్తులయెడల అనురాగము కలవాడవును, పుణ్యములచేత కూడ లభ్యము కానివాడవును, వేదవేద్యుడవును, ఆద్యపురుషుడవును, సుందరుడవును, ఇందిరావల్లభుడవును అగు నీకు నమస్కారములు.

నమో విశ్వకర్త్రే నమో విశ్వహర్త్రే
నమో విశ్వభోక్త్రే నమో విశ్వమాత్రే।
నమో విశ్వనేత్రే నమో విశ్వజేత్రే
నమో విశ్వపిత్రే నమో విశ్వమాత్రే॥ 14

తా. విశ్వకర్తవును, విశ్వహర్తవును, విశ్వభోక్తవును, విశ్వమాతవును, విశ్వనేత్రుడవును, విశ్వజేతవును, విశ్వపితవును అగు నీకు నమస్కారము.

నమస్తే నమస్తే సమస్త ప్రపంచ-
ప్రభోగ ప్రయోగ ప్రమాణ ప్రవీణ।
మదీయం మనస్త్వ త్పద ద్వన్ద్వ సేవాం
విధాతుం ప్రవృత్తం సు చైతన్య సిద్ధ్యై॥ 15

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. సమస్త ప్రపంచ ప్రభోగప్రయోగప్రమాణముల ప్రవీణుడవగు రామా! నీకు నమస్కారము. చైతన్యసిద్ధికొరకు నా మనస్సు నీ చరణకమల ద్వంద్వమును సేవించుటయందే ప్రవర్తించుచున్నది.

శిలాపి త్వదఙ్ఘ్రిక్షమా సంగిరేణు
ప్రసాదాద్ధి చైతన్య మాధత్త రామ।
నరస్త్వత్పద ద్వన్ద్వ సేవా విధానా-
త్సు చైతన్య మే తీతి కిం చిత్రమత్ర॥ 16

తా. రామా! నీ పాదరజోరేణువువలన రాయికూడ చైతన్యము పొందినది. నీ పాదద్వంద్వమును సేవించిన నరునకు మేలైన చైతన్యము కలుగుటలో నాశ్చర్య మేమున్నది?

పవిత్రం చరిత్రం విచిత్రం త్వదీయం
నరా యే స్మరన్త్య న్వహం రామచన్ద్ర।
భవన్తం భవాన్తం భరన్తం భజన్తో
లభన్తే కృతాన్తం న పశ్యన్త్యతోఽన్తే॥ 17

తా. ఓ రామచంద్రా! నీ చరిత్రము చాల పవిత్రమైనది. విచిత్రమైనది. నిన్ను ప్రతిదినము సేవించు జనులు సంసారమునుండి తరింపగలరు. వారు యముని చూడనే చూడరు.

స పుణ్యః స గణ్యః శరణ్యో మమాయం
నరో వేదయో దేవ చూడామణిం త్వామ్।
సదా కారమేకం చిదానన్ద రూపం
మనో వాగగమ్యం పరంధామ రామ॥ 18

తా. దేవచూడామణివియు, సదాకారుడవును, చిదానందైకరూపుడవును, మనోవాక్కులకు అగమ్యుడవును, పరంధాముడవు నగు నిన్ను—ఓ రామా, ఎవ్వడు తెలిసికొనునో వాడే పుణ్యాత్ముడు. వాడే గణ్యుడు. నాకు శరణ్యుడు.

ప్రచండ ప్రతాప ప్రభావాభి భూత-
ప్రభూతారివీర ప్రభో రామచన్ద్ర।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బలం తే కథం వర్ణ్యతేఽతీవ బాల్యే
యతోఽఖణ్డి చణ్డీశ కోదణ్డ దణ్డః॥ 19

తా. ఓ రామచంద్రప్రభూ! నీవు బాల్యమునందే శివుని గొప్ప వింటిని భగ్నము చేసిన మహాప్రతాపశాలివి. నీ ప్రచండప్రతాప ప్రభావమున గొప్ప వీరులను జయించుట లెక్కయా? నీ ప్రతాపమునెట్లు వర్ణింపగలను?

దశగ్రీవ ముగ్రం స పుత్రం స మిత్రం
సరి ద్దుర్గ మధ్యస్థ రక్షో గణేశమ్।
భవ న్తం వినా రామ వీరో నరో వా-
ఽసురోవాఽమరో వా జయే త్క్రిలోక్యామ్॥ 20

తా. ఓ రామా! నిన్ను విడిచి, నరులలోగాని, అసురులలోగాని, అమరులలో గాని ఏ వీరుడైనను-పుత్రమిత్రాదులతోకూడ, సరిద్దుర్గ మధ్యముననున్న రాక్షసేశ్వరుడగు రావణుని జయింపగలడా? ఆ కార్యము ముల్లోకములందును నీకు తప్ప మరియొకనికి సాధ్యము కాదు.

సదా రామ రామేతి రామామృతం తే
సదా రామ మానన్ద నిష్యన్ద కన్దమ్।
పిబ న్తం నమ న్తం సుద న్తం హస న్తం
హనూమ న్త మ న్తర్భజే తం నితా న్తమ్॥ 21

తా. రామా! ఆనందనిష్యంద కందమైన 'రామ-రామ' అనెడి నీ నామామృతమును సదా పానము చేయుచు, నమ్రుడగుచు, చక్కని దంతములు కలిగి నవ్వుచున్న హనుమంతుని నా మనస్సునందు మిగుల సేవింతును.

సదా రామ రామేతి రామామృతం తే
సదా రామ మానన్ద నిష్యన్ద కన్దమ్।
పిబన్న న్వహం నన్వహం నైవ మృత్యో-
ర్బిభేమి ప్రసాదా దసాదా త్తవైవ॥ 22

తా. సదా ఆనందరసమును స్రవింపజేయు కందమైన రామ-రామ-రామ— అనెడి నామామృతమును ప్రతిదినము పానము చేయుచున్న నేను మృత్యువువలన భీతి చెందను. నీ యనుగ్రహమువలన నా కా భయము లేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అసీతా సమేతైరకోదణ్డభూషై-
రసౌమిత్రి వన్ద్యైరచణ్డ ప్రతాపైః।
అలంకేశ కాలైరసుగ్రీవ మిత్రై
రరామాభిధేయైరలం దైవతైర్నః॥ 23

తా. సీతాసమేతులు కానివారును, కోదండము ధరింపనివారును, సౌమిత్రి వంద్యులు కానివారును, చండప్రతాపము లేనివారును, లంకేశునికి యములు కానివారును, సుగ్రీవునికి మిత్రులు కానివారును, రామాభిధానము లేనివారు నగు దైవతములవలన ప్రయోజనమేమి?

అవీరాసనస్థైరచిన్ముద్రికాఢ్యై-
రభక్తాంజనేయాది తత్త్వప్రకాశైః।
అమన్దార మూలైరమన్దార మాలై-
రరామాభిధేయైరలం దైవతైర్నః॥ 24

తా. వీరాసనస్థులు కానివారును, చిన్ముద్ర ధరింపనివారును, భక్తాంజనేయాది తత్త్వప్రకాశులు కానివారును, మందార మూలమునందు నివసింపనివారును, మందార మాలను ధరింపనివారును రామాఖ్య లేనివారును అగు దేవతలవలన నేమి ప్రయోజనము?

అసిన్ధు ప్రకోపై రవన్ద్య ప్రతాపై-
రబన్ధు ప్రయాణై రమన్దస్మితాఢ్యైః।
అదణ్డ ప్రవాసై రఖణ్డ ప్రబోధై-
రరామాభిధేయైరలం దైవతైర్నః॥ 25

తా. సముద్రముపై కోపింపనట్టియు, దొడ్డ ప్రతాపము లేనట్టియు, బంధువులతో ప్రయాణము చేయనట్టియు, చిరునవ్వు లేనట్టియు, దండకాటవిలో ప్రవాసము చేయనట్టియు, రామాభిధానము లేనట్టియు - అఖండప్రబోధము లేనట్టియు దేవతల వలన ప్రయోజనమేమి?

హరేరామ సీతాపతే రావణారే
ఖరారే మురారేఽసురారే పరేతి।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లప న్తం నయ న్తం సదా కాలమేవం
సమా లోకయా లోకయా శేషబన్ధో॥ 26

తా. ఓ హరీ! సీతాపతీ! రామా! రావణ విరోధీ! ఖరారీ! మురారీ! అసురారీ! పర రూపా!-అని యిట్లు ఎల్లకాలము పలుకుచున్న నన్ను చూడుము. అశేష ప్రాణులకును బంధువైన ప్రభూ! బాగుగా గమనింపుము.

నమ స్తే సుమిత్రా సుపుత్రాభి వన్ద్య
నమ స్తే సదా కైకయీనన్ద నేడ్య।
నమ స్తే సదా వానరాధీశ వన్ద్య
నమ స్తే నమ స్తే సదా రామచన్ద్ర॥ 27

తా. సుమిత్రా పుత్రులచే అభినందింపబడువాడా! నమస్కారము. భరత స్తుత్యా! నమస్కారము. వానరాధీశవంద్యా! నమస్కృతి. రామచంద్రా! నీ కెల్లప్పుడును నమస్కారము.

ప్రసీద ప్రసీద ప్రచణ్డ ప్రతాప
ప్రసీద ప్రసీద ప్రచణ్డా రికాల।
ప్రసీద ప్రసీద ప్రసన్నాను కమ్పిన్
ప్రసీద ప్రసీద ప్రభో రామచన్ద్ర॥ 28

తా. ప్రచండ ప్రతాపుడవగు రామచంద్రా! అనుగ్రహింపుము. ప్రచండ శత్రువులకు యముడా! అనుగ్రహింపుము, ప్రసన్నులయెడ కరుణ కలవాడా! అనుగ్రహింపుము. రామచంద్రప్రభూ! అనుగ్రహింపుము.

భుజంగ ప్రయాతం పరం వేదసారం
ముదా రామచన్ద్రస్య భక్త్యా చ నిత్యమ్।
పఠన్న న్తతం చి న్తయ న్స్వా న్తరంగే
స ఏవ స్వయం రామచన్ద్రః స ధన్యః॥ 29

తా. ఉత్కృష్టమైన యీ భుజంగ ప్రయాత వృత్తములు పరమైన వేదసారమైనవి. రామచంద్రుని యెడగల భక్తితో సంతోషముతో నిత్యము దీనిని పఠించుచు, అంతరంగమున చింతించుచు నున్నవాడే స్వయముగా రామచంద్రుడగును. అట్టివాడే ధన్యుడు.

శ్రీరామ భుజంగ ప్రయాతస్తోత్రం సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

'శ్రీ కృష్ణాష్టకమ్'

శ్రియా శ్లిష్టో విష్ణుః స్థిరచర గురుర్వేదవిషయో
ధియాం సాక్షీ శుద్ధో హరి రసుర హంతాబ్జనయనః
గదీ శంఖీ చక్రీ విమల వనమాలీ స్థిరరుచిః
శరణ్యో లోకేశో మమ భవతు కృష్ణోఽక్షి విషయః॥ 1

తా. లక్ష్మీదేవిచే ఆశ్లిష్టుడును, విష్ణువును, స్థిరచర గురువును, వేద విషయుడును, బుద్ధులకు సాక్షియు, శుద్ధుడును, హరియు, రాక్షసహంతయు, పద్మ నయనుడును, శంఖచక్ర గదా వనమాలికా ధారియు, స్థిరమైన కాంతికలవాడును, శరణ్యుడును, లోకేశ్వరుడును అగు శ్రీకృష్ణుడు నా కన్నులకు కనబడును గాక!

యతస్సర్వం జాతం వియదనిల ముఖ్యం జగదిదం
స్థితౌ నిశ్శేషం యోఽవతి నిజసుఖాంశేన మధుహా ।
లయే సర్వం స్వస్మిన్ హరతి కలయాయ స్తు సవిభుః
శరణ్యో లోకేశో మమ భవతు కృష్ణోఽక్షి విషయః॥ 2

ఆ. ఆకాశము, వాయువు మున్నగు సర్వప్రపంచము ఎవనివల్ల ఉద్భవించినదో, ఎవ్వడు సమస్తమును రక్షించుచున్నాడో, ఎవ్వనియం దీ విశ్వమంతయు లయము పొందుచున్నదో, ఆ విభుడు, శరణ్యుడు, లోకేశ్వరుడు నగు శ్రీకృష్ణుడు నా కనులకు కనబడును గాక!

అసూనాయమ్యాదౌ యమనియమ ముఖ్యైఃసుకరణై
ర్నిరుద్ధ్యేదం చిత్తం హృదివిలయ మానీయ సకలమ్
యమీడ్యం పశ్యంతి ప్రవరమతయో మాయిన మసౌ।
శరణ్యో లోకేశో మమ భవతు కృష్ణోఽక్షి విషయః॥ 3

తా. తొలుత ప్రాణాయామ మొనర్చి యమనియమాది కరణములచే మనస్సును నిరోధించి, హృదయమున సమస్తమును విలయమొనర్చి మహామతులు స్తవనీయు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

డగు నెవ్వనిని చూచుచుందురో, శరణ్యుడు, లోకేశ్వరుడునగు ఆ శ్రీకృష్ణుడు నాకు దృష్టి గోచరు డగుగాక.

పృథివ్యాం తిష్ఠన్యో యమయతి మహీం వేద న ధరా
యమిత్యాదౌ వేదో వదతి జగతామీశమమలమ్।
నియంతారం ధ్యేయం మునిసురనృణాం మోక్షదమసౌ
శరణ్యో లోకేశో మమ భవతు కృష్ణోఽక్షి విషయః॥ 4

తా. వేదన పడుచున్న భూమిపై నుండి దాని నియమమున నెవరు సరిపరచునో వేదములు జగత్తునకు ప్రభువుగా నెవ్వనిని పేర్కొనునో, నరులకు, మునులకు, దేవతలకును మోక్షము నొసగుచు నియంతగా నున్న అట్టి శరణ్యుడు లోకేశ్వరుడు, శ్రీకృష్ణుడు నాకు దృగ్గోచరుడగును గాక.

మహేంద్రాదిర్దేవో జయతి దితిజాన్ యస్యబలతో
న కస్య స్వాతంత్ర్యం క్వచిదపి కృతౌ యత్కృతిమృతే
బలరాతేర్గర్వం పరిహరతి యోఽసౌ విజయినః
శరణ్యో లోకేశో మమ భవతు కృష్ణోఽక్షి విషయః॥ 5

తా. ఎవ్వని బలమువలన ఇంద్రాది దేవతలు రాక్షసులను జయింతురో, ఎవని కార్యము విడిచి వేరెవ్వరికిని స్వాతంత్ర్యము లేదో, తామే విజయుల మనుకొనువారి గర్వము నెవడు నశింపజేయునో శరణ్యుడు, లోకేశ్వరుడు నగు ఆ శ్రీకృష్ణుడు నా కన్నుల కగపడును గాక.

వినా యస్య ధ్యానం వ్రజతి పశుతాం సూకరముఖాం
వినా యస్య జ్ఞానం జనిమృతి భయం యాతి జనతా
వినా యస్య స్మృత్యా కృమిశత జనిం యాతి స విభుః
శరణ్యో లోకేశో మమ భవతు కృష్ణోఽక్షి విషయః॥ 6

తా. ఎవనిని ధ్యానింపనిచో నరులకు సూకరాది పశు జన్మ కలుగునో, ఎవ్వని గూర్చిన జ్ఞానములేనిచో జనులకు జనన మరణముల భయము కలుగునో, ఎవనిని స్మరింపనిచో వందలకొలది కీటక జన్మలు కలుగునో, శరణ్యుడును, లోకేశ్వరుడును అగు ఆ శ్రీకృష్ణుడు నాకు దృగ్గోచరుడగును గాక.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నరాతం కోట్టంక శ్శరణ శరణో భ్రాంతిహరణో
ఘనశ్యామో వామో వ్రజశిశు వయస్యోఽర్జున సఖః
స్వయం భూర్భూతానాం జనక ఉచితాచారు సుఖదః
శరణ్యో లోకేశో మమభవతు కృష్ణోఽక్షి విషయః॥ 7

తా. నరాతంకోత్తంకుడును, శరణ శరణుడును, భ్రాంతిని హరించువాడును, మేఘశ్యాముడును, గోపబాలుర మిత్రుడును, అర్జున సఖుడును, స్వయంభువును, సర్వభూత జనకుడును, ఉచితాచార సుఖదుడును, శరణ్యుడును, లోకేశ్వరుడు నగు శ్రీకృష్ణుడు నా కన్నుల కగపడును గాక!

యదాధర్మగ్లాని ర్భవతి జగతాంక్షోభకరణీ
తదాలోకస్వామీ ప్రకటితవపుస్సేతు ధృదజః
సతాంధాతా స్వచ్ఛోనిగమగణ గీతో వ్రజపతిః
శరణ్యో లోకేశో మమభవతి కృష్ణోఽక్షి విషయః॥ 8

తా. జగత్తులకు క్షోభను కలిగించు ధర్మగ్లాని యెపుడు సంభవించునో, అప్పుడు శరీరధారియై భూమి కవతరించు జన్మరహితుడును, సత్పురుషుల ధాతయు, స్వచ్ఛుడును, వ్రజపతియు, శరణ్యుడును, లోకేశ్వరుడును అగు శ్రీకృష్ణుడు నాకు దృష్టి గోచరుడగును గాక!

ఇతిహరి రఖిలాత్మారాధిత శ్శంకరేణ
శ్రుతివిశదగుణోఽసౌమాతృ మోక్షార్థమాద్యః
యతివరనికటే శ్రీయుక్త ఆవిర్బభూవ
స్వగుణకృతి ఉచారశ్శంఖ చక్రాబ్జ హస్తః॥ 9

తా. శ్రుతులయందు విశదములగు గుణములు గల శ్రీహరి, అఖిలాత్మ డిట్లు శ్రీ శంకరులచే మాతృదేవి మోక్షమునకై ఆరాధింపబడి, శంఖ చక్రాబ్జహస్తుడై ఆ యతివరుని సమీపమున ప్రత్యక్షమయ్యెను.

శ్రీకృష్ణాష్టకమ్ సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ

హనుమత్పఞ్చరత్నమ్

వీతాఖిల విషయేచ్ఛం జాతానన్దాశ్రు పులకమత్యచ్ఛమ్।
సీతాపతి దూతాద్యం వాతాత్మజ మద్యభావయే హృద్యమ్॥ 1

తా. సమస్త విషయేచ్ఛలను విడిచినవాడును, ఆనందబాష్పములచే మిక్కిలి పులకితమగు శరీరము కలవాడును, శ్రీరాముని దూతలలో ముఖ్యుడును, హృద్య స్వరూపుడు నగు వాయుపుత్రు నిపుడు మనస్సున భావింతును.

తరుణారుణ ముఖకమలం కరుణా రసపూరపూరి తాపాంగమ్।
సంజీవనమాశాసే మంజుల మహిమాన మంజనా భాగ్యమ్॥ 2

తా. లేత సూర్యునిబోలు ముఖకమలము కలవాడును, కరుణారసప్రవాహము నిండియున్న అపాంగవీక్షణము కలవాడును, సంజీవనమూర్తియు, మంజులమగు మహిమ కలవాడును, అంజనాదేవి భాగ్యరూపుడు నగు హనుమంతుని సేవింతును.

శమ్బరవైరి శరాతిగ మమ్బుజదల విపులలోచనోదారమ్।
కమ్బుగళ మనిలదిష్టం బిమ్బ జ్వలితోష్ఠ మేక మవలమ్బే॥ 3

తా. మన్మథుని బాణములకు లొంగనివాడును, పద్మదళములవలె విశాలములగు లోచనములు కలవాడును, కంబుకంఠుడును, దొండపండువంటి పెదవి కలవాడును అగు వాయుపుత్రు నాశ్రయింతును.

దూరీకృత సీతార్తిః ప్రకటీకృత రామవైభవ స్ఫూర్తిః।
దారితదశ ముఖకీర్తిః పురతో మమ భాతుహనుమతో మూర్తిః॥ 4

తా. సీతాదేవి దుఃఖము పోగొట్టినవాడును, శ్రీరాముని వైభవమును ప్రకటించువాడును, రావణుని కీర్తిని భంగపరచువాడు నగు హనుమంతుడు నా యెదుట ప్రకాశించుగాక!

వానర నికరాధ్యక్షం దానవకుల కుముద రవికరసదృక్షమ్।
Sri Vidyabharathi Book Centre, Sringeri
దీనజనావనదీక్షం పవన తపః పాకపుఞ్జమద్రాక్షమ్॥ 5

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. వానర యూథమున ముఖ్యుడును, రాక్షసకులమనెడి కలువలకు సూర్యుని వంటివాడును, దీనజనులను రక్షించు దీక్షకలవాడును, వాయుదేవుని తపః ఫలమగు వాడును అగు హనుమంతుని చూచితిని.

ఏతత్పవన సుతస్యస్తోత్రం యః పఠతి పఞ్చరత్నాఖ్యమ్।
చిరమిహ నిఖిలాన్భోగాన్భుక్త్వా శ్రీరామభక్తి భాగ్భవతి॥ 6

తా. హనుమత్పంచరత్నమను పేరు గల యీ స్తోత్రమును పఠించువాడు ఇహ లోకమున సమస్త భోగములను అనుభవించి విడిచి పెట్టి శ్రీరామ భక్తు డగును.

హనుమత్పంచరత్నమ్ సంపూర్ణమ్.

శ్రీః

గుర్వష్టకమ్

శరీరం సురూపం తథా వా కలత్రం
యశశ్చారు చిత్రం ధనం మేరు తుల్యమ్।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 1

తా. మంచి శరీరముండి రూపవంతుడై, అట్లే భార్యయుండి గొప్ప యశస్సు కలవాడై మేరు పర్వతతుల్యమైన ధనరాశులుండియు (యివి యన్నియు పూర్వకర్మ ఫలితములేగాని శాశ్వతములు కావని గుర్తింపక సంతోషముగా కాలమును గడుపును కాని) తన మనస్సును (గురువు) భగవంతుని (గురుర్బ్రహ్మా....తస్మైశ్రీగురవే నమః - గురువనగా భగవంతుడే) పాదపద్మములందుంచి ధ్యానించుటలేదే! ఇవి యన్నియు నశించిన పిదప తన గతియేమి అని చింతన అవసరము. పిదప యేమి? (తతఃకిం-అని నాలుగుసార్లు చెప్పుట ఆదరోక్తి-ముఖ్యమైన విషయమని).

కలత్రం ధనం పుత్రపౌత్రాది సర్వం
గృహం బాన్ధవాః సర్వమేతద్ధి జాతమ్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 2

తా. భార్య, ధనము, పుత్రపౌత్రాది సంపత్తు, బంధువులు మొదలైన సంపద లన్నిటిని కలిగియుండియు - (యీ సంసార సంపదలు పూర్వకర్మ ఫలితములే గాని శాశ్వతములు కావని గుర్తింపక సంతోషముగా కాలము గడపును కాని, తన మనస్సును భగవంతుని (గురుర్బ్రహ్మ....తస్మైశ్రీ గురవేనమః) పాదపద్మములందుంచి ధ్యానము చేయుటలేదే! ఇవి అన్నియు నశించిన పిదప తన గతియేమి అని చింతన అవసరము. పిదప యేమి? (నాలుగు పర్యాయములు ఆదరోక్తిగా చెప్పుట ముఖ్య విషయమని)

షడఙ్గాది వేదో ముఖే శాస్త్రవిద్యా
కవిత్వాది గద్యం సుపద్యం కరోతి।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 3

తా. షడంగయుక్తముగ వేదము అధ్యయనము చేయబడిన ముఖమునందు శాస్త్రవిద్య ప్రకాశించుచున్నది. గద్య పద్య కవిత్వాదులు వశ్యవాక్కులుగా నున్నవి. అయిననేమి లాభము. ఇవి ఏవియు శాశ్వతములు కావు కదా! తన మనస్సును భగవంతుని (గురు) పాదపద్మములందుంచి ధ్యానము చేయుటలేదే! ఇవి అన్నియు పోయిన పిదప తన గతియేమి? అని చింతన అవసరము. ఇక తరువాత ఏమి? (అని నాలుగు పర్యాయములు ఆదరోక్తిగా చెప్పుట ముఖ్య విషయమని)

విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్యః
సదాచార వృత్తేషు మత్తో న చాన్యః।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 4

తా. విదేశములందు మాన్యత, స్వదేశమునందు ధన్యత, సదాచార వృత్తులందు ప్రబలత్వము, ప్రథమ గణ్యత కలిగినను లాభమేమి? ఇవి శాశ్వతములు కావు. భగవంతుని (గురు) పాదపద్మములందు మనస్సును లగ్నముచేసి ధ్యానింపనిచో లాభ మేమి? ఇవి అన్నియు పోయినపిమ్మట తన గతియేమి?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్షమామణ్డలే భూప భూపాలబృన్దైః
సదా సేవితం యస్య పాదారవిన్దమ్।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 5

తా. భూమండలమున రాజులు రారాజులు తన పాదములను సేవించుచున్నారు. అయిననేమి లాభము? అది శాశ్వతముకాదు. దానివలన నిత్యసుఖము లేదు. భగవంతుని (గురు) పాదపద్మములందు మనస్సును లగ్నము చేయనియెడల ప్రయోజనమే మున్నది? ఈ గౌరవము పోయిన తర్వాత తన గతియేమి?

యశో మే గతం దిక్షు దానప్రతాపా—
జ్జగద్వస్తు సర్వం కరే యత్ప్రసాదాత్
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 6

తా. లోకమంతయు తన కీర్తిచేత నిండియున్నది. తాను దానప్రతాపుడు. జగద్వస్తువులన్నియు అర్థులకీయగలడు. అయిననేమి? ఇవి శాశ్వతములు కావు. భగవంతుని (గురు) పాదపద్మములందు మనస్సును లగ్నముచేసి ధ్యానింపనిచో ప్రయోజన మేమిటి? ఇవియన్నియు పోయిన తరువాత తన గతి యేమి?

నభోగే న యోగే న వా వాజిరాజౌ
న కాన్తా ముఖే నైవ విత్తేషు చిత్తమ్।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 7

తా. భోగమునందుగాని, యోగమునందుకాని. అశ్వశ్రేష్ఠమునందుకాని, భార్యా ముఖమునందుకాని, ధనమునందుకాని చిత్తముంచి ప్రయోజనము లేదు. మనస్సును భగవంతుని (గురు) పాదపద్మమునందు లగ్నముచేసి ధ్యానింపనిచో తరువాత తన గతియేమి?

అరణ్యే నవా స్వస్య గేహే న కార్యే
న దేహే మనో వర్తతే మేత్వనర్ఘ్యే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥ 8

తా. అరణ్యమునందుకాని, స్వగృహమునందుకాని, ఏదో కార్యమునందు లేక దేహముపైన మనస్సు నిల్పికొన్న నేమి ఫలితము? మనస్సును భగవంతుని (గురు) పాదపద్మములందు లగ్నముచేసి ధ్యానము చేయకపోయినచో తరవాత తన గతి ఏమి?

గురోరష్టకం యః పఠేత్పుణ్యదేహీ
యతిర్భూపతిర్బ్రహ్మచారీ చ గేహీ।
లభేద్వాఞ్ఛితార్థం పదం బ్రహ్మసంజ్ఞం
గురోరుక్తవాక్యే మనో యస్య లగ్నమ్॥ 9

తా. పుణ్యజీవి, యతిగాని, భూపతిగాని, బ్రహ్మచారిగాని, గృహస్థుగాని యీ గుర్వష్టకమును పఠించుచు గురుబోధితమైన వాక్యములందు మనస్సు లగ్నముచేసిన వానికి వాంఛితార్థము లభించి తుదకు బ్రహ్మపద లాభమగును. (ఈ గుర్వష్టకమున గురువు అనగా భగవంతుడని భావము. భగవంతుని పాదము అనగా గురువు పాదములు).

గుర్వష్టకమ్ సంపూర్ణమ్.

శ్రీః

మోహముద్గరః

(భజగోవింద శ్లోకములు)

భజగోవిందం భజగోవిందం భజగోవిందం మూఢమతే।
సంప్రాప్తే సంనిహితే కాలే నహి నహి రక్షతి డుకృంకరణే॥1

తా. గోవిందుని భజింపుము. గోవిందుని భజింపుము. గోవిందుని భజింపుము. మూఢమతీ! కాలము (మృత్యువు) సన్నిహితమై సంప్రాప్తించినపుడు నీవు వల్లె వేయుచున్న వ్యాకరణపు పాఠములు నిన్ను రక్షింపలేవు. రక్షింపలేవు. (భజ—

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మరల మరల చెప్పుట ఆదరోక్తి ముఖ్యమైన విషయమని భావము). ఈ శ్లోకములను కాశీలో శ్రీ భగవత్పాదులు లొక వృద్ధ బ్రాహ్మణుడు వ్యాకరణ సూత్రములకు వల్లెవేయు చుండగా చూచి జాలిపడి ఉపదేశముగా చెప్పిరి.

మూఢజహీహిధనాగమతృష్ణాం కురు సద్బుద్ధిం మనసి వితృష్ణాం।
యల్లభసే నిజ కర్మోపాత్తం విత్తం తేన వినోదయ చిత్తమ్॥ 2

తా. ఓయి మూఢుడా! ధనమునందు ఆశను వదలిపెట్టుము. నీవు చేసిన కృషి వలన నీకు న్యాయముగా నేది లభించునో దానితో నీ మనస్సును తృప్తిపరచుకొనుము. మంచి బుద్ధిని అలవరచుకొనుము.

నారీస్తనభర నాభీదేశం దృష్ట్వా మా గా మోహావేశం।
ఏతన్మాంసవసాది వికారం మనసి విచింతయ వారం వారమ్॥ 3

తా. స్తనభార భరితమైన స్త్రీ శరీరమును చూచినచో మోహావేశము కలుగును. కనుక ఆ శరీరము మాంసము నెత్తురు చీము మొదలగు వానిచే కూడిన వికారముగా మరల మరల భావించుకొనుము.

నళినీదళ గత జలమతి తరళం తద్వజ్జీవిత మతిశయచపలం।
విద్ధివ్యాధ్యభిమానగ్రస్తం లోకం శోకహతంచ సమస్తం॥ 4

తా. తామరాకుపైనున్న జల మెక్కువ తరళముగా నుండును. అట్లే జీవితము అతిశయమైన చపలత్వము కలది. లోకమంతయును రోగగ్రస్తమై గర్వాభిమాన దూషితమై దుఃఖ భరితమై యున్నదని గ్రహింపుము.

యావద్విత్తోపార్జనసక్తః తావన్నిజ పరివారోరక్తః।
పశ్చాజ్జీవతి జర్జర దేహే వార్తాం కోఽపినపృచ్ఛతి గేహే॥ 5

తా. ధనమును సంపాదించుచున్నంతవరకే తన బంధుమిత్ర పరివార జనము అనురాగము చూపుదురు. తరువాత వయస్సుచేత అనారోగ్యముచేత ధనార్జన చేయలేని బలహీనస్థితి యందుండగా యింటియం దెవ్వరుగాని పలుకరించువారుండరు.

యావత్పవనోనివసతి దేహే తావత్పృచ్ఛతి కుశలం గేహే।
గతవతివాయౌ దేహాపాయే భార్యాబిభ్యతి తస్మిన్కాయే॥ 6

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శరీరమున ప్రాణమున్నంతవరకే ఇంటిలోని వారు కుశలమును విచారింతురు. ప్రాణము పోయిన తరువాత ఆ కళేబరమును చూచి భార్యయే భయపడును.

బాలస్తావత్ క్రీడాసక్తః తరుణస్తావత్తరుణీసక్తః।
వృద్ధస్తావత్ చింతాసక్తః పరే బ్రహ్మణి కోఽపినసక్తః॥ 7

తా. బాల్యమంతయు ఆటలయందాసక్తిచేతను, యౌవనమంతయు స్త్రీ వ్యామోహము చేతను, వార్ధక్యమును సంసార చింతలచేతను జీవితమెల్ల గడుపుదురే కాని పరమమైన బ్రహ్మమునందు ఆసక్తి కలవాడెవ్వడును లేడు.

కా తే కాంతా కస్తే పుత్రః సంసారోఽయమతీవ చిత్రః।
కస్య త్వం కః కుత ఆయాతస్తత్త్వం చింతయ యదిదం భ్రాతః॥ 8

తా. సోదరా! నీ భార్య యెవ్వరు? ఎవడు నీ పుత్రుడు? ఈ సంసారమే అతి విచిత్రమైనది. నీ వెవ్వరివాడవు? ఎవ్వడవు? ఎచ్చటనుండి వచ్చితివి? ఈ తత్వమును కొంచెము విచారణచేయుము.

సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం।
నిర్మోహత్వే నిశ్చలితత్వం నిశ్చలితత్వే జీవన్ముక్తిః॥ 9

తా. సజ్జనుల సాంగత్యము వలన మంచి అలవాట్లు అలవడి లౌకిక విషయజాలము కొరకు ఇతరులను ఆశ్రయించుట మానుకొనును. తరువాత మోహపాశము నుండి తప్పించుకొనును. అప్పుడు నిశ్చలత్వ మేర్పడి ఆత్మజ్ఞాన ప్రయత్నము జరిగి—జ్ఞానము లభించి జీవన్ముక్తి కలుగును.

వయసిగతే కః కామవికారః శుష్కే నీరే కః కాసారః।
క్షీణే విత్తే కః పరివారో జ్ఞాతే తత్త్వే కః సంసారః॥ 10

తా. వయస్సు మళ్ళినవానికి కామవికార మెక్కడిది? నీరు లేనిచోట చెరు వెట్లుండును? ధనము లోపించినప్పుడు పరివార మెట్లుండును? తత్త్వము తెలిసిన తరువాత సంసార బంధ మేముండును?

మాకురు ధనజన యౌవనగర్వం హరతి నిమేషాత్కాలః సర్వమ్।
మాయామయమిదమఖిలం హిత్వా బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా॥ 11

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ధనము పరివారము యౌవనము కలవని గర్వింపకుము. ఇవి యన్నియు కాలముచేత నిమిషములో హరింపబడును. ఇది యంతయు మాయా మయమని మిథ్య యని, అశాశ్వతమని గ్రహించిన జ్ఞానిపై బ్రహ్మపదమును పొందుము.

దినయామిన్యౌ సాయంప్రాతః శిశిరవసంతౌ పునరాయాతః।
కాలం క్రీడతి గచ్ఛాత్యాయుస్తదపి న ముంచత్యాశావాయుః॥ 12

తా. రాత్రులు పగళ్ళు సాయం ప్రాతస్సులు శిశిర వసంతాది ఋతువులు అన్నియు పోవుచు వచ్చుచు నున్నవి. ఈ విధముగా కాలము క్రీడించుచున్నది. ఇందువలన ఆయువు క్షీణించుచున్నది. అయినను ఆశయను వాయువును మాత్రము విడువలేకున్నాడు.

కా తే కాంతా ధనగతచింతా వాతులకింతవ నాస్తినియంతా।
క్షణమపి సజ్జన సంగతిరేకా భవతిభవార్ణవ తరణేనౌకా॥ 13

తా. ఓయి వాతరోగి! నీ భార్య యెవరు? నీకు ఎల్లప్పుడు ధన చింతయేగాని మరేమియు లేదా? ఈ చెడ్డ మార్గమునుండి నిన్ను మరలించి సన్మార్గమున పెట్టువారు లేరా? ఒక క్షణమైనను సజ్జనుని చెలిమి నీకు లభించినచో అది యీ సంసార సాగరమును దాటుటకు నౌకవలె నుండును కదా!

జటిలో ముండీ లుంఛిత కేశః కాషాయాంబర బహుకృత వేషః
పశ్యన్నపిచనపశ్యతి మూఢో హ్యుదరనిమిత్తం బహుకృత వేషః॥14

తా. జుట్టును జడలుగా కట్టించుకొనుట, లేక బోడిగా చేసికొనుట, లేక మరి పలువిధములుగా జుట్టును కత్తిరించుకొనుట, కాషాయ వస్త్రములను ధరించి అనేక వేషములు వేసికొనుట, ఇట్లు ఉదరపోషణ నిమిత్తము బహువేషములు వేయుచున్నారే గాని లోక పరిస్థితులన్నియు తెలిసియుండియు జ్ఞానోదయమునకై ప్రయత్నింపరు.

అంగంగలితం పలితం ముండం దశనవిహీనం జాతం తుండమ్
వృద్ధోయాతి గృహీత్వాదండం తదపి న ముంచత్యాశాపిండమ్॥ 15

తా. శరీరము శుష్కించి, చర్మము ముడతలు పడి, జుట్టు నెరసి, పండ్లు ఊడి పోయి ముసలితనము వచ్చి కర్రను పట్టుకొనిగాని నడువలేకపోయినను ఆశను మాత్రము (మానవుడు) విడువకున్నాడు.
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అగ్రేవహ్నిః పృష్ఠే భానూ రాత్రౌ చుబుక సమర్పితజానుః।
కరతల భిక్షః తరుతలవాసః తదపినముంచత్యాశాపాశః॥ 16

తా. శరీరమును చలినుండి కాపాడుకొనుటకు ముందు మంట పెట్టుకొనును. వీపును ఎండవైపు త్రిప్పును. రాత్రులందు ముడుచుకొని మోకాళ్ళపై గడ్డము నుంచుకొనును. (మిక్కిలి దారిద్ర్యమున) చేతులతోనే భిక్షమడిగి భుజించుచు చెట్ల క్రిందనే నివసించుచుండును. ఇట్టి పరిస్థితిలో కూడ (మానవుడు) ఆశా రూపమైన శరీరాభిమానమును త్యజించలేకున్నాడు.

కురుతే గంగాసాగర గమనం వ్రతపరిపాలనమథ వాదానమ్।
జ్ఞాన విహీనః సర్వమతేన ము క్తిం నభజతి జన్మశతేన॥ 17

తా. గంగాసాగర స్నానములు, అనేక వ్రతములు, దానధర్మములు మొదలైనవెన్ని చేసినను—అన్ని మతములచేతను—జ్ఞానమును పొందలేకపోయినచో వంద జన్మలెత్తినను ముక్తిని పొందలేరు.

సురమందిర తరుమూలనివాసః శయ్యాభూతల మజినంవాసః
సర్వపరిగ్రహభోగత్యాగః కస్య సుఖం న కరోతి విరాగః॥ 18

తా. దేవాలయముల చెంతనుండు చెట్లక్రింద నివసించుచు, నేలపై పవళించుచు, చర్మమే వస్త్రముగా కలిగియుండి భోగములన్నిటిని త్యజించినవాడై చరించు వానికి ఆ వైరాగ్యమువలన సుఖమేల కలుగదు?

యోగరతోవా భోగరతోవా సంగరతోవా సంగవిహీనః।
యస్యబ్రహ్మణి రమతే చిత్తం నందతి నందతి నందత్యేవ॥ 19

తా. యోగియైనను, భోగియైనను బంధుమిత్రులతో కలపియున్నవాడైనను లేక ఏకాంతముగా నుండువాడైనను ఎవడు బ్రహ్మపై మనస్సునుంచి సంతసించునో వాడెల్లప్పుడును ఆనందము ననుభవించుచున్నాడు.

భగవద్గీతా కించిదధీతా గంగాజల లవకణికాపీతా।
సకృదపియేన మురారిసమర్చా క్రియతేతస్యయమేననచర్చా॥ 20

తా. భగవద్గీతను కొంచెమైనను పఠించవలెను. గంగాజలమును కొంచెమైనను త్రాగవలెను. ఎప్పుడో ఒకప్పుడైనను భగవంతుడైన మురారిని అర్చించవలెను. ఇట్లు చేసినవానిని గురించి యముడైనను చర్చింపడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పునరపి జననం పునరపి మరణం పునరపి జననీ జఠరేశయనమ్।
ఇహసంసారే బహుదుస్తారే కృపయాపారే పాహి మురారే॥ 21

తా. మరల మరల జన్మించుచు మరల మరల మరణించుచు మరల మరల తల్లి యుదరమున శయనించుచు యీ సంసార సాగరమున తరింపలేక పీడింపబడు చున్న నన్ను మురారీ! దయతో సంసారమునుండి దాటించుము.

రథ్యా కర్పట విరచితకంథః పుణ్యాపుణ్య వివర్జిత పంథః।
యోగీ యోగ నియోజితచిత్తో రమతే బాలోన్మత్తవదేవ॥ 22

తా. వీధులలో దొరకిన గుడ్డముక్కల బొంతను ధరించి పుణ్య పాపముల భేదములను వర్జించినవాడై యోగి తన చిత్తమును బ్రహ్మమునందు లగ్నముచేసి పసి బాలుని వలెను ఉన్మత్తునివలెను ఆనందముతో తిరుగును.

కస్త్వం కోఽహంకుత ఆయాతః కా మే జననీ కో మే తాతః।
ఇతి పరిభావయ సర్వమసారం విశ్వం త్యక్త్వా స్వప్నవిచారమ్॥ 23

తా. నీ వెవ్వరు? నే నెవ్వడను? నే నెచ్చటనుండి వచ్చితిని? నాకు తల్లి యెవ్వరు? తండ్రి యెవ్వరు? ఈ రీతిగా విచారించి సారములేని విశ్వము స్వప్నముతో తుల్యమని గ్రహించి యీ సంసారమును వదలిపెట్టుము.

త్వయిమయి చాన్యత్రైకో విష్ణుః వ్యర్థం కుప్యసి మయ్యసహిష్ణుః।
సర్వస్మిన్నపి పశ్యాత్మానం సర్వత్రోత్సృజ భేదజ్ఞానం॥ 24

తా. నీయందు నా యందు కూడ నొకే విష్ణువు (బ్రహ్మపదార్థము) యుండినందు వలన నీవు నాపై కోపించి అసహ్యించుకొనుట వ్యర్థము. నీ యందు అందరి యందు అన్నింటియందున్నది ఆ పరబ్రహ్మమే నని తెలిసికొని భేదజ్ఞానమును వదలుము.

శత్రౌమిత్రే పుత్రేబంధౌ మాకురు యత్నం విగ్రహసంధౌ।
భవసమచిత్తః సర్వత్ర త్వం వాంఛస్య చిరాద్యది విష్ణుత్వమ్॥ 25

తా. నీకు శీఘ్రకాలమున ముక్తిని (విష్ణుత్వమును) పొందవలెనని వాంఛ యున్నచో శత్రువులు మిత్రులు పుత్రులు బంధువులు మొదలగువారితోను కలహము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గాని, సమాధానముగాని, అనగా ఎట్టి సంబంధము గాని పెట్టుకొనకుము. ఎల్లప్పుడు ఎల్లవారియందు సమత్వమును వహించియుండుము.

కామం క్రోధం లోభం మోహం త్యక్త్వాత్మానం భావయకోఽహం।
ఆత్మజ్ఞాన విహీనా మూఢా స్తే పచ్యంతే నరక నిగూఢాః॥ 26

తా. కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యములను వదలిపెట్టి ఆత్మజ్ఞానమును భావించుకొనుము. ఆత్మజ్ఞాన విహీనులైన మూఢులు యీ అరిషడ్వర్గమును విడువక వాటి ఫలితముల ననుభవించుచు నరకమునందే మ్రగ్గుచుందురు.

గేయం గీతానామ సహస్రం ధ్యేయం శ్రీపతిరూప మజస్రమ్।
నేయం సజ్జన సంగే చిత్తం దేయం దీనజనాయ చ విత్తమ్॥ 27

తా. భగవద్గీతను పఠించుచుండవలెను. విష్ణు సహస్రనామ సంకీర్తన చేయుచుండవలెను. ఎల్లప్పుడు శ్రీపతి రూపముపై మనస్సు నిలిపి ధ్యానింపవలెను; సజ్జనుల సాంగత్యమే సదా ఉండవలెను. ధనమును బీదలకు ఇచ్చుటతో వినియోగించవలెను.

సుఖతః క్రియతే రామాభోగః పశ్చాత్ హంత శరీరేరోగః।
యద్యపిలోకే మరణం శరణం తదపినముంచతి పాపాచరణమ్॥ 28

తా. సుఖ మనుభవించుచున్నామనుకొని మానవుడు స్త్రీ భోగాదులను చేయుచు పిమ్మట శరీరమున రోగపీడితు డగుచున్నాడు. లోకమున మరణమే చివరకు గతియని తెలిసియు పాపాచరణమును మాత్రము విడువకున్నాడు.

అర్థ మనర్థం భావయ నిత్యం నాస్తి తతః సుఖలేశః సత్యమ్।
పుత్రాదపి ధనభాజాం భీతిః సర్వత్రైషా విహితారీతిః॥ 29

తా. దాచిపెట్టిన ధనమువలన కీడే కలుగునని నిత్యము తలచుచుండుము. పుత్రాదులవలన కూడ వారు ధనమును దుర్వినియోగము చేయుదురోయన్న భీతి మూలమున చింత కలుగును. లోకమునందెల్ల నిది సహజమైయున్నది.

ప్రాణాయామం ప్రత్యాహారం నిత్యానిత్య వివేక విచారమ్
జాప్యసమేత సమాధి విధానం కుర్వవధానం మహదవధానమ్॥ 30

తా. ప్రాణాయామ ప్రత్యాహారాదులచేతను నిత్యానిత్య వస్తువివేక విచార

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ములచేతను శ్రద్ధతో మనస్సును ఏకాగ్రత పొందునట్లు చేసి జపసమేత సమాధిని పొందునట్లు చేయుము.

గురు చరణాంబుజ నిర్భరభక్తః సంసారా దచిరాద్భవముక్తః।
సేంద్రియమానస నియమా దేవ ద్రక్ష్యసి నిజహృదయస్థం దేవమ్॥ 34

తా. గురుచరణ కమలములందు మనఃపూర్ణమైన భక్తినుంచిన వానికి సంసార బంధమునుండి అచిరకాలమున ముక్తి కలుగును, ఇంద్రియములను మనస్సును నియమించినప్పుడే హృదయమందున్న భగవంతుని దర్శనము లభించును.

మోహముద్గరః సంపూర్ణః

శ్రీః

షట్పదీ స్తోత్రమ్

అవినయ మపనయ విష్ణో
దమయ మనః శమయ మృగతృష్ణామ్।
భూతదయాం విస్తారయ
తారయ సంసార సాగరతః॥ 1

తా. ఓ విష్ణూ! నా అవినయమును పోగొట్టుము. మనస్సు నరికట్టుము. భ్రాంతిని శమింపజేయుము. భూతదయను విస్తరింపజేయుము. సంసార సాగరము నుండి నన్ను తరింపజేయుము.

దివ్య ధునీ మకరన్దే
పరిమల పరిభోగ సచ్చిదానన్దే।
శ్రీపతి పదారవిన్దే
భవభయ ఖేదచ్ఛిదే వన్దే॥ 2

తా. దివ్యమగు మకరంద ప్రవాహము కలవియు, సచ్చిదానంద పరిమళ పరిభోగము కలవియు, సంసారభయమును నశింపజేయునవియు నగు శ్రీపతి చరణారవిందములకు నమస్కరింతును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సత్యపి భేదాపగమే
నాథ తవాహం న మామకీనస్త్వమ్।
సాముద్రో హి తరఙ్గః
క్వచన నముద్రో న తారఙ్గః॥ 3

తా. దేవా! మనకు భేదము లేకున్నను - నేను నీ వాడను. నీవు నా వాడవు కాకున్నావు. తరంగము సముద్ర సంబంధియే. కాని సముద్రము తరంగ సంబంధి కాదు.

ఉద్ధృత నగ నగ భిదనుజ
దనుజకులామిత్ర మిత్రశశిదృష్టే।
దృష్టే భవతి ప్రభవతి
న భవతి కిం భవతిరస్కారః॥ 4

తా. గోవర్ధనగిరి నెత్తిన దేవా! పర్వత విరోధియగు ఇంద్రునికి సోదరుడా! రాక్షస విరోధీ! సూర్యచంద్రులు నేత్రములుగా కలవాడా! నిన్ను చూచినయెడల సంసారతాపము నశింపకుండునా?

మత్స్యాదిభిరవతారై-
రవతారవతావతా సదావసుధామ్।
పరమేశ్వర పరిపాల్యో
భవతా భవతాప భీతోఽహమ్॥ 5

తా. ఓ పరమేశ్వరా! మత్స్యావతారము మున్నగు నవతారముల భూమి కవతరించిన నీవు, సంసార తాపమువలన భయపడిన నన్ను కాపాడవలసియున్నది.

దామోదర గుణమన్దిర
సున్దర వదనారవిన్ద గోవిన్ద।
భవజలధి మథన మన్దర
పరమం దరమపనయ త్వం మే॥ 6

తా. ఓ దామోదరా! గుణమందిరా! సుందర వదనారవిందము కలవాడా! గోవిందా! సంసార సముద్రమును మథించు మందరమైనవాడా! ఎక్కువగానున్న నా భయమును పోగొట్టుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నారాయణ కరుణామయ
శరణం కరవాణి తావకౌ చరణౌ।
ఇతి షట్పదీ మదీయే
వదన సరోజే సదా వసతు॥ 7

తా. ఓ నారాయణా! ఓ కరుణామయ! నీ చరణములనే శరణు వేడెదను. ఇట్టి షట్పది నా వదన సరోజమున సదా విలసిల్లుగాక।

షట్పదీ స్తోత్రమ్ సంపూర్ణమ్.

—o—

శ్రీః

ఉపదేశపంచకమ్

(సోపాన పంచకమ్)

(శ్రీ శంకర భగవత్పాదులవారు ప్రస్థానత్రయ భాష్య సముద్రమునుండి అయిదు రత్నములను సంపాదించి అద్వైతోపదేశము చేసిరి. వీనికి ఉపదేశ పంచకమని పేరు. దీనియందు సోపానుక్రమముగా ఉపదేశము చేయబడుటచేత దీనికి సోపాన పంచకమని కూడ పేరు వచ్చినది. పూర్వజన్మ సంస్కారమువలన నే మేమి చేసిన కృత కృత్యత సాధింపవచ్చునో దీనియందు తెలిపిరి.)

వేదో నిత్య మధీయతాం తదుదితం కర్మస్వనుష్ఠీయతామ్
తేనేశస్య విధీయతామ పచితిః కామ్యే మతి స్త్యజ్యతామ్
పాపౌఘః పరిధూయ తాం భవసుఖే దోషోఽను సంధీయతామ్
ఆత్మేచ్ఛావ్యవసీయతాం నిజగృహాత్తూర్ణం వినిర్గమ్యతామ్॥ 1

తా. (మొదటి శ్లోకమునకు) సాంగమైన వేదము (నీచేత) విహితకాలమునందు గురుముఖతా చదువబడును గాక! ఆ అధ్యయనము చేయబడిన వేదము చేత చేయబడ వలయునని విధింపబడిన కర్మ (నీ చేత) చక్కగా చేయబడును గాక! అనుష్ఠింపబడిన కర్మచేత పరమేశ్వరుని యొక్క పూజ యథావిధిగా చేయబడును గాక! (అనగా కర్మఫలము ఈశ్వరార్పణము చేయబడుట) కామ్య కర్మయందు చేయవలెనన్న బుద్ధి (నీచేత) విడిచిపెట్టబడును గాక! పాపరాశి బాగుగా దులపబడు (విడచి పెట్టబడు) గాక! సంసార సుఖము అనిత్యదోషము కల్గినదని స్మరింపబడు గాక!

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆత్మవిషయక ఇచ్ఛ (అనగా ఆత్మ జ్ఞానేచ్ఛ) నిశ్చయింపబడును గాక। స్వగృహము నుండి శీఘ్రముగా పరిత్యజింపబడు గాక (నీచేత).

సంగస్సత్సు విధీయతాం భగవతో భక్తిర్దృఢాఽఽధీయతామ్
శాంత్యాదిః పరిచీయతాం దృఢతరం కర్మాశు సంత్యజ్యతామ్
సద్విద్వాను పసృప్యతాం ప్రతిదినం తత్పాదుకా సేవ్యతామ్
బ్రహ్మైకాక్షర మర్థ్యతాం శ్రుతిశిరోవాక్యం సమాకర్ణ్యతామ్॥ 2

తా. సజ్జనులతోడి స్నేహము చేయబడును గాక। ఈశ్వరునియందు భక్తి దృఢమగునట్లు చేయబడునుగాక। శాంతి మొదలగు ఉత్తమ గుణములు అభ్యసింపబడునుగాక (అనగా మనోవిగ్రహ ఇంద్రియ నిగ్రహములను అలవరచుకొనవలయునని). (వైరాగ్యము కలిగినప్పుడు)—శాస్త్ర విహితమై దృఢతరమైనను నిత్య నైమిత్తికాది కర్మ విడచి పెట్టబడును గాక। (వైరాగ్యము కలుగగా కర్మ సన్న్యాసము చేయుమని) యోగ్యమైన విద్వాంసుని పాద సమీపమునకు వెళ్ళబడుగాక। ప్రతిదినము ఆ గురువుయొక్క పాదములు సేవింపబడుగాక. ఏక సజాతీయ విజాతీయ స్వగత భేదరహితమైన నాశములేని పరమాత్మ అర్థింపబడు-గాక। వేదము యొక్క శిరస్సు అయిన ఉపనిషత్తు వాక్యము బాగుగా (అర్థముతోనని) వినబడుగాక.

వాక్యార్థశ్చ విచార్యతాం శ్రుతిశిరః పక్షస్సమాశ్రీయతాం
దుస్తర్కాత్సు విరమ్యతాం శ్రుతిమత స్తర్కోఽను సంధీయతాం
బ్రహ్మాస్మీతి విభావ్యతా మహరహర్గర్వః పరిత్యజ్యతాం
దేహేఽహం మతిరుజ్ఝ్యతాం బుధజనైఃవాద స్సముత్సృజ్యతామ్॥ 3

తా. ఉపనిషత్తులలోని మహావాక్యములయొక్క (జీవబ్రహ్మభేద) అర్థము విచారింపబడుగాక. వేదమునకు శిరస్సువలె నున్న ఉపనిషత్తుల యొక్క పక్షము ఆశ్రయింపబడునుగాక. శ్రుతులకు విరుద్ధమైన కుతర్కమునుండి విరమింపబడుగాక. వేదమునకు సమ్మతమైన హేతువాదము (తర్కము) అనుసంధింపబడునుగాక. ఉపాధులులేని సచ్చిదానంద బ్రహ్మము నేను అగుచున్నానని విశేషమును భావన చేయబడుగాక. ప్రతిదినము 'నేను జ్ఞానిని - కృతార్థుడను' అను గర్వము (అహంకారము) విడిచిపెట్టబడునుగాక. స్థూల సూక్ష్మ దేహమునందు నేను అనుబుద్ధి విడిచిపెట్టబడును గాక. విద్వాంసులైన పెద్దలతో వాదము విడిచిపెట్టబడునుగాక.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్షుద్వ్యాధిశ్చ చికిత్స్యతాం ప్రతిదినం భిక్షౌషధం భుజ్యతామ్
స్వాద్వన్నం న తు యాచ్యతాం విధివశాత్ప్రాప్తేన సంతుష్యతామ్
శీతోష్ణాది విషహ్యతాం న తు వృథావాక్యం సముచ్చార్యతామ్
ఔదాసీన్య మభీప్స్యతాం జనకృపానైష్ఠుర్యముత్సృజ్యతామ్॥ 4

తా ఆకలి అను వ్యాధి చికిత్స చేయబడుగాక. ప్రతిదినము ఔషధమువంటి భిక్ష తినబడునుగాక. రుచి యయిన అన్నముకొరకు యాచన జరగకుండునుగాక. పూర్వజన్మ కర్మ పరిపాకమువలన లభించిన ఆహారముచేత సంతోషింపబడుగాక. మంచి చెడ్డల యందు ఉదాసీన భావము కోరబడును గాక. ఇతరుల యందు దయలేని నైష్ఠుర్యము విడిచిపెట్టబడునుగాక. చల్లదనము, వేడి మొదలగు ద్వంద్వములు - (మానావమానస్థితి) సహింపబడునుగాక। వ్యర్థముగా మాటలు ఉచ్చరింపబడకుండును గాక.

ఏకాంతే సుఖమాస్యతాం పరతరేచేతస్సమాధీయతామ్
పూర్ణాత్మాసు సమీక్ష్యతాం జగదిదం తద్బాధితం దృశ్యతామ్
ప్రాక్కర్మ ప్రవిలాప్యతాంచితి బలాన్నాప్యుత్తరైః శ్లిష్యతామ్
ప్రారబ్ధంత్విహభుజ్యతామథ పరబ్రహ్మాత్మనాస్థీయతామ్॥ 5

తా. ఎవరులేని ప్రదేశమునందు (ఏకాంతముగా) సుఖముగా నుండబడునుగాక. సర్వాతీతమగు పరబ్రహ్మమునందు మనస్సు బాగుగా ఉంచబడునుగాక. వ్యాపకమైన ఆత్మ చూడబడునుగాక. ఈ కనిపించు ప్రపంచము పరమాత్మజ్ఞానము చేత నశింప చేయబడునదిగా చూడబడునుగాక. పూర్వము చేయబడిన కర్మ దహింపచేయబడుగాక. ఆత్మసాక్షాత్కార బలమువలన ఆగామి కర్మలతోకూడా సంబంధము పొందకుండా ఉండునుగాక. ఈ శరీరమునందు ఫలము నిచ్చుటకు ఆరంభించిన కర్మ అనుభవింప బడునుగాక. పరబ్రహ్మ స్వరూపముచేతనే ఉంచబడునుగాక.

(ఈ శ్లోకములందు కర్మణి ప్రయోగము చేయబడినది. అందుచేత సాంప్రదాయికముగా శిష్యునికి గురూపదేశమున శిష్యునికి అన్వయించునట్లు గ్రహింపవలెను.)

ఉపదేశ పంచకం సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీః

శివానందలహరీ

అవ: నిర్విఘ్నముగా గ్రంథపరిసమాప్తికి పార్వతీ పరమేశ్వర నమస్కార రూపమైన మంగళాచరణము చేయుచున్నారు.

కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటిత ఫలాభ్యాం భవతు మే।
శివాభ్యామస్తోక త్రిభువన శివాభ్యాం హృది పున
ర్భవాభ్యా మానంద స్ఫురదను భవాభ్యాం నతిరియమ్॥ 1

తా. మహావిద్యా స్వరూపులును (సకలకలా స్వరూపులును) చంద్రరేఖల చేత అలంకరింపబడిన శిఖలు కలవారును, తపస్సులచేత ఒకరినొకరు పొందినవారును, భక్తులయందు చూపబడిన కర్మఫలములు కలవారును, కొలదిలేని మూల్లోకములయొక్క శుభములు కలవారును, ధ్యానించునప్పుడు మనస్సునందు అప్పటికప్పుడు మరల తోచుచుండువారును పరమానందముతో గూడ తోచుచుండెడు స్వరూప సాక్షాత్కారము కలవారును అగు ఉమామహేశ్వరుల కొరకు నాయొక్క ఈ నమస్కారము అగుగాక.

అవ: శివానందము తన చిత్తమునందు స్థిరముగా నుండుటకు (గ్రంథనిర్వహణ కావశ్యకము) వేడుకొనుచున్నారు.

గళంతీ శంభో త్వచ్చరిత సరితః కిల్బిష రజో
దళంతీ ధీకుల్యా సరణిషు పతంతీ విజయతామ్।
దిశంతీ సంసార భ్రమణ పరితాపోప శమనం
వసంతీ మచ్చేతో హ్రద భువి శివానందలహరీ।। 2

తా. ఓ శంభూ! నీయొక్క చరిత్రమనియెడునదినుండి ప్రవహించుచున్నదియు, పాపములనియెడు ధూళిని అణచివేయుచున్నదియు, బుద్ధులనెడు పిల్లకాలువల యొక్క త్రోవలయందు ప్రసరించుచున్నదియు, జనన మరణ రూప సంసారచక్ర భ్రమణము చేత కలిగిన పరితాపమునకు ఉపశాంతినిచ్చుచున్నదియు, నాయొక్క చిత్తమనియెడు మడుగునందు నిలిచియుండునదియునగు శివానందలహరి (పార్వతీ పరమేశ్వరులవలన కలిగిన ఆనందప్రవాహము) సర్వోత్కర్షముగా నుండుగాక.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శివానందము శివభజన జనకము కావున శివభజన మావశ్యకమని సూచన.

త్రయీ వేద్యం హృద్యం త్రిపురహర మాద్యం త్రిణయనం
జటా భారోదారం చలదురగహారం మృగధరమ్।
మహాదేవం దేవం మయి సదయ భావం పశుపతిం
చిదాలంబం సాంబం శివమతి విడంబం హృది భజే॥ 3

తా. మూడు వేదములచేతను తెలిసికొనదగిన వాడును, హృదయకమలమున వ్యక్తమవునట్టివాడును, త్రిపురములను (స్థూలసూక్ష్మకారణ శరీరములను) హరించువాడును, సృష్టికంతకు మొదటన యున్నవాడును, త్రినేత్రుడును, జటాజూటముచేత గంభీరమైనవాడును. కదలుచున్న పాము పేరులు కలవాడును, లేడిని దాల్చినవాడును, మహాదేవుడును, ఆనందస్వరూపుడును, నాయందు సదయభావము కలవాడును, బ్రహ్మాదిలోక పాలకుడును, స్వరూప జ్ఞానమునకు సాధనమైనవాడును సమయాను సరణము గలవాడును పార్వతీ సమేతుడును అగు పరమేశ్వరుని మనస్సున సేవింతును.

అవ: దేవతాశ్రేష్ఠుడు శివుడని గుర్తించి తత్పాదారవింద భజనను గ్రహింపుమని వేడుచున్నారు.

సహస్రం వర్తంతే జగతి విబుధాః క్షుద్రఫలదా
న మన్యే స్వప్నేవా తదను సరణం తత్కృత ఫలమ్।
హరి బ్రహ్మాదీనా మపి నికట భాజా మసులభం
చిరం యాచే శంభో శివ తవ పదాంభోజ భజనమ్॥ 4

తా. జగత్తునందు తుచ్ఛమైన ఫలములనిచ్చు ఇతర దేవతలు వేలకొలది కలరు. నేను కలలోనైనను ఆ దేవతలను భజించుటగాని, వారిచ్చు ఫలములనుగాని కోరను. సుఖ కారణుడవును మంగళ స్వరూపుడవునగు దేవా! సన్నిధిని చేరియున్న విష్ణు బ్రహ్మాదులకు దుర్లభమైన నీయొక్క పాదపద్మముల సేవను ఎల్లవేళలను నేను యాచించుచున్నాను.

అవ: ప్రత్యక్షముగా వెంటనే ఫలమునిచ్చు రాజాశ్రయమును గురించి చెప్పుచున్నారు.

స్మృతౌ శాస్త్రే వైద్యే శకున కవితాగాన ఫణితౌ
Sri Vidyabharathi Book Centre, Sringeri
పురాణే మంత్రే వా స్తుతి నటన హాస్యేష్వ చతురః।

CC-O. In Public Domain. Digitized by eGangotri

కథం రాజ్ఞాం ప్రీతిర్భవతి మయి కోఽహం పశుపతే
పశుం మాం సర్వజ్ఞ ప్రథిత కృపయా పాలయ విభో॥ 5

తా. సర్వజ్ఞుడవైన సర్వేశ్వరా! స్మృతులందుగాని తర్కవ్యాకరణాది శాస్త్రములందుగాని వైద్యమునందుగాని, జ్యోతిషమునందుగాని కవిత్వము చెప్పి మెప్పించుట యందుగాని సంగీతముపాడి రంజింప జేయుటయందుగాని, పురాణములు చెప్పుట యందుగాని, మంత్రశాస్త్రమందుగాని, మెఱమెచ్చుల మాటలు చెప్పుటయందుగాని, నాట్యము సల్పి మోహింపజేయుటయందుగాని, హాస్యముచేత నవ్వించుటయందుగాని నేను నేర్పులేనివాడను. ఇట్టి నాయందు రాజులకు ప్రీతియెట్లు కలుగును? ఒకవేళ నాకీ నేర్పులున్నను వారిచ్చు ఫలములు నాకేల? వేదవేద్యా! నన్ను నేనే యెఱుగని పశువును. నీవు పశుపతివి. దయతో నన్ను రక్షింపుము.

అవ: తన మనస్సు శాస్త్రములపై విహరించుట మానుకొని శివునిపై చేర్చ వలయునని యత్నించుచున్నారు.

ఘటో వా మృత్పిండోఽప్యణురపి చ ధూమోఽగ్నిరచలః
పటో వా తంతుర్వా పరిహరతి కిం ఘోర శమనమ్।
వృథా కంఠక్షోభం వహసి తరసా తర్కవచసా
పదాంభోజం శంభోర్భజ పరమ సౌఖ్యం వ్రజసుధీః। 6

తా. ఓయి బుద్ధిమంతుడా! "కుండలు తయారగుటకు మట్టి సాధనము. దానికి పరమాణువులు కారణము. కొండపైన పొగ కన్పడుచున్నది కావున అచ్చట నిప్పున్నది. బట్టలు దారములవలన తయారగును." ఈ తర్కశాస్త్ర వాక్యములందేయొక్కటియు మృత్యువున కడ్డురాదు. ఈ తర్కవాక్యములను పిడివేసి వల్లించి వృథాగా కంఠశోభ నేల కలిగించుకొందువు? వలదు. శివునియొక్క పాదపద్మములను సేవింపుము. శీఘ్రముగా మోక్షమును పొందుము.

అవ: ఇంద్రియములకు కూడ శివకైంకర్యాసక్తి తెలుపుచున్నారు.

మనస్తే పాదాబ్జే నివసతు వచస్స్తోత్ర ఫణితౌ
కరౌ చాభ్యర్చాయాం శ్రుతిరపి కథా కర్ణన విధౌ।
తవ ధ్యానే బుద్ధిర్నయన యుగళం మూర్తివిభవే
పరగ్రంథాన్కైర్వా పరమశివ జానే పరమతః॥ 7

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ పరమేశ్వరా! మనస్సు నీ పాదపద్మమునందును, వాక్కు నిన్ను స్తుతించుటయందును చేతులు నిన్ను పూజించుటయందును చెవులు నీ కథలను వినుటయందును, బుద్ధి నీ ధ్యానమునందును, కన్నుదోయి నీ దివ్యమంగళ విగ్రహము యొక్క చక్కదనమునందును స్థిరపడియుండునుగాక! ఇకమీద నీ కైంకర్య వ్యతిరిక్తములైన గ్రంథములను తెలిపికొనుటకు నా కే యింద్రియమును మిగులదు!

అవ: ఇతర దేవతాశ్రయమెట్టిదో తెలుపుచున్నారు.

యథా బుద్ధిశ్శుక్తౌ రజతమితి కాచాశ్మనిమణి
ర్జలే పైష్టే క్షీరం భవతి మృగతృష్ణాను సలిలమ్।
తథా దేవ భ్రాంత్యా భజతి భవదన్యం జడజనో
మహాదేవేశం త్వాం మనసి చ నమత్వా పశుపతే॥ 8

తా. ఓ మహాదేవా! పశుపతీ! సర్వనియంతవగు నిన్ను హృదయమందు తలపక మూఢుడు ముత్యపు చిప్పయందు వెండియనియు గాజు జాతియందు మాణిక్యమనియు పిండి గలిపిన నీటియందు పాలనియు ఎండమావులందు నీళ్ళనియు ఎట్లు భ్రాంతి కలిగించుకొనునో అట్లే నీకంటె నితరుడైనట్టివానిని దేవుడను భ్రాంతిచేత సేవించుచున్నాడు.

అవ: ఈశ్వర ప్రసాదమునకు సులభోపాయము తెలుపుచున్నారు.

గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే
విశాలే శైలే చ భ్రమతి కుసుమార్థం జడమతిః,
సమర్ప్యైకం చేతస్సరసిజ ముమానాథ భవతే
సుఖేనావస్థాతుం జన ఇహ న జానాతి కి మహో! 9

తా. ఓ పార్వతీపతీ! మానవుడు తెలివితక్కువవాడై పుష్పములకొరకు లోతైన చెఱువులందు దిగుచున్నాడు. జనులులేని భయంకరారణ్యమునందు విస్తీర్ణమైన పర్వతములందు తిరుగులాడుచున్నాడు. ఒక్క మనస్సనెడు పద్మమును నీకై సమర్పించి ఇచ్చట సుఖముగా స్థిరుడై యుండుటకు యెఱుగడు. ఏమి యాశ్చర్యము!

అవ: ఏ జన్మమైనను చిత్తము మాత్రము నీయందుండునట్లు చేయుమని కోరుచున్నారు.

నరత్వం దేవత్వం నగవన మృగత్వం మశకతా
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాది జనమ్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సదా త్వత్పాదాబ్జ స్మరణ పరమానందలహరీ
విహారాసక్తం చేద్హృదయ మిహ కిం తేన వపుషా? 10

తా. మానవుడుగాగానీ దేవతగాగానీ పర్వతముగాగానీ, వనముగాగానీ, దోమగాగానీ పశువుగాగానీ పురుగుగాగానీ పక్షులు మొదలగునవిగాగానీ పుట్టుక ఆగుగాక; ఎల్లప్పుడు నీ పాదపద్మములయొక్క స్మరణయనెడి పరమానంద ప్రవాహమున విహరించుటకు ఆసక్తి కలిగినదై మనస్సు ఉండునేని ఏ శరీరమైననేమి భంగము?

అవ: చిత్తము ఈశ్వరాయత్తము కానప్పుడు ఆశ్రమ ధర్మములు ఫలశూన్యములని చెప్పుచున్నారు.

వటుర్వా గేహీ వా యతిరపి జటీ వా తదితరో
నరో వాయః కశ్చిద్భవతు భవ కిం తేన భవతి ।
య దీయం హృత్పద్మం యది భవ దధీనం పశుపతే
తదీయ స్త్వం శంభో భవసి భవభారం చ వహసి॥ 11

తా. ఓ ఈశ్వరా! పశుపతీ! మానవుడు బ్రహ్మచారిగాని, గృహస్థుగాని, యతిగాని. వానప్రస్థుడుగాని, మఱింక నెట్టివాడైనను కానిమ్ము. అందుచేత నేమియగును? ఎవనియొక్క హృదయ కమలము నీయధీనమైయుండునో వాని సంబంధుడవుగా నీవగుదువు. ఓయి శంకరా! వాని సంసార భారమును నీవే భరింతువు.

అవ: ఉత్తమ నీచస్థాన ప్రసక్తిలేదని శివభక్తియే గొప్పదని తెలుపుచున్నారు.

గుహాయాం గేహే వా బహిరపి వనే వాద్రి శిఖరే
జలే వా వహ్నౌ వా వసతు వసతేః కిం వద ఫలమ్।
సదా యస్యై వాంతఃకరణ మపి శంభో తవ పదే
స్థితం చేద్యోగోఽసౌ సచ పరమయోగీ సచ సుఖీ॥ 12

తా. ఓ శంభో! కొండగుహయందో స్వగృహమునందో, బయటనో, అడవియందో, పర్వత శిఖరమునందో నీటియందో, పంచాగ్ని మధ్యమందో నివసించినంత మాత్రమున నేమి ఫలమున్నది చెప్పుము! అట్టివానియొక్క మనస్సుకూడ ఎల్లప్పుడును నీయొక్క పాదములందే నిలచియున్నచో అదే యోగము. అట్టివాడే పరమ యోగి, వాడే పరమానందము గలవాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

అవ: నాకు జ్ఞాన మొసగి రక్షించుట నీ భారమని విన్నవించుచున్నారు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

అసారే సంసారే నిజభజన దూరేఽజడధియా
భ్రమంతం మా మంధం పరమ కృపయా పాతు ముచితమ్।
మదన్యః కో దీన స్తవ కృపణ రక్షాతి నిపుణః
త్వదన్యః కో వా మే త్రిజగతి శరణ్యః పశుపతే॥ 13

తా. ఓ పశుపతీ! జడములైన దేహాదులకన్న విలక్షణమైన పరాత్పరా! సారము లేనిదియు ఆత్మానుసంధానమునకు దూరమైనదియు నగు సంసారమందు కొట్టుకొనుచు ఆత్మానాత్మ వివేకములేని గ్రుడ్డివాడనైన నన్ను కృపతో స్వరూపజ్ఞానము నిచ్చి రక్షించుట యుక్తము. సంసార తాపముచేత దీనుడైనవాడు నా కంటె మఱియొకడు నీ కెవ్వడున్నాడు? దీనులను రక్షించుటయందు మిక్కిలి నేర్పుగలవాడు, నన్ను రక్షింపదగినవాడు ముల్లోకము లందును నీకంటె మరియొకడు ఎవ్వడున్నాడు?

అవ: నీవాడను కనుక నన్ను రక్షింపుమని బంధుమర్యాద తెలుపుచున్నారు.

ప్రభు స్త్వం దీనానాం ఖలు పరమబంధుః పశుపతే
ప్రముఖ్యోఽహం తేషా మపి కిముత బంధుత్వ మనయోః।
త్వయైవ క్షంతవ్యాః శివ మదపరాధాశ్చ సకలాః
ప్రయత్నా త్కర్తవ్యం మదవన మియం బంధు సరణిః॥ 14

తా. ఓ పశుపతీ! శివా! నీవు దైన్యము బాపుటకు సమర్థుడవు కాబట్టి దీనులకు పరమబంధుడవు. నేను ఆ దీనులలో మొట్టమొదటివాడను. ఇట్టి మనకు చుట్టరికము కలదని వేరే చెప్పవలయునా? సకలమైన నా తప్పులు నీ చేతనే క్షమింపబడదగినవి. నా రక్షణమునకై ప్రయత్నము చేయుట కర్తవ్యము. ఇది బంధుమర్యాద.

అవ: తన్ను పేక్షింపవలదని వేడుచున్నారు.

ఉపేక్షా నో చేత్కిం న హరసి భవద్ధ్యాన విముఖాం
దురాశా భూయిష్ఠాం విధి లిపిమశక్తో యది భవాన్
శిర స్తద్వైధాత్రం న నఖలు సువృత్తం పశుపతే
కథం వా నిర్యత్నం కరనఖ ముఖేనైవ లులితమ్॥ 15

తా. ఓ పశుపతీ! నన్ను రక్షించుటయందు నీ కుపేక్ష కలదేమో! అట్లు కానిచో దుష్టములైన తలంపుతో నిండియున్నదియు, నీ ధ్యానమునుండి విముఖత్వము కలదియు నగు నా ముఖముమీది బ్రహ్మవ్రాత నేల తుడిచివేయవు? దానికి నీ వశక్తుడవందువా?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆ బ్రహ్మదేవుని ఐదవ తలను ప్రయత్నమక్కరలేకుండ చేతిగోటికొన చేతనే ఎట్లు త్రుంచివేయుట జరిగినది?

అవ : బ్రహ్మవ్రాతవలన తాను దైన్యుడై యీశ్వరానుగ్రహమును పొందును కనుక బ్రహ్మకు మేలు తలచుచున్నారు.

విరించిర్దీర్ఘాయుర్భవతు భవతా తత్పర శిర
శ్చ తుష్కం సంరక్ష్యం సఖలు భువి దైన్యం లిఖితవాన్।
విచారః కోవా మాం విశద కృపయా పాతిశివ తే
కటాక్ష వ్యాపార స్స్వయమపి చ దీనా వనపరః॥ 16

తా. ఓ శివా! బ్రహ్మ చిరకాలజీవి అగునుగాక! మిగిలిన బ్రహ్మదేవుని నాలుగు తలలు నీచేత రక్షింపదగినవి! ఆ బ్రహ్మదేవుడు భూలోకమున నా వంటివారి లలాటము లందు దైన్యము వ్రాయుచున్నాడు. అది మా కుపకారముగానే యున్నది కాని విచార కరము కాదు. దానినిబట్టియే కదా దీనరక్షణమునం దాసక్తిగల నీ యొక్క కటాక్ష ప్రసాదము తనంతట తానే దయతో రక్షించుచున్నది.

అవ: అనుగ్రహమునకు ప్రతిబంధకమును గూర్చి చెప్పుచున్నారు.

ఫలద్వా పుణ్యానాం మయి కరుణయా వా త్వయి విభో
ప్రసన్నేఽపి స్వామిన్ భవదమల పాదాబ్జ యుగళమ్।
కథం పశ్యేయం మాం స్థగయతి నమస్సంభ్రమజుషాం
నిలింపానాం శ్రేణిర్నిజ కనక మాణిక్య మకుటైః॥ 17

తా. సర్వవ్యాపకుడవైన పరమేశ్వరా! నాయొక్క సుకృత ఫలమువలననో నా యందు దయచేతనో నీవు నన్ననుగ్రహింతువుగాని నిర్మలమైన నీ పాదాబ్జ దర్శనము నా కెట్లగును? నమస్కారము చేయుటయందు తొందరపడుచున్న దేవతలగుంపు తమ తమ రత్నాలు చెక్కిన బంగారు కిరీటములతో నన్ను అడ్డగించుచున్నది.

అవ: ఈశ్వరు డొక్కడే మోక్షదాతయని ఆయన మూలమున హృదయగ్రంథి వీడవలయునని చెప్పుచున్నారు.

త్వమేకో లోకానాం పరమ ఫలదో దివ్యపదవీం
వహంత స్త్వ న్మూలాం పునరపి భజంతే హరిముఖాః।
కియద్వా దాక్షిణ్యం తవ శివ మదాశా చ కియతీ
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరిత దృశా. 18

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ శివా! జనులకు మోక్షము నిచ్చువాడవు నీ వొక్కడవే! విష్ణువు మొదలగువారు నీ వొసంగిన వైకుంఠాది దివ్యపదములను పొందుచున్నవారై మరల ఉత్తమ ఫలప్రాప్తికై నిన్నే సేవించుచున్నారు. నీయొక్క దాక్షిణ్యమెంత పరిమాణము కలది? (పరిమితి లేనిది) నాయొక్క ఆశయు ఎంతటిది? (ఇంతయని నే నెరుగను) సంపూర్ణ కటాక్షవీక్షణముతో ఎన్నడు నన్ను అహంకారమునుండి రక్షణ చేయుదువు?

అవ: ఈశ్వరభజనమువలన కృతార్థతను తెలుపుచున్నారు.

దురాశా భూయిష్ఠే దురధిప గృహద్వార ఘటకే
దురంతే సంసారే దురిత నిలయే దుఃఖ జనకే।
మదాయాసం కిం న వ్యపనయసి కస్యోప కృతయే
వదేయం ప్రీతిశ్చేత్తవ శివ కృతార్థాః ఖలు వయమ్॥ 19

తా. ఓ శివా! దురాశాభూయిష్ఠమును, దుష్టప్రభువుల మందిర ద్వారములను, చేర్చునదియు దురవసానము కలదియు పాపముల కునికిపట్టును దుఃఖహేతువునైన జననమరణ ప్రవాహరూపమైన సంసారమందు నా ఆయాసమును బ్రహ్మదేవునికి ఉపకారము చేయుటకై పోగొట్టకుంటివా యేమి? చెప్పుము! భక్తవత్సలుడవైన నీకు ఈ భక్తుల యుపకారమును గురించిన ప్రీతి కలిగినచో మేమును కృతార్థులమే కదా!

అవ: చిత్తచాంచల్యమును తొలగించి నీ యధీనము చేసికొమ్మని వేడుచున్నారు.

సదా మోహాటవ్యాం చరతి యువతీనాం కుచ గిరౌ
నటత్యాశా శాఖా స్వటతి ఝటితి స్వైర మభితః।
కపాలిన్ భిక్షో మే హృదయకపి మత్యంత చపలం
దృఢం భక్త్యా బద్ధ్వా శివ భవదధీపం కురు విభో॥ 20

తా. ఓ కపాలీ! విభూ! శివా! ఆదిభిక్షుడవగు స్వామీ! ఎల్లప్పుడును సంసార వ్యామోహమను మహారణ్యమందు సంచరించుచున్నది, యువతుల స్తనములను పర్వతములపై ఆటలాడుచున్నది, దారసుతాది సంసారగత ఆశా ప్రేమలను కొమ్మలయందు దుముకులాడుచున్నది, నలువంకలకు శీఘ్రముగా పరుగులిడుచున్నది, ఇట్లు చేయుచున్న మిక్కిలి చంచలమైన నా మనస్సనెడు కోతిని గట్టిగా భక్తి యనెడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రాటితో కట్టి నీ వశముగా చేసికొనుము. (నీ వాది భిక్షుడవు కదా! నీ వెంట యీ కోతిని త్రిప్పుకొనుమని ధ్వని.)

అవ: మనః కుటీరమునందు వసింపుమని కోరుచున్నారు.

ధృతి స్తంభాధారాం దృఢగుణ నిబద్ధాం సగమనాం
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివస సన్మార్గ ఘటితామ్।
స్మరారే మచ్చేత స్స్ఫుట పటకుటీం ప్రాప్య విశదాం
జయస్వామిన్ శక్త్యా సహశివ గణై స్సేవిత విభో. 21

తా. కాముని జయించిన సర్వస్వతంత్రా! సర్వవ్యాపకా! ఆనందస్వరూపా! ధైర్యమనియెడు నిట్టాడు ఆధారముగాకలిగి దృఢమైన త్రిగుణకార్యములగు దేహాదులనియెడు త్రాళ్ళతో నిలువబడి; ఎచ్చటికి పోవలయునన్న పోగలిగి, విచిత్రవాసనలనియెడు రంగులు కలిగి పద్మములవంటి చిత్తరువులతో నొప్పుచు ప్రతిదినము బ్రహ్మవిచారమునందు చేరిక కలిగి, రాజమార్గమందుండి నిర్మలమైన నా చిత్తమనియెడు స్ఫుటమైన కుటీరము కలదు. దానిని ప్రవేశించి పార్వతీదేవితో కూడ ఉత్కర్షతో నుండుము.

అవ: చిత్తముయొక్క దోషములను నివారించుకోమని కోరుచున్నారు.

ప్రలోభా ద్యైరర్థా హరణ పరతంత్రో ధని గృహే
ప్రవేశో ద్యుక్త స్సన్భ్రమతి బహుధా తస్కరపతే।
ఇమం చేతశ్చోరం కథమిహ సహే శంకర విభో
తవాధీనం కృత్వామయి నిరపరాధే కురు కృపామ్. 22

తా. ఓయి తస్కరపతీ! శంకరా! విభూ! వశీకరణాదులచేత ధనార్జనయందు ఆసక్తి కలిగి చిత్తమనియెడు దొంగ ధనవంతుని యింటియందు ప్రవేశింప నుద్యుక్తుడగుచు అనేక విధములుగా తిరుగుచున్నాడు. ఈ చిత్తమనియెడు దొంగను యెట్లు సహింతును? ఇప్పుడు దీనిని నీవశము చేసికొని అపరాధము లేనట్టి నాయందు దయను చూపుము. (దొంగను దొంగలనాయకుడే తేలికగా పట్టుకొనగలడని సూచన)

అవ: బ్రహ్మత్వ విష్ణుత్వములు కూడ వలదని నిర్దుష్టమైన మోక్షానందము కోరుచున్నారు.

కరోమి త్వత్పూజాం సపది సుఖదో మే భవ విభో
విధిత్వం విష్ణుత్వం దిశసి ఖలు తస్యాః ఫలమితి।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పునశ్చ త్వాం ద్రష్టుం దివి భువి వహన్ పక్షి మృగతా
మదృష్ట్వా తత్ఖేదం కథమిహ సహే శంకర విభో. 23

తా. ఓ శంకర! మహాప్రభో! నేను నిన్నారాధించుచు, నాకు మోక్షము నిమ్ము. కాని దానికి ఫలముగా బ్రహ్మత్వమో విష్ణుత్వమో నాకీయవలదు. అట్లయినచో హంసగానో పందిగానో రూపమును పొంది నీ శిరస్సును నీ పాదములను కనుగొనుటకు సకల లోకములలో తిరిగి నేను శ్రమింపలేను. అట్లు నిన్ను కనుగొనుటకు ప్రయత్నించి విఫలమై క్షుద్ర జన్మవలని అవమానమును పొందలేను. అందుచేత బ్రహ్మత్వ విష్ణుత్వములకంటె మిన్నయైన మోక్ష సాయుజ్య రూపమైన ఆనందమును అనుగ్రహింపుమని ప్రార్థన.

అవ: శివసాన్నిధ్యమునకై తత్తరపడుచున్నారు.

కదా వా కైలాసే కనకమణి సౌధే సహ గణై
ర్వసన్ శంభోరగ్రే స్ఫుట ఘటిత మూర్ధాంజలి పుటః।
విభో సాంబస్వామిన్ పరమశివ పాహీతి నిగదన్
విధాతౄణాం కల్పాన్ క్షణమివ వినేష్యామి సుఖతః॥ 24

తా. కైలాసమునుచేరి బంగారు రత్నాల మిద్దెమీద ప్రమథ గణములతో కూడి పరమశివునిముందు నిలువబడి స్ఫుటముగా నున్న మూర్ధాంజలితో హే! విభో! హే సాంబ! హే స్వామి! హే పరమశివ! రక్షింపుము. అనుచు పలుకుచు ఆనందానుభవమువలన అనేక బ్రహ్మకల్పములను నిమేష మాత్రముగా ఎప్పుడు గడుపుదునో!

అవ: మరియొక విధముగా పైభావమును వ్యక్తము చేయుచున్నారు.

స్తవై ర్బ్రహ్మాదీనాం జయ జయ వచోభిర్నియమినాం
గణానాం కేళీభిర్మదకల మహోక్షస్య కకుది
స్థితం నీలగ్రీవం త్రిణయన ముమాశ్లిష్ట వపుషం
కదా త్వాం పశ్యేయం కరధృత మృగం ఖండ పరశుమ్॥ 25

తా. బ్రహ్మాదిదేవతలు స్తోత్రములు చేయుచుండగా, మహర్షులు జయ జయ ధ్వానములు చేయుచుండగా, ప్రమథ గణంబులు ఆడుచు పాడుచునుండగా సంతోషాతిశయముతో సొంపుగా నున్న వృషభము యొక్క మూపురమునందున్నట్టి నీలగ్రీవుని, త్రినయనుని, పార్వతీదేవిచేత ఆలింగనము చేసికొనబడిన శరీరము కలవానిని, లేడిని, గండ్ర గొడ్డలిని ధరించినవానిని నిన్ను ఎప్పుడు చూతునో కదా!

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

కదా వా త్వాం దృష్ట్వా గిరిశ తవ భవ్యాంఘ్రి యుగళం
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్
సమాశ్లిష్యా ఘ్రాయ స్ఫుట జలజ గంధాన్ పరిమళా
నలభ్యాం బ్రహ్మాద్యైర్ముద మనుభవిష్యామి హృదయే॥ 26

తా. ఓ గిరిశ! నిన్నుచూచి భవ్యమైన నీ అంఘ్రి యుగళమును చేతులతో పట్టుకొని, శిరస్సునందు, నేత్రమందు వక్షస్థలమందును చేర్చుకొనుచున్నవాడనై కౌగలించుకొని వికసించిన పద్మములయొక్క సుగంధమువంటి సుగంధముగల పరిమళములను ఆఘ్రాణించి బ్రహ్మాదులకు అలభ్యమైన సంతోషమును హృదయమునం దెప్పుడు అనుభవింతును!

అవ: పరమేశ్వరుని కీయవలసిన దేమియు లేనందున మనస్సర్పించుచున్నారు.

కరస్థే హేమాద్రౌ గిరిశ నికటస్థే ధనపతౌ
గృహస్థే స్వర్భూజామర సురభి చింతామణిగణే।
శిరస్థే శీతాంశౌ చరణ యుగళస్థేఽఖిల శుభే
కమర్థం దాస్యేఽహం భవతు భవదర్థం మమ మనః॥ 27

తా. ఓ గిరిశ! బంగారు కొండ చేతిలోనుండ, కుబేరుడు దగ్గరనుండ, కల్పవృక్ష కామధేను చింతామణి గణము గృహమునందుండ శిరస్సున అమృతకిరణుడు పాదములం దఖిల శుభములు నుండగా నీకు నేనేమి ఇవ్వగలను? నా మనస్సును అర్పించెదను గైకొనుము.

అవ: ధన్యత్వమును తెలుపుకొనుచున్నారు.

సారూప్యం తవ పూజనే శివ మహా దేవేతి సంకీర్తనే
సామీప్యం శివభక్తి ధుర్య జనతా సాంగత్య సంభాషణే।
సాలోక్యం చ చరాచరాత్మకతను ధ్యానే భవానీపతే
సాయుజ్యం మమసిద్ధ మత్రభవతిస్వామి న్కృతార్థోఽస్మ్యహమ్. 28

తా. ఓ స్వామి! నీ పూజ చేయుటవలన సారూప్యమును పొందుటయు, హే శివా, హే మహాదేవా! అని సంకీర్తనము చేయుటవలన సామీప్యమును, నీ భక్తులతో సహవాస సల్లాపముల వలన సాలోక్యమును, చరాచరాత్మకమైన నీ మూర్తిని ధ్యానించుటవలన సాయుజ్యమును కూడ నీవు నాకీ లోకమునందే అనుగ్రహించుచుంటివి గాన నేను ధన్యుడనగుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: మరియొక తెరగున ప్రార్థించుచున్నారు.

త్వత్పాదాంబుజ మర్చయామి పరమం త్వాం చింతయామ్య
న్వహం. త్వా మీశం శరణం వ్రజామి వచసా త్వామేవ
యాచే విభో, వీక్షాం మేదిశ చాక్షుషీం సకరుణాం దివ్యై
శ్చిరం ప్రార్థితాం, శంభో లోకగురో మదీయమనసస్సౌఖ్యోపదేశంకురు

తా. ఓ విభూ! శంభూ! లోకగురూ! ప్రతిదినమును పరమమైన నీ పాదాంబుజమును అర్చించుచున్నాను. నిన్ను తలచుచున్నాను. జగత్కర్తవగు నిన్ను శరణము పొందుచున్నాను. వాక్కుచేత నిన్నే యాచించుచున్నాను. దేవతలచేత చిరకాలముగా ప్రార్థింపబడిన నీ కరుణా కటాక్షమును నాకు ప్రసాదించుము. నా మనస్సునకు సౌఖ్యోపదేశమును చేయుము.

అవ: నీ శుశ్రూషచేయుటకు నాకు అవకాశము లేదని తెలుపుచున్నారు.

వస్త్రోద్ధూత విధౌ సహస్రకరతా పుష్పార్చనే విష్ణుతా
గంధే గంధవహాత్మతా౽న్నపచనే బర్హిర్ముఖాధ్యక్షతా,
పాత్రే కాంచనగర్భతాస్తిమయి చేద్బాలేందు చూడామణే
శుశ్రూషాం కరవాణి తే పశుపతే స్వామిన్ త్రిలోకీగురో. 30

తా. బాలేందు చూడామణీ. పశుపతీ. స్వామీ. త్రిలోకీ గురు! నీకు వస్త్రోపచారము చేయుటకు సహస్ర కిరత్వము (సూర్యపదవి). పుష్పార్చన చేయుటకు విష్ణుత్వము (సర్వవ్యాపకత్వము), గంధోపచారము చేయుటకు గంధవహత్వము (వాయురూపము). అన్నమువంటి హవిస్సు నివేదన చేయుటకు అగ్నిముఖుల కధ్యక్షత (ఇంద్రత్వము), పాత్రోపచారము చేయుటకు (అర్ఘ్యనిధి). కాంచన గర్భత (బంగారు కలిగియుండుట బ్రహ్మత్వము) నా యందున్న యెడల కదా నీ యొక్క శుశ్రూషను నేను చేయజాలుదును!

అవ: పరమేశ్వరుని సర్వాతిశాయి శక్తిమత్త్వమును తెలుపుచున్నారు.

నాలం వా పరమోపకారక మిదం త్వేకం పశూనాం పతే
పశ్యన్కుక్షిగతాం చరాచరగణాన్ బాహ్యస్థితాన్ రక్షితుమ్,
సర్వామర్త్య పలాయనౌషధ మతి జ్వాలాకరం భీకరం
నిక్షిప్తం గరళం గళేన గళితం నోద్గీర్ణ మేవ త్వయా. 31

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ పశునాంపతీ! కడుపులో నున్న స్థావర జంగమ సమూహములను వెలుపల నున్నవారిని రక్షించుటకు ఆలోచించుచు అతిజ్వాలాకరము భీకరమునగు గరళము నీచేత కంఠమందు నిలుపబడి పారిపోవుచున్న దేవతల రోగమునకు ఔషధమై మ్రింగ బడలేదు. ఉమియబడలేదు. పరమోపకారకమైన ఇది యొక్కటి నీ మహిమ తెలియుటకు చాలదా?

అవ: హాలాహలమును గూర్చి మూడు విధములుగ ప్రశ్నించుచున్నారు.

జ్వాలోగ్రస్సకలా మరాతిభయదః క్ష్వేళః కథం వాత్వయా
దృష్టః కించకరే ధృతః కరతలే కిం పక్వ జంబూఫలమ్,
జిహ్వాయాం నిహితశ్చ సిద్ధ ఘుటికా వా కంఠ దేశే భృతః
కింతే నీలమణి ర్విభూషణ మయం శంభో మహాత్మన్వద. 32

తా. ఓయి మహాత్మా! జ్వాలోగ్రమై సకల దేవతలకు భయంకరమైయున్న విషము నీచేత నెట్లు చూడబడినది? అంతియేగాక చేతియందెట్లు తీసికొనబడినది? ఎట్లు అరచేతియం దుంచుకొనబడినది? అది పండిన నేరేడు పండా ఏమి? ఎట్లు నాలుకయందు వేసికొనబడినది? సకల సిద్ధికారియగు నౌషధఘుటికయా యేమి? ఎట్లు కంఠమునందు ధరింపబడినది? ఈ కాలకూట విషము నీకు అలంకారమైన ఇంద్రనీల మాణిక్యమా యేమి? చెప్పుము.

అవ: ఇతర దేవతాను సరణము విఫలమని చెప్పుచున్నారు.

నాలం వా సకృ దేవ దేవ భవతస్సేవా నతిర్వానుతిః
పూజావాస్మరణం కథా శ్రవణ మప్యాలోకనం మాదృశామ్,
స్వామిన్న స్థిర దేవతాను సరణా యా సేన కిం లభ్యతే
కావా ముక్తిరితః కుతోభవతి చేత్కిం ప్రార్థనీయం తదా. 33

తా. ఓ స్వామీ! కాయికమైన నమస్కారమేని, వాక్కుతోడి స్తోత్రమేని పూజయేని మనస్సులో స్మరించుటయేని చెవులతో నీ కథలను వినుటయేని కన్నులతో నీ మూర్తిని చూచుటయేని నీయొక్క భజనము ఒక్కమారు మాత్రమే చేసినను నా వంటి వారలకు ముక్తి నొసగచాలదా? ఈ యుపాయమును విడిచి మోక్షమెట్టిది? ఈ యుపాయములలోనే యొక్కటి చేతనైన ముక్తి కలుగునేని శాశ్వతముకాని దేవతలను ఆశ్రయించుటవలన లాభమేమి? వారినుండి కోరదగిన దేమున్నది?

అవ: పరమశివుని తెరగు మరొకరెవ్వరికిని లేదని తెలుపుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కిం బ్రూమ స్తవ సాహసం పశుపతే కస్యాస్తి శంభో భవ
ద్ధైర్యం చేదృశ మాత్మన స్థితి రియం చాన్యైః కథం లభ్యతే,
భ్రశ్యద్దేవ గణంత్రసన్మునిగణం నశ్యత్ప్రపంచం లయం
పశ్యన్నిర్భయ ఏకఏవ విహర త్యానంద సాంద్రో భవాన్. 34

తా. ఓ పశుపతీ! ఓ శంభూ! నీ సాహసము నేమని చెప్పుదును? ఇటువంటి నీ ధైర్య మెవ్వరికి కలదు? ఇటువంటి స్థితి అన్యులచేత ఎట్లు పొందబడును! ప్రళయ కాలమున దేవతలందరు పడిపోవుచుండ మునులు భయపడుచుండ దృశ్యప్రపంచము నశించిపోవుచుండ నీ వొక్కడవే నిర్భయుడవై చూచుచు ఆనంద సాంద్రముగా విహరించుచున్నావు.

అవ: పరమాత్ముడైన పరమశివుని స్మరించుచుందునని ప్రతిన చేయుచున్నారు.

యోగక్షేమధురంధరస్య సకలశ్రేయః ప్రదోద్యోగినో
దృష్టాదృష్ట మతోపదేశ కృతినో బాహ్యాంతర వ్యాపినః,
సర్వజ్ఞస్య దయాకరస్య భవతః కిం వేదితవ్యం మయా
శంభో త్వం పరమాంతరంగ ఇతి మే చిత్తే స్మరామ్యన్వహమ్. 35

తా. యోగక్షేమ భారమును వహించినట్టియు, సకల శ్రేయస్సులను ప్రదానము చేయు ఉద్యోగము కలిగినట్టియు, ఐహికాముష్మికములకు సమ్మతమైన యుపాయ మును ఉపదేశించు నేర్పు కలగినట్టియు, బాహ్యాంతరములందు వ్యాపించియున్నట్టియు, సర్వజ్ఞుడవైనట్టియు, దయాకరుడైనట్టియు నీ విషయము నా చేత తెలియదగిన దేమున్నది? నీవు నాకు పరమాప్తుడవని ప్రతిదినము చిత్తమునందు స్మరించు చున్నాను.

అవ: పదార్థరూపకమున పరమేశ్వర ప్రీతి కల్పించుచున్నారు.

భక్తో భక్తి గుణావృతే ముదమృతా పూర్ణే ప్రసన్నే మనః
కుంభే సాంబ తవాంఘ్రి పల్లవయుగం సంస్థాప్య సంవిత్ఫలమ్,
సత్త్వం మంత్ర ముదీరయన్ నిజశరీరాగార శుద్ధిం వహన్
పుణ్యాహం ప్రకటీకరోమి రుచిరం కల్యాణ మాపాదయన్. . 36

తా. ఓ సాంబమూర్తీ! భక్తుడనైన నేను నా శరీరమను గృహమును శుద్ధిచేసి కొని రుచిరమైన కల్యాణమును సంపాదింప బోవుచు దానికొరకు భక్తియను నూలు పోగులు చుట్టిన సంతోషమను జలంబుతో నింపిన మనస్సను కలశమున నీ పాద

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పల్లవములను నీ జ్ఞానమన్న నారికేళ ఫలమును చేర్చి కలశస్థాపనము సలిపి సత్త్వ గుణ ప్రధానమైన నీ మంత్రమును ఉచ్చరించుచు పుణ్యాహవాచనము నెరవేర్చెదను.

అవ: వేదసముద్రమును మథించి సారముగా నిన్ను పొందుచున్నానని చెప్పుచున్నారు.

ఆమ్నాయాంబుధి మాదరేణ సుమనస్సంఘా స్సముద్యన్మనో
మంథానం దృఢభక్తి రజ్జు సహితం కృత్వా మథిత్వా తతః,
సోమం కల్పతరుం సుపర్వ సురభిం చింతామణిం ధీమతాం
నిత్యానంద సుధాం నిరంతర రమా సౌభాగ్య మాతన్వతే. 37

తా దేవతలు మందరగిరిని కవ్వముగా జేసి క్షీరసముద్రమును మథించి కల్పవృక్ష కామదేను చింతామణి అమృత చంద్రులను సంపాదించినట్లుగా విద్వాంసులు తమ మనస్సను కవ్వముగా జేసి భక్తియను త్రాడుగట్టి వేదములను మహాసాగరములను మథించి దానినుండి భక్తులకు కల్పవృక్ష కామధేను చింతామణి వంటివాడును, నిత్యానందామృతమూర్తియు మోక్షలక్ష్మీ స్వరూపుడును అగు సోముని (ఉమా సహితుని) సంపాదించుచున్నారు.

అవ: పరమశివ చంద్రదర్శన స్ఫీతమైన ఆనంద సముద్రము పొంగగా విబుధులకు ప్రవృత్తియగును.

ప్రాక్పుణ్యా చల మార్గదర్శిత సుధామూర్తిః ప్రసన్నశ్శివ
స్సోమ స్సద్గుణ సేవితో మృగధరః పూర్ణ స్తమో మోచకః,
చేతః పుష్కర లక్షితో భవతి చేదానంద పాథోనిధిః
ప్రాగల్భ్యేన విజృంభతే సుమనసాం వృత్తి స్తదా జాయతే. 38

తా. పూర్వజన్మ పుణ్యమను ఉదయపర్వతము మీదుగా భక్తజనుల హృదయాకాశము మీద పరిపూర్ణుడు తమోనివారకుడునగు చంద్రునివలె సోమేశ్వరుడు తన అమృతశరీరమును భక్తజనులకు కనపరచి ఆనందమయుడై ప్రసన్నుడై (సాధు బృందములు నక్షత్రగణమువలె చుట్టుకొనియుండగా) మృగధరుడై పరమప్రబోధముతో వెలుగొందగా ఆనంద సముద్ర మువ్పొంగును. అప్పుడు మునస్కులకు చిత్తము రంజిల్లును.

అవ: హృదయాబ్జమున పరమేశ్వరుడుండుటచే సర్వసమృద్ధియని తెలుపుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధర్మో మే చతురంఘ్రిక స్సుచరితః పాపం వినాశం గతం
కామక్రోధ మదాదయో విగళితాః కాల స్సుఖావిష్కృతః,
జ్ఞానానంద్య మహౌషధి స్సుఫలితా కైవల్యనాథే సదా
మాన్యే మానస పుండరీక నగరే రాజావతంసే స్థితే. 39

తా. ధర్మమూర్తియైన రాజు పురమును పాలించుచుండగా దోషములు నివారింపబడి రాజ్యము సస్యఫలవంతమై సమృద్ధిని పొందినట్లు నా మానసమనుపుండరీకమందు కైలాసనాథుడై నీవు వసించియుండగా కామక్రోధాది శత్రువర్గము నశించి, పాపములు తొలగి, జ్ఞానసాధనములైన ఔషధులు ఫలించి అన్ని వేళలందు సుఖము చేకూరినది.

అవ: దుర్భిక్షమువలన భయములేదని చెప్పుచున్నారు.

ధీయంత్రేణ వచో ఘటేన కవితా కుల్యోప కుల్యాక్రమై
రానీతైశ్చ సదా శివస్య చరితాంభోరాశి దివ్యామృతైః,
హృత్కేదారయుతాశ్చ భక్తికలమా స్సాఫల్య మాతన్వతే
దుర్భిక్షాన్మమ సేవకస్య భగవన్విశ్వేశ భీతిః కుతః॥ 49

తా. హే భగవన్, విశ్వేశ్వరా! బుద్ధియను మోటతో వాక్కను కుండతో కవిత్వమను కాలువలు పిల్లకాలువల ద్వారా హృదయమను పొలములోనికి తేబడిన పరమశివునియొక్క చరిత్ర అనెడు సముద్రముయొక్క దివ్యామృతముచేత హృదయభూమిలో పుట్టియున్న భక్తియను పంటలు విస్తరించుచున్నవి. నీ సేవకుడను నాకు దుర్భిక్షమువలన భయమెక్కడిది?

అవ: ఇంద్రియ నియోగము వేడుచున్నారు.

పాపోత్పాత విమోచనాయ రుచిరైశ్వర్యాయ మృత్యుంజయ
స్తోత్ర ధ్యాన నతి ప్రదక్షిణ సపర్యాలోక నాకర్ణనే,
జిహ్వా చిత్త శిరోంఘ్రి హస్త నయన శ్రోత్రై రహం ప్రార్థితో
మామాజ్ఞాపయ తన్నిరూపయ ముహుర్మామేవ మా మేఽవచః. 41

తా. ఓయి మృత్యుంజయుడా! పాపములు నశించి అభీష్టము లభించుటకై పరమేశ్వరుడవగు నిన్ను స్తుతింప వినియోగింపుమని నాలుకయు, ధ్యానమునకు వినియోగింపుమని మనస్సును నమస్కరింప వినియోగింపుమని శిరస్సును ప్రదక్షిణీకరించు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

టకు వినియోగింపుమని పాదములును పూజించుట కుపయోగింపుమని చెవులును నిన్ను కోరుచున్నవి. నీ అనుజ్ఞ లేక నేనేమి చేయుదును? నీ అనుజ్ఞనిచ్చి అట్లు చేయుటకు నన్ను పురిగొల్పుము. నాకు మూగతనము, అంధత్వము మొదలగునవి రాకుండ **కాపాడుము.**

అవ: మనోదుర్గమున నివసింపుమని కోరుచున్నారు

గాంభీర్యం పరిఖాపదం ఘనధృతిః ప్రాకార ఉద్యద్గుణ
స్తోమశ్చాప్తబలం ఘనేంద్రియ చ యో ద్వారాణి దేహేస్థితః,
విద్యావస్తు సమృద్ధి రిత్యఖిల సామగ్రీ సమేతే సదా
దుర్గాతి ప్రియదేవ మామక మనో దుర్గేనివాసం కురు. 42

తా. అతి దుర్గమంబైన కైలాసగిరి దుర్గమున ప్రీతితో నివసించుచున్న దేవా! నా మనస్సు అను దుర్గమునకు గాంభీర్యము అగడ్తగను, ధైర్యము ప్రాకారముగను, ప్రభవించుచున్న సద్గుణపుంజము విశ్వసింపదగిన బలముగను, దేహమందున్న చక్షురా దింద్రియములు ద్వారములుగను, పరమశివజ్ఞానము సర్వపదార్థ సంపత్తిగను సర్వదుర్గ లక్షణ సమగ్రమైయున్నది. దుర్గప్రియుడవైన నీవు నా మనోదుర్గమున వసింపుము.

అవ: కిరాతమూర్తియగు భగవంతునికి కావలసినవన్నియు తనయందున్నవని, మరెచ్చటకు పోవలదని చెప్పుచున్నారు.

మాగచ్ఛస్త్వ మితస్తతో గిరిశ భోమయ్యేవ వాసం కురు
స్వామిన్నాది కిరాతమామక మనః కాంతార సీమాంతరే।
వర్తంతే బహుశో మృగా మదజుషో మాత్సర్య మోహాదయ
స్తాన్హత్వా మృగయా వినోద రుచితా లాభం చ సంప్రాప్స్యసి. 43

తా, ఓ ఆదికిరాతమూర్తీ: నీవెచ్చటకును పోవుము. నాయందే నివసింపుము. నా హృదయమను మహారణ్యమున మదించిన కామక్రోధాదులను క్రూరమృగములు అనేకములు సరించుచున్నవి. వానిని వేటాడి నీకున్న మృగయావినోద రుచిని తీర్చు కొందువు.

అవ: పరమేశ్వరుని సింహరూపముగా స్తుతించుచున్నారు.

కరలగ్న మృగః కరీంద్ర భంగో
ఘన శార్దూల విఖండనోஉస్త జంతుః

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గిరీశో విశదా కృతిశ్చ చేతః

కుహారే పంచముఖోఽస్తి మే కుతోభీః, 44

తా. చేతిలోనుంచికిన మృగము కలవాడును, గజేంద్రుని (గజాసురుని) భంగ పరచినవాడును, ప్రబలుడైన వ్యాఘ్రమును (వ్యాఘ్రాసురుని) ఖండించినవాడును, తనయందు లీనమైన ప్రాణకోటి (జంతు) కలవాడును, పర్వతమందు శయనించు వాడును, తెల్లని శరీరకాంతి కలవాడును, పంచ (అయిదు-విశాలమైన తెరువబడిన) ముఖములు కలవాడును అగు పరమేశ్వరుడను సింహము నా మనస్సు అను గుహ యందుండగా నాకు భయ మింకెక్కడిది?

అవ: పరమశివుని పాదద్వయ పంజరమున తన చిత్తమను పక్షి నిలుచుట కోరుచున్నారు.

ఛందశ్శాఖి శిఖాన్వితైర్ద్విజవరైః సంసేవితే శాశ్వతే

సౌఖ్యాపాదిని ఖేద ఛేదిని సుధాసారైః ఫలైర్దీపితే।

చేతః పక్షిశిఖామణే త్యజ వృథా సంచార మన్యైరలం.

నిత్యం శంకర పాదపద్మ యుగళీ నీడే విహారం కురు॥ 45

తా. ఓసి మనస్సనెడు పక్షి శ్రేష్ఠమా! నిష్ఫలమైన సంచారమేల చేసెదవు? పరమేశ్వరుని పాదద్వయము చక్కని గూడు. వేదములనెడు వృక్షములయొక్క కొమ్మల చివరలలోనున్నదది. ద్విజవరుల (బ్రాహ్మణుల-పక్షుల) చేత ఆశ్రయింప బడినది. నిత్యమైనది. సౌఖ్యమైనది. అమృతరసములుగల ఫలములతో సంసార దుఃఖమను ఆకలిని పోగొట్టునది. ప్రకాశవంతమైనది. ఇతరత్రా ఏల సంచరింతువు? మానుము.

అవ: మానస రాజహంసికి పార్వతీపతి అంఘ్రిసౌధాంతరాళ నివాసము బోధించుచున్నారు.

ఆకీర్ణే నఖరాజికాంతి విభవైరుద్యత్సుధా వైభవై

రాధౌతేఽపి చ పద్మరాగ లలితే హంస వ్రజైరాశ్రితే,

నిత్యం భక్తివధూ గణైశ్చ రహసి స్వేచ్ఛా విహారం కురు

స్థిత్వా మానస రాజహంస గిరిజానాథాంఘ్రి సౌధాంతరే।। 46

Sri Vidyabharathi Book Centre, Sringeri

తా. ఓ మానసరాజహంసమా! గిరిజా నాథాంఘ్రిసౌధాంతరాళమున భక్తియను

CC-O. In Public Domain. Digitized by eGangotri

భార్యతో కలసి స్వేచ్ఛావిహారమును చేయుము. ఆ పాదసౌధము గోటివరుసల యొక్క కాంత్యతిశయముచేత నిండియున్నది. దినదినము వృద్ధిపొందుచున్న చంద్రుని అమృత కిరణములచే (సున్నపు పూతలచే) శుభ్రపడినది. పద్మరాగ లలితము. హంస (హంస మంత్ర పరాయణుల) సమూహముచేత నిత్యము ఆశ్రయింపబడుచున్నది.

అవ: హృదయారామమున ఉద్యానవనమున్నదని చెప్పుచున్నారు.

శంభుధ్యాన వసంత సంగిని హృదారామేఽఘు జీర్ణచ్ఛదా
స్రస్తా భక్తి లతాచ్ఛటా విలసితాః పుణ్యప్రవాళ శ్రితాః।
దీప్యంతే గుణకోరకా జపవచః పుష్పాణి సద్వాసనా
జ్ఞానానంద సుధామరందలహరీ సంవిత్ఫలాభ్యున్నతిః॥ 47

తా. శివధ్యానమను వసంత ఋతువు నా హృదయమను తోటలోనికి వచ్చుట చేత పాపములను పండుటాకులు రాలిపోయి వి. పుణ్యములను చిగురాకులు మొలక లెత్తినవి. సద్గుణములు మొగ్గలుగా బయలుదేరినవి. నవనవలాడుచు భక్తితీవలు సాగు చున్నవి. జపవచస్సులను పుష్పము లుదయించినవి. సత్కర్మసువాసనలు గుబాళించు చున్నవి. జ్ఞానానందము లమృత మకరందముగా ప్రవహించుచున్నవి. బ్రహ్మజ్ఞానము ఫలాభ్యున్నతిగా ప్రకాశించుచున్నది.

అవ: ఇతర దేవతాశ్రయణమునుండి మనస్సును మరలించుచున్నారు.

నిత్యానందరసాలయం సురముని స్వాంతాంబుజాతాశ్రయం
స్వచ్ఛం సద్ద్విజ సేవితం కలుష హృత్సద్వాసనావిష్కృతమ్।
శంభుధ్యాన సరోవరం వ్రజమనో హంసావతంస స్థిరం
కిం క్షుద్రాశ్రయ పల్వల భ్రమణ సంజాతశ్రమం ప్రాప్స్యసి? 48

తా. ఓసి మనోహంసావతంసా! శాశ్వతమైన రసాలయమును, దేవతల యొక్క, పరమహంసలైన మునులయొక్క హృదయ పద్మములకు ఆధారమును, నిర్మలమును, సద్ద్విజ (రాజహంసల) సేవితమును, సత్కర్మవాసనచేత ప్రకటింపబడి నదియును, అగు ఈశ్వరధ్యానమను స్థిరమైన సరస్సును పొందుమా! ఏల క్షుద్రా శ్రయములైన పడియలను గురించిన తిరుగుటచే కలిగిన ఆయాసమును పొందెదవు?

అవ: శివభక్తి ... చెప్పుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆనందామృతపూరితా హరపదాంభోజాల వాలోద్యతా
స్థైర్యోపఘ్న ముపేత్య భక్తిలతికా శాఖోప శాఖాన్వితా।
ఉచ్చైర్మానసకాయ మానపటలీ మాక్రమ్య నిష్కల్మషా
నిత్యాభీష్ట ఫలప్రదా భవతు మే సత్కర్మ సంవర్ధితా॥ 49

తా. శివభక్తి ఆనందామృతోదకముతో నింపబడినదియు, శివపాదపద్మములను పాదునుండి పుట్టిపెరిగినదియు చిత్తస్థైర్యమను ప్రాకుడు కంపను పొంది చిలవలు పలవలుగా వృద్ధిపొందినదియు, నా మనస్సనెడు ఎత్తైన పందిళ్ళయొక్క సమూహమును ఆక్రమించుకొన్నదియు, చీడపురుగులచే చెడిపోక సత్కర్మలచే (దోహదక్రియల) వృద్ధిపొందింపబడినదియు నగు భక్తియను తీగ నాకు శాశ్వతమైన అభీష్టఫలము నిచ్చునది అగుగాక!

అవ: భ్రమరాంబాసమేత శ్రీశైల మల్లికార్జునుని భజించుచున్నారు.

సంధ్యారంభవిజృంభితం శ్రుతి శిరస్థానాంత రాధిష్ఠితం
స ప్రేమ భ్రమరాభిరామ మసకృత్సద్వాసనా శోభితమ్।
భోగీంద్రాభరణం సమస్త సుమనః పూజ్యం గుణావిష్కృతం
సేవే శ్రీగిరి మల్లికార్జున మహాలింగం శివాలింగితమ్॥ 50

తా. శ్రీశైలమున వేంచేసి యున్న శ్రీ మల్లికార్జున మహాలింగము మల్లెతీగ యల్లుకొన్న మద్దిచెట్టుతో పోల్చి వర్ణనము చేయబడినది. సాయంకాలమున తాండవ నృత్యముతో విజృంభించునట్టిదియు (పుష్పములు వికసించునదియు) వేదములకు శిరస్సుపైన ఉపనిషత్తులను నితర స్థలములందు (చెవులందు తలమీదను) బోధ్యముగా (అలంకారముగా) నున్నదియు, ప్రేమతోకూడిన భ్రమరాంబికచేతను (తుమ్మెదల చేతను) మనోహరమైనట్టిదియు, ఎల్లప్పుడు సాధుసద్వాసనచేత (మంచి సువాసనచేత) ఒప్పునట్టిదియు, వాసుకి (భోగవంతులకు) భూషణముగా కలిగినట్టిదియు (భూషణమైనట్టిదియు), సమస్త దేవతల (విద్వాంసుల) చేతను (సకల పుష్పముల కంటెను) పూజింపదగినట్టిదియు, సత్త్వగుణముచేత (సుగంధ గుణముచేత) ప్రకటితమైనట్టిదియు, పార్వతీదేవిచే కౌగలించుకొనబడిన శ్రీశైలమందున్న మల్లికార్జున (మల్లెతీగ యల్లుకొన్న మద్దిచెట్టుపైనున్న) మహాలింగమును భజించుచున్నాను.

అవ: భ్రమరాంబాపతిని భ్రమరపతిగానెంచి తన మానసకమలమున విహరింప రమ్మనుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భృంగీచ్ఛానట నోత్కటః కరిమదగ్రాహీ స్ఫురన్మాధవా
హ్లాదో నాదయుతో మహాసితవపుః పంచేషుణా చాదృతః,
సత్పక్షః సుమనోఽవనేషు సపున స్సాక్షాన్మదీయే మనో
రాజీవే భ్రమరాధిపో విహరతాం శ్రీశైలవాసీ విభుః. 51

తా. హే విభో! శ్రీశైలవాసా! భ్రమరాంబాపతీ! నా మనోకమలమున విహరింపుము. నీవు భ్రమరాధిపతివి (తుమ్మెదల రాజువి) కదా! నీవు ప్రమథగణమందొక్కడైన భృంగీశ్వరుని ఇచ్ఛాను గుణముగ వర్తింతువు. (భృంగి యనగా తుమ్మెదల జాతి. తుమ్మెదల రాజు తుమ్మెదలజాతి యపేక్షననుసరించి వర్తించును), నీవు గజాసురుని మదమును అణచిపట్టితివి (తుమ్మెద గజము మదజలము గ్రహించును). నీకు మోహినీ రూపధారియైన మాధవునియం దాహ్లాదము స్ఫురించినది (తుమ్మెదకు మాధవ అనగా వసంతఋతువులనం దాహ్లాదము స్ఫురించును). నీకు ప్రణవనాదము (తుమ్మెదకు ఝుంకారనాదము) మహాసిత (గొప్పదైన తెల్లని) శరీరము నీకు కలదు (తుమ్మెదకు గొప్పదైన అసిత-నల్లని శరీరము కలదు). మన్మథుడు నిన్ను పుష్పబాణముతో ఆదరించెను (తుమ్మెదను బాణము వదలుటకు అల్లెత్రాడుగా సహాయముగా ఆదరించెను). నీకు (సుమనోవనము) విబుధలక్షణ యందభిమానము (తుమ్మెదకు పుష్పవనమునందభిమానము). కావున నీవు కన్నుల యెదుటనున్న నా మనోరాజీవమున విహరింపుము

అవ: శంకరుని మేఘముగా వర్ణించి చిత్తచాతకము కోరుచున్నదని చెప్పుచున్నారు.

కారుణ్యామృతవర్షిణం ఘన విపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠం
విద్యాసస్యఫలోదయాయ సుమన స్సంసేవ్య మిచ్ఛా కృతిమ్,
నృత్యద్భక్త మయూర మద్రినిలయం చంచజ్జటా మండలం
శంభో వాంఛతి నీలకంధర సదా త్వాం మే మనశ్చాతకః. 52

తా. హే శంభో, నీలకంధరా! నా చిత్తమను చాతకము నీలమేఘుడవైన నిన్ను వాంఛితసిద్ధికై దర్శింపవేచియున్నది. నీవు కరుణామృతమును వర్షింతువు (మేఘము జలమును వర్షించును). నీవు మహావిపత్తులను తొలగింతువు. (మేఘము సస్యములకు అరిష్టకరమైన గ్రీష్మమును పోగొట్టును). నీవు విద్యాసస్యమునకు బ్రహ్మానందానుభవ ఫలమును కలిగించెదవు (మేఘము సస్యములను ఫలింపజేయును). దేవతలు విద్వాంసులు సుమనస్కులై నిన్ను సేవింతురు (కర్షకులు సుమనస్కులై

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సస్యఫలమునందు మనస్సు గలవారై మేఘము నపేక్షింతురు). భక్తులు నీ యెదుట నాట్యము చేయుదురు (నెమళ్ళు మేఘుని చూచి నాట్యమాడును). నీవు కైలాస పర్వతమున నుందువు (మేఘుడును పర్వతముపై నుండును). కదలుచున్న జటా మండలము నీకు కలదు. మేఘునికి కూడ జటా (మెఱపు) మండలము కలదు. నీవు నీలకంధరుడవు. మేఘుడును నీలకంధరుడు (నల్లని జలము ధరించినవాడు).

అవ: శివుని నెమలిగా నెంచి స్తుతించుచున్నారు.

ఆకాశేన శిఖీ సమస్తఫణినాం నేత్రా కలాపీ నతా
నుగ్రాహి ప్రణవోపదేశ నినదైః కేకీతి యోగీయతే,
శ్యామాం శైల సముద్భవాం ఘనరుచిం దృష్ట్వా నటంతం ముదా
వేదాంతోపవనే విహారరసికం తం నీలకంఠం భజే. 53

తా. నెమిలి శిఖండము కలిగినదై శిఖియని, కలాపము (పింఛము) కలిగినదై కలాపియని, కేకాధ్వని చేయునదగుటవలన కేకి యని పేర్లు కలదయ్యెను. దేవా: నీవును వ్యోమకేశుడవై శిఖివైతివి. సమస్త సర్పములకు నాయకుడైన వాసుకిని భూషణముగా కలిగి కళాపివైతివి. భక్తానుగ్రహము కొరకై చేయు ప్రణవనాదము చేత కేకియునైతివి. నెమిలి పర్వతమందు పుట్టిన మేఘకాంతిని చూచి నృత్యము చేయును. హిమపర్వతమున నుదయించి మేఘశ్యామల కాంతితోనున్న శ్రీదేవిని చూచి నీవును నృత్యము చేయుదువు. నెమిలి ఉద్యానవనమున నీవు ఉపనిషదుద్యాన వనమున ఆనంద తాండవము చేయుదువు. నీలకంఠ శబ్దముభయార్థకము. వ్యోమ కేశుడు, నాగయజ్ఞోపవీతి, ప్రణవోపదేశకుడు, వేదాంత వేద్యుడు అగు నీలకంఠుని భజించెదను.

అవ: ఉమామహేశ్వరులను మయూరీ మయూరములుగా స్తుతించుచున్నారు.

సంధ్యా ఘర్మ దినాత్యయో హరికరా ఘాతప్రభూతానక
ధ్వానో వారిదగర్జితం దివిషదాం దృష్టిచ్ఛటా చంచలా,
భక్తానాం పరితోష బాష్పవితతి ర్వృష్టిర్మయూరీ శివా
యస్మి న్నుజ్జ్వల తాండవం విజయతే తం నీలకంఠం భజే. 54

తా. ప్రదోషకాలమను వర్షకాలమున శ్రీహరిచేత వాయించబడిన మద్దెళ్ళ చప్పుడుఉరుముగను, ఆకాశమందుండి చూచుచున్న దేవతల చూడ్కులు మెఱపులుగను,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భక్తుల పరితోషబాష్పవితతి ధారావృష్టిగను చెలువొందగా మయూరీ మయూరములగా తాండవ నృత్య క్రీడారతులైన ఉమా మహేశ్వరుల నాశ్రయింతును.

అవ: నమస్కారము చెప్పుచున్నారు.

ఆద్యాయామిత తేజసే శ్రుతిపదై ర్వేద్యాయ సాధ్యాయ తే
విద్యానందమయాత్మనే త్రిజగత స్సంరక్షణో ద్యోగినే।
ధ్యేయా యాఖిల యోగిభి స్సురగణై ర్గేయాయ మాయావినే
సమ్యక్తాండవ సంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే. 55

తా. ప్రపంచమునకు మొదటివాడును, మిక్కిలి తేజస్సు కలవాడును, వేద వాక్యములచేత తెలియదగినవాడును, భక్తానుగ్రహము కొరకు ప్రతిమాది విగ్రహములుగా ప్రతిష్ఠింపబడినవాడును, చిదానందమయమైన ఆత్మస్వరూపుడును, ముల్లోకములను కాపాడుటయందు ప్రవృత్తి కలవాడును, యోగులందరిచేత ధ్యానింపదగినవాడును, దేవగణములచేత గానము చేయదగినవాడును, చిచ్ఛక్తితో కూడినవాడును, చక్కని తాండవ నృత్యమునందు తొందరగలవాడును, జడలు దాల్చినవారును, సుఖకారణుడును అగు నీ కొఱకు ఈ నమస్కారము అగునుగాక.

అవ: మరియొక తెరగున నమస్కారము చెప్పుచున్నారు.

నిత్యాయ త్రిగుణాత్మనే పురజితే కాత్యాయనీ శ్రేయసే
సత్యాయాది కుటుంబినే మునిమనః ప్రత్యక్ష చిన్మూర్తయే।
మాయాసృష్ట జగత్త్రయాయ సకలామ్నాయాంత సంచారిణే
సాయం తాండవ సంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే॥ 56

తా. నిత్యుడును, త్రిగుణాత్మకుడును, త్రిపుర విజయియును, కాత్యాయినీ దేవి తపఃఫలమైనవాడును, సత్యస్వరూపుడును, మొట్టమొదట సంసారియైనవాడును, మునుల మనస్సులకు గోచరమైన చిత్స్వరూపము గలవాడును, మాయాశక్తి చేత సృజింపబడిన ముల్లోకములు కలవాడును వేదాంత వేద్యుడును, తాండవ నృత్యరతుడును, జటాజూటము కలవాడును అగు పరమేశ్వరునికి ఈ నమస్కారములగునుగాక.

అవ: సేవించుట తెలియని తన్ను రక్షింపవలయునని సహేతుకముగ తెల్పుచున్నారు.

నిత్యం స్వోదర పోషణాయ సకలానుద్దిశ్య విత్తాశయా
వ్యర్థం పర్యటనం కరోమి భవత స్సేవాం న జానే విభో।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మజ్జన్మాంతర పుణ్యపాక బలత స్త్వం శర్వ సర్వాంతర
స్తిష్ఠస్యేవ హి తేన వా పశుపతే తే రక్షణీయోఽస్మ్యహమ్॥ 57

తా. ఓ విభూ! నిత్యము స్వోదరపోషణను కొరకు ధనలాభములో ధనికుల నందరినిగురించి వ్యర్థముగా సంచరించుచున్నాను. నీయొక్క సేవ యెరుగను. హే పశుపతీ! హేశర్వ! నా జన్మాంతర పుణ్యపరిపాకవశము వలన నీవు అంతర్యామిగా నా అంతరంగమున నున్నావుకదా! ఆ హేతువు చేతనైనను నీకు నేను రక్షింపదగినవాడ నగుదును.

అవ: ప్రసన్నుడవుకమ్మని కోరుచున్నారు.

ఏకో వారిజ బాంధవః క్షితి నభో వ్యాప్తం తమో మండలం
భిత్త్వాలోచన గోచరోఽపి భవతి త్వం కోటి సూర్యప్రభః।
వేద్యః కిం నభవస్యహో ఘనతరం కీ దృగ్భవేన్మ త్తమ
స్తత్సర్వం వ్యపనీయ మే పశుపతే సాక్షాత్ప్రసన్నోభవ॥ 58

తా. హే పశుపతి! భూమ్యాకాశముల నిండిన చీకటిని ఒక్కడయ్యును సూర్యుడు పోగొట్టి కన్నుల కగుపించుచున్నాడు. కోటి సూర్యప్రభలతో వెలుగొందు నీవేల ప్రత్యక్షము కావు? ఎంత ఘనతరమైనను నా యొక్క అజ్ఞానాంధకారమును తొలగించుట నీకొక లెక్కయా? కావున నా అజ్ఞానమునంతటిని తొలగించి ప్రసన్నుడవై అనుగ్రహించువాడవు కమ్మ.

అవ: శివపాదారవింద భజనము పై కోరిక యెట్లున్నది తెలుపుచున్నారు.

హంసః పద్మవనం సమిచ్ఛతి యథా నీలాంబుదం చాతకః
కోకః కోకనద ప్రియం ప్రతిదినం చంద్రం చకోర స్తథా।
చేతో వాంఛతి మామకం పశుపతే చిన్మార్గ మృగ్యం విభో
గౌరీనాథ భవత్పదాబ్జయుగళం కైవల్య సౌఖ్యప్రదమ్॥ 59

తా. హే పశుపతి, హే విభో! హే గౌరీనాథ! హంస పద్మములను, చాతకపక్షి నీలమేఘమును, చక్రవాక పక్షి సూర్యుని, చకోరపక్షి చంద్రుని కోరినట్లు నా చిత్తము ఉపనిషత్తులందు వెదుకదగిన కైవల్య సౌఖ్యప్రదమైన భవత్పాదాబ్జములను కోరుచున్నది.

అవ. శివపాద సేవచేయుమని మనస్సును ప్రబోధించుచున్నారు.

రోధస్తోయ హృతః శ్రమేణ పథిక శ్ఛాయాంతరోర్వృష్టితో
భీత స్స్వస్థ గృహం గృహస్థ మతిథి ర్దీనః ప్రభుం ధార్మికమ్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దీపం సంతమసా కులశ్చ శిఖినం శీతావృత స్త్వం తథా
చేత స్సర్వభయాపహం వ్రజ సుఖం శంభోః పదాంభోరుహమ్॥ 60

తా. ఓ చిత్తమా! అలసటతోనున్న బాటసారి చెట్టునీడను, నీటి ప్రవాహమున కొట్టుకొని పోవువాడు గట్టును, వర్షమువలన భీతిపొందినవాడు గట్టి ఇల్లును, ఆకలితో పొరుగూరునుండి వచ్చినవాడు గృహస్థుని, దరిద్రుడు ధర్మాత్ముడైన రాజుని, చీకటిలో నున్నవాడు దీపమును, చలి పట్టుకొన్నవాడు అగ్నిహోత్రమును ఏ ప్రకారముగా ఆశ్రయింతురో ఆ ప్రకారముగా నీవు సర్వభయములను పోగొట్టునదియు సుఖమైనదియునగు శివుని పాదకమలములను ఆశ్రయింపుము.

అవ: భక్తిస్వరూపమును తెల్పుచున్నారు.

అంకోలం నిజబీజ సంతతి రయస్కాంతోప లం సూచికా
సాధ్వీ నైజ విభుం లతా క్షితిరుహం సింధు స్సరిద్వల్లభమ్।
ప్రాప్నోతీహ యథా తథా పశుపతేః పాదారవింద ద్వయం
చేతో వృత్తిరుపేత్య తిష్ఠతి సదా సా భక్తి రిత్యుచ్యతే॥ 61

తా. ఈ లోకమున ఊడుగు గింజలు పండి నేలరాలి పడి మరల వానికవియే ఆ చెట్లు నంటుకొని పోయినట్లు, సూది సూదంటురాయిని అంటుకొనినట్లు పతివ్రత తన పతిని అంటిపెట్టుకొని యున్నట్లు తీగ దాని కదే చెట్టు నల్లుకొని పోయినట్లు, నదులు పరుగెత్తిపోయి సముద్రుని చేరినట్లు అదే ప్రకారముగా చిత్తవృత్తి శివుని యొక్క పాదకమల యుగళమును ఎల్లప్పుడును పొందియుండుట ఏది కలదో అది భక్తియని చెప్పబడుచున్నది.

అవ: తల్లి శిశువును కాపాడినట్లు భక్తి భక్తుని కాపాడునని చెప్పుచున్నారు.

ఆనందాశ్రుభిరాతనోతి పులకం నైర్మల్యత శ్ఛాదనం
వాచాశఙ్ఖ ముఖేస్థితైశ్చ జఠరా పూర్తిం చరిత్రామృతైః।
రుద్రాక్షై ర్భసితేన దేవ వపుషో రక్షాం భవద్భావనా
పర్యంకే వినివేశ్య భక్తి జననీ భక్తార్భకం రక్షతి॥ 62

తా. హే దేవ! నీ భక్తియను తల్లి ఆనందబాష్పములచేత రోమాంచమును విస్తరింపచేయును. నైర్మల్యతచేత దోమలు చలి మొదలగునవి లేకుండ బట్టకప్పును. వేదవాక్కను శంఖముయొక్క ముఖమందున్న నీ చరిత్రమను అమృతముతో కడుపు నింపును. రుద్రాక్షలతో విభూతితో శరీరమును రక్షించును. నీతలంపనియెడు మంచమున పరుండబెట్టి భక్తుడను బిడ్డను కాపాడును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శివభక్తి వైచిత్ర్యమును తెలుపుచున్నారు.

మార్గావర్తిత పాదుకా పశుపతే రంగస్య కూర్చాయతే
గండూషాంబు నిషేచనం పురరిపో ర్దివ్యాభిషేకాయతే।
కించిద్భక్షిత మాంసశేష కబళం నవ్యోప హారాయతే
భక్తిః కిం నకరోత్యహో వనచరో భక్తావతంసాయతే! 63

తా. అహోహో! ఏమి విచిత్రము. ఏమి శివభక్తి మహిమ విచిత్రము. పలుదినములు దారినడచిన పాతచెప్పు శ్రీ కాళహస్తీశ్వరునికి కనుల బొమలనడుమ చోటున చేర్పనైనది. త్రిపురాంతకునికి పుక్కిలించిన నీరు దివ్యాభిషేకమైనది. కొంచెము తినగా మిగిలిన మాంసపు ముక్క క్రొత్త నివేదన ద్రవ్యమగుచున్నది. కిరాతుడు ఉత్తమ భక్తుడగుచున్నాడు. ఇంత ఏల? భక్తివలన నేమి కానోపదు!

అవ: నా చిత్తపాదుకలతో విహరింపుమని కోరుచున్నారు.

వక్షస్తాడన మంతకస్య కఠినాపస్మార సంమర్దనం
భూభృత్పర్యటనం నమత్సుర శిరః కోటీర సంఘర్షణమ్।
కర్మేదం మృదులస్య తావక పదద్వంద్వస్య కిం వోచితం
మచ్చేతోమణి పాదుకా విహరణం శంభో సదాంగీ కురు. 64

తా. గౌరీపతీ! శంభూ! యముని రొమ్మును తన్నుట, కఠినమైన అపస్మారమును చితుకద్రొక్కుట, వెండి కొండపైన సంచరించుట, నమస్కరించుచున్న దేవతల శిరః కిరీటములతో సంఘర్షణము - యీ నాలుగును మిగుల కఠినకృత్యములు, నీ పాదములు మార్దవములు. నా చిత్తమనెడు మణిపాదుకలను తొడుగుకొనుటకు దయచేసి అంగీకరింపుము. (మణి శిలాకఠినము కావున ఏతాదృశ్య కర్మయోగ్యమని)

అవ: పరమశివ పాదపద్మ భజనము చేయువారికి దుర్లభము లేదని తెలుపుచున్నారు.

వక్షస్తాడన శంకయా విచలితో వైవస్వతో నిర్జరాః
కోటీరోజ్జ్వల రత్నదీపకలికా నీరాజనం కుర్వతే।
దృష్ట్వా ముక్తివధూ స్తనోతి నిభృతాశ్లేషం భవానీపతే
యచ్చేత స్తవ పాదపద్మ భజనం తస్యేహ కిం దుర్లభమ్॥ 65

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ భవానీపతీ! నీ పాదపద్మారాధకుని జూచి మునుపటి యట్లే అతనిని రక్షించుటకై బొమ్మన తన్నుదువేమోనని యముడు పారిపోవును. దేవతలందరు కాళ్ళమీద పడి మ్రొక్కుచు తమ కిరీటములందలి మాణిక్య దీపములతో నీరాజనము లిచ్చుదురు. ముక్తికాంత గాఢాలింగనమిచ్చును. ఇక నీ భక్తునకేమి దుర్లభము!

అవ: రక్షింపుమని వేడుచున్నారు.

క్రీడార్థం సృజసి ప్రపంచ మఖిలం క్రీడామృగా స్తే జనా
యత్కర్మాచరితం మయా చ భవతః ప్రీత్యై భవత్యేవతత్।
శంభో స్వస్య కుతూహలస్య కరణం మచ్చేష్టితం నిశ్చితం
తస్మాన్మామక రక్షణం పశుపతే కర్తవ్య మేవ త్వయా॥ 66

తా. హే శంభో! హే పశుపతీ! నీవీ ప్రపంచమంతయు క్రీడార్థముగా సృజించుచున్నావు. నీకీ ప్రజలందరు వినోదార్థమైన జంతువులు. ఎవరి పెంపుడు జంతువుల నడవడులు వారికి ప్రీతికరములేకదా! నేను చేయు సత్కర్మలుగాని దుష్కర్మలుగాని నీకు ప్రీతికరములే అగును. కాబట్టి నా సంరక్షణము నీకు కర్తవ్యమే అగుచున్నది.

అవ: శివధ్యానమును శరణు పొందుచున్నారు.

బహువిధ పరితోష బాష్పపూర
స్ఫుట పులకాంకిత చారు భోగ భూమిమ్।
చిర పద ఫలకాంక్షి సేవ్యమానాం
పరమ సదాశివ భావనాం ప్రపద్యే॥ 67

తా. బహువిధమైన ఆనందబాష్ప రోమాంచాది భక్తిభావ చిహ్నములకు ఆల వాలమై శాశ్వత కైలాస స్థానమును కోరువారికి ఆశ్రయమైయున్న పరమసదాశివుని ధ్యానమును శరణు పొందుచున్నాను.

అవ: భక్తియను గోవు పుష్టికై పశుపతిని ప్రార్థించుచున్నారు.

అమిత ముదమృతం ముహుర్దుహంతీం
విమల భవత్పద గోష్ఠమావసంతీమ్।
సదయ పశుపతే సుపుణ్య పాకాం
మమ పరిపాలయ భక్తి ధేను మేకామ్॥ 68

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. హే పశుపతీ! హే సదయ! మాటిమాటికి అపరిమితానందమను పాలను పితుకనిచ్చునదియు, నిర్మలమైన నీ పదంబులనెడి పశువుల చావడిలో నివశించునదియు సుపుణ్యపాకమైనదియునగు, నాయొక్క భక్తియను గోవునొక్క దానిని కాపాడుము.

అవ: దోషములున్నను చంద్రునివలె నన్నును చేకొనుమని వేడుచున్నారు.

జడతా పశుతా కళంకితా
కుటిల చరత్వం చ నాస్తి మయి దేవ
అస్తియది రాజమౌళే
భవదా భరణస్య నాస్మి కిం పాత్రమ్॥ 69

తా. చంద్రశేఖరా! జలములందు పుట్టి జడత్వమును కలిగి, గురుపత్నీ గమనము చేయుట చేత పశువై, కళంకము కలిగి కళంకియై, వంకర బింబముతో తిరుగు కుటిలచరుడై యున్న చంద్రుని ఆభరణముగా స్వీకరించి చంద్రమౌళివైతివి. అట్టి దుర్లక్షణములు నాకు లేవు. ఉండినచో భూషణముగా నన్నేల గ్రహింపవు? నన్నును రక్షింపుము.

అవ: హృదయస్థుడైన శివుని పూజించుట సులభమనుచున్నారు.

అరహసి రహసి స్వతంత్ర బుద్ధ్యా
వరివసితుం సులభః ప్రసన్నమూర్తిః।
అగణిత ఫలదాయకః ప్రభుర్మే
జగదధికో హృది రాజశేఖరోఽస్తి॥ 70

తా. సుముఖమైనవాడును, అగణితఫల దాయకుడును, ప్రభువును, జగదధికుడును అగు రాజశేఖరుడు నా హృదయమందు కలడు. బహిరంగముగను ఏకాంతముగను స్వతంత్ర బుద్ధితో పరిచర్య చేయుటకు సులభమైనవాడగును.

అవ: ఈశ్వర స్మరణముచేత పాపములు పోయి శివసారూప్యము లభించునని చెప్పుచున్నారు.

ఆరూఢ భక్తిగుణ కుంచిత భావచాప
యుక్తైశ్శివ స్మరణ బాణగణై రమోఘైః।
నిర్జిత్య కిల్బిషరిపూ న్విజయీ సుధీంద్రః
స్సానంద మావహతి సుస్థిర రాజలక్ష్మీమ్॥ 71

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. రాజు ధనుర్బాణములతో శత్రువులను జయించి ఆ రాజ్యలక్ష్మిని పొంది సార్వభౌముడైనట్లు సుధీంద్రుడు ఆరూఢ భక్తిని అల్లెత్రాడుగ అంతఃకరణ వృత్తిని ధనుస్సుగను చేసికొని శివస్మరణమను బాణము నెక్కుపెట్టి పాపములను శత్రువులను జయించి ఆనందముతో పరమేశ్వర సారూప్యలక్ష్మిని పొందుచున్నాడు.

అవ: శివభక్తులు ధన్యులని చెప్పుచున్నారు.

ధ్యానాంజనేన సమవేక్ష్య తమః ప్రదేశం
భిత్త్వా మహాబలిభి రీశ్వరనామ మంత్రైః।
దివ్యాశ్రితం భుజగభూషణ ముద్వహంతి
యే పాదపద్మ మిహ తే శివ తే కృతార్థాః॥ 72

తా. హే శివ! నిధులు కనుగొనువాడు కన్నుల కంజనము వేసికొని దానిని కనిపెట్టి నిధి రక్షక దేవతలను పూజించి తరువాత త్రవ్వి నిధిని తీసికొని సంతోషము పొందినట్లు భక్తుడు ధ్యానాంజనముతో నీ పాదపద్మ నిధిని కనుగొని నీ నామ మంత్రముతో మహాబలిచేసి ఆవరణమగు అజ్ఞానమును తొలగించి దివ్యాశ్రితము భుజగ భూషణము నగు నీపాదపద్మములను కొని సేవించి జన్మ సాఫల్యతను పొందుచున్నాడు.

అవ: శివపాద భజన యావశ్యకతను తెలుపుచున్నారు.

భూ దారతా ముదవహ ద్యదపేక్షయా శ్రీ
భూదార ఏవ కిమత స్సుమతే లభస్వ।
కేదార మా కలిత ముక్తి మహౌషధీనాం
పాదారవింద భజనం పరమేశ్వరస్య॥ 73

తా. ఓ సుమతీ! శ్రీ భూదేవులు భార్యలు గాగల మహావిష్ణువే వరాహరూప మెత్తి శివపాద సందర్శనమునకై శ్రమించినాడు. కావున నీవా పరమేశ్వర పాద భజనము చేయుము. అందుచేత సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యములను ముక్తులు పంటభూమిలో ఓషధులు ఫలించినట్లు ఫలించును.

అవ: స్వతచ్చేత సౌగంధ్యమును చెప్పుచున్నారు.

ఆశాపాశక్లేశ దుర్వాసనాది
భేదోద్యద్దివ్య గంధై రమందైః।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆశా శాటికస్య పాదారవిందం
చేతః పేటీం వాసితాం మ్మేతనోతు॥ 74

తా. దిగంబరుడైన ఈశ్వరుని పాదారవిందము నా చిత్తమను పెట్టెను ఆశా పాశ, పంచ క్లేశ దుర్వాసనల నణంచి దివ్యమైన సువాసనలతో నింపునుగాక!

అవ: మరొక విధముగా పై భావమును చెప్పుచున్నారు.

కల్యాణినం సరసచిత్ర గతిం సవేగం
సర్వేంగితజ్ఞ మనఘం ధ్రువలక్షణాఢ్యమ్।
చేతస్తురంగ మధిరుహ్య చరస్మరారే
నేత స్సమస్త జగతాం వృషభాధిరూఢ॥ 75

తా. వృషభవాహనా! సమస్త జగన్నాయకా, స్మరారీ! శుభలక్షణములు కలదియు, సరస చిత్ర గతులు కలదియు, సవేగియు, సర్వేంగితజ్ఞయు, అనఘమైన దియు, ధ్రువలక్షణాఢ్య మైనదియు నగు నా మనస్తురంగము నెక్కి చరింపుము. (వృషభముకన్న గుఱ్ఱము మేలుకదా! ఈ గుఱ్ఱము పంచకల్యాణి. యజమానికి శుభము కూర్చు లక్షణములు కలిగియున్నది. సరసమైనది. యజమానియందు అనురాగముతో పలు తెలుగులైన నడకలతో పోవును. మిగుల వేగముగా పోగలదు. ఇంగితము కని పెట్టినదై ప్రవర్తించును. దీనికే దోషములు లేవు. చక్కని స్థిరమైన లక్షణము లున్నవి. కడుయుక్తమైనది.)

అవ: జన్మ సాఫల్యమును గురించి చెప్పుచున్నారు.

భక్తిర్మహేశ పదపుష్కర మావసంతీ
కాదంబినీవ కురుతే పరితోషవర్షమ్।
సంపూరితో భవతి యస్య మనస్తటాక
స్తజ్జన్మ సస్యమఖిలం సఫలం చ నాన్యత్॥ 76

తా. ఈశ్వర పాదరూప ఆకాశమున భక్తి మేఘమాలవలె వ్యాపించి ఆనంద వర్షము కురియును; ఆ వర్షముచేత ఏ పురుషునియొక్క మనస్తటాకము నిండిన దగునో వాని జన్మసస్యము నిశ్శేషముగా ఫలవంతమైనది అగును. కాని తదితరము మాత్రము కాదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

అవ: బుద్ధి వికారమును బాపుమని కోరుచున్నారు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

బుద్ధిస్సిరా భవితు మీశ్వర పాదపద్మ
సక్తా వధూర్విరహిణీవ సదాస్మరంతీ।
సద్భావనా స్మరణ దర్శన కీర్తనాది
సమ్మోహితేవ శివమంత్ర జపేన వింతే॥ 77

తా. ఈశ్వరా! భర్తృ వియోగము పొందిన భార్యవలె నీ పాదాంబుజములందాసక్తి కలగిన నా బుద్ధి నిరంతరము 'శివ' యను నీ నామమంత్రమును జపించుచు, నిన్ను ధ్యానించుచు మోహితయై స్థైర్యమును పొందుటకు సత్యమైన నీ పాదపద్మ భావనా స్మరణ దర్శన కీర్తనాదులను గురించి విచారించుచున్నది. దీని నుద్ధరింపుము.

అవ: బుద్ధికి శ్రేష్ఠ గుణోపదేశము చేసి ఉద్ధరింపుమని కోరుచున్నారు.

సదుపచార విధిష్వను బోధితాం
సవినయాం సుహృదం సముపాశ్రితాం।
మమ సముద్ధర బుద్ధి మిమాం ప్రభో
వరగుణేన నవోఢ వధూమివ॥ 78

తా. ఓ ప్రభూ! సత్యమైన నీ పాదములయొక్క ఉపచార విధులందు క్రమశిక్షితమైనదియు, విధేయమైనదియు, సుహృదయయు, మంచి ఆశ్రయణము కలిగినదియు నగు ఈ నా బుద్ధిని శ్రేష్ఠ గుణోపదేశముచేత క్రొత్తగా పెండ్లాడిన భార్యనువలె ఉద్ధరింపుము.

అవ: ఈశ్వర పాద ప్రత్యక్షమును అభిలషించుచున్నారు.

నిత్యం యోగి మనస్సరోజదళ సంచార క్షమ స్త్వత్క్రిమ
శ్శంభో తేన కథం కఠోర యమరాడ్వక్షః కవాటక్షతిః।
అత్యంతం మృదులం త్వదంఘ్రి యుగళం హా మే మనశ్చింతయ
త్యేతల్లోచన గోచరం కురువిభో హస్తేన సంవాహయే॥ 79

తా. హే శంభూ! యోగిజన మానస పద్మములందు సంచారక్షమమైన మృదువులైన మీ పాదములతోనా? మిక్కిలి కఠినమై తలుపువలె నున్న యముని రొమ్మును తన్నుట? మిక్కిలి మార్దవము కలిగిన మీపాదములను గూర్చి నా మనస్సు చింతిల్లుచున్నది. అయ్యో! నీ పాదయుగ్మమును లోచన గోచరము చేయుము. నా చేతులతో మీ యడుగులొత్తి సేవించెదను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: కఠిన శిలాస్థల నాట్యమును గూర్చి చెప్పుచున్నారు.

ఏష్యత్యేష జనిం మనోస్య కఠినం తస్మిన్నటానీతిమ
ద్రక్షాయై గిరిసీమ్ని కోమల పదన్యాసః పురాభ్యాసితః।
నో చేద్దివ్య గృహాంతరేషు సుమనస్తల్పేషు వేద్యాదిషు
ప్రాయస్సత్సు శిలాతలేషు నటనం శంభో కిమర్థం తవ॥ 80

తా. హే శంభో! నేను పుట్టక పూర్వమే నేను పుట్టి కఠిన మనస్కుడ నగుదునని, దానియందు సంచరింపవలసి వచ్చునని నా సంరక్షణము కొరకు కోమలములైన నీ పాదములను శిలామయములైన పర్వతములందు పెట్టుట అలవాటు చేయబడినది. అట్లు కాదేని దివ్య గృహాంతరములు, పూవుల పాన్పులు వేదికలు బహుళముగా నుండగా ఱాతి నేలలందు నీవు నాట్యము చేయుట ఎందుకొరకు?

అవ: జీవన్ముక్తిని లక్షణములు చెప్పుచున్నారు.

కంచిత్కాల ముమా మహేశ భవతః పాదార విందార్చనైః
కంచిద్ధ్యాన సమాధిభిశ్చ నుతిభిః కంచి త్కథాకర్ణనైః
కంచిత్కంచి దవేక్షణైశ్చ నుతిభిః కంచిద్దశామీదృశీం
యః ప్రాప్నోతి ముదాత్వ దర్పితమనా జీవన్ సముక్తః ఖలు॥ 81

తా. ఉమామహేశ్వరా! ఏ పురుషుడు కొంతసేపు నీ పాదారవిందార్చనతో, కొంతసేపు ధ్యాన సమాధితో, కొంతసేపు నీ కథాకర్ణనతో, కొంతసేపు నమస్కారములతో, కొంతసేపు దర్శనముతో, కొంతసేపు స్తోత్రములతో సంతోషముతో కూడి నీయందర్పింపబడిన మనస్సు కలవాడై యుండునో వాడు జీవన్ముక్తుడగును.

అవ: శివప్రసాదమువలననే విష్ణువునకు పూజ్యతరత్వము కలిగినదని చెప్పుచున్నారు.

బాణత్వం వృషభత్వ మర్ధవమిషా భార్యాత్వ మార్యాపతే!
ఘోణిత్వం సఖితా మృదంగ వహతా చేత్యాది రూపం దధౌ।
త్వత్పాదే నయనార్పణం చ కృతవాన్ త్వద్దేహభాగో హరిః
పూజ్యాత్పూజ్య తరస్స ఏవహి న చేత్కోవా తదన్యోఽధికః॥ 82

తా. ఓ పార్వతీపతీ! విష్ణుమూర్తి ఏ కారణమువలన నీకు బాణమగుటయు

Sri Vidyabharathi Book Centre, Sringeri

(త్రిపురసంహారకాలమున), నీకు నందివాహనమగుటయు, సగము శరీరముతో నీకు

CC-O. In Public Domain. Digitized by eGangotri

భార్యయగుటయు, నీ పాదదర్శనమునకై వరాహముగుటయు, మోహినీ రూపమున సఖియగుటయు, నీవు తాండవము చేయునప్పుడు మద్దెలగాడగుటయు (ఇత్యాది రూపములను) ధరించెనో నీ పాదములను కమలములతో పూజించునప్పుడు వేయింటిని పూర్తిచేయుటకుగా నేత్రమును సమర్పణ చేసినవాడయ్యెనో, అంతియకాక నీ దేహ భాగమయ్యెనో అందువలననే ఆ విష్ణువు పూజ్యుడైన వారికన్న ఎక్కువగా పూజింప తగినవాడు అయ్యెను. అట్లు కాదేని ఆ విష్ణువుదక్క మరెవ్వడు ఎక్కువవాడు కలడు?

అవ: శివసేవచే సౌఖ్యమని తెలుపుచున్నారు.

జనన మృతి యుతానాం సేవయా దేవతానాం
న భవతి సుఖలేశ స్సంశయోనాస్తి తత్ర।
అజని మమృత రూపం సాంబమీశం భజంతే
య ఇహ పరమసౌఖ్యం తేహి ధన్యా లభంతే॥ 83

తా. చావు పుట్టుకలు కలిగిన దేవతలయొక్క సేవచేత సుఖలేశమైనను కలుగదు. అందుకు సందేహము లేదు. ఏ పురుషులు ఉత్పత్తిశూన్యుడై అమృత రూపము కలిగిన సాంబుడైన ఈశుని శరీరముండగనే సేవించుచున్నారో వారు కృతార్థులై మోక్షమును పొందుదురు.

అవ: బుద్ధి హృదయములకు అవినాశత్వము కోరుచున్నారు.

శివ! తవ పరిచర్యా సన్నిధానాయ గౌర్యా
భవ మమ గుణధుర్యాం బుద్ధి కన్యాం ప్రదాస్యే।
సకల భువన బంధో! సచ్చిదానంద సింధో!
సదయ! హృదయ గేహే సర్వదా సంవసత్వమ్॥ 84

తా. ఓయి శివా! భవా! సకలభువనబంధూ! సచ్చిదానందసింధూ! సదయా! గౌరీ దేవితోకూడ నీ పరిచర్య చేయుటకు సమీపమందుండ నా బుద్ధికన్య (సకల గుణధుర్య)ను దానము చేసెదను. నీవు నా హృదయ గేహమున సర్వదా సుఖముగా నివసింపుము.

అవ: నీకు కావలసిన ఉపచారములు చేయజాలననుచున్నారు.

జలధి మథన దక్షో నైవ పాతాళభేదీ
నచ మృగయా నివ లుబ్ధః ప్రవీణః।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అశన కుసుమ భూషా వస్త్రముఖ్యాం సపర్యాం
కథయ కథ మహం తే కల్పయా నీందుమౌళే॥ 85

తా. చంద్రశేఖరా! నేను సముద్రమథన దక్షుడను కాను, నీ కాహారమైన కాలకూట విషమునుగాని, శిరఃపుష్పమైన చంద్రునిగాని యెట్లీయగలను? పాతాళమును భేదింపలేను. (పాతాళవాసనాగ) భూషణ మెట్లీయనేర్తును? మృగములను వేటాడు బోయవాడను కాదు. నీకు కావలసిన గజచర్మ మెట్లీయగలను? నిన్ను నే నెట్లు పూజింప గలుగుదునో తెలుపుము.

అవ: పూజాస్థానము తెలియక పూజచేయలే ననుచున్నారు.

పూజాద్రవ్య సమృద్ధయో విరచితాః పూజాం కథం కుర్మహే
పక్షిత్వం న చ వా కిటిత్వమపిన ప్రాప్తం మయా దుర్లభం।
జానేమస్తక మంఘ్రి పల్లవ ముమా జానే న తేఽహం విభో
న జ్ఞాతం హి పితామహేన హరిణా తత్త్వేన తద్రూపిణా॥ 86

తా. పార్వతీపతీ! పూజాద్రవ్యములు విశేషముగా సమకూర్చబడినను నిన్ను పూజించుట యెట్లు? నీ శిరస్సుగాని నీ అంఘ్రిపల్లములు కాని తెలియవు. హంస రూపము, వరాహరూపము దుర్లభములు. అవి నాకు కలిగినవికావు. ఆ రూపములు దాల్చిన బ్రహ్మయు విష్ణువును మాత్రము తెలిసికొన్నారా? యథార్థము తెలియనేలేదు.

అవ: శివపాదభక్తి కావలెనని కోరుచున్నారు.

అశనం గరళం ఫణీ కలాపో
వసనం చర్మ చ వాహనం మహోక్షః।
మమ దాస్యసి కిం కిమస్తి శంభో
తవ పాదాంబుజ భక్తి మేవ దేహి॥ 87

తా. ఓ శంభూ! నీకు గరళము ఆహారము. పాము భూషణము. వస్త్రము తోలు. వాహనము ముసలియెద్దు. నాకు నీవేమిచ్చెదవు? నాకు కావలసినదేమున్నది? నీ పాదాంబుజములపై భక్తి మాత్రమిమ్ము.

అవ: శివార్చన చేయుటకు సామర్థ్యమెంత కావలయునో చెప్పుచున్నారు.

యదా కృతాంభో నిధి సేతు బంధనః
Sri Vidyabharathi Book Centre, Sringeri
కరస్థలాధః కృత పర్వతాధిపః।

CC-O. In Public Domain. Digitized by eGangotri

భవాని తే లంఘిత పద్మ సంభవ
స్తదా శివార్చా స్తవ భావనక్షమః॥ 88

తా. ఓయి శివా! సముద్రమునకు సేతుబంధనము చేసిన శ్రీరాముడును, అరచేతిలో వింధ్యపర్వతమును నేలకణచిన అగస్త్యుడును, బ్రహ్మదేవునికన్న అధికుడును నేనగుదునేని, అప్పుడు నీ పూజా ధ్యానస్తోత్రములను చేయుటకు సమర్థుడ నగుదును.

అవ: ప్రీతికరమైనదేమిటని ప్రశ్నించుచున్నారు.

నతిభి ర్నుతిభి స్త్వమీశ పూజా
విధిభి ర్ధ్యానసమాధి భి ర్నతుష్టః।
ధనుషా ముసలేన చాశ్మభిర్వా
వద తే ప్రీతికరం తథా కరోమి॥ 89

తా. ఈశ్వరా! నీవు నతులచేత నుతులచేత పూజలచేత ధ్యానముచేత ప్రీతి నొందక వింటిదెబ్బలచేత రోకటిపోట్లచేత రాళ్ళు రువ్వుటచేతను సంతుష్టి పొందినవాడవు. నీకేది ప్రియమో తెలుపుము. అట్లు చేయుదును. (అర్జునుడు యుద్ధముచేసిన గాథ ప్రసిద్ధము).

అవ: త్రికరణశుద్ధిగా సేవింతుననుచున్నారు.

వచసా చరితం వదామి శంభో
రహముద్యోగ విధాసు తేఽప్రసక్తః।
మనసాకృతి మీశ్వరస్య సేవే
శిరసా చైవ సదాశివం నమామి॥ 90

తా. హే శంభో! నేను ఉన్నతమైన శివయోగముల పరిచయము లేనివాడను. వాక్కుచేత నీ చరితము చెప్పుచున్నాను. మనస్సుచేత నీ యాకృతిని ధ్యానించుచు శిరస్సుచేత నీకే నమస్కరించుచున్నాను.

అవ: నీ పాదయుగ్మమును సేవింతుననుచున్నారు.

ఆద్యావిద్యా హృద్గతా నిర్గతాసీ
ద్విద్యా హృద్యా హృద్గతా త్వత్ప్రసాదాత్।

Sri Vidyabharathi Book Centre, Sringeri.

CC-O. In Public Domain. Digitized by eGangotri

సేవే నిత్యం శ్రీకరం త్వత్పదాబ్జం
భావే ముక్తేర్భాజనం రాజమౌళే॥ 91

తా. రాజమౌళీ! నీ అనుగ్రహమువలన నా హృదయమందున్న అజ్ఞానము తొలగినది. హృదయగ్రంథి భేదకమైన జ్ఞానము లభించినది. శ్రీకరమైన మోక్షప్రదమైన నీ పాదయుగ్మమును సేవించెదను.

అవ: సంసార సముద్రమునుండి సముద్ధరింపుమనుచున్నాను.

దూరీకృతాని దురితాని దురక్షరాణి
దౌర్భాగ్య దుఃఖ దురహంకృతి దుర్వచాంసి।
సారం త్వదీయ చరితం నితరాం పిబంతం
గౌరీశ మా మిహ సముద్ధర సత్కటాక్షైః॥ 92

తా. గౌరీశ! జన్మకాలమున బ్రహ్మలలాటమున వ్రాసిన దుష్టలిపి సూచకములును పాపకర్మముచేత కలిగినవియునగు దురదృష్టము దుఃఖము దురహంకారము నీ కటాక్షవీక్షణముచే బాపినవి. ఇక నీ చరిత్రలు మిక్కిలి వినుచున్న నన్ను ఈ జన్మమందు సముద్ధరింపుము.

అవ: మనోరథము ప్రార్థించుచున్నారు.

సోమకళాధరమౌళౌ
కోమల ఘనకంధరే మహో మహసి
స్వామిని గిరిజా నాథే
మామక హృదయం నిరంతరం రమతామ్॥ 93

తా. చంద్రకళను ధరించినదియు కోమలమైన మేఘమువంటి మెడ కలిగినదియు సర్వనియామకమైనట్టిదియునగు గిరిజాపతి రూపమైన మహోజ్యోతియందు నిరంతరం నా మనస్సు విహరించుచుండునుగాక.

అవ: ఇంద్రియములు ఈశ్వరాయత్తములై సార్థకములగు నని చెప్పుచున్నారు.

సా రసనా తే నయనే తావేవ కరౌ స ఏవ కృతకృత్యః।
యా యే యౌ యో భర్గం వదతీక్షేతే సదార్చతః స్మరతి॥ 94

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఎల్లప్పుడీశ్వర నామమును పలుకు నాలుకయే నాలుక. ఎల్లప్పుడీశ్వరుని చూచుచుండు కన్నులే కన్నులు. ఎల్లప్పుడీశ్వర పూజచేయు చేతులే చేతులు. ఎల్లప్పుడు యీశ్వరోపచారము చేయువాడే కృతకృత్యుడు. (ఇతరములు నిరర్థకములని).

అవ: అతికఠిన ప్రదేశ సంచారవిచికిత్స విసర్జింపుమనుచున్నారు.

అతి మృదులౌ మమ చరణావతి కఠినం తే మనోభవానీశ।
ఇతి విచికిత్సాం సంత్యజ శివ కథమాసీద్గిరౌ తథా వేశః॥ 95

తా. భవానీపతి! శివా! నా మనస్సు మిక్కిలి కఠినమైనదని దానియందు మృదులములైన నీ పాదములతో సంచరించుటెట్లని సంశయింపవలదు. కఠినమైన పర్వతముమీద మీరు సంచరించుచునే ఉన్నారుకదా!

అవ: ఈశ్వరపాదమున తన మనోబంధము కోరుచున్నారు.

ధైర్యాంకుశేన నిభృతం
రభసా దాకృష్య భక్తి శృంఖలయా।
పురహర! చరణాలానే
హృదయ మదేభం బధాన చిద్యంత్రైః॥ 96

తా. పురహరా! నా మనస్సను మదపుటేనుగును ధైర్యమనెడు అంకుశముతో వేగమువలన వశపరచుకొని భక్తియను గొలుసుతో నీ పాదములను కట్టుకంబమున ఈశ్వరమహిమ జ్ఞానములనెడి యంత్రములతో కదలకుండ బంధింపుము.

అవ: శాశ్వత పద మిమ్మనుచున్నారు.

ప్రచరత్యభితః ప్రగల్భ వృత్త్యా
మదవానేష మనః కరీ గరీయాన్।
పరిగృహ్య నయేన భక్తిరజ్వా
పరమస్థాణు పదం దృఢన్న యాముమ్॥ 97

తా. ఓయి పరమా! నా మానస మత్తగజము ప్రగల్భవృత్తులతో నలువంకల పరువులెత్తుచున్నది. దీనిని నీయందు భక్తియను త్రాటితో అనునయముతో పట్టుకొని పునరావృత్తి రహితమైన స్థిరమైన బ్రహ్మపదమును పొందింపుము.

అవ: తన కవితా కన్యను సమర్పించుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వాకాలంకారయుక్తాం సరళపదయుతాం సాధువృత్తాం సువర్ణాం
సద్భిస్సం స్తూయమానాం సరవగుణయుతాం లక్షితాం లక్షణాఢ్యాం।
ఉద్యద్భూషా విశేషా ముపగతి వినయాం ద్యోతమానార్థ రేఖాం
కల్యాణీం దేవ గౌరీప్రియ। మమ కవితా కన్యకాంత్వం గృహాణ॥ 98

తా. గౌరీప్రియ! దేవ! ఈ నా కవితాకన్య సర్వాలంకార యుక్త. సరళ పదయుత, సాధువృత్తములు కలది, సువర్ణ, పెద్దలచే కొనియాడబడుచున్నది, సరస గుణయుత, లక్షిత, లక్షణాఢ్య, ఎక్కువగా ప్రకాశించుచున్న భూషా విశేష: వినయ్యా ద్యోతమా నార్థరేఖ, కల్యాణి, దీనిని నువ్వు స్వీకరింపుము. (ఈ శ్లేషయందు కనా: పరముగ సర్వ అలంకారములు కలది, మందగమనము కలది; సాధు కర్మలందు ప్రవేశముకలది; మంచి రూపము కలది, పెద్దలచే పొగడబడునది, సరస గుణములు కలది, వరింపదగినది సర్వసులక్షణములు కలది, సుశీలత్వము కలది, నమ్రత కలది భాగ్యరేఖ కలది కల్యాణి.)

అవ: అతి అగోచర తత్త్వమెట్లు ప్రసన్నమగునని ప్రార్థించుచున్నారు.

ఇదం తే యుక్తం వా పరమశివ కారుణ్యాజలధే
గతౌ తిర్యగ్రూపం తవ పదశిరో దర్శన ధియా।
హరి బ్రహ్మాణౌ తౌ దివి భువి చరం తౌ శ్రమయుతౌ
కథం శంభో స్వామి న్కథయ మమ వేద్యోఽసి పురతః॥ 99

తా. పరమశివా! శంభో స్వామి! కారుణ్యజలధి! నీపద శిరో దర్శనములకై వరాహ హంసలై హరిబ్రహ్మలు భూమ్యంత రిక్షములం దంతట తిరిగి శ్రమపడిరే కాని ఫలము పొందలేకపోయిరి. ఇప్పుడు నాకు ప్రసన్నుడై నాకెట్లు తెలియనగుదువో చెప్పుము.

అవ: శివ పరబ్రహ్మమున సకల దేవతాస్తోత్రార్హత తదధిక మాహాత్మ్యం ప్రతిపాదించుచున్నారు.

స్తోత్రేణాల మహం ప్రవచ్మి న మృషా దేవా విరించాదయః
స్తుత్యానాం గణనా ప్రసంగ సమయే త్వా మగ్రగణ్యం విదుః।
మాహాత్మ్యాగ్ర విచారణ ప్రకరణే ధానాతుషస్తోమ వ
ద్ధూతాస్త్వాం విదురుత్తమోత్తమ ఫలం శంభో భవత్సేవకాః॥ 100

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. హే శంభో! నీ సేవకులైన బ్రహ్మాదులైన దేవతలు- స్తుతింపదగిన వారల యొక్క లెక్కను గూర్చి చర్చించువేళ నిన్ను తొలిగా లెక్కింపవలసినవానిగా తెలిసి కొనుచున్నారు. మాహాత్మ్యాగ్ర విచారణచేయునపుడు సారములేని ధాన్యపుపొట్టు వోలె తామందరు కదలిపోయిన వారై నిన్ను మిగులసారమైన ధాన్యముగా తెలిసికొను చున్నారు. ఇవి వట్టి స్తుతిపాఠములు కావు.

శివానందలహరీ సంపూర్ణా.

శ్రీః

సౌందర్యలహరి

అవ: శ్రీ శంకరులు 'సమయ' అను చంద్రకళను పద్యములతో స్తుతించు చున్నారు.

శివశ్శక్త్యా యుక్తోయది భవతి శక్తః ప్రభవితుం
నచే దేవం దేవో న ఖలు కుశలః స్పన్దితు మపి।
అతస్త్వా మారాధ్యాం హరిహర విరిఞ్చాదిభిరపి
ప్రణన్తుం స్తోతుం వా కథమకృత పుణ్యః ప్రభవతి॥ 1

తా. తల్లీ! సర్వమంగళోపేతుడైన శివుడు జగన్నిర్మాణ శక్తి యుక్తుడగునేని ప్రపంచ నిర్మాణ సమర్థుడగును. అట్లు కాదేని కదలుటకును నేర్పరి కాడుకదా! ఇందు వలన హరిహర బ్రహ్మాదులచేతను కొలువదగిన నిన్ను మ్రొక్కుటకుగాని పొగడుటకు గాని పుణ్యముచేయనివాడు ఎట్లు సమర్థుడగును?

అవ: శ్రీదేవి పాద పరాగము యొక్క శక్తిని తెలుపుచున్నారు.

తనీయాంసం పాంసుం తవ చరణ పఙ్కేరుహ భవం
విరిఞ్చి స్సఞ్చిన్వన్ విరచయతి లోకా నవికలమ్।
వహ త్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం
హరస్సంక్షుద్యైనం భజతి భసితోద్ధూళన విధిమ్॥ 2

తా. తల్లీ! విరించి నీ యొక్క చరణకమలమందు పుట్టిన పరాగ లేశమును గ్రహించుచున్నవాడై జగములను సమగ్రముగా నిర్మించుచున్నాడు. ఆ పరాగకణమునే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విష్ణువు వేయితలలతో మోయుచున్నాడు. ఈశ్వరుడు దీనిని చక్కగా మెదిపి భస్మ ధారణము చేయుచున్నాడు.

అవ: ఆ పరాగమును స్తుతించుచున్నారు.

అవిద్యా నామన్త స్తిమిర మిహిర ద్వీపనగరీ
జడానాం చైతన్య స్తబక మకరన్ద సృతిఝరీ।
దరిద్రాణాం చిన్తామణి గుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపు వరాహస్య భవతి॥ 3

తా. అమ్మా! నీ పాదరేణువు అజ్ఞానులకు లోపలనున్న అజ్ఞానమునకు సూర్యుడుదయించెడు ద్వీపమువంటిది. మూఢులకు చైతన్యమనెడు కల్పవృక్ష పుష్పగుచ్ఛము యొక్క తేనెజాలు. దీనులకు చింతామణి గుణముల ప్రోవు. సంసార సముద్రమున మునిగినవారికి వరాహరూపుడగు విష్ణువుయొక్క దంష్ట్రము.

అవ: శ్రీదేవి పాదముల మహిమను తెల్పుచున్నారు.

త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణ
స్త్వ మేకా నైవాసి ప్రకటితవరా భీత్యభినయా।
భయాత్త్రాతుం దాతుం ఫలమపి చ వాఞ్ఛా సమధికం
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ॥ 4

తా. లోకమునకు రక్షకురాలవగు తల్లీ! నీకంటె వేరైన దేవతలు చేతులతో అభయ వర ముద్రలను ధరించుచున్నారు. ముఖ్యరాలవగు నీవు మాత్రము హస్తముల చేత వెల్లడింపబడిన వరాభయ ముద్రలను ధరించు దానవు కాదుకదా! కాని నీ పాదములే భయమునుండి కాపాడుటకును కోరిన దానికంటె అధికముగా నిచ్చుటకును నేర్చినవి. (అందుచేత నీవు ముద్రలు పూనుట వ్యర్థము)

అవ: హరిమన్మథుల శక్తికి కారణము తెలుపుచున్నారు.

హరిస్త్వా మారాధ్య ప్రణత జన సౌభాగ్య జననీం
పురానారీ భూత్వా పురరిపుమపి క్షోభమనయత్।
స్మరోపి త్వాం నత్వా రతినయన లేహ్యేన వపుషా
మునీనా మప్యన్తః ప్రభవతి హి మోహాయ జగతామ్॥ 5

Sri Vidyabharathi Book Centre, Sringeri
తా. తల్లీ; వినమ్రులైన జనులకు ఐశ్వర్య ప్రదురాలవగు నిన్ను ఆరాధించి

CC-O. In Public Domain. Digitized by eGangotri

పూర్వము విష్ణువు స్త్రీ అయి ఈశ్వరునికూడ కలత పొందించెను. మన్మథుడును నీకు ప్రణమిల్లి రతీదేవి కన్నులచే ఆస్వాదించదగిన శరీరముతో మునుల మనస్సులను మోహింపజేయుటకు సమర్థుడగుచున్నాడు కదా!

అవ: శ్రీదేవి ప్రసాదలాభముచే మన్మథునికి కలిగిన మహిమ అతడు అనంగ విద్యకు ద్రష్టయౌటచే కలిగిన నేర్పరితనము చెప్పుచున్నారు.

ధను పౌష్పం మౌర్వీ మధుకరమయీ పఞ్చవిశిఖా
వసన్త స్సామన్తో మలయ మరుదాయోధనరథః।
తథాప్యేక స్సర్వం హిమగిరి సుతే కామపి కృపా
మపాఙ్గాత్తే లబ్ధ్వా జగదిద మనఙ్గో విజయతే॥ 6

తా. తల్లీ! పార్వతీదేవీ! మృదువులై తాకిన కందిపోవుచు తాకుటకుగాని వంచుటకుగాని వీలుగాని పువ్వులతో చేయబడిన విల్లు; ఒకటి కొకటికి పొందిక లేనందున త్రాడగుటకు తగని తుమ్మెదల అల్లెత్రాడు; ఖర్చుపడిన మరల గతిలేని ఆయిదే బాణములు; అచేతనము, కన్నుల కగుపించనిది, మంత్రి యగుటకు తగనిది, వసంతర్తువు సచివుడు; మందమై ఎల్లప్పుడు నుండక స్థిరముకాని, రూపములేని మలయమారుతము యుద్ధవేళల రథము; ఇట్లు ఉపయోగ రహితములైన పరికరము లను కలిగిన మన్మథుడు ఒక్కడే నీ యొక్క అపాంగ వీక్షణమువలన చెప్పనలవి కాని దయనుపొంది జగత్తునంతను జయించుచున్నాడు.

అవ: మణిపూరాంతస్థ దేవిని స్తుతించుచున్నారు.

క్వణత్కాఞ్చీదామా కరికలభ కుమ్భస్తననతా
పరిక్షీణా మధ్యే పరిణత శరశ్చన్ద్రవదనా।
ధనుర్బాణాన్పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తా దాస్తాం నః పురమథితు రాహో పురుషికా॥ 7

తా. మొరయుచున్న గజ్జెల మొలనూలు గలదియు, గున్నఏనుగు కుంభముల వంటి స్తనములచేత కొంచెము వంగినదియు, కృశించిన నడుము కలదియు, పరిపూర్ణ మైన శరచ్చంద్రునివంటి మోముకలదియు చేతులయందు చెఱకువిల్లును పుష్ప బాణము లను పాశమును అంకుశమును ధరించినదియు త్రిపురాసుర సంహారకుడగు ఈశ్వరుని అహంకార స్వరూపురాలును అగు దేవి మా యెదుట వెలయుగాక!

Sri Vidyabharathi Book Centre, Sringeri

అవ: పరమశివ పర్యంక నిలయయగు శ్రీదేవిని స్తుతించుచున్నారు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

సుధా సిన్ధోర్మధ్యే సురవిటపివాటీ పరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చిన్తామణి గృహే।
శివాకారే మఞ్చే పరమశివ పర్యఙ్క నిలయాం
భజన్తి త్వాం ధన్యాః కతిచన చిదానన్దలహరీమ్॥ 8

తా. తల్లీ సుధా సముద్ర మధ్యమున మణి ద్వీపమున కల్పవృక్షముల తోపులచే చుట్టుకొనబడిన కడిమి చెట్ల ఉద్యానవనమునందు చింతామణి గృహమునందు శివాకార మంచమున శివ పర్యంక నిలయవై నిరతిశయానంద తరంగరూపమగు నిన్ను కొందరు ధన్యులు భజింతురు.

అవ: మూలాధారాది సహస్రారపర్యంత చక్రస్థిత దేవిని వర్ణించుచున్నారు.

మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశ ముపరి।
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కుల పథం
సహస్రారే పద్మే సహరహసి పత్యా విహరసే॥ 9

తా. తల్లీ నీవు మూలాధారమందున్న పృథివీతత్త్వమును, మణిపుర చక్రమందు జలతత్త్వమును, స్వాధిష్ఠాన చక్రమందు అగ్ని తత్త్వమును అనాహత చక్రమున వాయుతత్త్వమును, విశుద్ధ చక్రమున ఆకాశతత్త్వమును ఆజ్ఞాచక్రమున మనస్తత్త్వమును, సుషుమ్నా మార్గమును ఛేదించి సహస్రారపద్మమందుపతి యగు సదాశివునితో కలపి విహరింతువు.

అవ: కుండలిని శక్తిని వర్ణించుచున్నారు.

సుధాధారా సారైశ్చరణ యుగళాన్త ర్విగళితైః
ప్రపఞ్చం సిఞ్చన్తీ పునరపి రసామ్నాయ మహసః।
అవాప్య స్వాం భూమిం భుజగనిభ మధ్యుష్టవలయం
స్వమాత్మానం కృత్వా స్వపిషి కులకుణ్డే కుహరిణి॥ 10

తా. తల్లీ! నీ పాద యుగళమునుండి స్రవించిన సుధాధారావర్షములచేత డెబ్బదిరెండువేల నాడులను నడుపుచున్నదానవై అమృతాతిశయ కాంతిగల చంద్రుని వలన స్వకీయమైన మూలాధార చక్రమును మరలపొంది పాముపలె చుట్టుకొని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యున్న నిజరూపమును ధరించి తామరబొడ్డునందున్న బెజ్జమువంటి బెజ్జముగల పృథివీతత్త్వము లయము నొందు సుషుమ్నా మూలమందలి కమల కందరూపమైన ఆధార చక్రమున నిద్రింతువు.

అవ: శ్రీ చక్రమును వర్ణించుచున్నారు.

చతుర్భిశ్శ్రీ కణ్ఠైశ్శివ యువతిభిః పఞ్చభిరపి
ప్రభిన్నాభి శ్శమ్భోర్నవభిరపి మూల ప్రకృతిభిః।
చతుశ్చత్వారింశ ద్వసుదళ కళాశ్రత్రివలయ
త్రిరేఖాభిస్సార్థం తవశరణకోణాః పరిణతాః॥ 11

తా. తల్లీ! నీకు నిలయమైన శ్రీ చక్రము నలువురు రుద్రులచేతను శివునికంటె భిన్నులగు అయిదుగురు శక్తులచేతను తొమ్మిది మూలప్రకృతులచేతను అష్టదళ షోడశదళ త్రివలయ త్రిభూపురములచేతను నలువది నాలుగంచులు కలది.

(శ్రీ చక్రమున త్రికోణ అష్టకోణ దశకోణద్వయ చతుర్దశకోణములను అయిదు శక్తి చక్రములను బిందు అష్టదళ షోడశదళ చతురశ్రము అను నాలుగు శివచక్రములను కలవు. అది నవచక్రాత్మకము. శివశక్త్యుభయరూపము.)

అవ: దేవి సౌందర్యము అతుల్యమని చెప్పుచున్నారు.

త్వదీయం సౌన్దర్యం తుహిన గిరికన్యేతులయితుం
కవీన్ద్రాః కల్పన్తే కథమపి విరిఞ్చి ప్రభృతయః
యదా లోకౌత్సుక్యాదమరలలనాయాన్తి మనసా
తపోభి ర్దుష్ప్రాపామపి గిరిశ సాయుజ్య పదవీమ్. 12

తా. పార్వతీదేవీ! నీ సౌందర్యమును మఱియొక దానితో పోల్చుటకొలకు. బ్రహ్మాదులైన కవీంద్రులు ఎటులైనను సమర్థులగుదురా? కాదు. అప్సరసలును నీ సౌందర్య లేశమున కోట్యంశమునైనను సామ్యమును గనలేక సదాశివునికి మాత్రమే గోచరమైన నీ సౌందర్య విలాసమును చూడగోరి తపస్సుచే దుష్ప్రాపమైన శివసాయుజ్యమును మనస్సుచేత పొందుచుండిరి.

అవ: శ్రీదేవి కటాక్షఫలమును చెప్పుచున్నారు.

నరం వర్షీయాంసం నయన విరసం నర్మసు జడం
తవాపాఙ్గాలోకే పతిత మనుధావ న్తి శతశః,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గళ ద్వేణీబన్ధాః కుచ కలశ విస్రస్తసిచయా
హఠాత్త్రుట్యత్కాఞ్చ్యో విగళిత దుకూలా యువతయః॥ 13

తా. తల్లీ! నీ యొక్క అపాంగవీక్షణము లభించిన మానవుడు, ఎంత ముదుసలివాడైనను, వికారరూపుడైనను మన్మథ క్రీడలందు మోటువాడైనను, యువతులు వానినే వలచి తమ కొప్పులు వీడగా, పైటలు జారగా మొలనూళ్ళు తెగగా, కోకలు ముడులు వీడిపోగా వెంబడించి పరుగులిడుదురు.

అవ: శ్రీదేవి పాదాంబుజములను వర్ణించుచున్నారు.

క్షితౌ షట్పఞ్చాశద్ద్వి సమధిక పఞ్చాశదుదకే
హుతాశే ద్వాషష్టిశ్చతు రధిక పఞ్చాశదనిలే।
దివి ద్విఃషట్త్రింశ న్మనసిచ చతుష్షష్టి రితియే
మయూఖాస్తేషామ ప్యుపరి తవ పాదామ్బుజ యుగమ్॥ 14

తా. పృథివీతత్త్వముతో కూడిన మూలాధారమందు ఏబదియాఱును, జలతత్త్వముతో కూడిన మణిపూరమందు ఏబదిరెండును, అగ్నితత్త్వముతో కూడిన స్వాధిష్ఠానమున అరువదిరెండును వాయుతత్త్వమగు అనాహత చక్రమందు అరువదినాలుగును ఏ జ్వాలలు కలవో వానికంటె పైన సహస్రారమున చంద్రబింబమువలెనున్న బైందవమను అమృత సముద్రమున నీ పాదకమలద్వయము ఉండును.

అవ: శ్రీదేవికి మ్రొక్కిన కవులకుగలుగు ఫలమును గురించి చెప్పుచున్నారు.

శరజ్జ్యోత్స్నా శుద్ధాం శశియుత జటాజూట మకుటాం
వరత్రాసత్రాణ స్ఫటిక ఘుటికా పుస్తక కరామ్।
సకృన్న త్వా నత్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీరద్రాక్షా మధురిమధురీణాః ఫణితయః॥ 15

తా. తల్లీ: శరత్కాల జ్యోత్స్నవలె శుద్ధమైనదానవును శశియుతమైన జటాజూటమే కిరీటముగా కలదానవును వరఅభయ ముద్రలు అక్షమాలా పుస్తకములను ధరించినదానవును అగు నిన్నొకమాత్రైన నమస్కరించిన కవులకు మధుక్షీరద్రాక్షామధురిమను కలిగిన వాక్కులు ఎట్లు ఆవిర్భవింపవు? (ఆవిర్భవించునని అభిప్రాయము).

అవ: కవులను గురించి మరియొక విధముగ చెప్పుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కవీన్ద్రాణాం చేతః కమలవన బాలాతపరుచిం
భజన్తే యే సన్తః కతిచిదరుణామేవ భవతీమ్।
విరిఞ్చి ప్రేయస్యాస్తరుణ తరశృఙ్గారలహరీ
గభీరాభి ర్వాగ్భిర్విదధతి సతాం రఞ్జన మమీ॥ 16

తా. తల్లీ! పద్మములకు లేతయెండవలె కవుల మనఃపద్మములకు వికాసమును కల్గించు అరుణవగునిన్ను ఏ పుణ్యాత్ములు భజింతురోవారు శారదా ప్రసాదలబ్ధమైన శృంగారరస గభీరములైన సుభాషితములచేత సకలసజ్జన హృదయానందమును చేయ గల్గుదురు.

అవ: శ్రీదేవి అనుగ్రహము కలిగిన కవిని గూర్చి చెప్పుచున్నారు.

సవిత్రీ భిర్వాచాం శశిమణి శిలా భఙ్గరుచి భి
ర్వశిన్యాద్యాభిస్త్వాం సహజనని సఞ్చిన్త యతియః,
సకర్తా కావ్యానాం భవతి మహతాం భఙ్గిరుచిభి
ర్వచోభి ర్వాగ్దేవీ వదన కమలామోద మధురైః॥ 17

తా. తల్లీ! కవిత్వమును ప్రసాదించునట్టి వశిన్యాది శక్తులచే సేవింపబడుచున్న నిన్ను ఎవ్వడు చక్కగా ధ్యానించునో వాడు వాల్మీకి మున్నగు కవులయొక్క రచనలయొక్క రుచులు కలిగినవియు సరస్వతీదేవి యొక్క వదన కమలామోదము చేత మధురములైనవియు, సుభాషితములచేత కావ్యములకు కర్త అగుచున్నాడు.

అవ: శ్రీదేవి అనుగ్రహముచేత మచ్చకంటులు వశమగుట చెప్పుచున్నారు.

తనుచ్ఛాయాభిస్తే తరుణ తరణి శ్రీసరణి భి
ర్దివం సర్వాముర్వీ మరుణిమ నిమగ్నాం స్మరతియః।
భవన్త్యస్యత్రస్యద్వన హరిణ శాలీన నయనా
స్సహోర్వశ్యా వశ్యాః కతికతి న గీర్వాణ గణికాః॥ 18

తా. తల్లీ! బాలసూర్యుని సౌభాగ్యమునుబోలు సౌభాగ్యముగల నీ యొక్క శరీరకాంతులచేత భూమ్యాకాశములు అరుణిమ నిమగ్నములుగా ఎవడు ధ్యానించునో వానికి ఊర్వశితోకూడ అప్సరఃకన్యలు ఎందఱెందరు లోబడినవారుకారు? (ఎల్లరు వశమగుదురని భావము).

అవ: త్రిలోకములను మోహింపజేయు సామర్థ్యమును గురించు తెలుపు చున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ముఖం బిన్దుం కృత్వా కుచయుగ మధ స్తస్య తదధో
హరార్థం ధ్యాయేద్యో హరమహిషి తే మన్మథకలామ్।
స సద్య స్సంక్షోభం న యతి వనితా ఇత్యతి లఘు
త్రిలోకీ మప్యాశు భ్రమయతి రవీన్దు స్తనయుగామ్॥ 19

తా. తల్లీ హరమహిషీ! ముఖమును బిందురూపముచేసి దానికి క్రింద కుచయుగమునుచేసి, దానికి క్రింద శక్తిరూపమగు త్రికోణమునుంచి అచ్చట నీ యొక్క కామబీజమును ఎవ్వడు ధ్యానించునో అతడు అప్పుడే వనితలను కలవరపెట్టుననేల? ముల్లోకములను శీఘ్రముగా మోహపెట్టుచున్నాడు.

అవ: సర్పములను రూపుమాపుట జ్వరములను పోగొట్టుట తెలుపుచున్నారు.

కిర న్తీమంగేభ్యః కిరణనికురుమ్బామృత రసం
హృది త్వామాధ త్తే హిమకర శిలామూ ర్తి మివయః।
స సర్పాణాం దర్పం శమయతి శకున్తాధిప ఇవ
జ్వరప్లుష్టాన్ దృష్ట్యా సుఖయతి సుధాధారసిరయా॥ 20

తా. తల్లీ! సర్వావయవముల కిరణ సమూహములవలన కలిగిన అమృత రసమును కురియుచున్న నిన్ను చంద్రకాంతమణివలె నెవడు నెమ్మనమున నిలుపుచున్నాడో వాడు గరుడునివలె సర్పములయొక్క దర్పమును మాపుచున్నాడు. అమృత నాడియగు దృష్టిచేత జ్వరముచే క్రాగిన వారిని సుఖింపజేయుచున్నాడు.

అవ: ఆనంద ప్రవాహ లాభమార్గమును తెలుపుచున్నారు.

తటిల్లేఖాతన్వీం తపన శశి వై శ్వాన రమయీాం
నిషణ్ణాం షణ్ణామ ప్యుపరి కమలానాం తవకలామ్ః।
మహా పద్మాటవ్యాం మృదితమల మాయేన మనసా
మహా న్తః పశ్యన్తో దధతి పరమానన్దలహరీమ్॥ 21

తా. తల్లీ, మెఱపుతీగవలె సూక్ష్మమై దీర్ఘమై క్షణ విలసనము కలదియు సూర్యచంద్రాగ్ని రూపము కలదియు షట్పద్మములపైన సహస్రారమందు మహా పద్మాటవిలో కూర్చున్న నీయొక్క సాదాఖ్య కళను - అవిద్యాస్మితాహంకారాదులు మాయ వీనిని విడచిన చిత్తముతో ధ్యానించుచున్న సజ్జనులు పరమానంద ప్రవాహమును పొందుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: సాయుజ్య లాభమును గురించి చెప్పుచున్నారు.

భవాని త్వం దాసేమయి వితర దృష్టిం స కరుణా
మితిస్తోతుం వాంఛన్ కథయతి భవాని త్వమితియః।
తదైవత్వం తస్మై దిశసి నిజసాయుజ్య పదవీం
ముకున్ద బ్రహ్మేన్ద్ర స్ఫుటమకుట నీరాజిత పదామ్॥ 22

తా. తల్లీ "భవానీ నీవు దాసుడగు నన్ను కటాక్షింపుము" అని ప్రార్థింప బోయి సగము పలుకులు చెప్పబోవునంతలో ముకుంద బ్రహ్మేంద్ర కిరీట నీరాజిత పదమైన నీ సాయుజ్యము నిత్తువు.

అవ: శ్రీదేవి శివుని శరీరమును హరించుటను చెప్పుచున్నారు.

త్వయా హృత్వా వామం వపుర పరితృప్తేన మనసా
శరీరార్థం శమ్భోరపరమపి శఙ్కే హృతమభూత్।
యదేతత్త్వద్రూపం సకల మరుణాభం త్రినయనం
కుచాభ్యా మానమ్రం కుటిల శశి చూడాల మకుటమ్॥ 23

తా. తల్లీ. నీ ఆకారమంతయు ఎఱ్ఱని కాంతి కలదియు త్రినయనయు, స్తన భారముచేత వంగినదియు, వక్రమైన చంద్రఖండముచేత శిరోభూషణము గల కిరీటము కలదియునగుటచేత తొలుత నీవు ఈశ్వరుని శరీరవామభాగమును హరించి తనివితీరని చిత్తముతో కుడిభాగమును కూడ హరించినట్లు శంక కలుగుచున్నది.

అవ: శ్రీదేవి కటాక్ష మహిమను వర్ణించుచున్నారు.

జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేత త్స్వమపి వపురీశ స్తిరయతి।
సదా పూర్వస్సర్వం తదిద మనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞా మాలమ్బ్య క్షణచలిత యో ర్భ్రూలతికయోః॥ 24

తా. తల్లీ. బ్రహ్మ సృష్టిచేయును. విష్ణువు రక్షించును. శివుడు లయించును. ఈశ్వరుడు యీ హరిహరబ్రహ్మాత్మకమైన మూటిని తిరస్కరించువాడై తన శరీరము నలయింపజేయును. ఈ హరిహరబ్రహ్మ ఈశరూపతత్త్వ చతుష్టయమును సదా శివుడు క్షణవికాసముగల నీ కనుబొమలయొక్క ఆజ్ఞను పొంది మరల సృజించు చున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శ్రీదేవి పాద పూజను గురించి చెప్పుచున్నారు.

త్రయాణాం దేవానాం త్రిగుణ జనితానాం తవ శివే
భవే త్పూజాపూజా తవ చరణ యోర్యా విరచితా।
తథా హి త్వత్పాదో ద్వహనమణి పీఠస్య నికటే
స్థితా హ్యేతేశశ్వన్ముకుళిత కరో త్తంస మకుటాః॥ 25

తా. హే శివా! నీయొక్క సత్వ రజ స్తమములను గుణముల మూటివలన కలిగిన త్రిమూర్తులచేత నీ పాద కమలములందు చేయబడిన పూజయే పూజ; అది యుక్తమే. ఏల నగగా నీ పాదములను మోయుటకొరకు కల్పింపబడిన మణుల పీట యొక్క సమీపమందు దోసి లొగ్గియున్న హస్తములే శిరో భూషణముగాగల కిరీటములు గలవారై వారుండిరి.

అవ: మహాకల్పమునందు బ్రహ్మాదులు లయించుచుండగా నీవు నీ భర్తతో విహరించుదువని ప్రతిపాదించుచున్నారు.

విరిఞ్చిః పంచత్వం వ్రజతి హరిరాప్నోతి విరతిం
వినాశం కీనాశో భజతి ధనదో యాతి నిధనం।
వితంద్రీ మాహేన్ద్రీ వితతిరపి సమ్మీలిత దృశా
మహా సంహారేఽస్మిన్విహరతి సతి త్వత్పతిరసౌ॥ 26

తా. హే సతీ! మహా ప్రళయకాలమునందు బ్రహ్మ పంచత్వము పొందుచున్నాడు. విష్ణువు ఉపరతిని (మరణము) పొందుచున్నాడు. యముడు వినాశము పొందుచున్నాడు. కుబెరుడు నిధనము పొందుచున్నాడు. పదునాల్గు మనువులును ఇంద్రులును వితంద్రు లగుచున్నారు. ఈ (సహస్ర) దళ కమలమునందు పరిదృశ్య మానుడగు నీ పతియగు సదాశివుడు విహరించుచున్నాడు. (ఇది నీ పాతివ్రత్య మహిమ చేత నని భావము.)

అవ: షడ్విధైక్యాను సంధానమే భగవతి సపర్యయని ప్రతిపాదించుచున్నారు.

జపోజల్ప శ్శిల్పం సకలమపి ముద్రా విరచనా
గతిః ప్రాదక్షిణ్య క్రమణ మశనా ద్యాహుతి విధిః।
ప్రణామ స్సంవేశః సుఖమఖిల మాత్మార్పణ దృశా
స పర్యాపర్యా యస్తవ భవతు యన్మే విలసితమ్॥ 27

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! ఆత్మార్పణ బుద్ధితో నోటికి వచ్చినట్లు వాగుట నీ మంత్రజపము. నే చేయు హస్త విన్యాసాది సకలమును పది విధములైన ముద్రలను రచించుట. నా ఇచ్చ వచ్చినటుల తిరుగుట ప్రదక్షిణము చేయుట. అన్నము మొదలైన దేది తిన్నను దేవతోద్దేశముగ హోమము చేయుట. యాదృచ్ఛికముగ క్రిందబడి దొర్లుట సాష్టాంగ నమస్కారము. ఇక ఇతరములైన నాయొక్క పంచేంద్రియ విలపిత మేదికలదో అది యంతయు నీ యొక్క సపర్యాపర్యాయము అగుగాక! (దేహాభిమానముతో చేయబడు పూజ పూజకాదు. దేహాభిమానమును త్యజించి బ్రహ్మార్పణ బుద్ధితో చేసిన దే కార్యమైన శ్రీదేవికి ప్రియమైనదే నని భావము.)

అవ: 'విరించిః పంచత్వమ్' అను శ్లోక భావమును ప్రకారాంతముగ చెప్పుచున్నారు.

సుధా మప్యాస్వాద్య ప్రతిభయ జరామృత్యు హారిణీం
విపద్యన్తే విశ్వే విధిశత మఖాద్యాదివిషదః।
కరాళం యత్క్ష్వేళం కబళిత వతః కాలకలనా
న శమ్భో స్తన్మూలం తవ జనని తాటఙ్క మహిమా॥ 28

తా. తల్లీ! బ్రహ్మ ఇంద్రుడు మొదలుగాగల సకల దేవతలును భయంకరమైన ముదిమిని మృత్యువును హరించునట్టి అమృతమును పుచ్చుకొనియును ప్రళయకాలమున నశించుచున్నారు. కడు భయంకరమైన కాలకూట విషమును భుజించినట్టి సదాశివునికి అవసానకాలము లేదనుట ఏది కలదో దానికి కారణము నీయొక్క తాటంక మహిమ. (నీవు మహాపతివ్రతవగుటచేత నీ భర్తకు మరణము లేదని భావము)

అవ: పతి ఆ గమనవేళ దేవి యెదుర్కొనుట తెలుపుచున్నారు.

కిరీటం వైరిఞ్చం పరిహర పురః కైటభభిదః
కఠోరే కోటీరే స్ఖలసి జహి జమ్భారి మకుటమ్।
ప్రణమ్రే ష్వేతేషు ప్రసభ ముపయాతస్య భవనం
భవస్యా భ్యుత్థానే తవ పరిజనోక్తి ర్విజయతే॥ 29

తా. తల్లీ ఈ బ్రహ్మ విష్ణ్వింద్రులు మ్రొక్కుచుండగా ఇంటికివచ్చిన సదాశివునకు మిక్కిలి తొందరగా నీవు లేచి యెదురేగునప్పుడు ముందర—"ఇది బ్రహ్మ కిరీటము దూరముగా త్రోపివేయుము. ఇది కైటభాసురుని సంహరించిన విష్ణువు యొక్క కఠినమైన కిరీటము. తొట్రుపడకుము. ఇది ఇంద్రుని కిరీటము-తొలగిరమ్మ" ఇట్లు చెప్పుచు చెలికత్తెలు నిన్ను ముందుకు సాగించు మాట సర్వోత్కర్షగా నున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: దేవి తాదాత్మ్యాను సంధాయియగు మహిమను ప్రతిపాదించుచున్నారు.

స్వదేహోద్భూతాభిర్ఘృణిభి రణిమాద్యాభిరభితో
నిషేవ్యే నిత్యేత్వా మహమితి సదా భావయతి యః।
కిమాశ్చర్యం తస్యత్రిణయన సమృద్ధిం తృణయతో
మహా సంవర్తాగ్ని ర్విరచయతి నీరాజన విధిమ్॥ 30

తా. ఆద్యంతములు లేనిదానా! భక్తులచే సేవింపబడు దానవగు తల్లీ! నీ దేహము (చరణము) నుండి పుట్టిన కాంతులచేత అణిమాది అష్టసిద్ధులచేతను చుట్టును కూడియున్న నిన్ను ఏ సాధకుడు తానుగా ధ్యానము చేయుచున్నాడో త్రినయన సమృద్ధిగల సదాశివుని ఐశ్వర్యమునుకూడ తృణీకరించుచున్న ఆ సాధకునకు ప్రళయ కాలాగ్ని నీరాజన విధిచేయుచున్నది. ఇందుకు ఆశ్చర్యమేమి? (ఏ యాశ్చర్యమును లేదు.) శ్రీదేవితో తాదాత్మ్యము పొందిన సాధకుడు శ్రీదేవియే. ఆమెకు ప్రళయాగ్ని నీరాజనము.

అవ: దేవీ తంత్రమును ప్రతిపాదించుచున్నారు.

చతుష్షష్ట్యా తన్త్రైస్సకలమతి సన్ధాయ భువనం
స్థిత స్తత్తత్సిద్ధి ప్రసవ పరతన్త్రైః పశుపతిః।
పున స్త్వన్నిర్బన్ధా దఖిల పురుషార్థైక ఘటనా
స్వతన్త్రం తే తన్త్రం క్షితి తల మవాతీతరదిదమ్॥ 31

తా. తల్లీ! శివుడు ఆయా సిద్ధులయొక్క ఉత్పత్తియందు పూనిక గలవియును అరువది నాలుగు విధములును అయిన మహామాయా శంబరాది తంత్రములను వచించి ఊరకున్నవాడై - నీవు నిర్బంధము చేయుటవలన సకల పురుషార్థములను సంఘటింపజేయు శక్తిగల నీయొక్క ఈ తంత్రమును (దేవీ తంత్రమును) భూమికి పంపెను.

అవ: దేవీ మంత్రమును రెండు శ్లోకములలో తెలుపుచున్నారు.

శివశ్శక్తిః కామః క్షితిరథ రవిశ్శీత కిరణః
స్మరోహంసశ్శక్రః తదను చ పరామార హరయః।
అమీ హృల్లేఖాభి స్తిసృభి రవసానేషు ఘటితా
భజన్తే వర్ణాస్తే తవ జనని నామావయవతామ్॥ 32

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! కకారము, ఏకారము, ఈకారము, లకారము పిమ్మట హకారము, సకారము, కకారము, హకారము లకారము. అటుపిమ్మట సకార కకార లకారమును, ఇట్లు ప్రసిద్ధములైన ఈ అక్షరములు మూడయిన హ్రీంకారములతో విరామస్థానము లందు కలుపబడినవై నీయొక్క నామ అవయవత్వమును పొందుచున్నవి.

స్మరం యోనిం లక్ష్మీం త్రితయ మిదమాదౌ తవమనో
ర్నిధాయైకే నిత్యే నిరవధి మహాభోగ రసికాః।
భజన్తిత్వాం చిన్తామణిగుణ నిబద్ధాక్షవలయాః
శివాగ్నౌజుహ్వాన్తః సురభి ఘృతధారా హుతిశతైః॥ 33

తా. హే నిత్యే! నీ యొక్క మంత్రమునకు ముందు స్మరబీజమును, భువనేశ్వరీ బీజమును, లక్ష్మీబీజమును (యీ మూటిని ఐం హ్రీం శ్రీం) కలిపి అవధిలేని నిత్యానుభవముయొక్క రసమును గుర్తెరిగిన కొందరు పరమయోగీశ్వరులు చింతామణి గుణ నిబద్ధమైన జప మాలికలు కలవారై శివాగ్నియందు (బైందవ స్థానమందున్న స్వాధిష్ఠానాగ్నియందు) నిన్ను కామధేనువు యొక్క నేతిధారల చేతనైన అనేకాహుతులచేత హోమము చేయుచు సేవించుచున్నారు.

అవ: పూర్వకౌలము తెలుపుచున్నారు.

శరీరం త్వం శమ్భోశ్శశి మిహిర వక్షోరుహ యుగం
తవాత్మానం మన్యే భగవతి నవాత్మాన మనఘమ్।
అత శ్శేష శ్శేషీత్యయ ముభయసాధారణ తయా
స్థితస్సమ్బన్ధోవాం సమరస పరానన్ద పరయోః॥ 34

తా. హే భగవతీ! నీవు మహాభైరవియగు దేవివై చంద్ర సూర్యులే కుచముల జంటగాగల శరీరివగుచున్నావు. నీయొక్క దేహమును దోషరహితమైన నవవ్యూహాత్మకమైన ఆనంద భైరవునిగాను తలచుచున్నాను. ఇందువలన యీ శేష శేషిభావ సంబంధము సామరస్యముతోగూడి ఆనందభైరవీ రూప చిచ్ఛక్తులయిన మీ ఇరువురకు (శివశక్తులకు) ఉభయ సాధారణముగా నున్నది.

అవ: ఉత్తరకౌల మత నిరూపణము చేయుచున్నారు.

మనస్త్వం వ్యోమత్వం మరుదసి మరుత్సారథిరసి
త్వమాపస్త్వం భూమిస్త్వయి పరిణతాయాం నహిపరం।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్వమేవ స్వాత్మానం పరిణమయితుం విశ్వవపుషా
చిదానన్దాకారం శివయువతి భావేన బిభృషే॥ 35

తా. తల్లీ! ఆజ్ఞాచక్రమందున్న మనస్తత్త్వము నీవే. విశుద్ధ చక్రమందున్న ఆకాశ తత్త్వము నీవే. అనాహత చక్రమందున్న వాయుతత్త్వము నీవే. స్వాధిష్ఠాన మందలి అగ్నితత్త్వము నీవే. మణిపూరమునందలి అప్తత్త్వము నీవే. మూలాధార చక్రమందలి భూతత్త్వము నీవే. ఇంతకంటె వేరేమియు లేదు. నీవే స్వస్వరూపమును ప్రపంచరూపముగా తాదాత్మ్యమును పొందించుట కొరకైన భావముతో చిదానందాకారమును (చిచ్ఛక్తి ఆనందభైరవుల ఆకారము) ధరించుచున్నావు.

అవ: సమయ మత నిరూపణమున ఆజ్ఞా చక్రమును వివరించుచున్నాడు.

తవాజ్ఞా చక్రస్థం తపన శశికోటి ద్యుతిధరం
పరం శమ్భుం వన్దే పరిమిళిత పార్శ్వం పరచితా।
యమారాధ్యన్భక్త్యా రవిశశి శుచీనామ విషయే
నిరాలోకేఽలోకే నివసతి హి భాలోక భువనే॥ 36

తా. తల్లీ! ఎవనిని భక్తితో పూజించువాడు సూర్యచంద్రాగ్నులకు అగోచరమై చూడ శక్యము కానిదియును విజనమును అయిన చంద్రికా మయమైన లోకమునందు (అనగా సహస్రారమందు) నీ సాయుజ్యమును పొందివుండునో, అ ప్రసిద్ధుడును నీ యొక్క (తవ శబ్ద ప్రయోగమువలన సాధక భ్రూమధ్య శ్రీ చక్రమున నున్న శివచక్ర చతుష్టయము సూచితము) ఆజ్ఞా చక్రమునందున్న తపన శశికోటి కాంతిని ధరించినవాడును పరయను చిత్తుచేత ఆవరింపబడిన పార్శ్వములు గలవాడునగు శంభుని గూర్చి నమస్కరించుచున్నాను.

అవ: విశుద్ధ చక్ర మాహాత్మ్యమును వివరించుచున్నారు.

విశుద్ధౌ తే శుద్ధ స్ఫటిక విశదం వ్యోమజనకం
శివం సేవే దేవీ మపి శివసమాన వ్యవసితామ్।
యయోః కాన్త్యాయాన్త్యా శ్శశి కిరణ సారూప్యసరణే
ర్విధూతాన్తర్ధ్వాన్తా విలసతి చకోరీవ జగతీ॥ 37

తా. తల్లీ! నీ విశుద్ధియందు (శివ శివా) వ్యాప్తిచెందుచున్న శశి కిరణసారూప్య సరణిగల కాంతివలన లోకము పోగొట్టబడిన అజ్ఞానము గలదియై చకోరాంగన

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(వెన్నెల వులుగు)వలె ప్రకాశించుచున్నదో, నీయొక్క విశుద్ధ చక్రమునందు దోషము లేని పటికపు ఛాయివలె స్వచ్ఛమైనదియును ఆకాశతత్త్వమునకు కారణమైనదియును అగు ఆ శివతత్త్వము శివునితో సమానమైన ప్రయత్నముగల (శివశబ్ద వాచ్యమైన) దేవివగు నిన్ను (దేవీతత్త్వమును) సేవించుచున్నాను.

అవ: అనాహత చక్ర ప్రభావమును ప్రతిపాదించుచున్నారు.

సముస్మీలత్సంవిత్కమల మకరన్దైకరసికం
భజేహంసద్వన్ద్వం కిమపి మహతాం మానసచరమ్।
యదాలాపా దష్టాదశ గుణిత విద్యా పరిణతి
ర్యదాదత్తే దోషాద్గుణ మఖిల మద్భ్యః పయ ఇవ॥ 38

తా: తల్లీ! ఏ హంస జంటయొక్క గానమువలన అష్టాదశ విద్యాపరిణామము నీళ్ళను విడచి పాలనుగ్రహించు లాగున - దోషములను విడచి సకల గుణములను గ్రహించుచున్నదో - వికసించిన జ్ఞానకమలమునందు (అనాహత కమలమునందు) గల పూదేనెయందు ఒకటియై తడిసి యున్నదియును యోగీశ్వరులయొక్క మనస్సనెడు మానస సరస్సునందు సంచరించు నదియును అనిర్వాచ్యము అగు ఆ హంసల జంటను (శివశక్తి సంఘటితమైన యిరువదియారవ తత్త్వమును) భజించుచున్నాను.

అవ: స్వాధిష్ఠాన చక్రప్రభావమును వివరించుచున్నారు.

తవ స్వాధిష్ఠానే హుతవహ మధిష్ఠాయ నిరతం
తమీడే సంవర్తం జనని మహతీం తాంచ సమయామ్।
యదాలోకే లోకాన్ దహతి మహతి క్రోధ కలితే
దయార్ద్రా యా దృష్టి శ్శిశిర ముపచారం రచయతి॥ 39

తా. ఓ తల్లీ! నీ స్వాధిష్ఠాన చక్రమున సంవర్తమను పేరుగల అగ్ని తత్త్వమును (ప్రళయాగ్నిని) ఆశ్రయించి ఎల్లప్పుడు ఆ ప్రళయాగ్నిని స్తోత్రము చేయుదును. మహచ్ఛబ్దముచే చెప్పబడు ఆసాదాఖ్యకలను (మహాప్రళయాగ్ని రూపమగు సమయను) స్తుతించెదను. మహచ్ఛబ్దముచే చెప్పబడునదియు కోపముతో కూడినదియు నగు ఏ చూపు భూలోకము మొదలగువానిని కాల్చుచుండగా ఏ దయార్ద్ర దృష్టి శైత్యోపచారమును చేయుచున్నదో అది నీ కృపాదృష్టి.

అవ: మణిపూరక చక్రప్రభావమును తెలుపుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తటిత్త్వన్తం శక్త్యాతిమిర పరిపన్థి స్ఫురణయా
స్ఫురన్నానా రత్నాభరణ పరిణద్ధేన్ద్ర ధనుషమ్।
తవ శ్యామం మేఘం కమపి మణిపూరైక శరణం
నిషేవే వర్షన్తం హరమిహిర తప్తం త్రిభువనమ్॥ 40

తా. ఓ తల్లీ నీ యొక్క మణిపుర చక్రమే ముఖ్య గృహముగా కలదియు, మణిపూర మందున్న అంధకారమునకు శత్రువైన ప్రకాశముగల తటిద్రూపమైన శక్తి చేత మెఱపుగలదియును, అనేకములైన రత్నములచేత నిర్మింపబడిన నగలచేత అమర్చబడిన ఇంద్ర ధనుస్సు కలదియును శ్యామవర్ణమైనదియును శివుడను సూర్యుని చేత కాల్చబడిన ముల్లోకముల తడుపుచున్నదియు, ఇటువంటిదని చెప్పుటకు శక్యము కానిదియునగు మేఘమును (సదాశివుని) మిక్కిలి సేవించుచున్నాను.

అవ: మూలాధార చక్రమహిమ నిరూపించుచున్నారు.

తవాధారే మూలే సహసమయయా లాస్యపరయా
నవాత్మానం మన్యే నవరస మహాతాండవ నటమ్।
ఉభాభ్యా మేతాభ్యా ముదయవిధి ముద్దిశ్యదయయా
సనాథాభ్యాం జజ్ఞే జనకజననీమ జ్జగదిదమ్॥ 41

తా. ఓ తల్లీ! నీ యొక్క మూలాధార చక్రమునందు ఆసక్తి గల సమయయను చంద్రకళతో కూడిన నవరస మహాతాండవ నటుడైన వానిని ఆనంద భైరవునిగా తలచెదను. ఏలననగా పుట్టుక నుద్దేశించి (దగ్ధమైన లోకమును మరల పుట్టింపవలెనని) దయచేత కలసికొన్న ఈ ఆనందభైరవీ మహాభైరవు లిద్దరిచేతను ఈ జగత్తు తల్లి దండ్రులు గలదియై పుట్టెను. (లాస్యవృత్తారంభము జగదుత్పత్తియని లాస్యనృత్తావసానము జగత్సంహారమని కౌలమత పిద్ధాంతము.)

అవ: సమయమత నిరూపణముచేసి భగవతి కిరీటము మొదలు పాదాంతము వర్ణించుచున్నారు.

గతై ర్మాణిక్యత్వం గగనమణిభిస్సాన్ద్రఘటితం
కిరీటం తే హైమం హిమగిరిసుతే కీర్తయతియః।
సనీడేయ చ్ఛాయా చ్ఛురణ శబలం చన్ద్రశకలం
ధనుశ్శౌనాసీరం కిమితి న నిబధ్నాతి ధిషణామ్॥ 42

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. హిమవంతుని పుత్రికవగునో తల్లీ! రత్నధర్మమును పొందినటువంటి ద్వాదశాదిత్యులను మణులచేత జిగిసీ చేయఁబడినదియును బంగరుతో చేయబడినదియు నగు నీ కిరీటమును ఎవడు కీర్తించుచున్నాడో ఆ కవీశ్వరుడు - కుదుళ్ళయందు బిగింప బడిన రత్నములయొక్క కాంతులతో కలియుటచేత చిత్రవర్ణములు గల చంద్రఖండ మును ఇంద్ర ధనువని ఏల భావించడు? (చంద్రఖండము నింద్ర ధనువుగా భావించు నని భావము)

అవ: శ్రీదేవి కేశబంధమును వర్ణించుచున్నారు.

ధునోతు ధ్వాన్తం న స్తులిత దళితేన్దీవర వనం
ఘనస్నిగ్ధశ్లక్ష్ణం చికుర నికురుంబంతవ శివే।
యదీయం సౌరభ్యం సహజ ముపలబ్ధుం సు మనసో
వస న్త్యస్మి న్మన్యేవల మథన వాటీవిటపినామ్। 43

తా. శివుని రాణివగునో తల్లీ! సరిపోల్చబడినదియును వికసింపజేయబడినదియు నగు నల్లకలువలయొక్క వనము గలదియును దట్టమైనదియును మృదువైనదియునగు నీ కేశ సముదాయము (కొప్పు) మా యొక్క అజ్ఞానమును పోగొట్టునుగాక! ఆ కొప్పు యొక్క స్వభావసిద్ధమైన పరిమళమును పొందుటకొరకై నందనోద్యానమందలి కల్ప వృక్షముల పుష్పములు అ కొప్పునందున్నవని తలచెదను. ఇది సత్యమే.

అవ: శ్రీదేవి సీమంతమును వర్ణించుచున్నారు.

తనోతు క్షేమం న స్తవవదన సౌన్దర్యలహరీ
పరీవాహః స్రోతస్సరణి రివ సీమ న్త సరణిః।
వహ న్తీ సిన్దూరం ప్రబల కబరీ భారతిమిర
ద్విషాం బృన్దైర్బన్దీకృత మివ నవీనార్క కిరణమ్॥ 54

తా. తల్లీ! నీయొక్క వదన సౌందర్యముయొక్క పొంగుయొక్క ప్రవాహపు జాలుమార్గములాగున ఉన్న కాల్విత్రోవవలెనున్న పాపట మిగుల బలముకల కేశపాశ ముల సముదాయములనే చీకట్లనే శత్రువులయొక్క సముదాయములచేత చెఱబెట్టుటకు కట్టబడిన బాలసూర్యుని కిరణము అన్నటులనున్న సిందూరమును ధరించినదై మాకు క్షేమమును కలుగజేయునుగాక.

అవ: శ్రీదేవి వదనమును వర్ణించుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అరాళై స్స్వాభావ్యా దళికలభసశ్రీభిరలకైః
పరీతం తే వక్త్రం పరిహసతి పఙ్కేరుహ రుచిమ్।
దరస్మేరే యస్మిన్ దశనరుచి కిఞ్జల్క రుచిరే
సుగన్ధౌ మాద్యన్తి స్మరదహన చక్షుర్మధులిహః॥ 45

తా. తల్లీ! సహజముగానే వంకరలై తేటి కొదములకు సమానకాంతులుగల ముంగురులచేత కమ్మబడిన నీ వదనము పద్మముయొక్క సొబగును గేలిచేయు చున్నది. చిరునగవుగల పంటి తళుకులనే కింజల్కముల అందమైన సుగంధముగల ఆ ముఖమునందు మన్మథుని జయించిన శివునియొక్క చూడ్కులనే తుమ్మెదలు మోహపడుచున్నవి.

అవ: శ్రీదేవి లలాటమును వర్ణించుచున్నారు.

లలాటం లావణ్యద్యుతి విమలమాభాతి తవ య
ద్వితీయం తన్మన్యే మకుట ఘటితం చన్ద్రశకలమ్।
విపర్యా సన్యాసా దుభయ మపి సమ్భూయ చ మిథ
స్సుధాలేప స్యూతిః పరిణమతి రాకాహిమకరః॥ 46

తా. తల్లీ! లావణ్యమను వెన్నెలచేత విమలమైన నీ లలాటమును ద్వితీయ చంద్రశకలముగా ఊహించెదను. రెండును తలక్రిందులుగా (నాలుగు కొమ్ములుకలియు నట్లుగా) నుండుటవలన ఒకటినొకటి కలపికొని అమృతపుపూత కలిగిన పూర్ణిమా చంద్రుడుగా మారుచున్నది.

అవ: శ్రీదేవి కనుబొమలు వర్ణించుచున్నారు.

భ్రువౌ భుగ్నే కించిద్భువన భయభంగ వ్యసనిని
త్వదీయే నేత్రాభ్యాం మధుకర రుచిభ్యాం ధృతగుణమ్।
ధనుర్మన్యే సవ్యేతర కరగృహీతం రతిపతేః
ప్రకోష్ఠే ముష్టౌ చ స్థగయతి నిగూఢాన్తర ముమే॥ 47

తా. భువనముల భయమును పోగొట్టు నాసగలిగిన తల్లీ! కొంచెముగా వంగిన నీదగు కనుబొమలను తుమ్మెదలవంటి కాంతిగల కనులచేత కట్టబడిన అల్లెత్రాడుగల మన్మథునియొక్క కుడిచేతబట్టుకోబడిన ముంజేయియు, పిడికిలియు కప్పుచుండగా నిగూఢమైన నడుముగల వింటివిగా తలచెదను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(నాసికయు నొసలును ముంజేయి, పిడికిలి అని-బొమలువిల్లు-అనివర్ణన)

అవ: శ్రీదేవి కన్నులను వర్ణించుచున్నారు.

అహస్సూతే సవ్యం తవ నయన మర్కాత్మకతయా
త్రియామాం వామం తే సృజతి రజనీ నాయకతయా।
తృతీయా తే దృష్టి ర్దరదళిత హేమామ్బుజ రుచి
స్సమాధత్తే సన్ధ్యాం దివస నిశయో ర న్తరచరీమ్॥ 48

తా. తల్లీ! నీకుడికన్ను సూర్యరూపమగుటచేత పగటిని కలిగించుచున్నది. నీ వామనేత్రము చంద్రుడగుటచేత రాత్రిని కలిగించుచున్నది. కొంచెముగా వికసించిన సువర్ణకమలము వంటిదగు నీయొక్క మూడవ నేత్రము యొక్క దృష్టి దివారాత్రముల మధ్యదగు సంధ్యాకాలమును చక్కగా చేయుచున్నది.

అవ: శ్రీదేవి దృష్టులను వర్ణించుచున్నారు.

విశాలాకల్యాణీ స్ఫుటరుచిర యోధ్యా కువలయైః
కృపా ధారాధారా కిమపి మధురా భోగవతికా।
అవ న్తీ దృష్టి స్తే బహునగర విస్తార విజయా
ధ్రువం త త్తన్నామ వ్యవహరణ యోగ్యా విజయతే॥ 49

తా. తల్లీ! నీచూపు విశాలమై కల్యాణప్రదమై చక్కని కాంతిని కలిగి జోరనలవికాని అయోధ్యయై కలువలచేత కృపాధారా నిలయమై చెప్ప నలవికాని మధురమై భోగవతియై (లోపల విశాలము కలది) అవంతి (కాపాడునది)యై అనేకములైన పట్టణములయొక్క సమూహముయొక్క విజయముకలదై ఆ నగర నామములచే వ్యవహరింప (విశాల, కల్యాణి, అయోధ్య, ధారా, మధుర, భోగవతి, అవంతి, విజయ అను) తగినదై వెలయుచున్నది. (విశాల మొదలుగా విజయవరకు ఎనిమిది పురములున్నవి. అట్లే ఎనిమిది రకముల దృష్టులున్నవి, విశాలదృష్టి అంతర్వికాసము కలది. కల్యాణీ దృష్టి విస్మయభరితము, అయోధ్యాదృష్టి తెరువబడిన నల్లగ్రుడ్లున్నది. ధారాదృష్టి అలసము. మధురాదృష్టి చంచలము. భోగవతీదృష్టి మసృణము, అవంతీ దృష్టి ముగ్ధము. విజయాదృష్టి చెంతలకు చేరిన నల్లగ్రుడ్లు కలది. ఈ ఎనిమిది దృష్టులు వనితా జనసామాన్యములే. శ్రీదేవి యందివిక్రమముగా సంక్షోభణ ఆకర్షణ, ద్రావణ, ఉన్మాదన, వశ్య, ఉచ్చాటన, విద్వేషణ, మారణ క్రియాకారకములు. శ్రీదేవి విజయాదృష్టితో శత్రువుల జయించిన స్థలము విజయపట్టణము. అట్లే మిగిలిన పట్టణములు)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శ్రీదేవి ఫాలనేత్రమును వర్ణించుచున్నారు.

కవీనాం సన్దర్భస్తబక మకరన్దైక రసికం
కటాక్షవ్యాక్షేప భ్రమర కలభౌ కర్ణయుగళమ్।
అముఞ్చన్తౌ దృష్ట్వా తవ నవరసాస్వాద తరళౌ
వసూయా సంసర్గా దళిక నయనం కించి దరుణమ్॥ 50

తా: తల్లీ! కవుల కావ్య రచనలను పూగుత్తులందలి మకరందమునందు ఒక తీరుగా దవిలియున్న శ్రోత్రద్వయమును విడువక నంటిపెట్టుకొని యున్నవియు నవ రసాస్వాదమునందు ఆసక్తములైన క్రీగంటి చూపులనే వ్యాజ్యముతోనున్న తుమ్మెద కొదమలనుచూచి అసూయా సంబంధమువలన నీ ఫాలనేత్రము కొంచెము ఎఱ్ఱవారినది (కన్నులు చెవుల నంటుచున్నవని, తుమ్మెదలవలె అసితములుగా నున్నవని భావము).

అవ: శ్రీదేవి దృష్టిని మరల వర్ణించుచున్నారు

శివే శృఙ్గారార్ద్రా తదితరజనే కుత్సన పరా
సరోషా గంగాయాం గిరిశ చరితే విస్మయవతీ।
హరాహిభ్యో భీతా సరసిరుహ సౌభాగ్యజననీ
సఖీషు స్మేరా తే మయి జనని దృష్టిస్స కరుణా॥ 51

తా. తల్లీ! నీ దృష్టి పతియగు శివునియందు శృంగారార్ద్రము గను, ఇతరులైన ప్రాకృత జనమునందు ఏవగింపు కలదిగను, సపత్నియగు గంగాదేవియందు కోపముతో కూడినదిగను, శివునియొక్క చరిత్రమునందు విస్మయముకలదిగను, శివుని ఆభరణములగు సర్పములందు భీతికలదిగను, కమలములయొక్క సౌభాగ్యమును జయించునది గను, చెలులయందు వికాసముకలదిగను, నాయందు కరుణాభరితముగను ఉన్నది.

అవ: శ్రీదేవి కన్నులనే మరల వర్ణించుచున్నారు.

గతే కర్ణాభ్యర్ణం గరుత ఇవ పక్ష్మాణి దధతీ
పురాం భేత్తుశ్చిత్త ప్రశమరస విద్రావణ ఫలే।
ఇమే నేత్రే గోత్రాధరపతి కులోత్తంసకలికే
తవాకర్ణా కృష్ట స్మరశర విలాసం కలయతః॥ 52

తా. పర్వతరాజగు హిమవంతుని వంశమునకు శిరోభూషణమగు మొగ్గయగునో దేవీ! నా హృదయమునందు నీ కనులెల్లు చెవులకు అంటుకొనుచున్నవనగా చెవుల చెంతను

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చేరినవై ఈకలవలె తెప్పవెంట్రుకలను ధరించుచున్నవై త్రిపుర సంహారుడైన ఈశ్వరుని చిత్తగత శాంతరసమును చీల్చి నాశమొందించుటయే ప్రయోజనముగా కలవై చెవికొనలవఱకు లాగబడిన మన్మథుని బాణములయొక్క సొబగును అనుకరించుచున్నవై యున్నవని.

అవ: శ్రీదేవి నేత్రత్రయమును మరల వర్ణించుచున్నారు.

విభక్త త్రైవర్ణ్యం వ్యతికలిత లీలాంజనతయా
విభాతి త్వన్నేత్ర త్రితయమిద మీశాన దయితే।
పునస్స్రష్టుం దేవాన్ ద్రుహిణ హరి రుద్రానుపరతాన్
రజస్సత్త్వం బిభ్రత్తమ ఇతి గుణానాం త్రయమివ॥ 53

తా. ఈశ్వరుని ప్రియురాలవగు ఓ దేవీ! నీ నేత్రత్రయము అలంకారముగా పెట్టబడిన కాటుక కలదగుటచేత వేఱుచేయబడిన మూడు రంగులు (తెలుపు, నలుపు, ఎఱుపు) కలిగినదై మహా ప్రళయకాలమున పరమాత్మయందు లీనులైన బ్రహ్మ విష్ణు రుద్రులను తిరిగి పుట్టించుటకై ధరింపబడిన సత్త్వరజస్తమోగుణములా యనునట్లు వెలయుచున్నది.

అవ: పై శ్లోకభావమునే మరల నుత్ప్రేక్షించుచున్నారు.

పవిత్రీకర్తుం నః పశుపతి పరాధీన హృదయే
దయామిత్రైర్నేత్రై రరుణ ధవళ శ్యామ రుచిభిః।
నదశ్శోణో గంగా తపన తనయేతి ధ్రువమముం
త్రయాణాం తీర్థానా ముపనయసి సమ్భేద మనఘమ్॥ 54

తా. పశుపతి పరాధీనమగు హృదయము కలిగిన తల్లీ! దయామిత్రములైన ఎఱ్ఱని తెల్లని నల్లని కాంతులుగల నీ కనులచే పాపహరమగు మూడు తీర్థములైన శోణ (ఎఱ్ఱని) గంగా (తెల్లని) యమునా (నల్లని) నదుల సంగమమును మమ్ము పునీతులను చేయుటకొఱకు తెచ్చుచున్నావు. ఇది నిజము.

అవ: శ్రీదేవి కనుల నిమేషోన్మేషములను వర్ణించుచున్నారు.

నిమేషోన్మేషాభ్యాం ప్రళయ ముదయం యాతి జగతీ
తవేత్యాహుస్సన్తో ధరణి ధరరాజన్య తనయే।
త్వదున్మేషాజ్జాతం జగదిద మశేషం ప్రళయతః
పరిత్రాతుం శంకే పరిహృత నిమేషా స్తవదృశః॥ 55

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ ధరణీధర రాజన్యతనయా! నీవు కన్నులను మూయుట తెఱచుట వలన జగత్తునకు విపత్తి ఉత్పత్తులు కలుగుచున్నవని యోగులు చెప్పుదురు. నీవు కనులు తెరచుటవలననే పుట్టిన సర్వజగత్తును ప్రళయమున నశింపకుండునట్లు నీవు కనుల రెప్పలను మూయనే మూయవని నేను తలచెదను. (దేవతలందరకు అనిమేషత సామాన్యమైనది. దీనినిట్లు ఉత్ప్రేక్షించిరి).

అవ: శ్రీదేవి నేత్రముల సౌభాగ్యమునే వర్ణించుచున్నారు.

తవాపర్ణే కర్ణే జపనయన పైశున్య చకితా
నిలీయన్తే తోయే నియత మనిమేషా శ్శఫరికాః।
ఇయం చ శ్రీర్బద్ధచ్ఛద పుటకవాటం కువలయం
జహాతి ప్రత్యూషే నిశిచ విఘటయ్య ప్రవిశతి॥ 56

తా. శ్రీ అపర్ణాదేవి! చెవులను చేరి (కొండెములు చెప్పునట్లు) యున్న కన్నులు తమ గుట్టును బయలుచేయునని భయపడి చేపలు నీటిలో దాగినవి (దేవి నేత్రములకున్న అనిమేషత తమకనుల కుండుటవలన తమయందు దొంగతనము ఆరోపింపబడునని భయము). ఇక నీ నేత్రలక్ష్మి రాత్రి సమయమున కలువయందుండి ఉదయమున దానిని దళములతో మూసివచ్చి పగలంతయు నీ నేత్రములందుండి తిరిగి రాత్రివేళ దళముల తలుపులను తెఱచికొని కలువను చేరుచున్నది. (శ్రీదేవి నేత్రములకు సామ్యమగు వస్తువు లేనేలేదని తెలుపుట).

అవ: శ్రీదేవిని తనయందు కృపాదృష్టి పనుపుమని కోరుచున్నారు.

దృశా ద్రాఘీయస్యా దరదళిత నీలోత్పల రుచా
దవీయాంసం దీనం స్నపయ కృపయా మామపి శివే।
అనేనాయం ధన్యో భవతి నచ తే హానిరియతా
వనే వా హర్మ్యే వా సమకరనిపాతో హిమకరః॥ 57

తా. హే శివే! దీర్ఘమయి కొంచెము వికసించిన నల్లకలువయొక్క కాంతి వంటి కాంతిగల చూపుచేత దూరమునన్నున్న నన్ను కృపతో తడుపుము. ఈ మాత్రముచేత నేను ధన్యుడనగుదును. ఇంతమాత్రముచేత నీకు హానిలేదు. చంద్రుడు అడవియందయిన మేడయందయిన. సమముగానే వెలుగును ప్రసరించునుకదా! (దీనివలన అతనికేమైన ముప్పున్నదా? లేదు. అట్లే నీకును.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శ్రీదేవి చెవికమ్మలను వర్ణించుచున్నారు.

అరాళం తే పాళీయుగళ మగరాజన్యతనయే
న కేషా మాధత్తే కుసుమ శరకోదణ్డ కుతుకమ్।
తిరశ్చీనోయత్ర శ్రవణ పథముల్లఙ్ఘ్య విలస
న్నపాంగ వ్యాసంగో దిశతి శరసన్ధాన ధిషణామ్॥ 58

తా. అగరాజన్యతనయా! నీ చెవి కమ్మల జంట మన్మథుని కోదండసౌభాగ్యమును ఎవరికి తోపజేయదు? ఏలననగా నీ కనుగొనలయొక్క కటాక్ష ప్రచారము అడ్డముగా తిరిగి చెవిత్రోవను దాటి మెఱయుచున్నదై బాణములు సంధింపబడుచున్నవన్న ఊహను కలిగించుచున్నది. (అపాంగవీక్షణములను పూలబాణములని తలచి శ్రీదేవి చెవి కమ్మలను మన్మథుని విల్లని భ్రమ కలుగుచున్నది).

అవ: శ్రీదేవి చెక్కిళ్ళను వర్ణించుచున్నారు.

స్ఫురద్గణ్డా భోగ ప్రతిఫలిత తాటఙ్క యుగళం
చతుశ్చక్రం మన్యే తవ ముఖమిదం మన్మథ రథమ్।
యమారుహ్యద్రుహ్య త్యవనిరథ మర్కేన్దు చరణం
మహావీరో మారః ప్రమథపతయే సజ్జితవతే॥ 59

తా. తల్లీ! ప్రకాశించుచున్న చెక్కిళ్ళయందు ప్రతిఫలించుచున్న కమ్మలజంట గల నీ ముఖము-మన్మథుడు మొక్కవోని ప్రతాపము కలవాడై ఎక్కిన నాల్గుచక్రముల రథముగా నుండినది. మన్మథుడు ఈ రథమునే ఎక్కి సూర్యచంద్రులు చక్రములుగా నున్న భూమి రథమును అమర్చుకొనుచున్న త్రిపురాంతకునికి ద్రోహము చేయుచున్నాడని తలచెదను.

అవ: శ్రీదేవి కమ్మల ఝుణంఝుణ మ్రోతను వర్ణించుచున్నారు.

సరస్వత్యాస్సూక్తీ రమృతలహరీ కౌశలహరీః
పిబన్త్యా శ్శర్వాణి శ్రవణ చులుకాభ్యామ విరళమ్।
చమత్కార శ్లాఘాచలిత శిరసః కుణ్డలగణో
ఝణత్కారై స్తారైః ప్రతివచన మాచష్ట ఇవ తే॥ 60

తా: హే శర్వాణి! నీ చెలికత్తెయగు సరస్వతీదేవియొక్క అమృత తరంగముల సౌభాగ్యమును హరించునట్టి తేనె పలుకులను చెవులనెడుపుపిళ్ళచేత చక్కగా పుచ్చుకొనుచున్నదానవు (వినుచున్నదానవు) నవుగాన చమత్కారమును శ్లాఘించుటకు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కదల్పబడిన శిరస్సు కలదానవగుచుండగా నీయొక్క కర్ణభూషణముల సముదాయము అతి బహుళములైన ఝణత్కారము చేయుచు అనుమోదించు మాటలను చెప్పుచున్నదో యన్నటులనుండెను.

అవ: శ్రీదేవి నాసాదండమును వర్ణించుచున్నారు.

అసౌ నాసావంశ స్తుహినగిరి వంశ ధ్వజపటి
త్వదీయో నేదీయః ఫలతు ఫలమస్మాక ముచితమ్!
వహత్యన్త ర్ముక్తా శ్శిశిరకర నిశ్వాసగళితం
సమృద్ధ్యా యత్తాసాం బహిరపి స ముక్తామణి ధరః॥ 61

తా. హిమవంతుని వంశమునకు పతాకవంటి తల్లీ! నీ నాసావంశము (ముక్కు అను వెదురుబొంగునందు) ముత్తెములున్న వనుటకు సందియము లేదు (వంశము నందు ముత్తెములుండునని ప్రతీతి). ఏలనసగా ముక్కులోపల ముత్తెములు లేనిచో శ్వాసము విడచునపుడు ముత్యమేల వెలువడును? (అని రూపకాలంకారముతో చమత్కారము) శ్రీదేవి వామనాపికముక్తామణిని ధరించుట దానియందు ముత్తెము లున్నవని చెప్పుటకు యాధారము (అని చమత్కారము) ఆ నాసాదండము నావారికిని నాకును కోరికలకు తగునట్లుగా త్వరలో కోరికను నెరవేర్చుగాక.

అవ: శ్రీదేవి అధరోష్ఠమును గురించి చెప్పుచున్నారు.

ప్రకృత్యారక్తా యాస్తవసుదతి దన్తచ్ఛద రుచేః
ప్రవక్ష్యే సాదృశం జనయతు ఫలం విద్రుమలతా।
న బిమ్బం తద్బింబ ప్రతిఫలన రాగా దరుణితం
తులా మధ్యారోఢుం కథమివ విలజ్జేత కలయా॥ 62

తా. హే సుదతి! సహజముగా కెంపులు దేలుచున్న నీ పెదవుల కాంతికి సామ్యమును చెప్పవలయునన్న నీ ప్రపంచమున నేమియు లేదు. ఎందుచేతననగా నీ అధరోష్ఠము సహజమైన కాంతి గలది. అట్టిది లభింపవలయునన్నచో ప్రవాళలత పండు పండినచో సామ్యము లభింపవచ్చును (పగడపు తీగయని కవితాసమయమే గాని పగడములు వాస్తవముగా తీగలకు పుట్టుట లేదు. అవి పండ్లు పండుటయును లేదు.) దొండపండునకు సామ్యము చెప్పుదమన్నదానికి అధరకాంతి సహజము కాదు. దొండపండునకు బింబమని పేరు, బింబమనగా ప్రతిబింబించునదని వ్యుత్పత్తి కావున ప్రతిబింబితము). కావున శ్రీదేవి అధరోష్ఠము నిరుపమానమైనదని అతిశయోక్తి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శ్రీదేవి ముఖచంద్రుని కాంతులను వర్ణించుచున్నారు.

స్మిత జ్యోత్స్నాజాలం తవ వదన చన్ద్రస్య పిబతాం
చకోరాణా మాసీ దతి రసతయా చంచుజడిమా।
అత స్తే శీతాంశో రమృతలహరీ మామ్ల రుచయః
పిబన్తి స్వచ్ఛన్దం నిశి నిశి భృశంకాంజి కధియా. 63

తా. తల్లీ, నీ వదనచంద్రుని చిరునవ్వనెడు వెన్నెలను త్రాగుచున్న పులుగుల (చకోరములు)కు అతిమాధుర్యమువలన ముక్కులయందు అరుచి (మాంద్యము) కలిగెను. అందువలన ఆ పక్షులు పులుపునందు కోరికకలవై చంద్రునియొక్క అమృతపు వెల్లువను బియ్యపు కడుగను తలంపుతో ఇష్టప్రకారము వెన్నెల రాత్రులలో ప్రతిరాత్రియందు తృప్తిగా త్రాగుచున్నవి. (శ్రీదేవీ ముఖచంద్రుని యందుగల మందహాస కాంతులు చంద్రకిరణములకంటె మాధుర్యములని ధ్వని భావము).

అవ: శ్రీదేవి నాలుకను గురించి చెప్పుచున్నారు.

అవిశ్రాన్తం పత్యుర్గుణ గణ కథామ్రేడన జపా
జపా పుష్పచ్ఛాయా తవ జనని జిహ్వాజయతి సా।
యదగ్రాసీనాయాః స్ఫటిక దృషదచ్ఛచ్ఛవి మయీ
సరస్వత్యామూర్తిః పరిణమతి మాణిక్య వపుషా॥ 64

తా. తల్లీ! నీ జిహ్వాగ్రమునందు కూర్చున్న సరస్వతియొక్క (స్ఫటికము లాగున స్వచ్ఛమైన కాంతిచే ప్రసిద్ధికెక్కిన) స్వరూపము పద్మరాగ రూపముగా మారుచున్నది. ఏలననగా నీ జిహ్వ ఎల్లప్పుడును సదాశివుని గుణగణకథా మ్రేడన జపావృత్తి కలిగి జపాపుష్పము కాంతివంటి కాంతి కలదియునై (ఎఱ్ఱని వన్నె కలదనుట) ప్రకాశించుచున్నది.

అవ: శ్రీదేవి తాంబూలమును వర్ణించుచున్నారు.

రణే జిత్వాదైత్యా నపహృత శిరస్త్రైః కవచిభి
ర్నివృత్తైశ్చణ్డాంశ త్రిపురహర నిర్మాల్య విముఖైః।
విశాఖేన్ద్రోపేన్ద్రైశ్శశివిశద కర్పూర శకలా
విలీయన్తే Sri Vidyabharathi Book Centre, Sringeri మాతస్తవ వదన తామ్బూల కబళాః॥ 65

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! యుద్ధమున రాక్షసులను గెల్చివచ్చి పాగాలను వీడదీసి కవచధరులై -చండీశ్వరునిచే ననుభవింపదగిన శివనిర్మాల్యము నొల్లని కుమారస్వామి విష్ణుదేవేంద్రులచేత చంద్రునివలె కప్పురవు తునుకలుగల నీ వదన తాంబూలము యొక్క పిడచలు (తమ్మలు) కాజేయబడుచున్నవి.

అవ: శ్రీదేవి వాక్యములను వర్ణించుచున్నారు.

విపఞ్చ్యా గాయన్తీ వివిధ మపదానం పశుపతే
స్త్వయారబ్ధే వక్తుం చలిత శిరసా సాధు వచనే।
త్వదీయై ర్మాధుర్యై రపలపిత తన్త్రీ కలరవాం
నిజాం వీణాం వాణీ నిచుళయతి చోళేన నిభృతమ్॥ 66

తా. తల్లీ! సరస్వతీదేవి వీణను శ్రుతిచేసి నీ యెదుట ఈశ్వరుని చరిత్రములను పాడుచుండ నీవు ఆనందమునంది ఆమె పాటను మెచ్చుకొనుచు ప్రశంసా వాక్యములు చెప్పబోవుచుండగా నీ వాఙ్మాధుర్యము తన వీణానాదము కంటె మాధుర్యము కలదని తెలిసి ఆమె తన వీణను గవిసెనతో కనుపడనిలాగు కప్పుచున్నది.

అవ: శ్రీదేవి చుబుకమును వర్ణించుచున్నారు.

కరాగ్రేణ స్పృష్టం తుహిన గిరిణా వత్సలతయా
గిరిశే నోదస్తం ముహురధరపానాకుల తయా।
కరగ్రాహ్యం శమ్భోర్ముఖ ముకుర వృన్తం గిరిసుతే
కథంకారం బ్రూమ స్తవ చుబుక మౌపమ్య రహితమ్॥ 67

తా. హిమగిరి సుతా! తండ్రియగు హిమవంతునిచేత వాత్సల్యముతో హస్తాగ్రమున పుణుకబడినదియును, ఈశ్వరునిచేత అధరపానము నందలి ఆకులత్వముచేత మాటిమాటికి పైకెత్తబడినదియును, ఈశ్వరునికి చేతితో బట్టుకొదగినదియును, సాటిలేనిదియును ముఖమనెడు అద్దము యొక్క పిడియునగు నీ చుబుకమును ఏమని వర్ణించుదుము?

అవ: శ్రీదేవి గ్రీవమును వర్ణించుచున్నారు.

భుజాశ్లేషాన్నిత్యం పురదమయితుః కణ్టకవతీ
తవగ్రీవా ధత్తే ముఖకమలనాళ శ్రియమియమ్।
స్వతశ్శ్వేతా కాలాగరు బహుళ జమ్బాలమలినా
మృణాళీ లాలిత్యం వహతి యదధో హార లతికా॥ 68

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! సహజముగా స్వచ్ఛమైనదియును కృష్ణాగురుయొక్క అధికమైన బురదచేత మలినమైనదియును (నల్లనైనది) ముత్యాల సరములను తీగలుకలదియును అయి ఏ కారణముచేత నీ కంఠనాళము (గ్రీవము) మృణాళీ లాలిత్యమును వహించుచున్నదో ఆ కారణమువలన త్రిపురాన్తకుడైన ఈశ్వరునియొక్క బాహువులచేతనైన ఆలింగనమువలన నిత్యమును రోమాంచములు కలిగినదై ముఖకమలముయొక్క నాళముయొక్క శోభను ధరించుచున్నది. (శ్రీదేవి ముఖము పద్మము - కంఠము కమలనాళము-ఈశ్వరాలింగనమువలన గలిగిన రోమాంచములు నాళమునందలి కంటకములు కంఠముక్రింద పూయబడిన కృష్ణాగురు బురద ముత్యాలహారములు తామర తూండ్లు).

అవ: భగవతి గళముననున్న వళిత్రయమును వర్ణించుచున్నారు.

గళే రేఖా స్తిస్రో గతి గమక గీతైక నిపుణే
వివాహ వ్యానద్ధ ప్రగుణగుణ సంఖ్యా ప్రతిభువః।
విరాజన్తే నానావిధ మధుర రాగాకర భువాం
త్రయాణాం గ్రామాణాం స్థితి నియమసీమాన ఇవ తే॥ 69

తా. మార్గదేశి అను సంగీతగతుల యొక్కయు అయిదువిధములైన స్వరగమకము యొక్కయు గీతములను పాడుటయందు నిపుణురాలవగు తల్లీ! నీ గళమందున్న (ముడుతలులాగుననున్న) మూడు భాగ్యరేఖలు పెండ్లి సమయమున మంగళసూత్రము కట్టిన పిమ్మట దానిదగ్గర పెక్కు పేటలు కలిపి పేనిన మూడుసూత్రములను జ్ఞాపకమును చేయుచు, నా నా విధములై మధురములైన రాగములకు నివాసములగు షడ్జగ్రామ మధ్యగ్రామ, గాంధార గ్రామముల ఉనికియొక్క నియమము కొఱకు ఏర్పఱచిన సరిహద్దులాయన్న లాగున ప్రకాశించుచున్నవి.

అవ: శ్రీదేవి బాహులతలను వర్ణించుచున్నారు.

మృణాళీ మృద్వీనాం తవ భుజలతానాం చ తసృణాం
చతుర్భి స్సౌన్దర్యం సరసిజ భవస్స్తౌతి వదనైః।
నఖేభ్యస్సన్త్రస్యన్ ప్రథమ మథనా దన్ధక రిపో
శ్చతుర్ణాం శీర్షాణం సమ మభయ హస్తార్పణ ధియా॥ 70

తా. తల్లీ! పూర్వము ఈశ్వరుడు బ్రహ్మశిరమును ఖండింపగా మిగిలిన నాల్గు శిరములను కూడ ఖండించునేమో యన్న భయమువలన ఈశ్వరుని కోపమును పోగొట్టి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తన నాల్గుతలలను కాపాడుటకు అభయ హస్తమిమ్మని బ్రహ్మ తన నాలుగు ముఖములతో శ్రీదేవియొక్క నాలుగు భుజముల నొక్కమాటుగా స్తోత్రము చేయుచున్నాడు.

అవ: శ్రీదేవి హస్తకాంతులను వర్ణించుచున్నారు.

నఖానా ముద్యోతైర్నవ నళినరాగం విహసతాం
కరాణాం తే కాన్తిం కథయ కథయామః కథముమే।
కయాచిద్వా సామ్యం భజతు కలయా హస్తకమలం
యది క్రీడల్లక్ష్మీ చరణ తలలాక్షారస చణమ్॥ 71

తా. తల్లీ! అప్పుడే వికసించిన (సూర్యోదయ కాలమున) తామరయొక్క కాంతిని పరిహసించుచున్న గోళ్ళయొక్క కాంతి సముదయముచేత విలసిల్లు నీ హస్తముల శోభను ఎట్లు వర్ణింతును? కమలము ఏ విధముగానైన క్రీడించుచున్న లక్ష్మీదేవియొక్క పాదములందలి లత్తుకతోకూడినచో కొంచెముగా సామ్యము పొందిన పొందవచ్చును. సంపూర్ణ సామ్యమునకు తగదు. (శ్రీదేవి హస్తములు నిరుపమశోభారంజితములని భావము)

అవ: శ్రీదేవి కుచద్వయమును వర్ణించుచున్నారు.

సమం దేవి స్కన్ద ద్విపవదన పీతం స్తనయుగం
తవేదం నః ఖేదం హరతు సతతం ప్రస్నుతముఖమ్।
యదా లోక్యా శఙ్కాకులిత హృదయో హాస జనకః
స్వకుమ్భౌ హేరమ్బః పరిమృశతి హస్తేన ఝుడితి॥ 72

తా. హే దేవీ! ఏ స్తనములయొక్క స్తన్యపానముచేయుచున్న వినాయకుడు తన తల్లి బొమ్మల చూచినతోడనే తనకుంభ మిచ్చటికివచ్చినదేమోయను శంకతో కుంభస్థలముల దడివిచూచుకొనుచు - పార్వతీపరమేశ్వరులకు కుమారస్వామికి నవ్వు తెప్పించుచుండెనో, ఏ స్తనద్వయము గణపతి కుమారస్వాములచేత పానము చేయబడునదో ఆ స్తనద్వయము మా యొక్క దుఃఖమును పోగొట్టునుగాక!

అవ: శ్రీదేవి స్తన్యము గురించి చెప్పుచున్నారు.

అమూ తే వక్షోజావ మృతరస మాణిక్య కుతు పౌ
న సన్దేహస్పందో నగపతి పతాకే మనసి నః।
పిబంతౌ తౌ యస్మాదవిదిత వధూ సంగ రసికౌ
కుమారావద్యాపి ద్విరద వదన క్రౌఞ్చదళనౌ। 73

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. హిమవంతుని వంశపతాకవంటి తల్లీ! విఘ్నేశ్వరుడును కుమారస్వామియు వివాహములేక యౌవన సుఖముల ననుభవింపక సదా కుమారులయియుండుటకు కారణమేమనగా శ్రీదేవి స్తనము లమృతముతో నింపిన మణికుప్పెలు; అమృతపు కుప్పెలు కావుననే అమృతములు ద్రావుచు సదా వారు బాలురుగ నుండిరి.

అవ: శ్రీదేవి కుచమధ్య స్థలహారమును వర్ణించుచున్నారు.

వహత్యమ్బ స్తమ్బేరమ దనుజ కుమ్భ ప్రకృతిభిః
సమారబ్ధాం ముక్తామణి భిరమలాం హార లతికామ్।
కుచా భోగో బిమ్బాధర రుచిభి ర న్తశ్శబలితాం
ప్రతాపవ్యామిశ్రాం పురదమయితుః కీర్తి మివ తే॥ 74

తా. అంబా ఈశ్వరుడు గజాసురుని సహరించి వాని కుంభస్థలము నుండి తెచ్చిన కర్పూరాభమైన ముత్యముల హారము నీ కుచమండలమున అలంకారముగా నుండి దొండపండువంటి నీ అధర బింబముయొక్క ఎఱ్ఱని కాంతులచేత శబలితమై ఈశ్వరుని కీర్తిని (తెలుపు) ప్రతాపమును (ఎఱుపు) ధరించునట్లున్నది.

అవ: శ్రీదేవి స్తన్యపాన మహిమలు వర్ణించుచున్నారు.

తవ స్తన్యం మన్యే ధరణి ధరకన్యే హృదయతః
పయః పారావారః పరివహతి సారస్వత మివ।
దయా వత్యా దత్తం ద్రవిడ శిశురాస్వాద్య తవ య
త్కవీనాం ప్రౌఢానా మజని కమనీయః కవయతా॥ 75

తా. ధరణి ధరకన్యా! తల్లీ! నీయొక్క చనుబాలను నీ హృదయమందలి పాలకడలిపైకి సారస్వతరూపమై ప్రవహించుచున్న వాఙ్మయమనుగా నేను తలచెదను. కానిచో ప్రేమగల నీవిచ్చిన స్తన్యమును త్రావి యీ ద్రవిడ శిశువు (శ్రీ శంకరులు) ప్రౌఢకవులలో సర్వజగన్మోహనుడై న కవిగా నెట్లయ్యెను?

అవ: శ్రీదేవి నూగారును గురించి చెప్పుచున్నారు.

హరక్రోధ జ్వాలావళి భిరవలీఢేన వపుషా
గభీరేతే నాభీ సరసి కృతసంగో మనసిజః।
సముత్తస్థౌ తస్మా దచలతనయే ధూమలతికా
జనస్తాం జానీ తే ... 76

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! హరుని క్రోధజ్వాలాపంక్తులచేత చుట్టబడిన శరీరముతో మన్మథుడు లోతగు నీ నాభిమడువున దూకి శరీరమును కాపాడుకొనెను. కాలుచున్న వాని మెదలి నుండి వచ్చుచున్న పొగసే లోకము నీ నూగారుగా తెలియుచున్నది.

అవ: శ్రీదేవి నూగారునే మరల వర్ణించుచున్నారు.

యదేతత్కాళిన్దీ తను తరతరంగాకృతి శివే
కృశే మధ్యే కించిత్తవ జనని యద్భాతి సుధియామ్।
విమర్దా దన్యోన్యం కుచ కలశయో న న్తరగతం
తనూ భూతం వ్యోమ ప్రవిశదివ నాభింకుహరిణీమ్॥ 77

తా. తల్లీ! పార్వతీ! యమునానదీ తరంగమువలె సన్ననిదై నల్లగానుండి నీ పడుము నందగపడు రోమావళియను చిన్న వస్తువును చూచి యోచింపగా — నీ కుచముల మధ్యనున్న ఆకాశము ఆ కుచములు రెండును ఒకటినొకటి యొరయుటవలన ఆ ఒరపిడి కాగలేక నలిగి నల్లనై సన్నగా క్రిందికి నాభివరకు లక్కజారినట్లు జారినదిగా నున్నది.

అవ: శ్రీదేవి నాభిని వర్ణించుచున్నారు.

స్థిరో గంగావర్తః స్తనముకుళ రోమావళి లతా
కళావాలం కుణ్డం కుసుమ శర తేజో హుతభుజః।
రతేర్లీలాగారం కిమపి తవ నాభి గ్గిరిసుతే
బిలద్వారం సిద్ధే ర్గిరిశనయనానాం విజయతే॥ 78

తా. తల్లీ పార్వతీ! నీయొక్క నాభి చలనములేని గంగానది నీటిసుడి, పాలిండ్లనే పూ మొగ్గల కాధారమైన రోమరాజియను తీగయొక్క పాదు. మన్మథుని ప్రకాశమనెడు అగ్నికి హోమగుండము రతీదేవికి విహారగృహము. ఈశ్వరునియొక్క కనులయొక్క సిద్ధికి గుహాముఖము. ఏమని వర్ణించుటకు వీలుకానిదై చెన్నుమీఱు చున్నది.

అవ: శ్రీదేవి నడుమును వర్ణించుచున్నారు.

నిసర్గ క్షీణస్య స్తనతట భరేణ క్లమజుషో
నమన్మూర్తే ర్నారీతిలక శనకై స్త్రుట్యత ఇవ।
చిరం తే మధ్యస్య త్రుటితత తటినీతీర తరుణా
సమావస్థాస్థేమ్నో భవతు కుశలం శైలతనయే॥ 79

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! పార్వతీ! స్వభావముచేతనే కృశించినదియు కుచమండలము యొక్క భారముచేత బడలినదియు వంగిన ఆకారము కలదియు మెల్లగా తెగుచున్న దోయనునట్లున్నదియు. ఒడ్డు విరిగిన ఏటిగట్టున చెట్టుతోడ తుల్యమైన ఉనికియం డున్నదియునగు నిలుకడగల నీ నడుమునకు చిరకాలము కుశలము అగుగాక.

అవ: శ్రీదేవి నడుమునందున్న మూడు రేఖలను వర్ణించుచున్నారు.

కుచౌ సద్యస్స్విద్యత్తట ఘటిత కూర్పాస భిదురౌ
కషంతౌదోర్మూలే కనక కలశాభౌ కలయతా।
తవ త్రాతుం భంగాదలమితి వలగ్నం తనుభువా
త్రిధా నద్ధం దేవి త్రివళిలవలీ వల్లిభిరివ॥ 80

తా. హేదేవి! ఎప్పటికప్పుడే చెమటపోయుచున్న ప్రక్కలందు అంటుకొని యున్న రవికెను పిగుల్చుచున్నవియును, బాహుమూలముల సమీప ప్రదేశములను ఒరయుచున్నవియును బంగరు కలశములవలె నొప్పుచున్నవియును. అగు కుచములను నిర్మించుచున్న మన్మథుడు (ఈ స్తనభారమువలన) భంగము గలుగరాదని నడుమును కాపాడుటకు లవలియొక్క తీగచేత (ఇది దీని పుష్పములు తెల్లగా నుండును) మూడు విధములుగా కట్టబడెనాయన్నట్లు నీ పొట్టమీది మూడు ముడతలు తోచు చున్నవి.

అవ: శ్రీదేవియొక్క నితంబములను వర్ణించుచున్నారు.

గురుత్వం విస్తారం క్షితి ధరపతిః పార్వతి నిజా
న్నితమ్బా దాచ్ఛిద్యత్వయి హరణ రూపేణ నిదధే।
అత స్తే వి స్తీర్ణో గురురయమ శేషాం వసుమతీం
నితమ్బ ప్రాగ్భారః స్థగయతి లఘుత్వం నయతి చ॥ 81

తా. తల్లీ! పార్వతీ. నీ తండ్రి హిమవంతుడు తన నితంబ ప్రదేశమునుండి (చదియ) గురుత్వమును వైశాల్యమును తీసి నీయందు హరణముగా (వివాహ కాలమున తండ్రి కుమార్తెకిచ్చు కానుక) సమర్పించగా నీయొక్క పిఱుదులయొక్క అతిశయము గొప్పదియు వెడలుపైనదియునయి భూమినంతయు కప్పుచున్నది. భూమికి లఘుత్వమును పొందింపనున్నది.

Sri Vidya Bharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శ్రీదేవి ఊరువులను వర్ణించుచున్నారు.

కరీన్ద్రాణాం శుణ్డాన్ కనక కదలీ కాణ్డపటలీ
ముభాభ్యాం మూరుభ్యా ముభయమపి నిర్జిత్యభవతీ।
సువృత్తాభ్యాం పత్యుః ప్రణతి కఠినాభ్యాం గిరిసుతే
విధిజ్ఞే జానుభ్యాం విబుధ కరికుమ్భద్వయ మసి॥ 82

తా. విధిజ్ఞురాలవైన గిరిపుత్రీ! గజశ్రేష్ఠములయొక్క తుండములను, బంగరు అరటి స్తంభములయొక్క సముదాయములను యీ రెంటిని నీ రెండు ఊరువుల (తొడల) చేత జయించి, శోభనములయి వర్తులవలు కలిగినవియు భర్తయగు సదాశివునకు మ్రొక్కుటచేత కఠినములైనవియునగు మోకాళ్ళచేత దిగ్గజముల కుంభములను జంటనుకూడ జయించి ప్రకాశించుచున్నావు.

అవ: శ్రీదేవి పాదములను వర్ణించుచున్నారు.

పరాజేతుం రుద్రం ద్విగుణ శరగర్భౌ గిరిసుతే -
నిషంగౌ జంఘే తే విషమ విశిఖో బాఢమకృత।
యదగ్రే దృశ్యన్తే దశ శరఫలాః పాదయుగళీ
నఖాగ్రచ్ఛద్మాన సురమకుట శాణైకనికషాః॥ 83

తా. హే గిరిసుతే! పంచబాణుడైన మన్మథుడు రుద్రుని ఓడించుటకు తన అయిదు బాణములు చాలవని వాటిని పది బాణములు చేసికొననెంచి నీ పిక్కలనంబుల పొదులుగను, కాలివ్రేళ్ళను బాణములుగను, నఖాగ్రములను బాణముల కొనలందు పదునుపెట్టియుంచిన ఉక్కుముక్కలుగను చేసికొనెను (నమస్కరించుచున్న దేవతల కిరీటములందున్న మణులన్న ఒఱపిడిరాళ్ళ యందు నఖాగ్రములను ములుకులు పదును పెట్టబడినవి)

అవ: శ్రీదేవి చరణములను వర్ణించుచున్నారు.

శ్రుతీనాం మూర్ధానో దధతి తవయౌ శేఖరతయా
మమాప్యేతౌ మాతశ్శిరసి దయయా ధేహి చరణౌ।
యయోః పాద్యం పాథః పశుపతి జటాజూట తటినీ
యయోర్లాక్షా లక్ష్మీరరుణ హరి చూడామణి రుచిః॥ 84

తా. తల్లీ! వేదముల శిరస్సులు అలంకరించుకొన్న పుష్పములుగా ధరింపబడి
Sri Vidyabharathi Book Centre, Sringeri
నవియు, పశుపతి జటాజూట తటినీజలమును పాద ప్రక్షాళనమునకు ఉపయోగించు

CC-O. In Public Domain. Digitized by eGangotri

నవియు, ఎట్టివై హరికి శిరోభూషణమైన కౌస్తుభమణియొక్క కాంతులే లాక్షారస కాంతి కాగలవియునగు నీదుపాదములు నాయొక్క తలయందు దయతో ఉంచుము.

అవ: శ్రీదేవి పాదములకు నమస్కారము చెప్పుచున్నారు.

నమోవాకం బ్రూమో నయన రమణీయాయ పదయో
స్తవాస్మై ద్వన్ద్వాయ స్ఫుటరుచి రసాల క్తకవతే।
అసూయ త్యత్య న్తం యదభి హననాయ స్పృహయతే
పశూనా మీశానః ప్రమదవన కం కేళితరవే॥ 85

తా. తల్లీ! ఏ నీ పాదతాడనము కపేక్షించుచున్న ఉద్యానవన అశోకతరువును చూచి పశుపతియైన ఈశ్వరుడు అసూయపడు (ద్వేషించు) చున్నాడో (ప్రణయ కలహమున తాను మాత్రమే అనుభవించి దుర్లభమైన తాపు అచేతనమగు వృక్షమునకు లభించుచున్నందుల కసూయ) ఏ నీ పాదములు నయన రమణీయములై తడిలత్తుకతో ప్రకాశించుచున్న కాంతి గలిగినవై యున్నవో ఆ నీ పాదములయొక్క జంటకు నమస్కారమని చెప్పెదము.

అవ: శ్రీదేవి అందెల రవళిని వర్ణించుచున్నారు.

మృషా కృత్వాగోత్ర స్ఖలన మథ వైలక్ష్య నమితం
లలాటే భర్తారం చరణ కమలే తాడయతి తే।
చిరాద న్తశ్శల్యం దహనకృత మున్మూలితవతా
తులా కోటిక్వాణైః కిలికిలిత మీశాన రిపుణా॥ 86

తా. తల్లీ! పొరపాటున నీ సమీపమునందు సవతిపేరు చెప్పి పిమ్మట ఏమియు చేయుటకు తోచక వెలవెలబాటుచే లొంగిన భర్తను నీ చరణకమలముతో నుదుట తాడనము జరుపగా చాల కాలమునుండి లలాటాగ్నిచేత చేయబడిన హృదయ శల్యమును (వైరము) తీర్చుకొనిన మన్మథునిచేత మంజీర ధ్వని రూపముగా కిలకిలా రావములు సలుపబడెను.

అవ: శ్రీదేవి పాదకమలములను వర్ణించుచున్నారు.

హిమానీ హ న్తవ్యం హిమగిరి నివాసైక చతురౌ
నిశాయాం నిద్రాణం నిశి చరమభాగే చ విశదౌ।
పరం లక్ష్మీపాత్రం శ్రియమతి సృజంతౌ సమయినాం
సరోజం త్వత్పాదౌ జనని జయత శ్చిత్ర మిహ కిమ్॥ 87

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ! మంచు కొండయందుండుటలో నేర్పు గలవియును, రాత్రి యందును తెల్లవారు ఝామునను ప్రసన్నము లైనవియును సమయాచారులైన నీ భక్తులకు లక్ష్మిని కలిగించు నవియును అగు నీ పాదములు. మంచుచేత నశింప జేయ తగినదియు రాత్రియందు ముడుచుకొని పోవునదియు. కొంచెము లక్ష్మీదేవికి తగి నవియు నగు కమలములను జయించుచున్నవి. ఈ విషయమం దాశ్చర్యమేమి? ఏమియులేదు.

అవ: శ్రీదేవి మీ గాలుని వర్ణించుచున్నారు.

పదం తే కీర్తీనాం ప్రపద మపతం దేవి విపదాం
కథం నీతం సద్భిః కఠిన కమఠీ కర్పరతులాం
కథం వా పాణిభ్యా ముపయ మనకాలే పురభిదా
యదా దాయన్యస్తం దృషది దయామానేన మనసా॥ 88

తా. హేదేవి! కీర్తులకు స్థానమై ఆపదలను తొలగించు దేవి యొక్క మీ గాలును సత్కవులచేత కఠినమైన తాబేటి చిప్పతో ఎట్లు తుల్యముగా చెప్పబడినది? (ఎంత మాత్రమును సరికాదు) మఱియును దయగల ఈశ్వరుడు వివాహ సమయ మున రెండు చేతులతో పట్టుకొని సన్నె కంటియందు ఎట్లు ఉంచబడెను?

అవ: శ్రీదేవి పాద నఖములను వర్ణించుచున్నారు.

నఖైర్నాక స్త్రీణాం కరకమల సంకోచ శశిభి
స్తరూణాం దివ్యానాం హసత ఇవ తే చణ్డి చరణౌ।
ఫలాని స్వస్థేభ్యః కిసలయ కరాగ్రేణ దదతాం
దరిద్రేభ్యో భద్రాం శ్రియమనిశ మహ్నాయ దదతౌ॥ 89

తా. చండీనామ విరాజమాన వగునో తల్లీ: సకల సంపదలందు తులతూగు చున్న దేవతలకు మాత్రమే కోరికలను తీర్చు కల్పవృక్షములను-దరిద్రులకు తరుగు లేని సంపదల నెల్లప్పుడు శీఘ్రముగా నిచ్చుచున్న నీ పాదములు శచీదేవి మొదలగు దేవతా స్త్రీల కర పద్మములను ముకుళింపజేయు గోళ్ళను చంద్రులచేత పరిహాసము చేయుచున్నవో అన్నటుల నున్నవి.

దదానే దీనేభ్యః శ్రియమనిశ మాశాను సదృశీ
మమన్దం సౌందర్య ప్రకర మకరన్దం వికిరతి।
తవాస్మిన్ మన్దార స్తబక సుభగే యాతు చరణే
నిమజ్జన్మజ్జీవః కరణ చరణః షట్చరణతామ్॥ 90

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. తల్లీ దరిద్రులకు కోరికకు తగిన సంపదను ఎల్లప్పుడు ఇచ్చు నదియును అధికమైన సౌందర్య ప్రకర మకరందమును చిలుకుచున్నదియును కల్ప వృక్షము పూగుత్తివలె సుందరమైనదియు నగు నీ పాదమునందు ఇంద్రియములే పాదములుగా గల నేనను జీవుడు చక్కగా స్నానమొనర్చుచు భృంగత్వమును పొందునుగాక!

అవ: శ్రీదేవి కాలి అందెల రవళిని వర్ణించుచున్నారు.

పదన్యాస క్రీడా పరిచయ మివారబ్ధు మనసః
స్ఖలన్తస్తే ఖేలం భవన కలహంసా నజహతి।
అత స్తేషాం శిక్షాం సుభగమణి మంజీర రణిత
చ్ఛలా దాచక్షాణం చరణ కమలం చారు చరితే॥ 91

తా. చారు చరితవగు తల్లీ! నీ పెంపుడు హంసలు పదన్యాస క్రీడను అభ్యాసము చేయ దలచినవై తొట్రుపాటు నందుచును నీ యొక్క విలాసగమనము విడుచుటలేదు. (నీ గమనము అంచలను మించి యున్నదనుట) ఆకారణమువలన నీ పాదకమలము అతి రమ్యమైన మణులతో గూడిన యందెయొక్క మ్రోతలయొక్క వ్యాజమూలవలన ఆ పెంపుడు హంసలకు ఖేలన శిక్షను ఉపదేశించుచున్నదో యన్నటుల నున్నది.

అవ: ఇంతవరకు శ్రీదేవి మకుటాది పాదాంత వర్ణనముచేసి మరల శ్రీదేవి స్వరూపమును వర్ణించుచున్నారు.

గతా స్తే మఞ్చత్వం ద్రుహిణ హరిరుద్రేశ్వర భృతః
శివస్స్వచ్ఛచ్ఛాయా ఘటిత కపట ప్రచ్ఛదపటః।
త్వదీయానాం భాసాం ప్రతిఫలన రాగారుణతయా
శరీరీ శృంగారో రస ఇవ దృశాం దోగ్ధి కుతుకమ్॥ 92

తా. తల్లీ! బ్రహ్మ హరిరుద్ర ఈశ్వరులు అను భృత్యులు నీయొక్క మంచత్వమును పొందిరి. (వారు నలుగురు కామరూపులై నాల్గు మంచపు కోళ్ళయి నీ సామీప్యమందుండి నిన్ను సేవించుచున్నారు.) కప్పుకొను వస్త్రములాగున నున్న సదాశివ తత్త్వము తెల్లనికాంతులు కలదై శ్రీదేవియొక్క రక్త వర్ణకాంతులు వ్యాపింపగా (సదాశివ తత్త్వమున) నది శృంగార రసము రూపుదాల్చెనో యనులాగున నీ కన్నులకు ఆనందమును కలుగజేయుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

అవ: శ్రీదేవి అవయవ శక్తులను గురించి చెప్పుచున్నారు.

CC-O. In Public Domain. Digitized by eGangotri

అరాళా కేశేషు ప్రకృతి సరళా మందహసితే
శిరీషాభా చిత్తేదృషదుపలశోభా కుచతటే।
భృశం తన్వీమధ్యే పృథు రురసిజారోహ విషయే
జగత్త్రాతుం శమ్భోర్జయతి కరుణా కాచి దరుణా॥ 93

తా. తల్లీ! శంభునియొక్క అనిర్వాచ్యమైన అరాళాయనుశక్తి నీ కురుల యందు ప్రకాశించుచున్నది. చిరునవ్వునందు ప్రకృతి స్వభావముచేతనే సరళాయను శక్తి ప్రకాశించుచున్నది. చిత్తమునందు దిరిశెన పూవులాగున మహామృద్వియనగు శక్తి ప్రకాశించుచున్నది. స్తన ప్రదేశమునందు సన్నె కంటియొక్క శోభగల శక్తి ప్రకాశించుచున్నది. నడుమునందు తన్వియను శక్తి ప్రకాశించుచున్నది. కుచములందు స్థూలాశక్తి ప్రకాశించుచున్నవి. దేవి జగత్తును రక్షించుటకు అరుణాశక్తియు, కరుణా శక్తియు ప్రకాశించుచున్నవి.

(దేవికేశపాశము నొక్కు నొక్కులుగ నుండునని. దేవి సహజ సరళమైన మంద స్మితము గలదని, దేవి చిత్తము శిరీషకుసుమ పేశలమని దేవీ కుచతటము దృషదుపల విశాలమని దేవీ మధ్యమతి సూక్ష్మమని, కుచములు పిఱుదులు అతి స్థూలములని అర్థాంతరములు)

అవ: శ్రీదేవి భోగవైభవమును తెలుపుచున్నారు.

కళఙ్కః కస్తూరి రజనికరబిమ్బం జలమయం
కళాభిః కర్పూరై ర్మరకత కరణ్డం నిబిడితమ్
అత స్త్వద్భోగేన ప్రతిదినమిదం రిక్తకుహరం
విధిర్భూయో భూయో నిబిడయతి నూనం తవకృతే॥ 94

తా. తల్లీ! లోకములోని జనులు అజ్ఞానవశమున చంద్రుడని, కళంకమని, చంద్ర కిరణములని, చంద్రబింబమని చంద్రమండలమును చూచి తలంచెదరు. కాని అది సత్యముకాదు. నిజమేమనగా చంద్రమండలముగా దేనిని తలంచుచున్నారో అది మరకత మణులచే చేయబడి నీవు కస్తూరి మొదలగు వస్తువులుంచుకొను పెట్టె. కళంకముగా భావింపబడుచున్నది నీవుపయోగించు కస్తూరి. దేనిని చంద్రుడనుకొను చున్నారో అది నీవు జలకమాడు పన్నీరు నింపిన కుప్పె. చంద్రకళలని భావింపబడు చున్నవి పచ్చ కప్పురపు పలుకులు. ఈ వస్తువులు నీవు వాడుకొనుచుండుటచే దిన దినము తరిగిపోవుచుండగా నీదు సేవకుడగు బ్రహ్మ మఱల నాయా వస్తువులను నింపుచుండును. (ఇట్లు కాకపోయిన తగ్గుట హెచ్చుట ఎట్లుండునని)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ: శ్రీదేవి ద్వారపాలకులను గురించి చెప్పుచున్నారు.

పురారాతే రన్తః పురమసి తత స్త్వచ్చరణయో
స్సపర్యా మర్యాదా తరళకరణానా మసులభా।
తథా హ్యేతే నీతాశ్శత మఖముఖాః సిద్ధిమతులాం
తవ ద్వారోపా న్త స్థితిభి రణి మాద్యాభిరమరాః॥ 95

తా. తల్లి! నీ వీశ్వరుని పట్టమహిషివి. అందువలన నీ చరణ సపర్యామర్యాద చంచల చిత్తులకు దుర్లభమైనది. ఇంద్రుడు మొదలుగా గల దేవతలు నీయొక్క ద్వారముల చెంత అణిమాద్యష్ట సిద్ధులతోపాటు కావలికాయుచున్నారు. (చంచల చిత్తులుకాని సమయాచారులకే సుధాసింధువు మధ్యనుండు శ్రీదేవి పాదాంబుజ సేవ లభ్యము. ఇంద్రాదులకైన కాదు).

అవ: శ్రీదేవి పాతివ్రత్య మహిమను చెప్పుచున్నారు.

కళత్రం వైధాత్రం కతికతి భజన్తేనకవయః
శ్రియోదేవ్యాః కోవా న భవతి పతిః కైరపి ధనైః।
మహాదేవం హిత్వా తవ సతి సతీనా మచరమే
కుచాభ్యా మాసంగః కురవకతరోరప్య సులభః॥ 96

తా. పతివ్రతవగునో తల్లీ! సరస్వతీదేవిని ఎందరెందరు కవులు పొందుటలేదు? కొంతకొంత ధనము సంపాదించి ఎందరెందరు లక్ష్మీపతులగుటలేదు? పతివ్రతలలో అగ్రగణ్యురాలవగునో తల్లీ! నీ యుద్యానమున కురవక వృక్షమునకు దోహదము చేయవలసి వచ్చినప్పుడు కూడ నీ భర్తయగు సదాశివునితోగూడియే ఆ వృక్షము నాలింగనము చేసికొనెదవు. (కురవక వృక్షమునకు దోహదక్రియ భర్తతోగూడి వృక్షము నాలింగనము చేసికొనుట). శ్రీదేవి పాతివ్రత్యము అవాఙ్మానస గోచరమని భావము.

అవ: శ్రీదేవి సర్వశక్తి స్వరూపిణియని చెప్పుచున్నారు.

గిరామాహుర్దేవీం ద్రుహిణ గృహిణీ మాగమవిదో
హరేః పత్నీం పద్మాం హరసహచరీమద్రి తనయామ్।
తురీయా కాపి త్వం దురధిగ మనిస్సీమ మహిమా
మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మ మహిషి॥ 97

తా. పరబ్రహ్మ మహిషివగు తల్లీ! ఆగమవిదులు నిన్నే బ్రహ్మభార్యవగు సరస్వతీదేవిగను, నిన్నే విష్ణువు భార్యయగు లక్ష్మీదేవిగాను నిన్నే హరుని సహచరి యగు పార్వతీదేవిగాను చెప్పుచున్నారు. నీవు యీ ముగురు దేవులకంటె నాల్గవది యును అనిర్వాచ్యయును తెలియ శక్యమైన అపారమైన మహిమ కలది

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యును అగు శుద్ధి విద్యాంతర్గమైన మాయాతత్త్వమై ప్రపంచమును భ్రమింప జేయుచున్నావు.

అవ: శ్రీదేవి పాద జలమహిమను చెప్పుచున్నారు.

కదా కాలే మాతః కథయ కలితాలక్తక రసం
పిబేయం విద్యార్థీ తవ చరణ నిర్ణేజన జలమ్।
ప్రకృత్యా మూకా నామపి చ కవితా కారణతయా
కదాధత్తే వాణీముఖ కమల తాంబూల రసతామ్॥ 98

తా. తల్లీ! లక్షరసముతో కలిసిన నీ పాదోదకమును విద్యలను కోరునట్టి నేను ఏ కాలమునందు పుచ్చుకొనగల్గుదునో చెప్పుము! ఆపాదోదకము స్వభావముగానే చెవిటివారికి మూగవారికి కూడా కవనమునకు హేతువగుటచేత వాణీ ముఖకమల తాంబూల సారస్యము నెప్పుడు స్వీకరించునో?

అవ: షట్కమల భేద సిద్ధాంతమును నిరూపించుచున్నారు.

సరస్వత్యా లక్ష్మ్యా విధి హరిసపత్నో విహరతే
రతేః పాతివ్రత్యం శిథిలయతి రమ్యేణ వపుషా
చిరంజీవన్నేవ క్షపిత పశుపాశ వ్యతికరః
పరానన్దాభిఖ్యం రసయతి రసం త్వద్భజనవాన్॥ 99

తల్లీ! నీ భక్తుడు బ్రహ్మతో హరితో శత్రువగుచు సరస్వతీ లక్ష్మలతో విహరించుచున్నాడు (విద్యావంతుడు, ధనవంతుడు) అతి సుందరమైన దేహముచేత రతీదేవి యొక్క పాతివ్రత్యమును పోగొట్టుచున్నాడు. (అనగా మహా సుందరుడగుచున్నాడని భావము) నశించిన జీవ విద్యయొక్క సంబంధముకలవాడై నిత్యజీవనుడగు పరమానందరూపమైన జ్యోతీరూపమైన సుఖమును అనుభవించుచున్నాడు. (దేవీభక్తుడనగా సమయాచారి)

అవ: స్తుతిని ముగించుచున్నారు.

ప్రదీప జ్వాలాభిర్దివసకర నీరాజన విధి
స్సుధా సూతేశ్చంద్రోపల జలలవైరర్ఘ్య రచనా।
స్వకీయై రమ్భోభిస్సలిలనిధి సౌహిత్యకరణం
త్వదీయాభిర్వాగ్భిస్తవ జనని వాచాం స్తుతిరియమ్॥ 100

తా. వాక్ప్రపంచమునకు తల్లివగునో దేవీ! నీ స్వరూపములైన వాక్కులచేత నీ స్తోత్రమును చేయుట తనివియగు దివ్వెటీల యొక్క జ్వాలలచేత సూర్యునికి నీరాజన మిచ్చుట వంటిది. తన సంబంధమైన చంద్రకాంత మణులయొక్క పిటిచుక్కలచేత చంద్రు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నకు అర్ఘ్యమిచ్చుట వంటిది. తన సంబంధమైన జలముచేత సముద్రుని దప్పితీర్చుట వంటిది. (నిన్ను స్తుతించు శక్తిగల వారెవ్వరును లేరని నీవు పరాదేవతవని భావము.

సౌందర్యలహరీ సంపూర్ణమ్.

శ్రీః

శివ భుజంగ ప్రయాత స్తోత్రమ్

గలద్దానగండం మిలద్భృంగషండం
చలచ్చారు శుండం జగత్త్రాణ శౌండమ్
లసద్దంత కాండం విపద్భంగ చండం
శివప్రేమ పిండం భజే వక్రతుండమ్॥ 1

తా. దవుడలనుండి కారు మదజలముపై తిరుగు తుమ్మెదలు గలిగినట్టియు, చలించు తొండము గలిగినట్టియు. ప్రకాశించు దంతము కలిగినట్టియు, జగత్తునకు ప్రాణమైనట్టియు, ఆపదలను నశింపజేయునట్టియు, శివునికి ప్రేమాస్పదమయినట్టియు, వక్రతుండుని సేవింతును.

అనాద్యంతమాద్యం పరం తత్త్వమర్థం
చిదాకారమేకం తురీయం త్వమేయమ్
హరి బ్రహ్మమృగ్యం పరబ్రహ్మరూపం
మనోవాగతీతం మహః శైవమీడే॥ 2

తా. ఆద్యంత శూన్యమై, ఆద్యమగు పరతత్త్వమై, చిత్స్వరూపమై, ఏకమై, తురీయమై అమేయమై, హరిబ్రహ్మలకు మృగ్యమై, వాగతీతమైన పరబ్రహ్మమైన శివుని స్తుతించెదను.

స్వశక్త్యాది శక్త్యంత సింహాసనస్థం
మనోహారి సర్వాంగ రత్నాది భూషమ్।
జటాహీంద్ర గంగాస్థి శశ్యర్కమౌళిం
పరం శక్తిమిత్రం నమః పంచవక్త్రం॥ 3

తా. స్వశక్త్యాదిశక్త్యంత సింహాసనస్థుడును, సర్వాంగములందును మనోహరములగు భూషణములను ధరించినవాడును, మౌళిపై జడలు, సర్పము, గంగ,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పునుక, చంద్ర స్ఫటికములు ధరించినవాడును, పరముడును శక్తి మిత్రుడునగు పంచముఖునకు నమస్కారములు.

శివేశాన తత్పూరుషా ఘోరవామాదిభి
ర్బ్రహ్మభిః హృన్ముఖైః షడ్భిరంగైః।
అనౌపమ్య షట్త్రింశతం తత్త్వవిద్యా
మతీతం పరం త్వాం కథం వేత్తి కోవా॥ 4

తా. శివ-ఈశాన-తత్పురుష-అఘోర-వామాది నామములతో బ్రహ్మలచే హృదయాది షడంగములచేతను అవేద్యుడవును, సాటిలేని వాడవును. షట్త్రింశద్విద్యలకును అతీతుడవును, పరుడవును అగు నిన్ను ఎవ్వడైనను నెట్లు తెలిసికొనగలడు?

ప్రవాల ప్రవాహ ప్రభాశోణ మర్ధం
మరుత్వన్మణి శ్రీమహః శ్యామమర్ధమ్।
గుణస్యూత మేత దద్వపుశ్శైవ మంతః
స్మరామి స్మరాపత్తి సంపత్తి హేతుమ్॥ 5

తా. సగము భాగము లేచిగుళ్ళ కాంతివలె ఎర్రనిది. మిగిలిన సగము భాగము నీలమణి శ్యామలము. గుణ స్యూతమును మన్మథుని కాపత్తు కల్గించినదియునగు నా భాగద్వయ సహిత (అర్ధనారి) రూపమును స్మరింతును.

స్వసేవా సమాయాత దేవా సురేంద్రా
నమన్మౌళి మందార మాలాభిషిక్తమ్।
నమస్యామి శంభో పదాంభోరుహం తే
భవాంభోధిపోతం భవానీ విభావ్యమ్॥ 6

తా. ఓ శంభూ! నిన్ను సేవింపవచ్చిన దేవాసుర ప్రభువులు నమస్కరించునపుడు వారి మౌళిమందారములు నీపాద సరోజమును పూజించును. సంసార సముద్రమును తరింపజేయు నావయు, భవానీ భావ్యమునగు ఆ నీపాద సరోజమునకు నమస్కరింతును.

జగన్నాథ మన్నాథ గౌరీ సనాథ
ప్రసన్నాను కంపిన్వి పన్నార్తి హారిన్।
మహః స్తోమమూర్తే నమస్తైక బంధో
నమస్తే నమస్తే పునస్తే నమోఽస్తు॥ 7

Sri Vidyabharathi Book Centre, Sringeri

తా. ఓ జగత్ప్రభూ! నా యేలికా! గౌరీనాథా! ప్రపన్నులయెడ దయకల దేవా!

CC-O. In Public Domain. Digitized by eGangotri

విపన్నుల బాధ తొలగించు వాడా! తేజోమూర్తీ! సర్వలోకబంధూ! నీకు పెక్కు నమస్కారములు.

మహాదేవ దేవేశ దేవాదిదేవ స్మరారే
పురారే యమారే హరేతి।
బ్రువాణః స్మరిష్యామి భక్త్యా భవంతం
తతో మే దయా శీలదేవ ప్రసీద॥ 8

తా. ఓ మహాదేవా! దేవేశా! దేవాది దేవా! మన్మథ విరోధీ! పురారీ యమ విరోధీ! హరా! అని పలుకుచు, భక్తితో నిన్ను స్మరింతును. దయా శీలుడవగు దేవా! నన్ను అనుగ్రహింపుము.

విరూపాక్ష విశ్వేశ విద్యాదిదేవ
త్రయీమూల శంభో శివ త్ర్యంబక త్వం।
ప్రసీద స్మర త్రాహి పశ్యావ ముక్త్యై
క్షమం ప్రాప్నుహి త్ర్యక్షమాం రక్ష మోదాత్॥ 9

తా. విరూపాక్షా! విశ్వేశా! విద్యలకు ప్రభూ! వేదమూలా! శంభూ! శివా! త్య్రంబకా! నీ వనుగ్రహించి, కాపాడుము మమ్ము తలచి చూడుము. మమ్ము పొందుము అని వేడుచు పసుపు నీపై చల్లుదుము.

తదన్యః శరణ్యః ప్రపన్నస్య నేతి
ప్రసీద స్మరన్నేవ హన్యాస్తు దైన్యమ్।
నచేత్తే భవేద్భక్త వాత్సల్యహాని
స్తతో మే దయాళో దయాం సన్నిధేహి॥ 10

తా. ప్రపన్నునకు నీకంటె వేరుదిక్కు లేదు. అనుగ్రహింపుము. నిన్ను స్మరించినంతనే దైన్యమును పోగొట్టుదువు. లేనిచో నీ భక్త వాత్సల్యమునకు హాని కలుగును. అందువలన ఓ దయాళూ! నాయెడ దయ చూపుము.

అయం దానకాల స్త్వహం దానపాత్రం
భవన్నాథ దాతా త్వదన్యం నయాచే।
భవద్భక్తి మేవ స్థిరాం దేహి మహ్యాం
కృపాశీల శంభో కృతార్థోఽస్మి తస్మాత్। 11

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. కృపాశీలుడవగు శంభూ! ఇది దానమునకు తగిన కాలము. నీవు దాతవు, నేను ప్రతిగృహీతను. నీకంటె వేరు దిక్కులేదు. నీయందలి భక్తిని నాకనుగ్రహింపుము. నేను కృతార్థుడనగుదును.

పశుం వేత్సి చేన్మాం త్వమేవాధి
రూఢః కలంకీతివా మూర్ధ్నిధత్సే తమేవ।
ద్విజిహ్వః పునః సోఽపి తే కంఠభూషా
త్వదంగీ కృతాః శర్వ సర్వేఽపి ధన్యాః॥ 12

తా. కామారీ! శర్వా! నేను పశువునైనచో నీవు దాని నధిరోహించు పశుపతివి. నేను కళంకినైన శిరస్సున ధరింతువు? ద్విజిహ్వునైన (సర్పమునే) నీవు కంఠాభరణముగా గ్రహించితివి. నీవు స్వీకరించిన అందరును ధన్యులేయగుచున్నారు.

నశక్నోమి కర్తుం పరద్రోహ లేశం
కథం ప్రీయసేత్వం న జానే గిరీశ।
తథాహి ప్రసన్నోఽసి కస్యాపి కాంతాసుత
ద్రోహిణో వా పితృద్రోహిణో వా॥ 13

తా. ఓ గిరీశా! నీవు కాంతాసుతులకును, తండ్రికిని ద్రోహము చేసిన వారియెడలను అనుగ్రహము చూపుచున్నావు. ఎవ్వరికిని ద్రోహము చేయని నాపై ఎట్లు ప్రేమ చూపెదవో తెలియలేకున్నాను. (శివనాయనర్ల కథ సూచనలు)

స్తుతిం ధ్యానమర్చాం యథావద్విధాతుం
భజన్నప్యజానన్మహేశావలంబే।
త్రసంతం సుతం త్రాతుమగ్రే మృకండోర్యమ
ప్రాణ నిర్వాపణం త్వత్పదాబ్జమ్॥ 14

తా. ఓ మహేశా! నిన్ను సేవించుచున్నను నీ స్తుతికి, ధ్యానమును, పూజను తెలిసికొనలేకున్నాను. భయపడుచున్న మార్కండేయుని ప్రాణము రక్షించుటకై యమునికిని ప్రాణభీతిని కల్గించిన నీ పాదపద్మమును సేవింతును.

శిరోదృష్టి హృద్రోగ శూలప్రమేహ
జ్వరార్శోజరాయక్ష్మహిక్కావిషార్తాన్
త్వమాద్యో భిషగ్భేషజం భస్మ శంభో
త్వముల్లాఘయాస్మాన్వపుర్లాఘవాయ॥ 15

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ శంభూ! శిరస్సు, దృష్టి, హృదయము, మొదలగువాని రోగములకు శూల, ప్రమేహ రోగములకు, జ్వరము, మూలవ్యాధి, క్షయ, ముదిమ, ఎక్కిళ్ళు, విషజ్వరములకు నీవే ఆద్యుడవైన వైద్యుడవు. భస్మమే మందు. మా శరీర లాఘవమునకు మమ్ము గమనింపుము.

దరిద్రోఽస్మ్యభద్రోఽస్మి భగ్నోఽస్మి దూయే
విషణ్ణోఽస్మి సన్నోఽస్మి ఖిన్నోఽస్మి చాహమ్।
భవాన్ప్రాణినా మన్తరాత్మాసి శమ్భో మమాధిం
న వేత్సి ప్రభో రక్షమాం త్వమ్ 16

తా. నేను దరిద్రుడను, భగ్నుడను, మాయవలన దుఃఖితుడను. ఖిన్నుడను. నీవు ప్రాణుల అంతరాత్మవు. ఓ శంభూ! ప్రభూ? నా బాధలు పోగొట్టి నన్ను రక్షింపుము.

త్వదక్ష్ణోః కటాక్షః పతేత్త్ర్యక్ష యత్ర
క్షణం క్ష్మాచ లక్ష్మీః స్వయం తం వృణాతే।
కిరీట స్ఫురచ్చామర చ్ఛత్రమాలా కలాచీ
గజక్షౌమ భూషా విశేషైః॥ 17

తా. ఓ త్రినేత్రా! నీకటాక్షవీక్షణము క్షణకాల మెవ్వనిపై పడునో వానిని కిరీటచ్ఛత్రచామర మాలాకలాచీభూషణాదులతో భూలక్ష్ములు (రాజ్యము, ఐశ్వర్యము) స్వయముగనే వరింతురు.

భవాన్యై భవాయాపి మాత్రే చ పిత్రే
మృడాన్యై మృడాయాప్యఘఘ్న్యై మఖఘ్నే।
శివాఙ్గ్యై శివాఙ్గాయ కుర్మః శివాయై
శివాయామ్బికాయై నమస్త్ర్యమ్బకాయ॥ 18

తా. భవానీభవులకు, మాతాపితలకు, మృడానీమృడులకు, అఘఘ్నిమఖఘ్నులకు, శివాంగి శివాంగులకు, శివాశివులకు, అంబికాత్ర్యంబకులకు-పార్వతీ పరమేశ్వరులకు నమస్కరింతుము.

భవద్గౌరవం మల్లఘుత్వం విదిత్వా
ప్రభోరక్ష కారుణ్య దృష్ట్యానుగం మామ్।
శివాత్మాను భావస్తుతా వక్షమోఽహం
స్వశక్త్యాకృతం మేఽపరాధం క్షమస్వ॥ 19

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ ప్రభూ! నీ గొప్పతనము, నా హీనత్వము గుర్తించి నన్ను రక్షింపుము. నన్ను కారుణ్యదృష్టితో చూడుము. శివాత్మానుభవమును కలిగింపుము - నా యపరాధమును క్షమింపుము.

యదాకర్ణ రంధ్రం వ్రజేత్కాల వాహ.
ద్విషత్కంఠ ఘంటా ఘణాత్కారనాదః
వృషాధీశ మారుహ్య దేవౌప వాహ్యాం
తదావత్స మా భీరితి ప్రీణయ త్వమ్॥ 20

తా. శంభూ! యముని వాహనమగు దున్నయొక్క మెడలోని గంటల భయంకర ధ్వని చెవులలో పడినపుడు దైవోపవాహ్యమగు నందివాహన మెక్కి వచ్చి 'వత్సా! భయపడకుము' అని నన్ను సంతోషపరచుము.

యదా దారుణా భాషణా భీషణా మే
భవిష్యన్త్యుపాన్తే కృతాన్తస్య దూతాః।
తదా మన్మనస్త్వత్పదామ్భోరుహస్థం
కథం నిశ్చలం స్యాన్నమస్తేఽస్తు శంభో॥ 21

తా. ఓ శంభూ! దారుణముగను, భయంకరముగను యముని భటులు మాటలాడుచు నావద్దకు వచ్చినపుడు నా మనస్సు నీ పాదపద్మములపైనే నిశ్చలముగా నిలిచియుండును. నీ కిదే నమస్కారము.

యదా దుర్నివార వ్యథోఽహం శయానో
లుఠన్నిశ్శ్వసన్నిస్సృతా వ్యక్తవాణిః।
తదా జహ్నుకన్యా జలాలంకృతం తే
జటామణ్డలం మన్మనో మన్దిరం స్యాత్॥ 22

తా. తీరని వ్యాధితో బాధపడుచు పరుండి నోట మాటరాక నిట్టూర్చుచున్నపుడు గంగాజలముతో కూడిన నీ జటాకలాపమే నా మనస్సులో మెలగుచుండును.

యదాపుత్ర మిత్రాదయో మృత్యుకాలే
రుదన్తస్య హా కీదృశీయం దశేతి।
తదా దేవ దేవేశ గౌరీశ శమ్భో నమస్తే
శివాయేత్యజస్రం బ్రవాణి॥ 23

తా. దేవ! దేవదేవేశా! శంభో! మృత్యుసమయమున పుత్రమిత్రాదులు చేరి 'అయ్యో! ఎట్టి దశ సంభవించినది?' అని విచారించునపుడు 'నమశ్శివాయ' అనియే ఎడతెగక పలుకుదును.
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదా పశ్యతాం మామసౌ వేత్తి నాస్మానయం
శ్వాస ఏవేతి వాచో భవేయుః।
తదా భూతి భూషం భుజంగావనద్ధం
పురారే భవన్తం స్ఫుటం భావయేయమ్॥ 24

తా. 'వీనికి కొనయూపిరియేయున్నది. మనలను వీడు గుర్తింపలేడు' అను మాటలు చూచువా రనుకొను మరణకాలమున, భూతిపూసికొని, సర్పములను ధరించిన శివునే ధ్యానింతును.

యదా యాతనా దేహ సన్దేహ వాహీ
భవేదాత్మ దేహే న మోహో మహాన్మే।
తదాకాశ శీతాంశు సంకాశ మీశ
స్మరారే వపుస్తే నమస్తే స్మరాణి॥ 25

తా. ఓ ఈశ్వరా! నా యాతనా దేహము నశించుకాలమున దేహికి అజ్ఞానము నశింపగా నేను రెల్లు పూవువలె చంద్రునివలె తెల్లనైన దేహముగల నీ రూపమునే స్మరింతును.

యదా పారమచ్ఛాయ మస్థాన
మద్భిర్జనై ర్వా విహీనం గమిష్యామి మార్గమ్।
తదా తం నిరున్ధన్ కృతాన్తస్య మార్గం
మహాదేవ మహ్యాం మనోజ్ఞం ప్రయచ్ఛ॥ 26

తా. దేవా! యమలోక మార్గము హద్దు లేనిది. నీడ, నీరు, తోడిజనులు లేనిది. అట్టి మార్గమున పోవు నన్ను ఆ మార్గమునుండి మళ్ళించి, ఓ మహాదేవా! నన్ను మనోజ్ఞాన మార్గమున ప్రవేశ పెట్టుము.

యదా రౌరవాది స్మరన్నేవ భీత్యా
వ్రజామ్యత్ర మోహం మహాదేవ ఘోరమ్।
తదా మా మహోనాథ కస్తారయిష్య
త్యనాథం పరాధీన మర్ధేన్దు మౌళే॥ 27

తా. చంద్రార్ధశేఖరా! మహాదేవ! రౌరవాది నరకముల పేరు స్మరించిననే భయమువలన మూర్ఛవచ్చుచున్నది. దేవా! అనాథుడను, పరాధీనుడను అగు నన్ను నరకమునుండి తరింపజేయుము.

యదాఽశ్వేత పత్రాయ తాలంఘ్య శక్తేః
కృతాన్తాద్భయం భక్తవాత్సల్య భావాత్।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తదా పాహిమాం పార్వతీవల్లభాన్యం
న పశ్యామి పాతారమే తాదృశం మే॥ 28

తా. యముని గొప్ప శస్త్రములవలన భయము కలుగునపుడు, ఓ దేవా! భక్తుల యెడ వాత్సల్యముచూపెడి నీవు నన్ను రక్షింపుము నీకంటె వేరే రక్షకుడు నాకు లేడు.

ఇదానీ మిదానీం మృతిర్మే భవిత్రీ
త్యహోస న్తతం చిన్తయా పీడితోఽస్మి।
కథం నామ మా భూన్మృతౌ భీతిరేషా
నమస్తే గతీనాం గతే నీలకంఠ॥ 29

తా. 'ఇప్పుడే నాకు మరణము సంభవించును.' అనుచు ఎల్లప్పుడు విచారముతో బాధపడుచునే యుందును. అట్టి భయములేకుండ చేయుము. గతులకు గతియైన నీలకంఠా! నీకు నమస్కారము.

అమర్యాద మేవాహమాబాల వృద్ధం
హరన్తం కృతాన్తం సమీక్ష్యాస్మి భీతః।
మృతౌ తావకాంఘ్ర్యబ్జ దివ్య ప్రసాదాద్భవానీ
పతే నిర్భయోఽహంభవాని॥ 30

తా. అవధిలేక బాలరనుండి వృద్ధులవరకు అందరిని నశింపజేయు యముని చూచి మిగుల భయపడుచున్నాను. ఓ భవానీ పతీ! మరణ సమయమున నీ పాదపద్మ ప్రసాదమున నిర్భయుడను కాగలను.

జరాజన్మ గర్భాధి వాసాది దుఃఖాన్య
సహ్యాని జహ్యాం జగన్నాథ దేవ।
భవన్తం వినా మే గతిర్నైవ శంభో
దయాళోన జాగర్తి కిం వా దయా తే॥ 31

తా. జగత్ప్రభూ! దేవా! జరా జన్మ గర్భ వాసాదులగు సహింపరాని దుఃఖములను పోగొట్టుకొనుటకు నీవు తప్ప వేరేగతి లేదు. దయానిధీ! శంభో! నీకు నాపై దయరాదా?

శివాయేతి శబ్దో నమః పూర్వ ఏషస్మరన్ముక్తి
కృన్మృత్యుహా తత్త్వవాచీ।
మహేశాన మాగాన్మనసో వచస్సః
సదా మహ్యమేతత్ప్రదానం ప్రయచ్ఛ॥ 32

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. 'నమః శివాయ' అనునది మృత్యు నాశకము, తత్త్వ వాచి. దానిని స్మరించిన ముక్తి కలుగును. ఓ మహేశా! నా మనస్సునుండి ఆ మంత్రము వెడలి పోకుండునట్లు అనుగ్రహింపుము.

త్వామ ప్యమ్బమాం పశ్యశీతాంశు
మౌళి ప్రియే భేషజం త్వం భవవ్యాధి శాంతౌ।
బహుక్లేశ భాజం పదాంభోజ పోతే
భవాబ్ధౌ నిమగ్నం నయస్వాద్య పారమ్॥ 33

తా. శివుని దేవివగు పార్వతీ! తల్లీ! సంసార వ్యాధిని పోగొట్టుటకు నీవే తగిన యౌషధమవు. బహుకష్టములకు నిలయమైన సంసార సముద్రమున మునిగిన నన్ను నావవయి తరింపజేయుము

అనుద్యల్లలాటాక్షి వహ్ని ప్రరోహైరవామ
స్ఫురచ్చారు వామోరు శోభైః।
అనంగ భ్రమద్భోగి భూషా విశేషైర
చన్ద్రార్ధ చూడైరలం దైవతైర్నః॥ 34

తా. లలాటమున అగ్ని నేత్రకాంతులు, వామభాగముగా చక్కని భార్యయు, శరీరముపయి సర్పభూషణము, మౌళిపయి చంద్రుడు లేనట్టి ఇతర దేవతల వలన ప్రయోజనమేమి?

అకంఠే కలంకా దనంగే భుజంగా
దపాణౌ కపాలాదఫాలేఽనలాక్షాత్।
అమౌళౌ శశాంకాదవామే కలత్రాదహం
దేవమన్యం నమన్యే నమన్యే॥ 35

తా. కంఠమున (నీల) కళంకము, శరీరమున సర్పభూష, చేతియందు కపాలము, నుదుట అగ్నిరూప నేత్రము, శిరస్సున చంద్రుడు, వామభాగమున భార్య లేని దేవుని వేరొకనిని తలంపనే తలంపను.

మహాదేవ శంభో గిరీశ త్రిశూలిం
స్త్వయీదం సమస్తం విభాతీతి యస్మాత్।
శివాదన్యథా దైవతం నాభిజానే
శివోఽహం శివోఽహం శివోఽహం॥ 36

తా. ఓ మహాదేవా! శివా! ప్రపంచమంతయు నీ
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యందే ప్రకాశించుచున్నది. ఈ శివునికంటె వేరు దైవము నెరుగును. ఆ శివుడను ముమ్మాటికిని నేనే.

యతోఽజాయ తేదం ప్రపఞ్చం విచిత్రం
స్థితం యాతి యస్మిన్యదే వాన్తమన్తే।
సకర్మాది హీనః స్వయం జ్యోతిరాత్మా
శివోఽహం శివోఽహం శివోఽహమ్॥ 37

తా. ఎవనివలన ఈ విచిత్ర ప్రపంచము పుట్టి స్థితినిపొంది, ఎవనియందు లీనమగుచున్నదో, కర్మాదిహీనుడు, స్వయంజ్యోతియు, ఆత్మయునగు ఆ శివుడను ముమ్మాటికిని నేనే.

కిరీటే నిశేశో లలాటే హుతాశో భుజే
భోగిరాజోగలే కాళిమాచ।
తనౌ కామినీయస్య తత్తుల్య దేవం
నజానే నజానే నజానే నజానే॥ 38

తా. కిరీటమున చంద్రుడు, లలాటమున అగ్ని, భుజముపై నాగరాజు, కంఠమున నలుపు, శరీరమున యువతి ఉన్న దేవునితో—శివునితో సమానమైన దేవుని నే నెరుగనే యెరుగను.

అనేన స్తవేనా దరాదమ్బి కేశం పరాం
భక్తిమాసాద్యయం యేనమన్తి।
మృతౌ నిర్భయాస్తే జనాస్తం భజన్తే
హృదమ్భోజ మధ్యే సదాసీన మీశమ్. 39

తా. ఏ జనులాదరముతోను, భక్తితోను శివుని నమస్కరించుచు ఈ స్తవమును పఠింతురో, హృదయ పద్మమున పరమశివుడున్న అట్టివారికి మృత్యుభయములేదు.

భుజంగ ప్రియాకల్ప శమ్భో మయైవం
భుజంగ ప్రియాతేన వృత్తేనక్లృప్తమ్।
నరస్తోత్రమే తత్పఠిత్వోరు భక్త్యా
సుపుత్రాయురారోగ్య మైశ్వర్యమేతి॥ 40

తా. భుజంగభూషణుడవగు శంభూ! భుజంగప్రయాత వృత్తమున నేనీ స్తుతిని రచించితిని. భక్తితో దీనిని పఠించినవారి కాయురారోగ్యైశ్వర్యములు కల్గును.

శ్రీ శివభుజంగ ప్రయాతస్తోత్రమ్ సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ జగద్గురు పరంపరా స్తోత్రమ్

శుద్ధస్ఫటిక సంకాశం శుద్ధవిద్యాప్రదాయకమ్
శుద్ధం పూర్ణం చిదానందం సదాశివ మహం శ్రయే. 1

తా. శుద్ధస్ఫటిక సంకాశమై శుద్ధవిద్యా ప్రదాయకమై శుద్ధమైపూర్ణమై చిదానందమైన సదాశివుని నేను సేవించుచున్నాను.

సీమాతీత మనాద్యంతం నామోచ్చారణ భేషజమ్
కామితాశేష ఫలదం శ్రీమద్విష్ణు మహం శ్రయే. 2

తా. సీమాతీతమై, అనాద్యంతమై, తన నామమును ఉచ్చరించినంతమాత్రమున నే సంసారబాధారోగమును ఔషధముగా నివారించువాడై కోరిన వరములను అశేషముగా నిచ్చు శ్రీమహావిష్ణువును నేను సేవించుచున్నాను.

యోగిహృత్పద్మనిలయం నతజీవహితేరతమ్
శ్రుతీనాం జన్మభూమిం త్వాం చతుర్ముఖ మహం శ్రయే. 3

తా. యోగి హృత్పద్మములందుండువాడును, తన్ను సేవించువారికి హితము చేయువాడును, శ్రుతులకు జన్మభూతమైనవాడును అగు చతుర్ముఖ బ్రహ్మను నేను సేవించుచున్నాను.

ప్రసమాహితమత్యంతం ప్రథిమామిత తేజసమ్
వశీకృత పరానందం వసిష్ఠం గురు మాశ్రయే. 4

తా. అత్యంత ప్రసమాహితుడై ప్రథిమామిత తేజస్వియై పరానందమును వశము చేసికొన్న గురుమూర్తులైన వశిష్ఠులను ఆశ్రయించుచున్నాను.

శుక్తౌరూప్యమివాభాతి యద్రూపం మయి కల్పితమ్
శక్త్యా పరిహృతం యేన శక్తింతం గురుమాశ్రయే. 5

తా. ముత్తెపుచిప్పను వెండి వస్తువుగా నేను కల్పించుకున్న భ్రాంతిని శక్తితో పరిహరించిన గురుమూర్తులైన శక్తిని ఆశ్రయించుచున్నాను.

కరణాతీత చిద్రూపం పరిపూర్ణ పరాయణమ్
పరమానంద సంతుష్టం పరాశర మహంస్రయే. 6

తా. ఇంద్రియాతీత చిద్రూపులు, పరిపూర్ణులు, పరాయణులు, పరమానంద సంతుష్టులు నగు పరాశరుని నేను సేవించుచున్నాను.

వేదవ్యాసం స్వాత్మరూపం సత్యసంధం పరాయణమ్
Sri Vidyabharathi Book Centre, Sringeri
శాంతం జితేంద్రియ క్రోధం సశిష్యం ప్రణమామ్యహమ్. 7

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. స్వాత్మరూపులు సత్యసంధులు పరాయణులు శాంతులు జితేంద్రియ క్రోధులు, సశిష్యులునైన వేదవ్యాసులకు నేను ప్రణమిల్లుచున్నాను.

త్రికాలాతీత చిన్మాత్ర ప్రశాంతస్వాంత సంయుతమ్
వికారాద్యైరసంస్పృష్టం శుకం గురుమహంశ్రయే. 8

తా. త్రికాలాతీత చిన్మాత్ర ప్రశాంత స్వాంతసంయుతులు, వికారాదుల స్పర్శ లేనివారును గురుస్వరూపులునగు శుకులను నేను సేవించుచున్నాను.

గూఢామాయాయస్య వాక్యైర్వ్రీడితా విలయంగతా
క్రీడంతం విద్యయా సార్థం గౌడపాదం తమాశ్రయే. 9

తా. ఎవరి వాక్యములచేత గూఢమైన మాయ విలయము పొందినదగుచున్నదో, ఎవరు విద్యాక్రీడారతులో అట్టి గౌడపాదులను ఆశ్రయించుచున్నాను.

జీవేశ భేదరహితం నావికం భవవారిధేః
భావాభావవిదూరస్థం గోవిందం గురుమాశ్రయే. 10

తా. జీవేశభేదరహితులు, సంసారసాగర తరణమునకు నావికుని వంటివారు, భావాభావ విదూరస్థులు, గురుస్వరూపులునునగు గోవింద భగవత్పాదులను నేనాశ్రయించుచున్నాను.

శంకారూపేణ మచ్చిత్తం పంకీకృత మభూద్యయా
కింకరీయస్య సామాయా శంకరాచార్యమాశ్రయే. 11

తా. నా చిత్తమునందు శంకారూప పంకిలమయముచేయు మాయ ఎవ్వరికి కింకరతుల్యమైనదో ఆ శంకరభగవత్పాదాచార్యులవారిని ఆశ్రయింతును.

విశ్వం మాయామయత్వేన రూపితం యత్ప్రబోధతః
విశ్వం చ యత్స్వరూపం తం వార్తికాచార్యమాశ్రయే. 12

తా. విశ్వము మాయారూపితమని ఎవ్వని ప్రబోధమువలన తెలిసినదో, విశ్వమెవ్వరి స్వరూపమో వార్తికాచార్యులైన ఆ విశ్వరూపాచార్యులను (సురేశ్వరాచార్యులను) ఆశ్రయింతును.

అనాద్యవిద్యాముత్సార్య ప్రజ్ఞాన ఘనరూపతామ్
యోబోధయతిసచ్ఛిష్యాన్ తం బోధఘనమాశ్రయే. 13

తా. అనాద్యవిద్యను పారద్రోలి ప్రజ్ఞాన ఘనరూపత్వమును సాధించవలెనని సచ్ఛిష్యులను ప్రబోధించు బోధఘనాచార్యులను ఆశ్రయింతును.

సితా ఘనాదిదృష్టాన్తై ర్యత్స్వరూపం శ్రుతిర్జగౌ
ప్రజ్ఞానఘన ఏవేతి తం జ్ఞానఘనమాశ్రయే. 14

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శ్రుతిపాఠములను మదుదాహరణములతో విశదీకరించి ప్రజ్ఞాన ఘనత్వమును అపరోక్షము చేయు జ్ఞాన ఘనాచార్యులను ఆశ్రయింతును.

జ్ఞానానాముత్తమం జ్ఞానం జ్ఞానినాముత్తమో యతః
జ్ఞానోత్తమ ఇతిఖ్యాతం గురుం తమహామాశ్రయే. 15

తా. జ్ఞానములందుత్తమమై, జ్ఞానులందుత్తములునై జ్ఞానోత్తమాచార్యులను ప్రఖ్యాతిని పొందిన గురువులను ఆశ్రయింతును.

జ్ఞాననిశ్రేణి మాలమ్బ్య బ్రహ్మాఖ్యం గిరిమున్నతమ్
ఆరుహ్యాకృతకృత్యో యస్తం జ్ఞానగిరిమాశ్రయే. 16

తా. జ్ఞానమను నిచ్చెనను ఊతగా తీసికొని సమున్నతమైన బ్రహ్మమను గిరిని ఆరోహించి కృతకృత్యులైన జ్ఞానగిరి ఆచార్యులను ఆశ్రయింతును.

దుర్వాది దుష్టమాతంగ విదారణపటీయసే
నమః శ్రీసింహగిరయే గురవే దివ్యచక్షుసే. 17

తా. దుర్వాదులన్న మత్తగజముల గర్వములడగించుటలో నేర్పుకలిగిన దివ్యచక్షువులు గురువులు శ్రీ సింహగిరి ఆచార్యులకు నమస్కారము.

ఈప్సితార్థప్రదో నిత్యం ప్రణతానాంచ దేహినామ్
యతిరీశ్వర తీర్థాఖ్యః తం నమామి గురుం శివమ్. 18

తా. ప్రణతులైనవారికి నిత్యమును ఈప్సితార్థప్రదులై శివస్వరూపులైన గురువులు ఈశ్వర తీర్థాచార్యయతులకు నమస్కరింతును.

శ్రుతిమస్తకకూటస్థ మజ్ఞానద్వీపభేదినమ్
శ్రీమన్త్రరాజమూర్తిం తం నృసింహం గురుమాశ్రయే. 19

తా. ఉపనిషచ్ఛ్రుతిపాద్యమును అజ్ఞానమత్తగజ సంహారకమును శ్రీమంత్ర రాజమూర్తియును అగు శ్రీనృసింహ గురువుల నాశ్రయింతును.

అవిద్యాచ్ఛన్న భావానాం నృణాం విద్యోపదేశతః
ప్రకాశయతి యస్తత్త్వం తం విద్యాతీర్థమాశ్రయే. 20

తా. విద్యోపదేశమువలన అవిద్యాచ్ఛన్న భావులైన మానవులకు తత్త్వప్రకాశ దీప్తి కలిగించు విద్యాతీర్థ ఆచార్యులను ఆశ్రయింతును.

అజ్ఞానాం జాహ్నవీతీర్థం విద్యాతీర్థం వివేకినామ్
సర్వేషాం సుఖదం తీర్థం భారతీతీర్థమాశ్రయే. 21

తా. అజ్ఞానులకు జాహ్నవి తీర్థము. వివేకులకు జ్ఞానమే తీర్థము. ఎల్లరకు సుఖమైన తీర్థమైన భారతీతీర్థ ఆచార్యులను ఆశ్రయింతును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవిద్యారణ్యకాంతారే భ్రామతాం ప్రాణినాం సదా
విద్యామార్గోపదేష్టారం విద్యారణ్య గురు మాశ్రయే. 22

తా. అవిద్యారణ్య కాంతారమున భ్రమించు ప్రాణులకు సదా విద్యా మార్గోపదేష్టలగు విద్యారణ్య గురువులను నేను ఆశ్రయింతును.

విద్యా విద్యా వివేకేన పారం సంసార వారిధేః
ప్రాపయ త్యనిశం భక్తాన్ తం విద్యారణ్యమాశ్రయే. 23

తా. భక్తులకు విద్యావిద్య వివేకములు కలిగించి సంసార సాగరమును తరించునట్లు చేయు విద్యారణ్య ఆచార్యులను ఆశ్రయింతును.

అవిద్యారణ్య సంక్లేశ కృశానుభృశతాపితః
సంశ్రయే సతతం భూత్యై చంద్రశేఖర చంద్రికామ్. 24

తా. అవిద్యారణ్య దావానలమున చిక్కుకుని తప్తులైన వారిని అమృత చంద్రికతో రక్షించు చంద్రశేఖర ఆచార్యులను సేవింతును.

అవిద్యాఖ్యద్విపద్వైధీభావే దక్షం సమాశ్రయే
నృసింహభారతీశాఖ్య హరిం శ్రుతిగృహాశ్రయమ్. 25

తా. అవిద్యానామ మత్తగజమును సంహరించుటకు దక్షమైన వేద గుహాశ్రయమైన నృసింహభారతీ సింహమును సమాశ్రయించుచున్నాను.

పురుషోత్తమతాం యాంతి యమాశ్రిత్య జనాః శ్రయే
క్షరాక్షర మతీతం తం పురుషోత్తమ యోగినమ్॥ 26

తా. తన్నాశ్రయించునట్టివారికి పురుషోత్తమత్వమును సంప్రాప్తింప చేయుచు క్షరాక్షరములకు అతీతముగానున్న పురుషోత్తమయోగీశ్వరులను సేవించుచున్నాను.

కింకరీకృత భూపాలం పంకేరుహ సమాననమ్
తం కారుణ్యపయోరాశిం శంకరాఖ్యం గురు మాశ్రయే॥ 27

తా. భూపాలురను కింకరులను చేసికొనుచు పంకేరుహసమవదనులై కారుణ్యపయోరాసులైన శంకరాఖ్య గురువులను సేవించుచున్నాను.

చంద్రికాధవళోదార సాంద్రకీర్తిచ్ఛటాధరమ్
ఇంద్రియైర్దుర్జయం నౌమి చంద్రశేఖర భారతీమ్॥ 28

తా. చంద్రికాధవళ సాంద్రకీర్తిని ధరించుచున్నట్లుగా విభూతిరేఖలను ధరించుచు ఇంద్రియములను జయించిన చంద్రశేఖరభారతులకు నమస్కరించుచున్నాను.

ప్రసిద్ధ విద్యానిలయం లసమాన గుణోత్కటమ్
బిసజాతార్చ్యకం భక్త్యా నృసింహార్థమాశ్రయే॥ 29

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ప్రసిద్ధ విద్యామూర్తులయి అసమాన గుణోత్కటులై నిత్యహరిపూజారక్తులైన నృసింహతీర్థులను నేనాశ్రయించుచున్నాను.

పురుహూతాది దేవౌఘ పౌరుషేయ గుణోత్కటమ్
పురుషార్థ ప్రదం నౌమి పురుషోత్తమ యోగినమ్॥ 30

తా. ఇంద్రాది దేవసముదాయము యొక్క సకల ఉత్తమ జీవగుణసంపన్నులును చతుర్విధ పురుషార్థ ప్రదులును అగు పురుషోత్తమయోగులకు నమస్కరించుచున్నాను.

కామద్విరద పంచాస్య రామణీయక మందిరమ్
సోమోపమాననం శ్రీమద్రామచంద్రగురుం భజే॥ 31

తా. కామమను మత్తగజములకు సింహమన్న వివేకమునకు రమణీయ మందిరమైన వారును చంద్రునితో సమానమైన ఆననము కలవారును అగు శ్రీరామచంద్ర గురువులను భజించుచున్నాను.

సురసింధు లసత్కీర్తిం స్మరసింధు ఘటోద్భవమ్
నారసింహార్చకం శ్రీమన్నారసింహయతిం భజే॥ 32

తా. దేవగంగా సమానమైన కీర్తి గలవారును మాన్మథ సముద్రమును త్రాగిన అగస్త్యస్వరూపులును నరసింహార్చకులును అగు శ్రీ నరసింహ యతులను భజించుచున్నాను.

సారాసార వివేకజ్ఞం మారకానన కుంజరమ్
శూరం దానేచ నిరతం నారసింహయతిం భజే॥ 33

తా. సారాసార వివేకజ్ఞులు మారకాననకుంజరులు దానశూరులు అగు నరసింహ యతులను నిరతము భజించుచున్నాను.

నృసింహతాం ప్రయాన్త్యాశు యమాశ్రిత్యా జనాభువి
నృసింహ భారతిం వందే ద్విగుణోపపదం సదా॥ 34

తా. తన్నాశ్రయించు జనులకు గుణనృసింహత్వమును ప్రసాదించు నృసింహ భారతీ చరణములకు సదావందనము.

తం సర్వభూతాభయదం విభవైరన్వితం పరమ్
నారసింహ గురుం చాపి నవం జ్ఞానార్ణవం భజే॥ 35

తా. సర్వభూతములకు అభయము నిచ్చుచు విభవపూర్ణులై పరములైన విజ్ఞాన సముద్రులైన అభినవ నరసింహగురువులను భజించుచున్నాను.

సత్యస్వరూపం సద్‌జ్ఞాన నిష్ఠం సాక్షాచ్ఛివం పరమ్
సదా దానర[illegible]శ్రయే॥ 36

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. సత్యస్వరూపులై సద్జ్ఞాననిష్ఠులై దాంతులై సదా దానరతులై సాక్షాచ్ఛివ మూర్తులైన సచ్చిదానందులను ఆశ్రయించుచున్నాను.

మహామేరు సమంధైర్యే మాధుర్యేఽప్యమృతోపమమ్
ఊహాపోహార్థనిష్ణాతం నారసింహ గురుంభజే॥ 37

తా. ధైర్యమునందు మహామేరుసములై హృదయ మాధుర్యమున అమృతసములై ఊహాపోహార్థ నిష్ణాతులైన నృసింహగురువులను భజించుచున్నాను.

సచ్చిత్తాంబుజ మిత్రాయ సచ్చరిత్ర యుజేనమః
సచ్చిదానంద భారత్యై సచ్చిదానంద మూర్తయే॥ 38

తా. సచ్చరిత్రులై సచ్చిత్త - అంబుజములు కలవారికి సూర్యునివంటివారై సచ్చిదానంద మూర్తులైన సచ్చిదానంద భారతులకు నమస్కారము.

సచ్చిదానంద భారత్యైనవ్యాయాస్తు నమోనిశమ్
భవ్యాత్మజ్ఞాన నిర్ధూతావిద్యా కార్యోపలబ్ధయే॥ 39

తా. అవిద్యానామ అజ్ఞానమును భవ్యమైన ఆత్మజ్ఞానముతో నశింపచేయు అభినవ సచ్చిదానంద భారతులకు నిత్య నమస్కారము.

మారమాతంగ పంచాస్యం మదసర్ప ద్విజర్షభమ్
నృసింహభారతిం వందే జితాక్షతురగం సదా॥ 40

తా. మదించిన మారమాతంగమునకు సింహమువంటి వారై మదసర్పములకు గరుడుని వంటివారై ఇంద్రియములను అశ్వములను శిక్షించినవారైయున్న నృసింహ భారతులకు వందనములు.

తత్త్వమస్యాది వేదాంత వాక్యార్థజ్ఞాన వారిధేః
పూర్ణచంద్ర మసంవందే సచ్చిదానంద యోగినమ్॥ 41

తా. వేదాంత వాక్యార్థ జ్ఞానసముద్రసారమైన మహావాక్య ప్రవచన నిపుణులును పూర్ణచంద్ర సమతేజస్కులు అగు సచ్చిదానంద యోగులకు నమస్కారము.

అభినవపద పూర్వాన్ సచ్చిదానందసంజ్ఞాన్
నిగమశిఖర వేద్యాన్ నిత్యకళ్యాణ రూపాన్
త్రిభువన జనవంద్యాన్ సర్వలోకైక హృద్యాన్
హృదయకమల మధ్యే భావయామ్యంబుజాస్యాన్॥ 42

తా. నిగమశిఖర వేద్యులై నిత్యకల్యాణ రూపులై త్రిభువన జనవంద్యులై సర్వలోకైక హృద్యులై అంబుజాస్యులైన అభినవ సచ్చిదానంద భారతులను హృదయకమల మధ్యమున భావించుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రహ్లాదవరదో దేవో యో నృసింహః పరోహరిః
నృసింహోపాసకం నిత్యం తం నృసింహ గురుం భజే॥ 43

తా. ప్రహ్లాదవరదులై పరులై హరియై నృసింహులైన నృసింహోపాసకులైన నృసింహ గురువులను నిత్యము భజించుచున్నాను,

శ్రీ సచ్చిదానంద శివాభినవ్య
నృసింహ భారత్యభిధాన్యతీంద్రాన్।
విద్యానిధీన్ మంత్రనిధీన్ సదాత్మ
నిష్ఠాన్ భజే మానవశంభురూపాన్॥ 44

తా. విద్యానిధులై మంత్రనిధులై సదాత్మనిష్ఠులై మానవశంభురూపులైన శ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహభారతీయతీంద్రులను భజించుచున్నాను.

సదాత్మధ్యాన నిరతం విషయేభ్యః పరాఙ్ముఖం
నౌమి శాస్త్రేషునిష్ణాతం చంద్రశేఖర భారతీమ్॥ 45

తా. సదా ఆత్మధ్యాన నిరతులై ఇంద్రియ విషయములకు పరాఙ్ముఖులై శాస్త్ర నిష్ణాతులైన చంద్రశేఖర భారతులకు నమస్కారము.

విద్యాతీర్థాభిధాచార్యో హ్యభ్యాభినవ పూర్వకః
శృంగేరీ శారదాపీఠే విరాజతి జగద్గురుః 46

తా. అభినవ విద్యాతీర్థనామముతో నున్న ఆచార్యులవారు శృంగేరీ శారదా పీఠమున జగద్గురువులై ఉత్కర్షతో విరాజిల్లుచున్నారు.

భారతీ తీర్థనామ్నా యో భాభిస్సందీపయన్ జగత్
అజ్ఞానధ్వాంత సంఛేత్తా జయత్యను జగద్గురుః 47

భారతీ తీర్థనామముతో జగత్తున సందీపించుచు. అజ్ఞాన తిమిరమును నశింపజేయు అను జగద్గురువులకు జయము జయము.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః॥ 48

తా. గురువే బ్రహ్మ. గురువే విష్ణువు. గురుదేవుడే మహేశ్వరుడు గురువు సాక్షాత్తూ పరంబ్రహ్మ. కాబట్టి గురువునకు నమస్కారము.

ఇతి శ్రీ జగద్గురు పరంపరా స్తోత్రమ్ సంపూర్ణమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శృంగేరి శ్రీశారదాదేవి

Sri Vidyabharathi Book Centre, Sringeri